



జ్ఞాన యోగం


విచారణ

జయార్ధ ప్రకాశిక








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement


సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050019081

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్.

జయార్థప్రకాశిక.

మూడవభాగము.

ప్రచ్ఛన్నరాజకులనిర్ణయము.

ఇయ్యది,

శ్రీమత్పరమహంస,

స్వామి. జీ. యస్. బి. సరస్వతీగారిచే,

రచియింపబడినది.

మొదటి కూర్పు ప్రతులు ౧౦౦౦.

నూజవీడు,

శ్రీగౌరీముద్రాక్షరశాలయందు,

ముద్రింపబడి,

వెనిగళ్ళవారిపాలెములో నేతద్గ్రంథగౌరవమహాజనసమ్మేళనమున

గ్రంథకర్తచే ప్రకటింపబడెను.

1920.

వెల రు. ౩-0-0.

ఓమ్.

హెచ్చరికము.

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా సంగం జాగర్లమూడిలో జరిగిన పరిషిత్తు యందు బ్రహ్మశ్రీ జెందుకూరి నృసింహశాస్త్రులవారు, బ్రహ్మశ్రీ కాశీ కృష్ణమాచార్యులవారు, బ్రహ్మశ్రీ పానకాలశాస్త్రులవారు, మరియును రేపల్లి తాలూకా నల్లూరుగ్రామమునకు సమీపమునయుండు మైనేనివారి పాళెములో జరిగిన పరిషిత్తుయందు బందరు నోబిల్ కాలేజీ సంస్కృత పండితులగు బ్రహ్మశ్రీ శిష్ట్లానృసింహశాస్త్రులవారు ఈమొదలగువారితో శ్రీయుతులగు కమ్మవారు, కాపువారు, వెలమవారు, రెడ్డివారు, ఈమొదలగువారు కూర్మకులావతంసులగు సూర్యవంశజులైన క్షత్రియులై యున్నారని వాదము లొనర్చియున్నాము.

ఇట్టి మావాదములను బూర్వోక్తులగు పండితవర్యులు ఖండనమొనర్చకబోవుటచే అట్టి వాదవిషయములను సిద్ధాంతపఱచి జయార్థప్రకాశిక మూడవభాగము ప్రచ్ఛన్నరాజకులనిర్ణయమను నీగ్రంథము నలిఖించి వెల్లడిబఱచి యున్నాము. ఈగ్రంథమందలి శాస్త్రవిషయములో నెద్దియైనను సంశయముగలిగియుండినచో నూతనముగాశాస్త్రవివాదాంశములను గల్పించుకొని మఱికొందరెవరైనను వాదించ తలచినయెడల క్రిందవివరించియున్న పద్ధతుల (షరతుల) ననుసరించి వాదములు జరుపుదురేని మేమును అట్టివాదములకు సంసిద్ధులమై యుందుమని ఇందుమూలమున దెలియబఱచుచున్నాము.

తు లు.

1. [illegible] యై ఉభయులకు సమ్మతమైన పంచాయతీదార్లు కలిగి యుండవలెను.

2. వాదస్థలము సర్వ జనుల రాకల కుపయుక్తముగా నుండవలయును.

3. విషయమునకు సంబంధించిన గ్రంథయుక్తమైన శాస్త్రవాక్యమైయుండవలెను.

4. వాదమందు దూషణ శ్లేషార్థము లుండగూడదు. ఏతద్విరుద్ధ ప్రవర్తకులను సభనుంచి బహిష్కరించుటకు పంచాయితీదార్ల కధికారమిచ్చి యుండవలెను.

5. నిర్ణీతాంశముల నొప్పుకొన్నట్లు ప్రకటన చేయుటకై వారివారి సంతకములు నిచ్చుట కొప్పుకొని యుండవలెను.

6. విషయమునకు సంబంధమగు పూర్వపక్షగ్రంథస్థమైన వాక్యములను పత్రసంఖ్యానిర్ణయముతో వాద దివసమునకు 4 రోజులకు పూర్వమే తెలుపవలెను.

7. శాస్త్రార్థ మొనరించువారి నామములను తెలియపర్చుటేగాక తదితరులు ప్రసంగించకుండుటకు ఖండితమైన తగుయేర్పాటు పంచాయతీదార్లకు కలిగి యుండవలెను.

Note:—సభకగు యావత్తు ఖర్చులు మాచే రచియింపబడిన పూర్వోక్త గ్రంథఖండన యొనర్చువారే భరించవలయును.

ఆంధ్రనగరము,
ఆర్యావర్తాంతర్గతము,
14—3—20.

శ్రీమత్పరమహంస,
స్వామి. జీ. యస్. బీ. సరస్వతి.

ఓమ్.

ధన్యవాదము.

ఆంధ్రమహాశయులారా!

గుణినామపినిజరూప ప్రతిపత్తిః పరతఏవసంభవతి।
స్వమహిమదర్శనమక్ష్ణోర్మకురతలేజాయతేయస్మాత్॥

అనగా గుణవంతులకుగూడ స్వస్వరూప పరిజ్ఞానము పరుల వలననే కల్గుచున్నది. సమస్తమును వీక్షించెడి కనుల మహిమను అద్దముచేతనే దెలుసుకొనవలయు ననునట్లు,

శ్లో॥ గోపాలసచ్చిదానంద బ్రహ్మేంద్రార్యసరస్వతే।
శ్రీరాజమౌళికారుణ్య ముద్రాభద్రా విరాజతే॥

అను నీయుత్తమశ్లోకుడగు నొకయాంధ్రమహాశయుని చరిత్రాత్మకమగు ధన్యవాదమొనర్చుటకు సంతసించుచున్నాను. ఆఉత్తమశ్లోకులగు యాంధ్ర మహాశయులే స్వస్తిశ్రీ శ్రీమత్పరమహంస స్వామి: జీ. యస్. బి. సరస్వతీయను క్లుప్తనామముతో విరాజిల్లుచున్న యీ ధన్యాత్ముని చారిత్రాత్మకమగు యీధన్యవాదమును పంభ్రమమునొందుచున్న సజ్జనులకు నాయోపికకొలది తొల్దొల్త గొంత ముచ్చటించ దలచి క్రిందివిధమున ప్రారంభించుచున్నాను.

శు శ	బు	ర	కు
	రాశిచక్రము.		కే
చ గు రా			
		ల	

ర కు			ల గు
శు కే	అంశచక్రము.		చ
			రా
			బు శ

స్వస్తిశ్రీవిజయాభ్యుదయకల్యాది గతాబ్దంబులు ౪౯౭౯కి సదృశమగు శాలివాహన శకవర్షంబు ౧౮౦౦ లైన వృషభమాసము ౧౦ వ దివసమునకు తుల్యమగు ౧౮౭౮ సం॥ మేనెల ౨౨ తేదీకి సరియగు బహుధాన్య నామ సంవత్సర వైశాఖ బ ౬ సౌమ్యవాసరము. ౨౯, ౮౬ శ్రవణము ౩౯, ౫౭ బ్రాహ్మము ౮౨, ౮౧ వణి ౨౯, ౮౬ రావి ౧౮, ౩౨ మిథునాయనగతో రవిః ౩౬, ౬ నిర్గః ౧, ౧౩ భరణి ౨ బు। బుధః ౧ రేవతి ౩ శుక్రః ౧౨ శ్రవణము రవివేషః భుక్తిః ౧, ౨౫ మసుదినము ధనిష్ఠః ౮౮, ౫౮ అహస్సు ౩౨, ౮ ఈపంచాంగశుద్ధియగు శుభదివసమున సూర్యోదయానంతరము ఘడియలు ౨౯ విఘడియలు ౧౫ తత్కాల భోగసమయము తులాలగ్నము, శుక్రదైవత్యము. చంద్రహోరా మిథునబుధద్రేక్కాణము, మిథున బుధనవాంశము సింహ రవి ద్వాదశాంశము, కుజత్రింశాంశము, ఋతూద్యంతము ౬౩, ౫౧ బుక్తభుక్తి ఘడియలు ౫౩, ౦౯ / ౧౦, ౮౨ ఏష్యము బ ౫ కుజవాసరము ౨౭, ౮౨ ఉత్తరాషాఢ ౩౬, ౬ శుభ్రము ౮౩, ౧౮ తైతుల ౨౭, ౮౩ రాత్రి ౧౮, ౩౨ మహావైధృతిః ప్రవేశము ౮౬, ౮౧ వృషభ సంక్రమణ భుక్తిః ౧, ౬ చంద్రమహాదశా శేషము ౧ సం॥ ౮ మాసములు ౩ దివసములు ౧౭ ఘడియలు ౨౦ విఘడియలు.

ఈశుభషడ్వర్గ సమయమున సాత్త్విక వేళయందు చిత్తూరుజిల్లా చంద్రగిరి తా॥ మల్లవరమను గ్రామమున ప్రాగ్గనాటి నియోగులగు మహారాజరాజశ్రీ చదలవాడ శేషయ్యగారి ధర్మపత్నియగు వరదాంబ గర్భసంభూతులైన పూర్వాశ్రమమున రామకృష్ణయ్యయను నామమును ధరించిన స్వస్తిశ్రీ శ్రీమత్పరమహంసేత్యాది సకలబిరుదావళి విరాజమాన శ్రీమదాత్మానంద సదాశివ బ్రహ్మేంద్ర సరస్వతీ స్వాములవారి ప్రియతమాంతేవాసులగు గోపాల సచ్చిదానంద బ్రహ్మేంద్ర సరస్వతీ స్వామివారియొక్క జన్మస్థితి యీప్రకారమైయున్నది.

౩ శ్రీవారు పూర్వాశ్రమమున ప్రబంధ పరమేశ్వరులగు భారత గ్రంథకర్తలలో మూడవ వారగు ఎఱ్ఱాప్రగడ వంశములో పద మూడవ పురుషులై యున్నారు. వీరివంశవిూ క్రింది విధమున తెలియబడుచున్నది.

౧ భారతగ్రంథకర్తయగు ఎఱ్ఱాప్రగడ, ౨ లింగన, ౩ విప్రనారాయణచరిత్ర గ్రంథకర్తయగు మల్లన, ౪ కేశవయ్య, ౫ సూరయ్య, ౬ సాంబయ్య, ౭ సుబ్రహ్మణ్యయ్య, ౮ భిషక్సార్వభౌములగు నారాయణయ్య, ౯ ముత్యాలయ్య, ౧౦ వీరయ్య, ౧౧ చెంగయ్య, ౧౨ వేదాంతకేసరియను బిరుదాంకితులగు శేషయ్య, ౧౩ రామకృష్ణయ్య.

శ్రీవారికి పూర్వాశ్రమమున మాతామహులగు రావినూతల నారాయణయ్య మేనమామలైన ౧ గోపాలయ్య, ౨ వెంకటేశ్వరయ్య, ౩ రామయ్య, ౪ నరసింహయ్య, ౫ కృష్ణయ్య, ఇట్లు సంబంధములు గన్పట్టుచున్నవి.

౪ ఈయుభయవంశములకు జన్మస్థానము తిరుమలక్షేత్రము (శ్రీనగరము) నకు ౪ మైళ్లు (రెండుక్రోసులు) పశ్చిమందును వసుచరిత్రయందు ప్రసిద్ధిగ కన్పట్టునట్టి చంద్రగిరిపట్టణమునకు ప్రాగ్దిశ ౨ మైళ్ళయందును భాసిల్లుచున్నట్టి మల్లవరగ్రామమైయున్నది. సర్వమత సిద్ధాంతదీపమును, జగదామోదబంధురమును, నిశ్చలమును, నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావమునగు అద్వైతతత్త్వమొక్కటియే నిశ్చలమని స్వీయజన్మమాత్రముననే ప్రకటించెననంబోలి తమజననీజనకులకు శ్రీవారొక్కరే జననమైరి. ఇట్టి యద్వైతైక పరాయణ తమతోఁ పదముప్వారి జన్మజన్మభావములయందు తాజీర్ణ్లనని చెప్పుటకు మిగుల నానందమయ్యెడిని.

౫ వీరికి పదిరెండువత్సరములు వయస్సు వచ్చునప్పటికే తండ్రియగు శేషయ్యగారు స్వర్గస్థులైరి. జననియు భర్తృమార్గానుసరణము పతివ్రతాధర్మమని జగంబునకు వెల్లడించుచు తదనంతరము ౨ వత్సరములకు దివమలంకరించెను.

౬. శ్రీవారికి ౫వ సంవత్సరమునందు తల్లితండ్రు లక్షరాభ్యాస మొనరించిరి. అంతట కొంతకాలమునకనగా ౮వ వత్సరము వచ్చిన తోడనే తాత్కాలిక పరిస్థితుల ననుసరించి కుమారునకు రాజభాషను జెప్పింపదలచి తిరుపతి (శ్రీనగరము) బ్రవేశించి యచ్చటనున్న మహంతు భగవాన్‌దాసు హైస్కూలులో జేర్చిరి.

అహో? భగవద్విలాసము మానవప్రకృతి నిరాశాహతమైనది. తమకుమారుడు రాజభాషాకోవిదుడై యున్నతస్థాన మలంకరించి తమ్ముల నానందింపజేయునని తలచిన తలితండ్రుల తలంపులకు వేయిమడుంగులు గొన్నాళ్లించిన పుత్రుని జగద్గురుపదవిస్థజూచి యానందింపజాలరైరి. అప్పటికిని శ్రీవారు కొంత హూణభాష నభ్యసించుచుండ ౧౮౯౩ సంవత్సరమునందే తల్లియగు వరదాంబికయును స్మృతినొందుటచే ఆంగ్లేయ భాషాధ్యయనమున కంతరాయము వాటిల్లెను.

౭ అటుపిమ్మట వీరిమేనమామయగు రావినూతల గోపాలయ్యగారిచేతను, పితామహియగు పేరమాంబగారిచేతను, పెనుపబడుచు గొన్ని దివసములు గడిపిరి. ఇట్టిభాగ్యమును గొంతకాలమైనను అనుభవించుటకు వీలు లేక బోయినది. ఎందులకనినచో పితామహియగు పేరమాంబగారు దివమలంకరించుటయే ముఖ్యకారణముగ మనమూహించవలయును.

౮ అటుపిమ్మట భవితవ్యతా ప్రభావముచే శ్రీవారు క్రమక్రమముగ గీర్వాణభాషయందు ప్రవేశమునుసంపాదించి వేదవేదాంతవిద్యాపబోధమువందు తీవ్రమైన మనోరథము గలవారై యుండుచో గారకాంతరమున కర్నూలు పురంబునకుం జని యట సర్వవిద్యాలంకృతుండును శ్రీమత్పరమహంసేత్యాది సకల బిరుదాంకితుండును శ్రీవాసుదేవానంద సరస్వతి ప్రియతమాంతేవాసి వర్యుండును అయిన రామానంద సరస్వతీస్వాములవారి సన్నిధిని జేరి తచ్ఛుశ్రూషాపరాయణుండై తర్క-వేదాంత శాస్త్రములయందు జక్కగ నధ్యయన మొనరించెను.

౯ అంతట వీరి వేదాంత విద్యావ్యాసంగము శీఘ్రముగ క్రియా రూపము గాంచజొచ్చెను.

ఇట్టిసందర్భమున తీవ్ర ముముక్షువగు శ్రీవారికి గావలసిన యుత్కృష్ట పదార్థమేది? సద్గురుజ్యోతిస్సు, దానికై నిరీక్షించుచు ఆవరణ విక్షేపాది రూపాత్మ ప్రకృతిధ్వాంత నిరాస భాస్కరులును, శ్రీకాంచీ నగరస్థిత ఉపనిషద్బ్రహ్మేంద్రమఠ సంప్రదాయకులును, స్వస్తిశ్రీ శ్రీమత్పరమహంసేత్యాది సకల బిరుదావళీ విరాజమానులును, శ్రీమహాదేవేంద్ర ప్రియతమాంతేవాసి వర్యులును, అయిన సదాశివ బ్రహ్మేంద్ర సరస్వతీస్వాములవారి సన్నిధియందు తంజావూరు మండలాంతర్గతమైన మాయవరమను పురమున కావేరీనొడ్డున విరాజిల్లుచుండు చేందంగుడి మఠమున బ్రహ్మచర్యాశ్రమము నుండియే తుర్యాశ్రమ స్వీకారమును గ్రహించిరి.

౧౦ శ్రీవారు విళంబినామ సంవత్సర కార్తిక శు ౮ మంగళవార దివసమున ఆశ్రమ స్వీకారము జేసినదిమొదలు ఆరుమాసముల వఱకును స్వగురుసాన్నిధ్యమున నే బ్రహ్మాత్మైక్యానుసంధానము జేసికొనుచు నుండునంతి తమశిష్యుని, పరాకాష్ఠకును, నిశ్చలచిత్తమునకును, తర్కవేదాంత విద్యాపటుత్వమునకును, మిగుల సంతసించి శ్రీపాదులు (గురువులు) మనస్వామికి పీఠాధిపత్యమొసంగి అద్వైతసంప్రదాయముల లోకులకు వెల్లడించి తరింపజేయుచు వైదికక్రియానుష్ఠానముల సుపథముంజేర్చునట్లు శాసించిబనిచిరి.

౧౧ అంతట మన శ్రీమత్పరమహంస స్వామి, జే. యస్. బి. సరస్వతీగారు నెల్లూరు (సింహపురి) మండలాంతర్గతమైన ఇందుకూరిపేటకు తమపీఠముతో విజయముజేసిరి.

ఆగ్రామవాస్తవ్యులగు బ్రహ్మశ్రీ కందనూరు రామచంద్ర సోమయాజులగారును, బ్రహ్మశ్రీ పాటూరు వెంకటసుబ్రహ్మణ్యసోమయాజుల గారును, బ్రహ్మశ్రీ భిషగ్వరులగు గాడేపల్లి వెంకటసుబ్బయ్యగారును,

బ్రహ్మశ్రీ కనుపర్తి రాఘవయ్యగారును, మహారాజరాజశ్రీ పాటూరి
చెంచయ్యగారి సుబ్బయ్యగారును, మహారాజరాజశ్రీ శ్రీయుత బంజేపల్లి
జమీదారు అనుచూరి సుబ్బానాయుడుగారును, మహారాజరాజశ్రీ శ్రీయుత
మక్కెన కొండప్పనాయుడుగారును, మహారాజరాజశ్రీ శ్రీయుత గును
పాటి యానాదిరెడ్డిగారును, ఈమొదలగు మహా మహులు ప్రోత్స
హించుటచే అచ్చట తమ సంస్థ నేర్పరుచుకొని ౧ కృష్ణా, ౨ గోదా
వరి, ౩ నెల్లూరు, ౪ గుంటూరు, ౫ గంజాము, ౬ విశాఖపట్టణ
ము, ౭ కడప, ౮ కర్నూల్, ౯ బళ్ళారి, ౧౦ అనంతపురము, ౧౧
చిత్తూరు, ౧౨ సేలము, ౧౩ వేలూరు, ౧౪ కోయంబత్తూరు, మొ
దలగు చన్నపురిరాజధానియందుండు యీమండలములయందును, మ
రియు, ౧౫ నల్లగొండ, ౧౬ వరంగల్లు, ౧౭ కరింనగరము, ౧౮ ఏదు
లాబాదు, ౧౯ మెతుకు, ౨౦ మహబూబునగరు, ౨౧ హైదరాబాదు,
౨౨ బీదరు, ౨౩ ఇందూరు, ౨౪ నాందేడు, ౨౫ ఔరంగాబాదు,
౨౬ రాయచూరు, నైజాములోనుండు యీమొదలగు మండలముల
యందును, ౨౭ కోలారు, ౨౮ బెంగుళూరు, ౨౯ మైసూరు, ౩౦ శి
వమొగ్గ, ౩౧ శృంగేరి, మొదలగు మైసూరులోనుండు యీమండల
ములయందును, వెండియును, ౩౨ చాందా, ౩౩ వరాడ, ౩౪ వరోడా,
౩౫ అమరావతీ, ౩౬ నాగపూరు, మొదలగు మధ్యప్రాంతములోనుండు
యీమండలములయందును, ౩౭ ఠాణా, ౩౮ కళ్యాణ, ౩౯ పునహా,
౪౦ బొంబై ఈమొదలగు బొంబై రాజధానియందు యీమండలముల
యందును ఇట్లు ఆంధ్ర, ద్రావిడ, కర్ణాట, మహారాష్ట్రాది దేశముల
యందును బూరోక్తమండలములయందు సాధ్యమైనంతలో ప్రతిగ్రా
మమును కూడ విరువరు శ్రీపీఠముతో సంచారము గావించుచుండిరి.

౧౨ ఇట్లు పర్యటన మొనర్చుచుండు నాసందర్భమున శ్రీవారు
విజయనగరమునందుండుతఱి తమగురువులగు శ్రీపాదులవారు సిద్ధిబొం
దిరను ఘోరవార్త నిదాఘతప్తుండగువాడు వర్షాగమనంబుచే సంతో
షంబు జనించుచుండ పిడుగుమీదబడినట్లు వినవయ్యెను. నిత్యనిరంతర

నిరంతరాయాభ్యస్త సమాధి ప్రత్యస్తాశేష వికల్పుండై, ఘటాద్యవచ్ఛిన్నమై, కేవలాకాశము నానాత్మమందున్నట్లు, ఉపాధ్యనుగతమైన జీవత్వమునందు మిథ్యాప్రతీతిని సాక్షాద్దర్శనముచే విస్పష్టముగ గ్రహించి నివారయ్యెను, "చంచలత్వం మనోధర్మో వహ్నేర్ధర్మో యథోష్ణతా" అను నుపనిషద్వాక్య ప్రకారముగ తాత్కాలిక చేతనంబు నిశ్చలనముం గాంచియు, నంతస్స్తంభితోత్కలికుండై విశ్రాంతిబొందెను.

చదువరులారా!

౧౩ అంతట శ్రీవారు గుర్వారాధనలు గావించి బూర్వమువలె సంచారం బొనర్చుచున్నవారు.

ఇయ్యది శ్రీమత్పరమహంస స్వామి జీ. యస్. బి. సరస్వతీగారి యొక్క పూర్వపుచారిత్రయగు ధన్యవాదమని మీరూహించుకొనదగియున్నది. ఇటుపై ఉత్తరయుగచారిత్రాత్మకమగు ధన్యవాదము సుప్రసిద్ధముగుటవలన ప్రత్యేకముగ నాచే జెప్పుటనవసరమైయుండినను, శ్రీవారిచే రచితమైన జయార్థప్రకాశిక మొదటిభాగము, అజ్ఞానతిమిరభాస్కరము, రెండియు, జయార్థప్రకాశిక మూడవభాగము, ప్రచ్ఛన్న రాజకులనిర్ణయము అను నీగ్రంథరాజములను జూచితిరేని దెలియుననుసంగతిమాత్రము వ్రాయుచున్నాను. ఇంతివరకు వీరింగూర్చివ్రాసినచారిత్రాత్మకమగు ఈ ధన్యవాదమొకక్రొత్తవిషయముగాదు. ఇట్టిది ప్రతిమానవవ్యక్తియందు నుకొంచముగనో గొప్పగనో దోచుచునేయుండును. కావునయిట్టి సర్వసామాన్యమైన చరిత్రాత్మకమగు ధన్యవాదమును వ్రాయుటయే నాప్రధానోద్దేశ్యముకాదు. అట్టియల్పోద్దేశ్యమును మాత్రమే వివక్షజేసినచో నింతవరకు మీకు శ్రమనిచ్చియుండను. లోకములోననేక చేతనజంతువులు ఉత్పత్తిస్థితిలయములంబొందుచున్నవి. వానితో వాని చరిత్రములుగూడ నంతరించుచున్నవి. వానినిగూర్చి చరిత్రమేమియు దెలియవాయెగదాయ

నిమసము విచారించుచుంటిమా? లేదు. క్రిందిటి సంవత్సరపు పంచాంగమును జాగ్రతపరచుకొనుటకే విసువుంగొంచు మనకు సృష్ట్యాది నుండియు గడచిన మానవులచరిత్రములున్నను నెవరు చూడ నిచ్ఛగించును. శిలావంచయమునందు వెదకి దాచుకొనతగిన వజ్రమువలె మానవకోటిలోబుట్టిన శ్రీవారియొక్క చరిత్రాత్మకమగు నీధవ్యవాదమను వజ్రమును మీకు సమర్పించుచున్నాను.

ఇట్లు వచించిన దీని నూతనోన్మేషము మీహృదయ గహ్వరములందు వింతవింతకాంతులనీని మిమ్ముల నలంకరించగలదు.

నల్లూరు,
రేపల్లి తాలూకా,
గుంటూరు జిల్లా,
13-3-1920.

ఇట్లు భవద్విధేయుడు,
యార్లగడ్డ శ్రీకృష్ణదాసరి.

ఓం.

ఉపోద్ఘాతము.

సదయహృదయులారా!

ప్రాచీనార్యులైన మనపూర్వులను గురించియు వారల విద్యాజ్ఞానైక్యమత్యముల గురించియు ప్రశంసింపదలచి యున్నవారము. ఇందులో ప్రాచీనశబ్దమున కేమియర్థమన్నను వెనుకటికాలము వారనియర్థము. వెనుకటి కాలమున కొక్క మొదలును ఏర్పఱచి అదిమొదలు వారియొక్క స్వరూపస్వభావములను ప్రశంసింప వలసియున్నది. కల్పమనియు మహాకల్పమనియు రెండు గొప్ప కాల పరిమాణములుకలవు. అందున కల్పమన పరబ్రహ్మయొక్క ప్రథమసృష్టి అందులకారంభమున ప్రభవసంవత్సర చైత్రశుద్ధ ప్రతిపత్తు ఆదివారమునై యుండుటయు ఏడు గ్రహములు మేషముయొక్క మొదటి భాంశములో మొదటి కళలో మొదటి వికళలోయుండుట ఎప్పుడు తటస్థించునో అది కల్పమనబడును. ఈయంశముసిద్ధాంత శిరోమణియను గ్రంథములో భాస్కరాచార్యులగారిచే జెప్పబడియున్నది.

శ్లో॥ లంకానగర్యాముదయాచ్ఛభానోస్తస్యైవవారేప్రథమంబభూవ।
మధోస్సితాదేర్దినమాసవర్ష యుగాదికానాంయుగపత్ప్రవృత్తిః॥

ఇటు గ్రహములు మొదలగునవి కుదురుటయే కల్పాదిగాన జ్యోతిష్కులు విలోమగణితముచేసి దాని పరిణామమును కనుగొనుటకు అవకాశముకలిగియున్నది. ఇట్టికల్పముయొక్క పరిమాణమెంత యన్నను దీనివిషయముగూడా భాస్కరాచార్యులు జెప్పియున్నారు. నలువది మూడులక్షల ఇరువదివేలు సౌరసంవత్సరములు చతుర్యుగమగును. అనగా కృత, త్రేతా, ద్వాపర, కలియుగములనెడి నాలుగుయుగములు, ఈనాలుగునుగూడి ఒక్కమహాయుగమనబడును. ఈమహాయుగములు వేయిఅయ్యేనిఒక్కకల్పమగును. ఈయుగములనునవి రెండువిధములు.

అవి జ్యోతిషయుగములనియు, ధర్మయుగములనియు, జెప్పబడును. ఇక ధర్మయుగము లెట్టివియనిన ధర్మములన్నియు క్రమముగానుండు కాలము కృతయుగమనియు ముప్పాతికధర్మములు నడుచుకాలము త్రేతాయుగమనియు సగము ధర్మమునడుచుకాలము ద్వాపరయుగమనియు, ఒకపాతికధర్మము నడుచుకాలము కలియుగమనియు, ఇట్లు ధర్మమునుబట్టి యుగములు ఏర్పడియున్నవి. ఈధర్మయుగములు పరిపాలించెడు రాజు ననుసరించియుండునని మనుస్మృతిలో జెప్పబడియున్నది.

శ్లో॥ కృతం త్రేతాయుగంచైవ ద్వాపరం కలిరేవచ।
రాజ్ఞో వృత్తానిసర్వాణి రాజాహియుగముచ్యతే॥

అయితే ప్రకృతమేమన్నను ధర్మము సంపూర్ణముగానడిచెడికాలములో అసత్యము లేకపోవుటచేత చేయబడినది చేయబడలేదని జెప్పబడకుండుటచే కృతయుగమనెడి పేరు కలిగినది. ఇందువలననే దీనికి సత్యయుగమని నామాంతరముకలదు. అటుపయిని ముప్పాతిక ధర్మము నడిచెడికాలములోనే త్రేతాగ్నులతో హోమాదులుచేయుట మొదలగు నాచారము లారంభములైనవి. త్రేతాగ్నులన్న దక్షిణాగ్ని గార్హపత్యాహవనీయములని జెప్పబడుచున్నవి. ఇందువలననే త్రేతాయుగమని వాడబడుచున్నది. అట్టిపైన సగము ధర్మమునడుచు కాలములో జనులకు సంశయములు అతిశయించుటచేత ఆయుగమునకు ద్వాపరమనిపేరు కలిగినది ద్వాపరశబ్దము ద్విపరఅను శబ్దము మీదకలిగినది అనగా ఉన్నది, లేదు. అను రెండువిషయముల యందు ప్రవర్తించెడి బుద్ధిగాన సంశయమని ద్వాపరశబ్దముచే జెప్పబడినది. సందేహా ద్వాపరౌచ అని అమరమందును కనబడుచున్నది. ఇక కలియుగ శబ్దార్థము జెప్పవలసియున్నది. కలి యనగా కలహము.

శ్లో॥ సంప్రహారాభిసంపాతకలిసంస్ఫోటసంయుగాః॥ అమరము.

సంప్రహారము, అభిసంపాతకము, కలి, సంస్ఫోటము, సంయుగము, అనునీప్రకారము సమానార్థక పదములై యున్నవి. కాబట్టి కలహములు ప్రధానముగాగల యుగము కలియుగమనబడును. కలహము

ప్పూమను క్రోధమువలనకలుగును. క్రోధము కామమువలనకలుగును. కాబట్టి కామక్రోధములు ప్రధానముగాగలయుగము కలియుగమన బడును. ఇవినిజముగా ధర్మయుగములని పేరులైనను జ్యోతిష్కులుగూడా మొదటిది, రెండవది, మూడవది, నాలగవదియను క్రమమునుబట్టి జ్యోతిష్కయుగములకు గూడా నీపేరులేబెట్టిరి. కాబట్టి ప్రాచీనులన ఈసృష్టిలో మనమెఱింగినవరకు పూర్వకాలపువారని యర్థము. ఇంతకన్నభిన్నార్థము మఱియొకటి కలుగజాలదు.

2 ఈసృష్టిలో అతిపురాతనులైనవారు దేవతులనియు, అసురులనియు వారివారి స్వభావములనుబట్టి జెప్పబడుచుండిరి. ఇందుకు ఉపష్టంభముగా మహాభారతము ఆదిపర్వము 16 అధ్యాయములో నొక్కశ్లోకము గలదు.

శ్లో॥ పురాదైవయుగేబ్రహ్మా ప్రజాపతిసుతేశుభే।
అస్తాంభగిన్యౌరూపేణ సముపేతేమ్ఛతేనఘ॥

ఇచ్చట దైవయుగమని జెప్పియుండుట ప్రకృతాంశమునకు ఉపష్టంభకము ఇందుచే పూర్వము దైవయుగమని యొకయుగముగానే యెన్నుచుండిరి. దేవతులు ప్రజాసంఘమునకు సుఖమును కలుగజేయుస్వభావముకలవారలు. అసురులు తమకుమాత్రము సుఖముగోరి ఇతరులనుహింసించియైనను సుఖమును సంపాదించుకొనువారు. అందువలననే భగవద్గీతలలో దైవసంపత్తనియు అసురసంపత్తనియు ఇట్లు మనుష్యులను రెండుతెగలుగా విభజించి వారికి తగిన గుణములుగూడా జెప్పబడియున్నట్లు క్రింది శ్లోకములచే తెలియుచున్నది

శ్లో॥ అభయంసత్వ సంశుద్ధిర్జ్ఞాన యోగవ్యవస్థితిః । దానందమశ్చ
యజ్ఞశ్చస్వాధ్యాయస్తపఆర్జవం। అహింసాసత్య మక్రోధస్త్యా
గశ్శాంతిరపైశునమ్ దయాభూతేష్వ లోలత్వం మార్దవంహ్రీర
చాపలమ్। తేజః క్షమాధృతిశ్శౌచ మద్రోహోనాతిమానితా।

భవంతిసంపదందై వీమభి జాతస్యభారత॥ దమ్భోదర్పోభి మానశ్చక్రోధః పారుష్యమేవచ। అజ్ఞానంచాభి జాతస్య పార్థసంపద మాసురీమ్॥ భగవద్గీత. 17 అ.

ఈశ్లోకములకు సులభమైన యర్థము కనబడుచుండుటచే అర్థము వ్రాయమైతిమి. దేవతలకును అసురులకును ఈప్రకారము స్వభావమునందు భేదముండుటచేతనే పూర్వము అనేక పర్యాయములు దేవాసురయుద్ధములు జరిగినవి. ఇట్టి దేవాసురయుద్ధములు పండ్రెండని లెక్కబెట్టబడినది. ఈయుద్ధముల చరిత్రములన్నిటిని చెప్పుట గ్రంధము విస్తరమగునను భయముచేత నిలుపబడినవి. ఇందు దేవతలు క్రమక్రమముగా బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులను నాలుగు వర్ణముల వారైరి. అయితే మొట్టమొదట దేవతలందరును బ్రాహ్మణ ధర్మములనే యవలంభించి బ్రాహ్మణులైయుండిరి. అటుపైని అందరును అట్టి ధర్మములను చక్కగా పరిపాలించుకొనలేక క్రమక్రమముగా క్షత్రియ వైశ్య శూద్రులైరి. ఈవిషయము మహాభారతము మోక్షధర్మమున భృగు భరద్వాజ సంవాదములో స్పష్టపరుపబడినది.

శ్లో॥ కథంసృష్టానిభూతాని కథంవర్ణ విభక్తయః।
శౌచాశౌచం కథంతేషాం ధర్మాధర్మవిధిః కథమ్॥

భూతములన్ని ఎట్లు సృజింపబడినవి. వర్ణవిభాగమెట్లు కలిగినది. వారికి శౌచమును అశౌచమును ఎట్లు కలిగినవి. వారలకు ధర్మాధర్మముల ఏర్పాటు ఎట్లుఅని భారద్వాజుండు ప్రశ్న జేయ.

శ్లో॥ అసృజద్బ్రాహ్మణానేవ పూర్వంబ్రహ్మాప్రజాపతిః। ఆత్మతేజోభి నిర్వృత్తాన్ భాస్కరాగ్నిసమప్రభాన్॥ 1॥ నవిశేషోస్తి వర్ణానాం సర్వంబ్రాహ్మ్యమిదంజగత్। బ్రహ్మణాపూర్వసృష్టం హి కర్మభిర్వర్ణతాంగతమ్॥ 2॥ కామభోగ ప్రియాస్తీక్ష్ణాః క్రోధనాః ప్రియసాహసాః। త్యక్తస్వధర్మారక్తాంగాస్తేద్విజాః క్షత్రతాంగతాః॥ 3॥ గోభ్యోవృత్తిం సమాదాయపీతాః కృష్యుపజీ

వినః। స్వధర్మంనానుతిష్ఠంతితే ద్విజా వైశ్యతాం గతాః॥ 4॥
హింసారతిప్రియాలుబ్ధా స్సర్వకర్మోపజీవినః। కృష్ణాశ్శౌచ పరి
భ్రష్టాస్తేద్విజా శ్శూద్రతాంగతాః॥ 5॥ ఇత్యేతైఃకర్మభిర్వ్యస్తా
ద్విజా వర్ణాంతరంగతాః। ధర్మోయజ్ఞ క్రియాచైషాం నిత్యంన
ప్రతిషిధ్యతే॥ 6॥ వర్ణాశ్చత్వార ఇత్యేతేయేషాం బ్రాహ్మీ సర
స్వతీ। విహితా బ్రహ్మణా పూర్వం లోభాత్త్వజ్ఞా నతాం
గతాః॥ 7॥

ప్రజలకు అధిపతియైన బ్రహ్మ మొదట బ్రాహ్మణులనే సృజిం చెను. ఆబ్రాహ్మణులు బ్రహ్మ యొక్క తేజస్సు వలన గలిగినవారు, సూర్యుడు అగ్ని వీరివంటికాంతిగలవారు అప్పుడు వర్ణములభేదము లేనిదై యుండెను. ఈజగత్తంతయు బ్రాహ్మణులతో నిండియుండినది గానే బ్రహ్మచేత సృజింపబడినది. వారివారి పనులచేత వర్ణభేదములను పొందిరి. ఇట్టి బ్రాహ్మణులలో కామము, లోభము, వీటియందుప్రీతిగలవారును, తీక్ష్ణస్వభావముగలవారును, కోపిష్ఠులును సాహస కార్యములయందు ప్రీతిగలవారునై తమ బ్రాహ్మణ ధర్మమును విడిచిన బ్రాహ్మణులు క్షత్రియత్వమును పొందిరి. వారు ఎరుపువర్ణముగలవారుగ జెప్పబడుచున్నారు. గోవులవలన జీవనమును సంపాదించుకొని వ్యవసాయమువలన జీవించెడివారునై తమధర్మమును ఆచరింపని బ్రాహ్మణులు వైశ్యులైరి. వారు పీతవర్ణముగలవారుగ నెన్నబడుచున్నారు. హింసించుటయందును, స్త్రీసంభోగమునందును, ప్రీతిగలవారును లోభముగలవారును, అన్నిపనులకు సహాయమైనవారును, దానివలననే జీవించెడివారును అయి బ్రాహ్మణధర్మమును ఆచరింపనివారు శూద్రత్వమును బొందిరి. వీరు నల్లనిరంగుగలవారుగ జెప్పబడుచున్నారు. ఇట్లు ఈకర్మలచేత భేదించినవారై బ్రాహ్మణులు వర్ణాంతరములనుపొందిరి. వీరలకు ధర్మాచరణంబును యజ్ఞాచరణంబును నిషిద్ధములుగావు. వేదమనెడి బ్రహ్మవాక్కునకు అధికారులుగా మొదట నేర్పరుపబడిన వారే క్రమముగా ఆయావ్యాపారముల యందలి లోభముచేత అజ్ఞానమునుబొంది నాలుగువర్ణములవారుగానైరి.

రి. అసురులనువారు పశ్చిమదేశములు మొదలగు వానియందు చెదరి వర్ణవ్యవస్థలులేని కొన్నిజాతులవారైరి. ఈవిషయము మనుస్మృతి 10 అధ్యాయమునందు చక్కగానొక్కి వక్కాణింప బడియున్నది.

శ్లో॥ శనకైస్తు క్రియాలోపాదిమాః క్షత్రియజాతయః । వృషలత్వం
గతాలోకే బ్రాహ్మణాదర్శనేనచ। పౌండ్రకాశ్చోడద్రవిడాః
కాంభోజాః యవనాః శకాః। పారదాః పహ్లవాశ్చీనాః కిరా
తాఃదరదాఃఖశాః। ఇతి ముఖబాహూరుపజ్జానాంయా లోకేజా
తయోబహిః। మ్లేచ్ఛవాచశ్చార్యవాచస్తే సర్వేదస్యవస్స్మృ
తాః। ఇతిచ॥

ఈక్షత్రియులు రాజ్యలోభముచే దూరదేశము వెళ్ళి శ్రౌతస్మార్తకర్మలేక రానరాను శూద్రప్రాయులైరి. వారిసంతతి ఇతర దేశములో వ్యాపించుటచే వారికి పౌండ్ర చోళద్రవిడ కాంభోజ యవన శక పారద పహ్లవ చీన కిరాత దరదఖశాదులను నామములు వచ్చెను. బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులు తమదేశమునుండి వెళ్ళి అక్కడ మ్లేచ్ఛభాషలోగాని లేక ఆర్యభాషయుక్తమైన మ్లేచ్ఛభాషలోగాని వ్యవహరించుచు కర్మబాహ్యులై యున్నవారు దస్యులనబడుదురు అనియర్థము. రాజ్యాదిలాభముచే దేశాంతరము వెళ్ళిన శక యవనాదుల భాషాస్వరూప తారతమ్యము పరీక్షజేయు తల్లి, తండ్రి, కోడలు, సోదరుడు, మాతురు, లోనగు యర్థప్రతిపాదకములగువారి మాటలు ప్రాయకముగ గీర్వాణ భాషయొక్క అపభ్రష్టములుగ నున్నట్లగుబడు చున్నవి. దీసనిబట్టి యీభాషలను బలుకువారిపూర్వులు ఏకభాషను మాటాడుచును ఏకకుటుంబములుగ నుండిరని యనుమేయింపనగు. కాని స్వేచ్ఛావృత్తిగల స్త్రీ పురుషుల సంపర్కము వల్లను అనేకానులోమవిలోమజాతులు గలిగెననియు వానిలోనివారు శక చీనా యవనాదులనియు, వీరు అనార్యులనియు వీరిదేశములు కీకటసంజ్ఞ కలవనియు మను యాజ్ఞవల్క్యాదుల యాశయము.

4 మ్లేచ్ఛపదవాచ్యులు మాత్రము ఆర్యులకాలమునుండి వేరుగానున్నట్లు వారిభాష సంస్కృతమునకంటె స్వతంత్రమనియు వేదమువల్లగనబడు, పూర్వమీమాంసా 1 వ అధ్యాయములోని 3 వ పాదములో 6 వది యగు మ్లేచ్ఛప్రసిద్ధార్థ ప్రామాణ్యాధికరణసూత్ర మేమన,

చోదితంతు ప్రతీయేతా విరోధాత్ప్రమాణేన॥

దీని తాత్పర్యము మాధవాచార్యులీతీరున వ్రాసిరి.

గ్రాహ్యామ్లేచ్ఛప్రసిద్ధస్తు విరోధాధర్మనేసతి।
పికనేమాది శబ్దానాం కోకిలాద్యార్థతాతతః॥

పికమునకు కోకిలమని నేమకు అర్థమనీ తామరసమునకు పద్మమని అనార్యులగు మ్లేచ్ఛభాషలో రూఢి. ఈయర్థములు ఆర్యప్రసిద్ధికి విరోధములుగావు గాన వానిని దెలియజేయుటకా శబ్దములు వేదభాషయందుగూడా నుపయోగింపవచ్చు. కావున దీనింబట్టి ఆర్యానార్యుల వ్యవహారము వేదకాలమందు గూడా నుత్తరదేశమందున్నదనియు, అరబిక్, సంస్కృతము, స్వతంత్ర భాషలైనను దేశీయుల పరస్పరవాణిజ్యాదివ్యాపార సంబంధవశంబున అన్యదేశీయములు ఉభయభాషలలో జేరినవని పూర్వ మీమాంసా 5 వ అధికరణమున జెప్పబడియున్నది. పర్షియన్, ఉర్దు, హిందుస్థాని, పంజాబీ, లోను గాగల భాషలలో సంస్కృతాపభ్రష్టపదములు మెండుగ గలవనియు, ఇటులే ప్రాకృతములగు షడ్భాషలు కాలానుసారముగ ప్రవర్తిల్లెననియు దెలుసుకొన తగియున్నది. మరియు భారతాదిగ్రంథములలో అజాన, యవన, గాంధార, చీనా, దేశముల ప్రశంసజూడ నాదేశస్థులతో నార్యులకు వ్యవహారసంబంధము మిక్కుటముగ గలదనియు దెలియనగును గాని సింధునదిదాటిన ద్విజత్వముపోవునను నూహకు ప్రమాణములేదని తెలియ తగియున్నది.

5 ఆర్యులజన్మకాలముయొక్క ప్రసంగసంగతియందు మన భరతవర్షపు పూర్వస్థితిదిఙ్మాత్రముగ సప్రమాణముగ విచారింపబడు చు

న్నది. శకుంతలకు దుష్యంతుని వలన గలిగిన భరతవంశపురాజులచే పాలితమైనదిగాన నిది భరతవర్షము భరతఖండము అనబడునని మహాభారతమునందున్నది. మరియు ఆర్యాః అసమంతాత్ వర్తంతే అత్రేత్యార్యావర్తః॥ అని విగ్రహప్రకారము ఆర్యులు అంతటను నివసించుచున్నారు గాన ఆర్యావర్తమని చెప్పబడును. ఆర్యులన ఆరాత్ దూరాత్ యాతీత్యార్యః. అను విగ్రహము చేత దూరముగా నడచువాడు అని అర్థముఅగుచున్నది. అనగా ఐహికవిషయములనేమి ఆముష్మికవిషయములనేమి బహుదూరము వరకు నాలోచించువాడని భావార్థము స్ఫురించుచున్నది. ఇట్టియర్థముగల శబ్దము వీరికేలగునని ఇటుపై చెప్పబడు విషయమువలన స్పష్టమగును. ఈభరతఖండమనబడు ఆర్యావర్తములో నుత్తరభాగమే పూర్వపు క్షత్రియు లేలినట్లును గోదావరి మొదలు దండకారణ్యమైనటులను ఋష్యాశ్రమములును కొండజనుల పర్ణశాలలును ఉన్నటుల భారత రామాయణము వల్ల గన్పట్టుచున్నది. పూర్వము ఆర్యులనునామముచే బిలువబడిన వారిలో నొక శాఖయ్యులు కాకసస్సుకొండలనుండి దిగి పీషావరుదారిగుండా సింధునదిజేరి తన్నది యొడ్డున దాని యుపనదుల యొడ్డున గంగా యమునాదులనిజేరి క్రమశః బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులైరని పాశ్చాత్య పండితుల యాశయము. అందరు బ్రాహ్మణులుగానుండినస్థలము దేవికానదీతీరమని మాయభిప్రాయమగుచున్నది. ఎందుచేతనన్నను మహాభారతములో అరణ్యపర్వములో తీర్థములను జెప్పునప్పుడు ఈక్రింది శ్లోకము వ్రాయబడియున్నది.

శ్లో॥ అథగచ్ఛేతరాజేంద్ర దేవికాంలోకవిశ్రుతాం!
ప్రసూతిర్యత్ర విప్రాణాం శ్రూయతే భరతర్షభ॥
అరణ్యపర్వము 82 వ అధ్యాయము,

ధర్మరాజా తరువాతను లోకప్రసిద్ధమైన దేవికానది చేరవలయును అచ్చటనే బ్రాహ్మణుల ఉత్పత్తియైనట్లు వినబడుచున్నది. అని ఈ శ్లోకముయొక్క తాత్పర్యము. అయితే ఈదేవికానది మనభరతఖండ

ముయొక్క ఉత్తర పశ్చిమ భాగములోని నదియైయుండునని మాత్ర ము ఊహింపవచ్చును. అంతకన్న దీనివిశేషస్థితి ఇప్పటికి తెలియలేదు. అతిప్రాచీనమైన ఋగ్వేదములోని మంత్రభాగమగు నీక్రింది మంత్రము న ఆర్యావర్తమునందుండు నదులలో ఈదేవికానదియొక్క పేరు లేక యుండుటచే మన భరతఖండముయొక్క ఉత్తర పశ్చిమ భాగములో నీ దేవికానదియుండుననియు అచ్చటనుండి మనఆర్యులు గంగా, యము నా, సరస్వతీ, శతద్రు, పరుష్ణీ, ఆర్జికీ, మరుద్వృధ, అసిక్నీ, వితస్తాసు షోమ, అనగా సింధుః ఈప్రాంత్యముల ఆర్యులు స్థిరనివాసము లేర్ప రుచుకొనిరని యూహించతగియున్నది.

> ఇమం మే గంగే యమునే సరస్వతి శుతుద్రి స్తోమగ్ం సచతా ప
> రుష్ణ్యా అసిక్న్యా మరుద్వృధే వితస్తయార్జీకీయే శృణుహ్యా
> సుషోమయా॥

దీనియర్థము. ఓగంగా, ఓయమునా, ఓసరస్వతీ, ఓశుద్రీ, ఓ పరుష్ణీ, ఈనాస్తోత్రమును స్వీకరింపుడు. ఓమరుద్వృధా నీవు అసిక్నీ తోనును లెస్సగావినుముఅని సముదాయార్థము. భారతశాంతిపర్వము లో బూర్వము ఆర్యులందరు నొక బ్రాహ్మణ వర్ణలనియు గుణకర్మ వి భాగముచే వారు బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులైరనియు భృగు భరద్వాజసంవాదములోని వాక్యములవలన మనమింతకుపూర్వమే తె లుసుకొనియుంటిమి. మనపూర్వులు ఏదేశమునుండి యిటకు వచ్చిరో. అసంగతి మనగ్రంథములలో స్పష్టముగ జెప్పియుండలేదు. ఋగ్వేద ము ఇప్పటికి 6 వేలు ఏండ్లక్రిందటనే ప్రకటింపబడియుండవలెనని తద్వే దోదాహృత గ్రహ నక్షత్రస్థానాదులం బట్టి జ్యోతిశ్శాస్త్రానురోధముగ సోపపత్తికముగ బ్ర॥ బాలగంగాధరతిలకు బి. ఏ. ఎల్. ఎల్. బిగారు హూణభాషలోవ్రాసిరి. దానిని గొందరు పాశ్చాత్యులుగూడ నంగీ కరించిరి. మోక్షమూలరుగారు 4000 ఏండ్లనితలంపు. అట్టి ఋగ్వేద ము బ్రాహ్మణులను ఆర్యులని చెప్పుచున్నది. తృతీయాష్టకములోని 6 వ అధ్యాయమందీక్రీతినున్నది.

అహంభూమి మదదా మార్యాయాహం వృష్టిందాశుషే మ
ర్త్యాయేతి॥

దీనితాత్పర్యమేమన్నను వామదేవఋషి తనతపోబలముచే జగ
త్తు సర్వము తానేయని యనుభవించి,

అహంప్రజాపతి రూపః సన్ ఆర్యాయాంగీరసే భూమిం దత్త
వాన్। అహమింద్రరూపః సన్ దాశుషే హవిర్దత్తవతే మర్త్యా
యవృష్టిం దత్తవానితి॥

దీనితాత్పర్యమేమన్నను, నేను ప్రజాపతిరూపము కలవాడనై ఆ
ర్యుడగు ఆంగీరసునకు భూమినిచ్చినవాడనై తిని. నేను ఇంద్రరూపము
కలవాడనై హవిస్సునిచ్చిన మనుష్యునకు వర్షమునిచ్చినవాడనై తిని.
అనియనను. కావున నార్యులగు ద్విజులు భరతవర్షంబున 4 వేల ఏండ్ల
కు పైగానుండిరని యూహింపనగు. శృతిస్మృతులలోని,

ధాతాయధాపూర్వ మకల్పయత్.

ఇత్యాది వాక్యములు బ్రాహ్మణాదిసృష్టి యనాదియని చెప్పు
చున్నవి. ఋగ్వేదములోని గొన్నిఋక్కులకు పరశురాముని జనకుడ
గు జమదగ్నిఋషి ఋగ్వేదాంత భాగములలో శ్రీరామావతారకథప్రి
సిద్ధములగు వామనచరిత్ర శతపథబ్రాహ్మణములో మత్స్యావతార ప్ర
చారము. శతరుద్రీయాదులయందు శివసార్వాత్మ్యము ఛాందోగ్యో
పనిషత్తులో దేవకీసుతులగు శ్రీకృష్ణభగవానులు ఘోర ఆంగీరసునొద్ద
నుపదేశము బొందిన బురుషవిద్య. అధర్వణములో నాది వరాహనృ
సింహావతారములు. ఉపనిషత్తులలో శివశక్తి విష్ణ్వాద్యుపాసనలు చెప్ప
బడినవి. ఈవిషయములన్నియు ద్వాపరాంతమునకు బూర్వవృత్తము
లని వైదికులతలంపు. ఆప్రాంతములను మహర్షులుభగవదంశచే కృష్ణ
ద్వైపాయనులగ నుద్భవించి 28 వ ద్వాపరాంతమునందు వేదరాశిని
ఋగ్యజుస్సామాథర్వణములుగ విభాగము జేసిరి గాన వేదవ్యాసులు
అని నామముధరించిరని మహాభారతాదులందున్నది. ఇప్పటికి ద్వాప

రయుగమంతమయి 5 వేలుఏండ్లు అయినది. కాబట్టి అంతకుబూర్వమే వ్యాసావతారమైయుండనోపు. కాన నేటికి సుమారు 6 వేల ఏండ్లక్రిందట ఋగ్వేదాదివిభాగము జేయబడెననియు అందుకుబూర్వమే ఆర్యులగు ద్విజులు ఆర్యావర్తాదులలోనుండిగాని లేక అక్కడికి వచ్చిగాని రాజ్యపరిపాలనము జేయుచుండిరని నమ్ముటకు వీలులేకపోలేదు.

6 ఆర్యుల జన్మభూమి కురుక్షేత్రమనబడు డిల్లీ దగ్గర మత్స్య పాంచాలమనబడు పంజాబు శూరసేన దేశములు బ్రహ్మర్షి దేశ మనబడుననియు నది బ్రహ్మావర్తానంతరమనియు నాదేశములో బ్రాహ్మణులు జీవించిరనియు మనుస్మృతి 2 వ అధ్యాయమందున్నది. బ్రాహ్మణులు వ్యాపించినది బ్రహ్మావర్తమనియు ఆర్యులుత్పన్నమైనది ఆర్యావర్తమనియు బ్రహ్మర్షులచే వ్యాప్తమైనది బ్రహ్మర్షి దేశ మనియు నివియన్నియు నుత్తర భరతఖండమునందు సింధుగంగలమధ్యనున్నవనియు స్మృతులలోనున్నవి. మఱియు కురుక్షేత్రప్రశంస బ్రాహ్మణములందును న్నది. శతపథబ్రాహ్మప్రవర్గకాండలో,

శ్లో॥ కురుక్షేత్రం దేవ యజనం సర్వేషాం భూతానాంబ్రహ్మసదనం॥

అనియు ఋగ్వేదమందు.

ఇమంమే గంగే యమునే సరస్వతీ శతద్రీ॥

అనియు ప్రశంసగలదు. మఱియు దేవతలనివాసము త్రివిష్టపమని చెప్పుటచే దానియాభాస టిబెట్ దేవతాస్థానమనియు మఱియువది ఉత్తరకురుభూమిలోనిదనియు దానిలో శ్వేతగిరి కైలాసమానస సరోవరాదులున్నవనియు భారతాదులందున్నది.

7 ఆర్యస్త్రీజనవైదుష్యముజూడ బూర్వకాలపు స్త్రీలు ఉత్తమవిద్యల నభ్యసించినట్లు కొన్నిప్రమాణములచే దెలియబడుచున్నది.

శ్లో॥ యదివాచాంప్రవదర్శామి ద్విజాతిరివసంస్కృతాం।
రావణంమన్యమానామ్మాం సీతాభీతాభవిష్యతి॥

అను శ్లోకమున ఆంజనేయులు సీతతో నేను ద్విజాతులవలె సంస్కృతభాషతో మాట్లాడినచో రావణునిగా నన్ను దలచి సీత భీతినొందునని ఆలోచించినట్లుండుటచే ఆకాలపు ఆర్యస్త్రీలకు సంస్కృతభాషయందు చక్కని పాండిత్యముండినట్లు దోచుచున్నది. మఱియు బృహదారణ్యక పంచమాధ్యాయ షష్ఠాష్టమ బ్రాహ్మణములందు వాచక్నుని దుహితయగు గార్గి భగవద్యాజ్ఞవల్క్యులను సర్వజగత్తు దేనియందు ఓతప్రోతముగనున్నదని ప్రశ్న జేసెను. యాజ్ఞవల్క్యుడు మైత్రేయికి వేదాంతము ఉపదేశించెను. మఱియు ఋగ్వేద చతుర్థాష్టక ప్రథమాధ్యాయమందున్న, సమిద్ధో అగ్ని రితి అను షడృక్కులుగల సూక్తము ను అత్రిపుత్రికయగు విశ్వావరఅను స్త్రీ తనతపోబలముచే గనిపెట్టి దానికి ఋషికయెయ్యెను. ఈమె మంత్రదృష్టియే గాక యజ్ఞకర్త్రియు గూడా నైయుండెను. ఇడాదేవి అను ఆమె ఋగ్వేదమునందలి ప్రథమాష్టకములో ద్వితీయాధ్యాయమునందలి ముప్పదినాల్గవ వర్గాదిని, త్వామగ్నే ప్రథమయను కొన్ని ఋక్కులకు ఋషికయగుటయే గాక వేదకాలమందలి నహుష రాజునకు ధర్మోపదేశికురాలుగా ధర్మముల నెరిగించుటకు అప్పటి ఆర్యులచే నియమింపబడియుండెను. వాగ్దేవి అను ఈమె ఋగ్వేదముయొక్క 10 వ మండలములో 175 వ సూక్తమీ వాగ్దేవిరచితము. ఈమె తత్త్వకోవిదయగు వనితాశ్రేష్ఠము. అంబృణ ఋషిపుత్రి ఈమెచేరచియింపబడిన ఈసూక్తమునందు తన యాత్మస్వరూపవర్ణముచేసి జీవ బ్రహ్మ వర్ణనమును సిద్ధాంతీకరించెను. మఱియు విశ్వలాదేవి అను ఈమెయును అపలాదేవిఅను ఈమెయును పెండియు శ్రద్ధాదేవిఅను ఈమెయును (1) ఋగ్వేదమందలి ప్రథమాష్టకములోని 13 వ ఋక్కునకును, (2) ఋగ్వేదమునందలి 8 వ మండలములోని 80 వ సూక్తమునకును, (3) ఋగ్వేదమునందలి 10 వ మండలములోని 151 వ సూక్తమునకును, మంత్రద్రష్టులైరి. మఱియు భవభూతి మహాకవి ఉత్తరరామచరిత్ర ద్వితీయాంకమందిటుల వనదేవతాత్రేయుల సంవాదమును బ్రదర్శించిరి.

వన దేవతాకుతః పునరిహాగమ్యతే. కింప్రయోజనంవా దండకారణ్య ప్రవేశే॥

అత్రేయా। అస్మిన్నగస్త్య ప్రముఖాః ప్రదేశే భూయాంస ఉద్గీథ విదోవసంతి। తేభ్యోధిగంతుం నిగమాంతవిద్యాం వాల్మీకి పార్శ్వాదిహాపర్యటామి॥

వ్యాఖ్యానే। ఉద్గీథవిధః ఉద్గీథసామ వేదస్యాంశ విశేషః। తంవిదంతి। ఇతితథోక్తాః ఉద్గీథాద్వేతార ఇత్యర్థః। నిగమాంతవిద్యాం। నిగమాః। వేదాః। తేషాంఅంతాః। చరమభాగాః। వేదాంతాః ఉపనిషదః తద్రూపాంవిద్యాం॥

మఱియు కాదంబర్యాదిగ్రంథములయందు విశేషించిగనదగు. ఇట్టి బహుప్రమాణములచేత నాకాలపు ఆర్యస్త్రీలు వైదికవిద్యయందును పాండిత్య మవలంబించుకొనినట్లు గోచరించుచున్నది. గ్రంథవిస్తరభీతిచే విస్తరించనైతిమి.

8 ఆర్యజనుల విద్యాశిల్పాది విజ్ఞానముజూడ ఆశ్చర్య మొనరించుచున్నది. ఆర్యశబ్దము పూజ్యార్థమందు ప్రాచార్యులు ప్రయోగించినను ఆర్యులు మూఢులనియు పెట్టిగొల్లవాండ్రవలె పశ్వాదిపాలకులనియు జానపదులనియు నాగరికగ్రంథము లేశ మెఱుగరనియు ప్రస్తుతపు గొందరియాగ్రము. అదిమీమాంస్యము ఇంగ్లీషులోనగు నైరోపుభాషలలో నీవిషయము మెండుగనున్నది. ఈవిషయమై సంస్కృతమున భట్టయజ్ఞేశ్వరశాస్త్రుల-వారను పండితోత్తములు తమ ఆర్యవిద్యాసుధాకరములో నుపన్యసించిరి. కావున అందున గొన్ని ప్రమాణములను ఇందున సంగ్రహించి వ్రాయ బూనితిమి. మొదట అశనాచ్ఛాదనములను పిదప నివాసములను సంపాదించుట. తర్వాత సంసారము, కులపుకట్టుబాటు, ఐకమత్యము, పురదేశనిర్మాణములు, కృషివాణిజ్యాదులు, వర్ణాశ్రమధర్మములు, ఆచారవ్యవహార ప్రాయశ్చిత్తములు, రాజ్యపరిపాలనము, సాంగ్రామిక ధర్మములు, విద్యాశిల్పాది

ఖ్యానంగములోనగు వానిని బడయుట జనులకు-గాలానుసరణముగ గ
లుగుననునది ఆబాలగోపాల ప్రసిద్ధముగద. ఇందునగూర్చియే ఋగ్వే
ద 3 వ అష్టకము 8 వ అధ్యాయము 9 వ వర్గము 4 వ ఋక్కునంది
ట్టుల నున్నది.

శృ॥ శునంవాహాః శునంనరః శునంకృషతులాంగలం॥

ఈశ్రుతికర్థమేమన్నను ఎద్లు సుఖముగ భారమునువహించుగా
క. వ్యవసాయదార్లగు నరులు సుఖముగ కృషికర్మ జేయుదురుగాక.
నాగలితో తెస్నగ భూమిని దున్నుదురుగాక. అలాగే ఋగ్వేదమం
దున్నదిజూడుడి,

శృ॥ స్యోనాపృధివీభవా నృక్షరాజనివేశనీ। యచ్ఛానః సర్మ స
ప్రథఇతి. 1, 2, 6, 15.

ఓభూమీ మేము సుఖముగను నిష్కంటకముగను గాపురముం
డుటకును నివేశనమిమ్మా. మఱియు విశాలమగు నిల్లిమ్మా. ఇత్యాది
శ్రుతులచే నార్యులు కృష్యాదికముచే ధాన్యసంగ్రహముచేసి గిరికాననా
దులందుగాని గ్రామనగరాదులందుగాని తమనగరాదులను గట్టుకొని
రని తోచును. మఱియు వారికి బుర గ్రామాది వ్యవస్థగూడ నున్న
ట్లు ఋగ్వేద తృతీయాష్టక షష్ఠాధ్యాయమందీరీతి నున్నది.

శృ॥ శతమశ్మన్మయీనాం పురామింద్రో వ్యాస్యత్। దివోదా
సాయదాశుషే॥ 3, 6, 22, 20.

రాళ్ళతోగట్టబడిన నూరునగరములను దనయజమానుడగు య
జ్ఞముచేయించినవానికి ఇంద్రుడిచ్చెను. కృష్ణయజుర్వేదములోన మఖ
ఖండలో నిట్లున్నది.

శృ॥ ఇమాగ్ంరుద్రాయ తపసే కపర్దినే క్షయద్వీరాయ ప్రభరామ
హేమతిం। యధానః శమసద్ద్విపదే చతుష్పదేవిశ్వం పుష్టం
గ్రామే అస్మిన్ననాతురమితి॥ 4, 5, 10, 3.

మా పుత్రకళత్ర భృత్యవర్గమునకు గవాశ్వమహిష్యాది వర్గము నకు సుఖము గలుగునటులు మఱియు నీయూరిలోనుండు సర్వప్రాణిజా తమునకు నిర్దుఃఖ సుఖము గలుగునటులు బలశాలి, జటాజూటధారి, తప స్వి, శత్రుసంహారి, అగు రుద్రదేవుని ధ్యానించెదము.

శ్రు॥ తక్షన్నాసత్యాభ్యాం పరిజ్మానం సుఖంరథమితి॥

ఋగ్వేదం 1, 2, 1, 3,

అశ్వినీకుమారులిద్దఱుకు ఋభువులు వడ్లవానిచే సుఖకరమగు రథమును జేయించిరి.

మఱియు కృష్ణవేదాంతర్గత తైత్తరీయోపనిషత్తుయందు.

యశ్ఛందసామృషభో విశ్వరూపః। ఛందోభ్యోధ్యమృతాత్సం బభూవ। సమేంద్రోమేధయాస్పృణోతు। అమృతస్య దేవధార ణోభూయాసం। శరీరంమేవిచర్షణం। జిహ్వామే మధుమత్తమా కర్ణాభ్యాంభూరి విశ్రువం। బ్రహ్మణః కోసోసిమేధయాపిహితః। శ్రుతంమేగోపాయ। అవహంతీవితన్వానా। కుర్వాణాచీర మా త్మనః। వాసాగ్ంశ్చమమగావశ్చ। అన్నపానేచ సర్వదా। తతో మేశ్రియమావహ। లోమసాంపశుభిస్సహాస్వాహా ఇత్యారభ్యప్రతి వేశోసిప్రమాబాహి ప్రమాపద్యస్వ ఇత్యంతుద్రష్టవ్యం॥

అమృతస్వరూపమగు వేదములవలన పుట్టి వేదములలో శ్రేష్ఠ మై సర్వస్వరూపమును పరమేశ్వర స్వరూపముగను ఓంకారము నన్ను మరుపులేనిబుద్ధితో స్పృజించునుగాక. ప్రకాశస్వరూపమునగు ఓప్రణ వమా బ్రహ్మజ్ఞానముయొక్క ధారణ నాకుఅగునుగాక. నాశరీరముపరి శుద్ధమగునుగాక. నాజివ్హా మాధుర్యము కలది యగునుగాక. శ్రోత్ర ములచేత నేను అనేకములు వినినవాడనగుదునుగాక.

ఓంకారమా నీవు బ్రహ్మకుస్థానమై మరుపులేని బుద్ధిచేత కప్ప బడినదానవైతివి. ఇటువంటి నీవు నేనువినిన ఆత్మజ్ఞానముమొదలగు వి

స్థానమును రక్షించుమా, నాకువస్త్రములను కలుగజేయుచు గోవులను వృద్ధిపొందించుచు ఎల్లప్పుడు అన్నపానములను కలుగజేయుచు రోమములుగలమేకలు గొఱ్ఱెలు మొదలగు ఇతరపశువులతో గూడుకొనియున్న మహాలక్ష్మిని పొందింపజేయుమా. పూజార్హమగు ఓప్రణవమా బ్రహ్మవేత్తలు నన్నుగూర్చి వత్తురుగాక. సమస్తజనులలో నేనుకీర్తిగలవాడనగుదునుగాక. ధనవంతులలో మిక్కిలి శ్రేష్ఠుడనగుదునుగాక. ఆబ్రహ్మకు స్థానభూతమైన నిన్ను నేను ప్రవేశించుదునుగాక. అటువంటి నీవు నన్ను పొందుమా. అనేకభేదములుగల అటువంటి నీయందు నేను పరిశుద్ధిచేసుకొనుచున్నాను. బ్రహ్మస్వరూపమగు ఓప్రణవమా నీళ్లు పల్లపుప్రదేశమునకు పోయెడి విధముగానున్నా, నెలలు సంవత్సరమును పొందినవిధముగానున్నా, బ్రహ్మవేత్తలు సమస్తదిక్కులనుండి నన్ను గూర్చివత్తురుగాక. ఓ ఓంకారమా, నీవు నాకు సమస్తపాపములవలననైనదుఃఖమును పోగొట్టుటకు శ్రమనుబొందినవానికి గృహమువలెనున్నావు. ఆకారణమువలన నన్ను ప్రకాశింప జేయుమా. నీవు నన్ను పొందుమా. నీస్వరూపముగానే జేయుమా. మఱియు కృష్ణయజుర్వేద సంహితలో నిట్లున్నది.

శ్రు॥ వాజశ్చమే ప్రసవశ్చ మేప్రయతిశ్చ మే॥
చమకఖండ 4, 7, 1, 1.

నాకు సంసారోపయుక్తములగు గ్రాసవాసాదుల నియ్యమని రుద్రస్తుతి దెలియుచున్నది.

ఋగ్యజుర్మంత్రములలో పెక్కుచోట్ల తంతువాయ కర్మారాది దృష్టాంతములుగలవు. కాన నట్టి శృత్యాదులవల్ల నార్యులకు దారపుత్రాదులు, పశ్వాదులు, గృహక్షేత్రాదులు, కృషి, రథకారగృహనగర నిర్మాణాదుల కౌశలములు, అపరిమిత దేవతాభక్తి ఈశ్వరుడు సర్వవ్యాపకుడు అను జ్ఞానముగలవని ద్యోతితమగును.

శ్రు॥ ఆయాహీంద్ర పథిభిరీళితేభిర్యజ్ఞమిమంనో భాగధేయం జుషస్వ తృప్తాంజహుర్మాతులస్యేవ యోషాభాగస్తే పైతృష్వసేయీవపామివేతి. ఋ. 5, 4, 23.

ఓ ఇంద్రుడా! మేము నీకు జేయు స్తుతులతో వచ్చి మేమిచ్చు హవిర్భాగము గొని అశ్వాదులచే సంస్కరింప బడినవను జాలప్రీతితో ననుభవింపుము. ఎటులన మేనమామ కూతురిని బెండ్లి జేసికొనిన మేనల్లునివలెను, మేనత్తకూతురిని జేసుకొనిన మేనల్లునివలెను, తృప్తి పొందుము. అని ఇంద్రప్రార్థన. ఇది ఉపమానస్థానీయమగు ద్వివిధాచారమును సూచించుచున్నది. ఇందువలన ప్రాచీన కాలమునందు గూడ బాంధవ్యము వాతప్పులేని చోటను జేసుకొనిరనియు, ద్రవ్యాశ దూరబంధువులతో సంబంధము చేసికొనకుండుటగూడ నుండెననియు దెల్లంబు. కాని మన్వాదిస్మృతుల కాలములో వానినిందజూడ నట్టి సంబంధమువల్ల గలిగిన నష్టమరసి దానిని ప్రస్తుతపు ఆచారముక్రింద మార్చిరని యూహింపనగు. వివాహకాల నియమము శ్రుతులలో నాకగుపడలేదు. వివాహమంత్రములు జూచినచో వధూవరులు వానియర్థమును దెలుసుకొని దీక్ష వహింపవలయునని యగపడు. ఎప్పుడు బాల్యవివాహాచారము ఉద్భవించినదో యిక దెలుసుకొనదగియున్నది. మఱియు ఋగ్వేదములోని తృతీయాష్టక షష్ఠాధ్యాయగతమగు 12వ వర్గములోని 9వ ఋక్కు.

శ్రు॥ భూయసావస్నమచరత్కనీయో విక్రీతో॥

అను నీవాక్యమువల్ల స్పష్టముగ క్రయవిక్రయరూపమగు వాణిజ్యము వ్యక్తీకరింపబడెను. అథర్వణసంహితలో పుత్రసంతానమునకు, కృషికి, పశ్వశ్వాదివృద్ధికి, వాణిజ్యలాభమునకు, మంత్రానుష్ఠానంబులు విశేషముగ జెప్పబడినవి. మనుస్మృతిలో స్పష్టముగ విద్యా, శిల్పము, భృతి, సేవ, గోరక్షణము, వాణిజ్యము, వ్యవసాయము, ఆయుధభిక్షము, కుసీదములవల్ల జీవనము చేయవగునని యున్నది. ఋగ్వేదప్రథమాష్టక ద్వితీయాధ్యాయమందలి,

శ్రు॥ వేదాయోవీనాం పదమంతరిక్షేణపతతాం: వేదనావఃసముద్రియ ఇతి॥

అష్టమాష్టక ద్వితీయాధ్యాయమందలి,

శ్రు॥ క్షైవీంనావంసక్త్వితా్రి ఇత్యాది॥

మంత్రములలో నౌకాయానాది వర్తక వ్యాపారములు సూచింపబడినవి. బర్మాయవనదేశముల రాకపోకలకు గంగానదీతరణమునకు నావయాత్ర శ్రుతులందేగాదు స్మృతియందు గూడ నగుపడుచున్నది. పరాశరస్మృతి విశేషములను వార్ధి ముతరి నావయాత్ర ఔత్తరీయశిష్టులచే బరిగృహీతముగనుక వారికది దూష్యము గాదని బోధాయన వాక్యమున కనుకూలముగ మాధవులు సముద్రయానమున కనుజ్ఞనిచ్చిరి. యుద్ధసామగ్రి వేదత్రయమునందు విరళముగను అధర్వణమునందు విశేషముగను ఉపపాదింపబడినది. శస్త్రాస్త్రప్రయోగములు సరహస్యములతో దురీయవేదమునందు జెప్పబడియున్నవి. తురీయవేదమన అధర్వణవేదమని యన్నదగును. ఈశస్త్రాస్త్రవిద్య భారతయుద్ధముతో దుదముట్టె. ఋగ్వేద పంచమాష్టక ప్రథమాధ్యాయములోని 19వ వర్గములో 1వ ఋక్కునందు లోహమయకవచమును దొడుగుకొని గుప్తగాత్రుడై శత్రుపరాజయమునకై యుద్యుతుడైనరాజు ధనుర్బాణపాణులగు సైనికులు ఇటుల వర్ణింపబడిరి.

శ్రు॥ జీమూతస్యేవభవతి ప్రతీకం యద్వర్మీయాతి సముదముపస్థే! అనావిద్ధయాతన్వా జయత్వం సత్వావర్మణో మహిమాపిపర్తు॥

ఓరాజా కవచముదొడుగుకొని యుద్ధమధ్యమందు బోవుచున్నప్పుడు నీదేహము మేఘమువలెనున్నది. ఎండకాలమునందలి తాపమునుహరింపగలిగి శీతలజలపూరితమగు మేఘమువలె పరరాజ పరితాపకరమై శౌర్యపూర్ణమైనను నీలలోహిత కవచావృతమగు నీదేహమువల్లగ ప్రజానుగ్రహోన్ముఖమై యున్నది. మఱియు ఋగ్వేదములో 8, 6, 28,

11, 4, 2, 8, 4, ఇంద్రాగ్ని దేవతలను యుద్ధమందు సహాయము చేయమని నార్యులు వేడినట్లున్నది. కృష్ణయజుస్సంహితా ప్రథమకాండ అష్టమప్రశ్నలోని 9వ అనువాకములో రాజసూయ యజ్ఞమున కంగముగ రత్నిహోమమను కర్మము.

శ్రు॥ బార్హస్పత్యం చరుం నిర్వపతి॥

ఇత్యాది వాక్యముచే విధింపబడినది. ఆకర్మ 12 పగళ్ళలో జేయ సాధ్యము. మొదటినాడు యజమానుడగు రాజు బ్రాహ్మణగృహమునకు వెళ్ళి బృహస్పతి చరువుచే దేవతను పూజించి తెల్లనిపిరుదుగల యెద్దును యజ్ఞాంగదక్షిణముగ వతనికి నిచ్చును. పిదప 2వ నాడు క్షత్రియ గృహమునకు, 3వ నాడు పట్టపుదేవియగు మహిషీగృహమునకు, 4వ నాడు ప్రియురాలగు రాజభార్యయైన వావాతయింటికి, 5వ నాడు అప్రియురాలగు రాజపత్నియైన పరివృక్తయింటికి, 6వ నాడు సేనాపతి యింటికి, 7వ నాడు సారథియింటికి, 8వ నాడు అంతఃపురాధ్యక్షుని యింటికి, 9వ నాడు గ్రామముఖసభ యనబడు గ్రామణియింటికి, 10వ నాడు కోశాధ్యక్షునియింటికి, 11వ నాడు ప్రజలవల్ల నారవభాగము పన్ను వసూలుచేయునట్టి భాగదుఘునింటికి, 12వ నాడు ద్యూతకారునియింటికి బోయి శ్రుత్యుక్తప్రకారము ఆయాదేవతలకు నాయాయిండ్లలో యజమానుడు పూజచేయవలయునని శ్రుతిలోనున్నది. మరియు ఛాందోగ్య సప్తమప్రపాఠకములో సనత్కుమార బ్రహ్మర్షులు నారదునకు నామాద్యుపాసన లుపదేశించినట్లున్నది. దాని ప్రథమఖండలో నధ్యాత్మ విద్యాగ్రహణయోగ్యతను బరీక్షించుటకు గురువు శిష్యుని నీవేవిద్యలను నేర్చితివని యడుగ రెండవ వాక్యములో నారదులిట్లు నుడివెను,

శ్రు॥ సహోవాచర్గ్వేదం భగవోధ్యేమి యజుర్వేదగ్ం సామవేద
మాథర్వణం పఞ్చమం వేదానాంవేదం పిత్ర్యగ్ం రాశిందైవం
నిధింవాకో వాక్యమేకాయనం దేవవిద్యాం బ్రహ్మవిద్యాం భూ

తపవిద్యాం క్షత్రవిద్యాం నక్షత్రవిద్యాం సర్పజన విద్యామేతద్భగవోఽధ్యేమి॥

శ్రీభగవంతుడా ఋగ్యజుర్వేద సామాథర్వణ మహాభారతములను, వ్యాకరణమును, శ్రాద్ధకల్పమును, గణితమును, ఉత్పాతజ్ఞానమును, మహాకాలాదినిధిశాస్త్రమును, తర్కశాస్త్రమును, నీతిశాస్త్రమును, నిరుక్తమును, వేదాంగములగు శిక్షాకల్పచ్ఛందమును, భూతతంత్రమును, ధనుర్వేదమును, జ్యోతిషమును, సర్పవిద్యయగు గారుడమును, కుంకుమాదిసంపాదనమును, నృత్యగీత వాద్య శిల్పాదివిజ్ఞానములను నేను జదివినాను. అని నారదులు జెప్పుటచే ఆకాలపు ఆర్యులలో సర్వత్ర విద్య సాధారణమైనదిగా యుండెనని యన్నవలయును. మఱియు ఈశ్రుతిస్మృతి వాక్యజాలముచే నప్పటి యార్యజనులు తేజోవంతులు. బహువేదశాస్త్రద్రష్టలు, ప్రజాపాలనదక్షులు, దీనరక్షకులు, సన్మార్గప్రవర్తకులు, శూరులు, శత్రుపరాజయకుశలులు, సర్వసుఖములతో విజయసుఖేచ్ఛులు. మహోదారచరిత్రులు అని గోచరింపగలదు. రెండియు లోకోపద్రవకారకులగు చోర, జార, పిశున, పాషండులని నిగ్రహించి దేశభ్రష్టవనము జేయు క్రూరకళులులను సంహరించి నిజకుటుంబమునువలె ప్రజలను సన్మార్గప్రవర్తనమునందుండునట్లు పాలించి ప్రజారాధనముజేసి స్వస్థమనస్కులై రాజులు రాజసూయాది మహాక్రతువులను జేసిరని ఋగ్వేదాదులలో నక్కడక్కడ ప్రశంసింపబడెను. రాజనీతి యథర్వవేద శుక్రనీతికామందకీ మన్వాది స్మృత్యాదులలో మెండుగ నుండుటంబట్టియు బ్రాహ్మణాదులకట్టి వ్యాసంగము హెచ్చుగానుండుటవలనను పురాణార్యులు ఆరణ్యక పశుప్రాయులు కారనియు, ఐహికాముష్మిక వ్యవహారదక్షులనియు, నాగరిక విశిష్టులనియు, విస్పష్టముగ నరయనగునని శ్రుతిస్మృత్యాదు లుద్ఘోషించు చున్నవి. కాని వారికప్పటివారికంటె బరలోకచింత యెక్కువగాన నింత నాగరికత లేకుండెననియు దెలియనగు. ఇంతియేగాక పూర్వులకు గలిగిన అసామార్థ్యములను ఇప్పుడు మనము జెప్పినయెడల ఇట్టి సామర్థ్యములుగూడ

లోకములో నుండునాయని విశ్వసింప దగనియట్లుండును. అట్టిసామర్థ్యముతో జేసినకార్యములలో అతిప్రాచీనమైన కార్యమొక్కటిగలదు. అదియేదియన్నను సముద్రమదనము. ఇది విష్ణుపురాణములో మొదటియంశములో తొమ్మిదవయధ్యాయమున తెలియచేయబడినది.

శ్లో॥ నానౌషధీస్సమానీయ దేవదైత్యదానవాః। క్షిప్త్వాక్షీరాబ్ధిపయసి శరదభ్రామలత్విషి। మన్థానం మందరంకృత్వాయోక్త్రింకృత్వాచవాసుకిం। తతోమదితుమారబ్ధా మైత్రేయతరసామృతమ్। విబుధాస్సహితా స్సర్వేయతః పుచ్ఛంతతః కృతాః। కృష్ణేనవాసుకేర్దైత్యాః పూర్వకాయేనివేశితాః। తేతస్యముఖనిశ్వాస వహ్నినోపహతత్విషః। నిస్తేజసోసురాస్సర్వే బభూవురమితౌజసః। తేనైవముఖనిశ్వాస వాయునాస్తబలాహకైః పుచ్ఛప్రవేశే వర్షద్భిస్తథాచాప్యాయితాస్సురాః। క్షీరోదమధ్యే భగవాన్ కూర్మరూపీ స్వయంహరిః మందరాద్రే రధిష్ఠానం భ్రమతోభూన్మహామునే॥

అని మొదలుపెట్టి జెప్పబడినది. దేవతలు దైత్యులును దానవులును గూడి మూడుజాతులవారును, అనేకములగు ఓషధులను దెచ్చి శరత్కాలమేఘమువలె తెల్లగానుండెడి క్షీరసముద్రోదకమున బడవైచిరి. అప్పుడు మంధరపర్వతమును కవ్వముగాను, వాసుగుని కవ్వపుత్రాడుగాను చేసిరి. అటుపైని అమృతమును తీయుచుటకు తలపడిరి. దేవుడు వాసుకియొక్క తోకవైపున దేవతలను ముఖమువైపున దైత్యదానవులను ఉంచెను. ఆదైత్యదానవులు వాసుకి నోటియూర్పునబుట్టుచుండిన సెగ దెబ్బతగిలి వాడిపోవుచుండిరి. ఈ వేడియూర్పుచేతనే మేఘములన్నియును తోకవైపునకు పసరబడి దేవతలపైని చల్లగా వర్షము కురియుచుండెను. మందరపర్వతము మునిగిపోకుండుటకు భగవంతుడు కూర్మరూపియై దానిక్రింద నుండి ఆమందరమును ధరించుచుండెను.

ఈసముద్రమథన వృత్తాంతము మహాభారతమున ఆదిపర్వములోకూడ పదియేడవయధ్యాయమున తెలియజేయబడినది. ఐతిహాసికసిద్ధాంతమువారు ఇది యిట్లు పూర్వము జరిగిన వ్యాపారమని చెప్పుదురు. ఇది అతిమానుష వ్యాపారముగాదా దీనివలన వీరిజ్ఞానాతిశయము స్పష్టపడుచున్నదిగదా. నైరుక్త సిద్ధాంతానుసారమున ఇది మన పూర్వులగు దేవతలును అసురులును గూడి అమృతము అనగా మరణము లేకపోవుటయనెడి మోక్షమును చెందుటకై చేసిన గొప్పయాలోచన. ఇందు క్షీరసముద్రమనునది పరతత్త్వము. మందరపర్వతమనునది వారిబుద్ధి. దానిచేత తరుచుటయనగా విమర్శించుట అని యిట్లు మిగిలినవానినిగూడ నిరూపింపవచ్చును.

ఈనైరుక్త సిద్ధాంతముచొప్పున నాలోచించినచో మనవారికిగల జ్ఞానాతిశయము సుస్పష్టమగుచున్నదిగదా జ్ఞానమనునది మోక్షమునుగూర్చినదనియును విజ్ఞానమనునది శిల్పాదులనుగూర్చినదనియును అరంభముననే జెప్పబడియెగదా. ఇట్లు జ్ఞానవిషయముననే విచారము చేసెడి మనప్రాచీనులకు బ్రహ్మవాదులని పేరుగలిగియుండెను. కావుననే శ్వేతాశ్వతరోపనిషదారంభమున, శ్రు॥ బ్రహ్మవాదినోవదంతి॥ బ్రహ్మవాదులు చెప్పుచున్నారు. అనువాక్యము వ్రాయబడియున్నది. మనప్రాచీనులు లోకాంతరమునకు వెడలి మరల ఈలోకమునకువచ్చెడి సామర్థ్యముకలవారై యుండిరి.

కావుననే మహాభారతము సభాపర్వమున నారదుడను దేవర్షి లోకపాలుల సభలనన్నిటిని వర్ణించి పండ్రెండవ యధ్యాయమున పాండుమహారాజు స్వర్గస్థుండై ధర్మరాజునకు పంపినవృత్తాంతమును తెలియజేసెను. ఇదిగాక లోమశమహాముని అర్జునుడు మొదలగు వారు దేవలోకమునకు బోయినట్లుకూడ భారతములోనే వ్రాయబడియున్నది.

ఇపుడుగూడ మెస్మరిజమ్ అను విద్యలో ఒక్కని మెస్మరైజ్ చేసి ఆజీవుని శరీరములోనుండి వెలికితీసి తన ఇష్టమువచ్చిన స్థలమునకునడపించుట జరుగుచున్నట్లు ఇంగ్లీషుగ్రంధములవలననే కానవచ్చుచున్నది.

ఇందువలన తనయాత్మనుగూడ వెలికిదీసి లోకాంతరములకు నడిపించెడి శక్తి యుండవచ్చునని యూహించుటకు అవకాశము కలిగి యున్నది.

ఇందుకు దృష్టాంతముగా శంకరాచార్యులవారు తమ శరీరము నుండి ఆత్మను లింగశరీరముతో గూడ యోగశక్తిచేత పైకిదీసి మరి యొక్క శరీరమున బ్రవేశపెట్టినట్లు మాధవాచార్య విరచిత శంకర విజయమున తొమ్మిదవసర్గమున జెప్పబడినది.

ఇదిగాక కొందరుఋషులు ఈభూలోకమున ఆకాశమార్గమున తిరుగుచుండిరి. వారికి చారణులనిపేరు. ఈయంశము రామాయణము సుందరాకాండమున 55 వ సర్గమున స్పష్టమగును.

ఆరామాయణములోని ఆసర్గవలననే శ్రీరాములవారి కాలమునకే శకున శాస్త్రము సుప్రసిద్ధముగ నున్నట్లు కానబడు చున్నది. ఆ సర్గమున.

శ్లో॥ సనిమిత్తైశ్చ దృష్టార్థైః॥

అను శ్లోకమున్నదిగదా నిమిత్తములనగా శకునములు.

ఇదిగాక శ్రీమద్రామాయణముననే త్రిజటకు స్వప్నమయ్యెనని యును ఆస్వప్నమువలన శ్రీరామమూర్తికి క్షేమము కలుగుటయు రాక్షసులకు కీడు కలుగుటయు స్ఫుటమగుచున్నదనియును త్రిజట చెలులకొసెననియును గూడ వ్రాయబడియున్నది. దీనివలన స్వప్నశాస్త్రముగూడ నప్పటికే వాడుకలోనున్నట్లు కానబడుచున్నది.

ఇదిగాక విశ్వామిత్రుడు శ్రీరామలక్ష్మణులను తన యజ్ఞసంరక్షణమునకు తీసుకొని వెడలునప్పుడు వారలకు మార్గాయాసంబును ఆకలి యును దప్పికయును లేకుండుటకు బలయునతి బలయుననిమెడి రెండు విద్యల నుపదేశించెనని రామాయణము బాలకాండము 22 వ సర్గమునం జెప్పబడియున్నది.

ఇవి మంత్రములనియును ఈమంత్రములకిట్టి సామర్థ్యముకలదనియును నమ్మనివారుకూడ అట్టి ఓషధీ విశేషములను వారికి యిచ్చియుందురనివిశ్వసించుటకు అవకాశముకలదు. ఎట్లంటేని ఇప్పుడు దక్షిణఅమెరికాఖండంబునకొక్కా అని యొక్క యోషధికనుగొనబడెనని అధికారముతోగూడిన ఆకులుకలది. దానిఆకులకు సున్నమును మొదలగునవిపూసి ఆయాకులను నమిలినచో ఆకలికలుగదు. గనులు మొదలగువానిని త్రవ్వినప్పటికిని కొండలు మొదలగు వానిని ఎక్కినప్పటికిని నిట్టూర్పుగలుగదు. ఈయోషధివల్ల జేయబడిన కొకైన్ అనెడిసత్తును నీటితోగలపి మన యవయవములకు వేనికైనను వ్రాసినయెడల ఆస్థలమున కత్తితోకోసినను మనకు తెలియదు. పూర్వము సుప్రసిద్ధముగానుండిన ద్రోణాచలాదులలో నెట్టియోషధులుండినవో మనకు తెలియదుగదా ఇందుచేతను,

సంజీవిని యున్నదనుటకూడ విశ్వసింపదగి యున్నది వైద్యశాస్త్రమున చరక సుశ్రుత రసార్ణవాది గ్రంథములయందు దివ్యౌషధిప్రకరణమని యొక్క ప్రకరణముకలదు. దానిలో అనేకదివ్యౌషధులు చెప్పబడినవి. వానిలక్షణములను వానిగుణములనుగూడ ఆగ్రంథము అవలననే చెప్పబడి యున్నవి.

మనపూర్వులు మృతసంజీవియనువిద్యను ఎఱిగినట్లుకూడ భారతములో నాదిపర్వమున 68వ అధ్యాయమున కానబడుచున్నది.

ఈకలియుగముననే పుట్టిన సిద్ధనాగార్జున తంత్రమని పేరుగల కక్షపుటమునగూడ నీవిద్యవ్రాయబడియున్నది. అయితే ఈవిద్యపూర్వముండెనని నమ్మించుటకు ఇప్పటికుండెడు సాధన సామగ్రులు చాలవు. క్రమముగామాత్రము ఈవిద్య పూర్వముండెనని నమ్మింపదగిన నిదర్శనములు లభింపవచ్చునని తోచుచున్నది.

తిరస్కరణియను మరియొక్క విద్యకూడా నుండెనని నలచరిత్రమున సుస్పష్టమేకదా, ఈవిద్యయే అదృశ్యకరణమనుపేరున సిద్ధనాగార్జున తంత్రమునకూడ కానబడుచున్నది.

ఇప్పుడు యూరోపియన్ పండితులు బెల్లూన్ అని యొక్క వ్యో మయానమును కల్పించియున్నారు. అది గాలికి పరాధీనమై ఎటుగాలి కొట్టునో అటునడుచుచున్నది. గాని లెస్సగా యథేష్టముగానడిపించు టకు శక్యముకాకున్నది.

పూర్వకాలమున యథేష్టముగా నడిపింపదగిన విమానములను మనపూర్వులు వాడుకజేసిరి. అందుకు నిదర్శనము ఉపరిచరవసువు ఇంద్రునిచే నీయబడిన విమానదర్శనము కలవాడై ఆకాశమునసంచరింపు చుండెనని మహాభారతమున ఆదిపర్వములోనున్న వృత్తాంతమును అం దరు గుర్తెరిగియేయున్నారు. ఇంతమారుమూలలలో వెదుకనేల శ్రీరా మమూర్తి పుష్పకముమీద అయోధ్యానగరమును చేరలేదా.

మనప్రాచీనులకు దివ్యదృష్టియనియొక్క విద్యకూడకలదు. దా నింబట్టి వారు వారలకండ్లకు కానరానివానింగూడ తెలుసుకొను చుం డిరి. కావుననే మహాభారతము ఆదిపర్వమున శకుంతలను దుష్యంతు డు పరిగ్రహించిన యంశమును తరువాత తనయాశ్రమమునకుజేరికణ్వ మహాముని దివ్యదృష్టిచేత కనుగొనెనని వ్రాయబడినది.

ఇవిగాక అక్షయహృదయమనియును, అశ్వహృదయమనియును, రెండువిద్యలు మనప్రాచీనార్యులలో గలిగి యుండెను. అందు అక్ష యహృదయమను నది తాడిచెట్టునుజూచి దానిలో నొక్కొక్క కొమ్మ కు ఆకులు పూవులు కాయలు మొదలగునవి ఎన్నెన్ని కలవో కనుగొను ట. దీనిని నలమహారాజునకు ఋతుపర్ణుడు ఉపదేశించెను. ఈవిద్యను ధర్మరాజునకు బృహదశ్వుడుపదేశించినట్లుగూడ భారతము అరణ్యపర్వ మువల్లనే తెల్లంబగుచున్నది. అశ్వహృదయమనగా అశ్వముయొక్క ఉద్దేశ్యమును కనిపెట్టుటయు దానికి తనహృదయమును తెలియజేసి త నయిచ్ఛవచ్చునట్లు దానిని నడిపించుటయు మొదలగునది. దీనిని నల మహారాజెరిగి యుండెను.

అర్జునుడు పిడుగును తనచేత దొన్నెలో నిమిడ్చెననికూడ భారతమున వ్రాయబడియున్నది.

ఇవన్నియు నుండ నిందుమనప్రాచీనులు కల్పించిన లిపివంటి పరిశుద్ధమైనలిపి ఈభూమండలమున మఱియేదేశము నైనంగలదా.

ఇప్పుడు నాగరికతలకు చరమావధిగాతలబడుచున్న స్త్రీవిద్యాభ్యాసము మనప్రాచీనులలో కలిగి యుండెనను విషయము నింతకు బూర్వమే గ్రహించితిమి అయినను మరియొకని దర్శనము జూడుడీ. మేన, వైతరుణీ అను నీయిద్దరు స్త్రీలు బ్రహ్మవాదినులై యుండిరని విష్ణుపురాణముల మొదటి యంశములో పదవ యధ్యాయమున జెప్పబడి యున్నది. ఇట్టివి మన ప్రాచీనుల జ్ఞానాతిశయమునకు ధ్వజములు గానున్నవని గుర్తెరుగతగి యున్నవి.

9 ఆర్యజనుల మతాచార వ్యవహారముల జూడుడీ. సంహితలో ప్రాయికముగ అగ్నింద్ర మిత్ర వరుణ విష్ణు గరుత్మాన్ రుద్ర వాయు సూర్యచంద్రులలోనగు దేవతలనుగూర్చి పూజలుగల కర్మలుజెప్ప బడినవి దీనినిబట్టి అధిభూత అధిదైవముల స్తోత్రములు వేదమందు మెండుగలవనియు. వానియనుగ్రహముచే నార్యులకార్య నిర్వాహణమయ్యెననియు దెలియవచ్చుచున్నది. ఉత్తరహిందూదేశములోని సింధుగంగానద్యాదిప్రాంతములను నాక్రమించిన పిదప వసుగర్భయగు భూమి విశేషఫలవంతమై యుండుటబట్టి హాయిగా యజ్ఞాదులచే దైవారాధన చేయుటకు ఐహికాముష్మికాభ్యుదయముల ననుభవించుటకు వీలు గలిగె. దీనిచే బ్రతి పుట్టను జెట్టును వారు దైవసమానముగ జూచిరనిభ్రమపడవలదు. ఈశ్వరవిభూతి సర్వత్ర చరాచర ప్రపంచమునందు వ్యాపించెననుసంగతి ఆర్యులకు దెల్లంబు. ఋగ్వేదస్థపురుషసూక్తము యజుర్గత రుద్రాధ్యాయము జగదీశ్వర సార్వాత్మ్యమును లెస్సగ బోధించుచున్నవి. ఈశ్వరసర్వవ్యాప్తి యితరమతగ్రంథములలో నింతగ జెప్పబడలేదని పాశ్చాత్యులుగూడ నొప్పియున్నారు. ఇంకొకవిశేషమే

మన ప్రతివస్తువునకు అధిదేవత యున్నది. దానియనుగ్రహము చేతనే
ఫలములభించును. అనుసంగతి సంహితాభాగమువల్ల దెలియనగు. అ
నగా చేతనాచేతనములకు సంబంధము అనిర్వచనీయమనుట వేదత్రయ
మందున్న కర్మాంగావబద్ధోపాసనలను, అధర్వవేద ఋగర్థములను అ
రసినచో బ్రపంచములో మనకగుపడని మితిలేని శక్తిమత్తులగు దేవతు
లున్నవనుట యొప్పనగు. ఈయాశయము జైమినిసమ్మతము గాకున్న
ను బాదరాయణాభి మతము పారిచార్యస్వీకృతము వృద్ధపరంపరాగత
ము. మఱియు నింద్రుడు మొదలగు దేవతులు వివిధరూపము గలిగినను
వారియందు చరాచరాత్మకమగు జగత్తునందు అనువృత్తముగ బ్రవ
హించుచున్న చైతన్యము ఒక్కటియని ఋక్సంహితలో నున్నది.

> ఇంద్రం మిత్రం వరుణ మగ్నిమాహు రథోదివ్యః సుపర్ణో గరు
> త్మాన్ । ఏకంసద్విప్రా బహుధావదంత్యగ్నిం యమంమాత
> రిశ్వా నమాహుః॥
>
> తదేవాగ్ని స్తద్వాయు స్తత్సూర్య స్తదు చంద్రమాః। తదేవ శు
> క్రమమృతం తద్బ్రహ్మతదాపః సప్రజాపతిః॥
>
> సబ్రహ్మసశివః సేంద్రః సోక్షరః పరమస్స్వరాట్ సఏవ విష్ణుః స
> ప్రాణః సకాలోగ్నిః సచంద్రమాః॥

అను నీరెండువాక్యములు నారాయణములోనున్నవి. ఇత్యాది
శ్రుతి తాత్పర్యమేమన అగ్న్యాదిదేవతలు పృథగుపాస్యులు పృథక్ఫల
దాయకులుగాన ఒకరికంటె నొకరువేరని తలంచదగని అభ్రిమ నివా
రణమును శ్రుతి యేకకంఠరవమున జెప్పినను రాగద్వేషాభిభూతులై
ద్వైతాద్వైత విశిష్టాద్వైతాది మతస్థులు తత్వమునుగూర్చి కలహిం
చిరి. ప్రథమము అగ్న్యుపాసనను తత్సంబంధులగు దేవతల ఉపాసన
లను తదనంతరము మిత్రోపాసనను తత్సంబంధదేవతల ఉపాసనలను చె
ప్పి వారిద్దరు వరుసగ రుద్ర విష్ణు గణదేవతలు అనినుడివి ఈరెండు శివ
శక్తులగు నెడతెగని జంటలు తుదకు వీనికి నామమాత్రభేదమని చెప్పి

వీని ప్రకృతియగు చైతన్యము ఏకమేయనియు దానికి మహర్షులు అనే
కనామములిడిరనియు దెలియునగునని శ్రుతి పలుకుచున్నదని కొందరం
దురు. ఈయర్థమే వేదాంతములను నుపనిషత్తులలో లెస్సగ ప్రతిపా
దింప బడియె. కాన వేదతాత్పర్యమేమన ఒకఆత్మయే స్థావరజంగమ
రూపములగు సర్వభూతములందు గూఢముగనున్నను చిత్తమను నుపా
ధి విశేషతారతమ్యము ననుసరించి కూటస్థనిత్యుడు ఏకరూపుడగు ఆ
త్మతారత మైశ్వర్యశక్తి విశేషము గలిగియున్నాడని తస్యయ ఆత్మాన
మావిస్తరాంవేద లోనుగాగల ఐతరేయ బ్రాహ్మణాది శ్రుతులు చెప్పు
చున్నవియట. సూక్ష్మబుద్ధితో నాలోచించిన నీరెండుమతములు ప్రథ
మమతముతో సంక్రమింపజేయనగు. ఏకమైన బ్రహ్మయే అనంతదేవ
తారూపములైనటులు వానికి భిన్ననామములు ఉపాసనార్థ మియ్యబడి
నట్లు రెండభిప్రాయములకు సామరస్యము చేయుచు వాజసేయశ్రుతి జె
ప్పుచున్నది. బృహదారణ్యక పంచమాధ్యాయ నవమ బ్రాహ్మణ
ములోని మొదటి 9 వాక్యములజూడనగు. దీనికి తెలుగు తాత్పర్యమే
మన జనకసభలో గార్గి ప్రశ్నానంతరము శకల పుత్రుడగు విదగ్ధుడ
ను శాకల్యుడు ఓయాజ్ఞవల్క్యుడా దేవతలెందరని ప్రశ్నజేసెను. యా
జ్ఞవల్క్యుడు ఓ శాకల్యుడా వైశ్వదేవమను శస్త్రము నివిత్తను ఛంద
స్సునందు జెప్పబడినది. దానిలో నెన్నిపదములున్నవో అన్నిసంఖ్యలు
గలదేవతలను ఉపాసింపనగుననియెను. అంత శాకల్యుడు నివిత్తసమం
త్రమందు ఎన్ని దేవతలు జెప్పబడినవి అని యడుగ యాజ్ఞవల్క్యుడు
చెప్పినదేమన 3033003 అనియె శాకల్యుడు ఎందరుదేవతలుఅని తిరిగి
యాజ్ఞవల్క్యునడుగ 33 గ్గురని యతడు జవాబిచ్చెను. తిరిగి దేవత
లెందరని అయిదుసార్లు ప్రశ్నచేయ ఆరుగురనియు, ముగ్గురనియు, ఇ
ద్దఱనియు, ఒకటిన్నరనియు, తుదకొక్క దేవతనియు యాజ్ఞవల్క్యుడు
జవాబిచ్చెను. అంత శాకల్యుడు సరేయని మూడువందల మూడు
మూడువేల మూడు సంఖ్యగల దేవతలెక తమతే వరూపము గలవా
రని ప్రశ్నవేసెను.

1 పూర్వోక్తదేవతలు 33 దేవతల విభూతులేయనియు నిజము గా ముప్పదిముగ్గురే దేవతులనియు యాజ్ఞవల్క్యుడు చెప్పెను. అంత శాకల్యుడు 33 గ్గురు దేవతలెవరని యడుగ అష్టవసువులు ఏకాదశ రుద్రులు ద్వాదశాదిత్యులు వీరందరు కలసి ముప్పదియొక్కరు ఇంద్రుడు ప్రజాపతి కలిసి ముప్పదిముగ్గురు దేవతులని యాజ్ఞవల్క్యుడుపలికెను.

2 ఆఅష్టవసువు లెవరని శాకల్యుడడుగ అగ్ని, భూమి, వాయువు, ఆకాశము, సూర్యుడు, ద్యులోకము, చంద్రుడు, నక్షత్రములు, ఈయెనిమిదింటియందు వసువను ధనరూపమగు సర్వజగత్తు ఉంచబడి నదిగాన వీనిని అష్టవసువులనుదురు. అనియాజ్ఞవల్క్యుడు ప్రత్యుత్తరమిచ్చెను.

3 ఆరుద్రు లెవరనియడుగ పురుషుని కర్మజ్ఞానేంద్రియములగు పదిప్రాణములు మనసుకలిసి ఏకాదశరుద్రులు. ఈపదునొకండు మరణమునుబొందు శరీరమును విడువగానే ఆపురుషునిగూర్చి తత్సంబంధులు ఏడ్చుటవలన వానికి రుద్రులను నామముువచ్చెను. అని శాకల్యునితో యాజ్ఞవల్క్యుడనెను.

4 ఆద్వాదశాదిత్యు లెవరను ప్రశ్నకు సంవత్సరాంగములగు 12 నెలలు ద్వాదశాదిత్యులు. ప్రాణులఆయుః కర్మఫలములను ఇవిగ్రహించుచున్నవిగాన వీనికి ఆదిత్యులనామము వచ్చెను. అని ప్రతివచనమీయబడెను.

5. ఇంద్రప్రజాపతు లెవరని ప్రశ్న వేయగా స్తనయిత్నులే అనగా ఉరుము, ఇంద్రుడు, యజ్ఞమే ప్రజాపతి అని ప్రత్యుత్తరమియ్యా దానితో తృప్తిజెందక ఉరుము యజ్ఞము నేమని యడుగ వజ్రమే ఉరుమనియు, పశువే యజ్ఞమనియు, పశువన్నను శ్రీర్హి పశవః అను శృత్యర్థానుసారముగ సంపదయే పశువనియు, యాజ్ఞవల్క్యుడు శాకల్యునితో బలికెను.

6. ఆరుగురని యంటివే అవి యేవియని ప్రశ్న వేయగ అగ్ని, భూమి, వాయువు, అంతరిక్షము, సూర్యుడు, ద్యులోకము, ఇవిఆ ఉఅనియు ఇదివరకు జెప్పబడిన ముప్పదిమూగ్గురే ఈఆరుగురగు చున్నారనియు అనెను.

7 ఆముగ్గురు దేవతులు ఎవరను ప్రశ్నకు నీమూడులోకములే ఈ మూడు దేవతలలోనే సమస్త దేవతులు ఆవిర్భవించి యున్నారనియు జెప్పెను. ఆయిద్దరు దేవతులెవరను ప్రశ్నకు అన్నము, ప్రాణము, అనియుత్తరము. ఒకటిన్నరెవరనుటకున వాయువు అని బదులుజెప్పెను.

8 ఒకటియగు వాయువు, ఒకటిన్నరయెట్లయ్యె అను ప్రశ్నకు సమస్తసృష్టిజాలము సూత్రాత్మయగు వాయువువల్ల వృద్ధి బొందింపబడుచున్నది గాన నాదేవతను ఒకటిన్నర యనబడునని యుత్తరమని యాజ్ఞవల్క్యుడనెను. ఒక్కండగు దేవుడెవడనిన ప్రాణమనగ ప్రాణమే బ్రహ్మమగు తత్ అని చెప్పబడెననియె.

9 పరోక్ష వాచకమగు తత్పదము బ్రహ్మకు ఛాందోగ్య షష్ఠమందు బ్రయోగింపబడెను.

ఇందులకు సంస్కృతమునయుండు ఉపనిషద్వాక్యములనుగనుడీ.

అథహైనం విదగ్ధః శాకల్యః పప్రచ్ఛకతి దేవా యాజ్ఞవల్క్యేతి। సహైవతన్నెవవిదా ప్రపేదేయావన్తో వైశ్వదేవస్యనివిద్యుచ్యన్తేత్రయశ్చత్రీచ శతాత్రయశ్చత్రీచ సహస్రేత్యోమితి హోవాచకత్యేవ దేవాయాజ్ఞవల్క్యేతిత్రయస్త్రింగ్ శదిత్యోమితి హోవాచకత్యేవ దేవాయాజ్ఞవల్క్యేతి షడిత్యోమితి హోవాచకత్యేవ దేవాయాజ్ఞ వల్క్యేతిత్రయ ఇత్యోమితి హోవాచకత్యేవదేవాయాజ్ఞ వల్క్యేతి ద్వావిత్యోమితి హోవాచకత్యేవ దేవాయాజ్ఞవల్క్యేత్యధ్యర్థ ఇత్యోమితి హోవాచకత్యేవ దేవాయాజ్ఞవల్క్యేత్యేకఇత్యోమితి హోవాచకతమేతేత్రయశ్చత్రీచ శతాత్రయశ్చత్రీచ సహస్రేతి॥

1 సహోవాచమహిమానఏ వైషామేతే త్రయస్త్రిగ్ శత్త్వేవదేవా
ఇతి కతమేతే త్రయస్త్రిగ్ శదిత్యష్టావసవ ఏకాదశరుద్రా ద్వాద
శాదిత్యా స్త ఏకత్రిగ్ం శదింద్రశ్చైవ ప్రజాపతిశ్చ త్రయస్త్రిగ్ం
శావితి॥

2 కతమేవసవ ఇత్యగ్నిశ్చ పృథివీచవాయుశ్చాంతరిక్షం చాదిత్య
శ్చద్యౌశ్చ చంద్రమాంశ్చ నక్షత్రాణిచైతే వసవ ఏతేషుహీదం
వసుసర్వగ్ం హితమితి తస్మాద్వసవఇతి॥

3 కతమేరుద్రా ఇతిదశమే పురుషేప్రాణా ఆత్మైకాదశస్తేయదా
స్మాచ్ఛరీరాన్మర్త్యా దుత్క్రామన్త్యథరోదయన్తి తద్యద్రోదయన్తి
తస్మాద్రుద్రాఇతి॥

4 కతమఆదిత్యా ఇతి ద్వాదశవై మాసాః సంవత్సరస్యైత ఆది
త్యా ఏతేహీదగ్ం సర్వమాదదానాయన్తి తస్మాదాదిత్యాఇతి॥

5 కతమఇంద్రః కతమప్రజాపతిరితి స్తనయిత్నురేవేంద్రో యజ్ఞః
ప్రజాపతిరితికతమ స్తనయిత్నురిత్యశనిరితి కతమోయజ్ఞ ఇతి
పశవ ఇతి॥

6 కతమేషడిత్యగ్నిశ్చ పృథివీచ వాయుశ్చాన్తరిక్షం చాదిత్యశ్చ
ద్యౌశ్చైతే షడేతేహీదగ్ం సర్వగ్ం షడితి॥

7 కతమేతే త్రయోదేవా ఇతికతమఏవత్రయోలోకా ఏషుహీమే సర్వే
దేవాఇతి॥

8 కతమతౌ ద్వౌ దేవావిత్యన్నంచైవ ప్రాణశ్చేతికతమోధ్యర్ధఇతి
యోయం పవత ఇతి॥

9 తదాహుర్యదయమేక ఇవైవపవతేథకథ మధ్యర్ధఇతి యదస్మిన్ని
దగ్ం సర్వమధ్యార్ధ్నోత్తే నాధ్యర్ధఇతి కతమఏకోదేవ ఇతిప్రాణ
ఇతిస బ్రహ్మత్యదిత్యాచక్షతే॥

అవిద్యావస్థలోను పాస్యోపాసకాది వ్యవహారముగలదు. ఇహి కాముష్మికాభ్యుదయముననుగోరి చేయు నుపాసనాదులు ప్రతీకములనబడు వానిలో నంతర్భావములు వ్రతాదులు గృహ గ్రామ దేవ పూజా రూపములగు దేవతార్చన విగ్రహారాధనములు పాశ్చాత్యపండిత శిరోమణియగు కార్లైయిలుచేసిన శూరారాధనమును గ్రంథమునుజూడనగు కాని ప్రకృత దేవళములలోని యాచారములుగొన్ని మామదికింపుగా లేవు. అవియపూర్వ ప్రమాణమూలకములు ఇంక గొన్ని యుపాసనములు క్రమముక్తిసాధనములగు దహరాదివిద్యలు వానిలో హృదయ పుండరీకాదులందలి తేజస్సు నీశ్వరునిగ భావనాధ్యానములు గలవు. వానివలన ముక్తిక్రమముగ గలుగు మరికొన్ని యుపాసనలగు ఉద్గీథాలు కర్మసమృద్ధిని జేయును. సామభక్తి విశేషము ఉద్గీథ యనబడును. దానియంగమగు ప్రణవమును ఆయుద్గీథ యే క్రతువునకంగమో దానిని జేయునప్పుడు ఉపాసించినచో యజమానునకు ఆయుపాసన ఫలాధిక్యమును సమకూర్చును. ఈశ్రౌతోపాసనల ననుసరించి వివిధస్మార్తాద్యుపాసనలు ఉపాస్యదైవమందు బుద్ధి గట్టిగ కుదురుటకు నార్యులేర్పరచిరి. నిర్గుణోపాసనలుగూడ శ్రుతులలో నున్నవి. వీనికన్నిటికి శిరోభూతము జ్ఞానగమ్యమగునది నిర్గుణబ్రహ్మము. కనుకనే బాదరాయణులు బ్రహ్మసూత్రములందు శివశక్తి విష్ణ్వాదిదేవతల నామము లుచ్చరింపక బ్రహ్మశబ్దమునుమాత్రము స్వీకరించిరి. అదియు దాహృత ఋగ్వాక్యాదుల ననుసరించినది. కాని సంస్కృతవ్యాకరణాది పాండిత్య బలముచే ద్రావిడ ప్రాణాయామము ననుసరించి యర్వాచీనులు సూత్రస్థ బ్రహ్మశబ్దము శివవిష్ణ్వాది పరములని తర్జన భర్జనపడి తాము మోహపడి యితరులను మోహపరచిరి. కొందరు ఋషులు కర్మజ్ఞాన సముచ్చయముచే మోక్ష మలవడునందురు. కొందరు భక్త్యైకసమధిగమము బ్రహ్మ మనుదురు. నారద శాండిల్యాది సూత్రముల జూడనగు. పరమాత్మ జీవాత్మలకు వ్యవహారదశలో భేదమున్నట్లు ఛాయగనుపించినను వాస్తవముగ భేదమేమాత్రము లేదనియు. అవి యొక్కరూపేయనియు ఈశ్వ

హాస్యము నరయుటయే మోక్షమనియు, నదిజ్ఞానైక సమధిగమమనియు, ముఖ్యోపనిషత్తులు స్పష్టముగ బలుకుచున్నవి. ఈయర్థమున్ను స్త్రీ శూద్ర ద్విజబంధువులకుగూడ జెప్పబడియుండెను. ఇందుచేతనేశ్రుత్యర్థము సర్వులకు దెలియగలందులకు స్థూణానిఖనన న్యాయముగ శ్రీమద్భాగవతమందు పురంజనోపాఖ్యానమనుకథ వ్రాయబడి దాని యర్థముకూడ నందే వ్యక్తీకరింపబడినది. పరమాత్మపురంజనుని రెండవయవతారమగు ప్రమదోత్తమయను స్త్రీని ఆత్మపురుషుడుకాడు. స్త్రీ కాదు అని ఓదార్చి జీవాత్మ పరమాత్ములకు లేశమైనను భేదము లేదని,

శ్లో॥ యదంతరంకురుతేతస్య భయంభవతి॥

అనువారుణోపనిషత్తున కనుకూలముగను ఇటుచెప్పెను.

శ్లో॥ అహాంభవాన్న చాన్యస్త్వంత్వ మేవాహం విచక్ష్వభో। ననౌ పశ్యంతికవ యశ్ఛింద్రంమనాగపి । యథాపురుష ఆత్మానమేక మాదర్శచక్షుషోః। ద్విధాభూతమవేక్షేత తథైవాంతర మావయోః॥ శ్రీమద్భాగవతము 4 స్కంధము 28వ అ. 62, 63 శ్లోకములు.

మఱియు ఇందుల కాంధ్రభాగవతముననున్న విషయముజూడుడీ.

ఏ నీవుగాని యన్యుండవుగావు నీవే నేగాని యన్యుండంగానిట్లెఱుంగుము. విద్వాంసులు మనయిద్దఱియందు నంతరంబు నీక్షింపరు. పురుషుండు తన్నొక్క-నే యాదర్శ చక్షువులందు భిన్న రూపులుగా దలంచు చందంబున మనయిద్దఱికిని భేదంబు గలిగినట్లు దోచు.

ఇట్టి జీవబ్రహ్మైక్యము జ్ఞానైకసమధిగమమని వేదాంతముల నిష్కృష్టాభిప్రాయమని పాశ్చాత్య విపశ్చితులు దలచిరి. ఈవిషయమునుగూర్చి శంకరరామానుజ బ్రహ్మసూత్రభాష్యాభిజ్ఞులగు డాక్టరు థీబోగారుగూడ వ్రాసిరి. ఇందువల్ల భగవద్గీతలలో నుక్తమగు భక్తివైరాగ్య

ములు నిష్కామకర్మానుష్ఠాము జ్ఞానోదయమునకు నంతర్బహిరంగ సాధ
నప్రాయము. వానివలన జ్ఞానోదయమై దీపమువల్ల గాంత్యాశ్వక్తిగలు
గునట్లుకలుగునని వివేకమరయనగు. అట్టిజ్ఞానమునే పరాభక్తి యని
కూడ పెద్దలనుదురు. కానజ్ఞానము మోక్షమునకు సాక్షాత్కారణము.
జ్ఞానాదేవతుకైవల్యం. తరతిశోకమాత్మవిత్। బ్రహ్మవిదాప్నోతిపరం॥
లోనగు శ్రుతిమస్తకముల జూడనగు

ఆర్యకులావతంసులారా!

ఈయభిప్రాయములనే మహామహోపాధ్యాయ బిరుదాంకితు
లగు శ్రీమాన్ పరవస్తు వెంకటరంగాచార్యులవారును, రిటైర్డ్ సబ్
జడ్జి శ్రీయుత వావిలాల వెంకటశివావధానులగారును, కీర్తిశేషులగు
ఆత్మకూరి లక్ష్మీనారాయణ దీక్షితులుగారును, ఈమొదలగువారు
జెప్పియున్నారు.

ఇట్టి బూర్వపు ఆర్యుల చర్యలెక్కడ బ్రస్తుతపుఆర్యులలో చేరిన
వారి చర్యలెక్కడ విమర్శించి చూడుడీ.

బూర్వపు ఆర్యులలో దృష్టిదోషము లేదనియు సర్వత్ర భోజన
భాజనములుగలిగి సంబంధ బాంధవ్యములతో నిండియుండెననియు
మఱియు నహింసాత్సర్వ భూతాని అను న్యాయప్రాబల్యముచేయజ్ఞాదు
లయందును జీవహింస జేయక యుండిరనియు తోచుచున్నది.

ప్రస్తుతపువారు శాక్తేయమతావలంబకుల సహవాసముచే మధు
మాంస భక్షణలకు లోనై యున్నవారు. పూర్వము తపోమహిమచే
క్షత్రియ వైశ్య శూద్రాదులు గూడ బ్రహ్మర్షులగుట కవకాశముండి
యుండె. ప్రస్తుతము ఆర్యులలో గొందరికి స్వాతిశయమెక్కుడై అట్టి
స్వాతిశయమును వృధాబోనియ్యక గొన్ని స్మృత్యాదిగ్రంథములలో
నిమిడ్చి బూర్వులకు గళంకమును దెచ్చియున్నవారలు. మఱియు
శస్త్రాస్త్ర రాజనీతి వ్యవహారవాణిజ్య మంత్రశాస్త్ర ప్రచారముబూర్వ
పు విశేషముగ నుండెననియు, మణిమంత్రౌషధ రూపమగు వైద్య

ము తెన్నగ నుండెననియు, అథర్వణవేదమువల్ల దెలియనగు. మఱియు స్మార్తషోడశ కర్మలకు దానవ్రతాదులకు బ్రాతిపదిక తైత్తిరీయ మంత్రవర్ణములు అథర్వణమంత్రములు ఇప్పటికి 2000 వేల యేండ్లవరకుఅనగా కాళిదాస భవభూతికాలము వరకు నాలుగు వేదముల ప్రచారము మనదేశమున బహువిరళముగ గలదని యెన్ననగు. జూడుడీ రఘువంశము 1 సర్గ 59 శ్లోకము. బూర్వపు పురోహితులకు అథర్వణవేదాభ్యయనము గలదనికూడ రఘువంశము 17వ సర్గ 13వ శ్లోకమున కాళిదాసు వర్ణించియున్నవాడు.

ఇట్లు ప్రాచీనార్యుల యొక్క వైభవోత్పత్తులు గన్పట్టుచుండ యిందులకు వ్యతిరేకముగ నెవరో స్వార్థపరులు బ్రహ్మముఖబాహూరు పాదములవలన వర్ణోత్పత్తియైనదని యీక్రింది శ్లోకమువంటి శ్లోకములనుగొన్నిటిని గల్పించి గ్రంథాదులయందు జేర్చినవారైరి.

శ్లో॥ లోకానాంతువివృద్ధ్యర్థం ముఖబాహూరుపాదతః।
బ్రాహ్మణం క్షత్రియం వైశ్యం శూద్రంచనిరవర్తయత్॥

ఇవ్విధముగనుండినను కమ్మవారు, కాపువారు, వెలమవారు, రెడ్డివారు, ఈమొదలగువారు మాత్రముశూద్రులు గారనియు, కూర్మకులావతంసులగు సూర్యవంశజులైన క్షత్రియులైయున్నారని యు జెప్పుట కేయభ్యంతర ముండజాలదని మాయభిప్రాయమునుయీగ్రంథరూపముగ వెల్లడిబఱచితిమి.

ఇట్లు వచించుటకు కారణమేమనియెదరేని బూర్వము గుణకర్మ విభాగములవల్లనే వర్ణోత్పత్తి గలుగుచుండెననియు అటుపిమ్మట కొంత కాలమునకు స్వార్థపరుల ప్రోత్సాహ బలత్కారములచే కులకట్టుబాటులు దిట్టముగ నేర్పడెననియు, అట్లేర్పడిన కులకట్టుబాటులను బట్టియు, బూర్వోక్తులగు కమ్మవారు మొదలగువారుమాత్రము సూర్యవంశజులగు క్షత్రియులైయున్నారని యీగ్రంథమున జెప్పుటయే మాయభిప్రాయమనియింతకు బూర్వము వ్రాసినదాని యొక్క యభిప్రాయమయి యున్నది. ఈకులకట్టుబాటు లెపుడేర్పడినవో నాసంగతి సంపూర్ణముగ వ్రాయు

టకు యిచ్చుట వీలుగాకపోయినను జయార్థప్రకాశిక రెండవభాగము ప్రశ్నార్ణవాపోశనవాంతమాల అను నీగ్రంథమున విశేషించి వ్రాసియున్నాము. ఇట్టితతిమావ్రాప్తిదములగు బూర్వోక్తవిషయములన్నియు శాస్త్రసమ్మతములై యున్నవని మీరుగుర్తెరుగుటకై 1917 సం॥ కృష్ణాజిల్లా గుడివాడతా॥ శాయపుర గ్రామ వాస్తవ్యులగు హావిర్యాజి కూనపులి పూర్ణయ్యశాస్త్రుల్లవారు స్త్రీశూద్రాదులకు వేదాధికారము లేదని చెప్పినవాదముపై అట్టిస్త్రీశూద్రాదులకు వేదాధికారము గలదను ప్రత్యుత్తరరూపమైన జయార్థప్రకాశిక మొదటిభాగము అజ్ఞానతిమిరభాస్కరమనుగ్రంథమునువ్రాసి ప్రకటించియుంటిమి. ఆగ్రంథము అచ్చుపడినఒకమాసమునకే అయిదువందల ప్రతులు వ్యయబడుటయేగాక నటుపిమ్మటనాలుగైదుమాసములు గడిచిన వెనుకనాగ్రంథోక్తప్రకారముమహారాజరాజశ్రీ శ్రీయుత యర్రంశెట్టి వీరయ్యనాయుడుగారు యజ్ఞోపవీతధారణగావించుకొని తదితరులకు మార్గదర్శకులైరి.

ఇంతియేగాక మ.రా.రా.శ్రీ శ్రీయుతసూర్యదేవర రాఘవయ్య, తలపనేని కోటయ్యకీర్తిశేషులైన చిరుమామిళ్ళ వెంకయ్యనాయుడుయీ మొదలగువారి ప్రోత్సాహము చేతను గుంటూరుజిల్లా తెనాలితాలూకా కొల్లూరుగ్రామమున బ్రాహ్మణేతరుల కొఱకు నొక వేదపాఠశాల నెలకొల్పబడియెను. ఈకొల్లూరుగ్రామమున పాఠశాలస్థాపించిన కొంతకాలమునకు తెనాలితాలూకాలో క్రాప, దోనెపూడి, అంగలకుదురు, చిలుమూరు, చాకమూరు, యీ గ్రామాదులలోను మరియు రేపల్లి తాలూకాలో నల్లూరు, మైనేనివారిపాలెము, వెనిగళ్ళవారిపాలెము యీగ్రామాదులలోను ఇదియునుంగాకను కృష్ణాజిల్లా బెజవాడతాలూకా పెనమలూరు గ్రామములోను గన్నవరం తాలూకా కొమ్మమూరు, కాటూరు, కుందేరు, యీగ్రామాదులలోను మరియును గోదావరిజిల్లా రామచంద్రపురంతాలూకాలో కుంకుదురు, పెద్దాపురము, ద్రాక్షారామములను గ్రామములలోను బ్రాహ్మణేతరులకొఱకు వేదపాఠశాలలు స్థాపించుటయైనవి.

ఈపాఠశాలలు పెట్టిన గ్రామాదులుగాక తదితరగ్రామాదులగు ఉదుపుగల్లు మొదలగు గ్రామాదులలోను శ్రీయుతులైన కూర్మకులావతంసులగు సూర్యవంశజులైన క్షత్రియులగు కమ్మవారు మొదలగువారలు 2000 ప్రజలు యజ్ఞోపవీతములు ధరించుకొనియున్నవారలు.

ఇదియునుంగాక బూర్వోక్తములగు పాఠశాలలో జదువుకొనిన బ్రాహ్మణేతర విద్యార్థులవలన బ్రాహ్మణేతర పౌరోహిత్యముక్రింద శ్రీయుత కోవెలమూడి గోపాలకృష్ణయ్య బి. ఏ. బి. ఎల్. గారును రాయ బహాదూరు కూర్మా వెంకటరెడ్డినాయుడు బి. ఏ. బి. ఎల్. గారును డిప్యూటికలెక్టరు తలారి గోపాలరావునాయుడు బి. ఏ. గారును బారిష్టరు త్రిపురనేని రామస్వామిచౌదరిగారును మరియు శ్రీయుత సబ్బెళ్ళ పద్దయ్యరెడ్డి, పడాల రామిరెడ్డి, తాడి రామయ్యరెడ్డి మొదలగు అనేకమంది ప్రముఖులు వారివారి గృహములయందు జరిగిన శుభాశుభ కర్మలను బూర్వోక్తవిద్యార్థులచే వేదోక్తవిధిగ నెరవేర్చుకొనుచున్న వార లెందరోగలరని వ్రాయుటకు సంతసించుచున్నాము.

జయార్థప్రకాశిక మొదటి భాగము అజ్ఞానతిమిరభాస్కరమను గ్రంథమున బ్రశక్తాప్రశక్తిగ గుణకర్మవిభాగమువల్లనే వర్ణాశ్రమ ధర్మములేర్పడినవని మేము నుడివినభాగమును స్థూనానిఖననన్యాయముగ బలపఱచుటకై మరల నావిషయమును గ్రహించి శికిందాబాదు వాస్తవ్యులగు బ్రహ్మశ్రీ చివుకుల అప్పయ్యశాస్త్రి, శివపురపు వీరభద్రపాకయాజీగార్లచే రచియింపబడిన ప్రశ్నార్ణవాపోశనమను గ్రంథమునకు ఖండనగ్రంథముగ జయార్థప్రకాశిక రెండవభాగము ప్రశ్నార్ణవాపోశన వాంతమాల అను నీగ్రంథముచు రచించి బ్రకటించుటకై ముద్రణాలయమునకు బంపియుంటిమి.

ఇది యిట్లుండ బూర్వోక్తమైన యీజయార్థప్రకాశిక రెండవభాగము ప్రశ్నార్ణవాపోశన వాంతమాల అను నీగ్రంథమును రచియించుటకంటే బూర్వము మేము గుణకర్మవిభాగములవలన వర్ణాశ్రమధర్మము లేర్పడినవని బూర్వోక్తవిధిగ నిశ్చయమును బఱచుకొని

యుందువారమై యుంకినను మాప్రతిపక్షులు జెప్పునట్టి బ్రహ్మముఖ బాహూరుపాదముల వలన వర్ణోత్పత్తియైనదను విషయమెంతవఱకు సత్యమైయుండునోయని యోచించి జూడదలచి ముట్టమొదట కమ్మవారు మొదలగువారు సచ్ఛూద్రులా అథవా ద్విజాతులలోచేరినవారా అను నీవిషయమును జక్కగ దెలుసుకొనుటకై సచ్ఛూద్రులుమాత్రము వీరు గారని శంకించుకొని ప్రచ్ఛన్న రూపములను ధరించిన సూర్యవంశజులగు క్షత్రియులై యుందురని నిశ్చయించుకొని కృష్ణా జిల్లా అవనిగడ్డ తాలూకా అముదాలలంక గ్రామ నివాసులగు శ్రీమతీసజ్జారత్నమాంబా గారి ద్రవ్యసహాయముచేతను మఱియును తెనాలి తాలూకా ఎల్లపాడు గ్రామవాస్తవ్యులగు శ్రీయుత పిన్నమనేని వెంకయ్యా చౌదరీగారి ద్రవ్యసహాయముచేతను క్షత్రకులాదర్శ ప్రచ్ఛన్న రాజకులనిర్ణయము అను నీ రెండు కరపత్రములను బ్రకటించి వెల్లడిజేసితిమి.

ఇట్లితఱి తెనాలితాలూకా సంగం జాగర్లమూడి అను నీగ్రామమున బారిష్టరు శ్రీయుత టి. రామస్వామివర్మగారి యాజమాన్యము క్రింద నొక బ్రాహ్మణేతర మహాజనసభ జరుపబడి నాసభలో మేమా రెండుపత్రికలనుగూర్చి యుపన్యసించుచుండ గుంటూరువాస్తవ్యులగు శ్రీమాన్ కాశీ కృష్ణమాచార్యులవారును బ్రహ్మశ్రీ దెందుకూరి నృసింహశాస్త్రులవారును, పానకాలశాస్త్రులవారును అను నీపండితవర్యులానభకు నాహ్వానముపై విచ్చేసియుండి మా ఉపన్యాసానంతరము బూర్వోక్తులగు నారెండు కరపత్రములలోజెప్పిన కమ్మవారు మొదలగువారు కూర్మకులావతంసులగు సూర్యవంశజులై నక్షత్రియులు గారనియు సచ్ఛూద్రులై యున్నారనియు, ఇట్లని ప్రమాణ రహితమైనమాటలచే జెప్పుచు నీసభవారు మాకొకమాసము గడువిచ్చినచో నారెండు కరపత్రములయందుండు విషయమును మేము ఖండించెదమనిజెప్పి ఆసమయములో నాసభయందుండు కొందఱు ప్రముఖుల వలన అనుజ్ఞనుగ్రహించి నాప్రకారముగనే గడువునుబొంది వెళ్ళిరి.

మేమును యీమధ్యకాలములో కొన్నికార్యాంతరములకొందరలచే మద్రాసు వెళ్ళియుంటిమి. అట్టితఱి మేము మద్రాసులో యుండు

కన్నెమరా ఓరియంటల్ లైబ్రరీయందు యుండునట్టి కొన్ని ప్రాచ్య
లిఖితగ్రంధములను ఇండియన్ అంటిక్వేరి మొదలగు వాటియందు ప్ర
కటింపబడియుండు పురాతనములగు దానశాసనములను మరికొన్ని పా
శ్చాత్యపండితులచే వ్రాయబడిన గ్రంధములను బూర్వోక్తములగు క్ష
త్రకులాదర్శ ప్రచ్ఛన్నరాజకులనిర్ణయము అను నీ రెండుకరపత్రములకు
సంబంధించి నవిషయములను అచ్చుటచ్చుటసమకూర్చుటకలిగినది. ఇంతి
యే గాక నటుపిమ్మట నొకమాసమునకు మద్రాసునుంచి రేపల్లి తాలూక
నల్లూరుగ్రామమునకు వచ్చుట తటస్థపడినది. మేము మద్రాసునుంచి
వచ్చిన పదిరోజులకనగ 1919 సం॥ డిశంబరునెల 25, 29 తేదీలగు నీ
రెండు దివసములలో నల్లూరుగ్రామమునకు సమీపమునయుండు మై
నేనివారిపాలెములో బూర్వోక్తములైన క్షత్రకులాదర్శ ప్రచ్ఛన్నరాజ
కులనిర్ణయము అను నీ రెండుపత్రికల విషయమై మాకును బందరు నో
బిల్ కాలేజీ సంస్కృతపండితులగు బ్రహ్మశ్రీ శిష్ట్లా నృసింహశాస్త్రుల
వారికిని వాదప్రతివాదములు జరిగి మావాదమును శ్రీశాస్త్రులవా
ఖండించలేక పోవుటచేతను, బూర్వోదాహృతులగు శ్రీమాన్ కాశీ
కృష్ణమాచార్యులవారును బ్రహ్మశ్రీ దెందుకూరి నృసింహశాస్త్రులవా
రును, పానకాలశాస్త్రులవారును, పూర్వము సంగం జాగర్లమూడిగ్రా
మములో జరిగిన సభయందు నాసభికులవలన గ్రహింపబడిన గడువునే
టికి నెంతోకాలమునకు క్రిందటగడుచుటచేతను ఈ రెండుపత్రికలు బు
ట్టిన దారభ్య నేటివరకు ఎవరును ఖండనపత్రికలు వ్రాసి ఖండింపక
పోవుటచేతను బూర్వోక్తములగు క్షత్రకులాదర్శ ప్రచ్ఛన్నరాజకుల
నిర్ణయముఅను నీ రెండుపత్రికలు బై హేతువులవలన సిద్ధాంతీకరింపబడి
నవై యుండుటచే నా రెండుపత్రికలయొక్క రాద్ధాంత విషయములనువి
పులముగ లోకులకు దెలియుటకై జయార్థప్రకాశిక మూడవభాగము
ప్రచ్ఛన్నరాజకులనిర్ణయము అని యిట్లుగ గ్రంధమును బూర్తిచేసితిమి
ఈగ్రంధము సమగ్రము బూర్తియైన ఒకటి రెండు దివసములలో నేరే
పల్లితాలూక ధూళిపూడి శివారు మునసబుగారిపాలెము అథవా మై

సేనివారిపాలెములో యుండు మహారాజరాజశ్రీ శ్రీయుత మైనేని బసవయ్యచౌదరీగారికుమారులు చలమయ్యచౌదరీగారును మఱియు వెనిగళ్ళవారిపాలెములో యుండునట్టి చౌదరీప్రముఖులు మరికొందఱును ఈ ప్రాతగ్రంథమును జూచుటకలిగినది.

ఆగ్రంథమును వారు జూచినవెంటనే శ్రీయుత మైనేని చలమయ్య చౌదరీగారు మాత్రము ముద్రణమునకగు వ్యయమంతయు నేను భరించెదనని చెప్పి యాతక్షణమువారు స్వయముగ రు. 400 మాకిచ్చిరి. మేమాద్రవ్యమును గ్రహించి నూజవీడు గ్రామమునకుముద్రణముకొఱకు వచ్చిచేరితిమి ఇచ్చట మొదటినుండి సహాయకులై పరిచితులగు మహారాజరాజశ్రీ తిరువూరి వెంకటాద్రిగారితో కలసి ముచ్చటించ ఈగ్రంథము సంపూర్ణముగ ముద్రణ యగుటకుగాను రు 1000 వ్యయముగునట్టు తటస్థపడెను. అప్పుడు మామిత్రులయొక్క సహాయముచే గ్రంథములో కొంత సవరణ జేయుట వలన రు 600 వరకు వ్యయమగునట్టు స్థిరపడెను. ఈశేషించిన ద్రవ్యమునకుగాను బూర్వోక్తమైన ఆముదాలలంక నివాసస్థులగు కీర్తిశేషులగు సజ్జా అంకినీడుగారి ధర్మపత్నియైన రత్నమాంబాగారితో మేము ప్రస్తాపించ యావెంటనే శేషించిన రు 200 ఆమె సహాయమొనర్చెను.

ఈయుభయులయొక్క ద్రవ్యసహాయము వలన జయార్థప్రకాశిక మూడవభాగము ప్రచ్ఛన్నరాజకులనిర్ణయమను నీగ్రంథమును ముద్రణమునుబూర్తిజేసి లోకమునకు వెల్లడిపఱచితిమి. ఈగ్రంథమును బ్రకటించుటకు కారకులుగనుండు మహాశయులందఱిని బ్రణవస్వరూపుడగు పరమేశ్వరుడు రక్షించుగాత యని యిట్లు భగవంతుని ప్రార్థించుచు నీక్రింది శ్లోకోక్త ప్రకారము ఆశీర్వచనము జేయుచు నింతటితో నీవిషయమును విరమించుచున్నాము.

శ్లో॥ జగద్వంద్య పదద్వంద్వంధ్యాత్వా మనసి గౌరవం।
విహితాత్రశ్రియో భూయాత్సదా నారాయణస్మృతిః॥

శ్రీనగరము,
27-2-20.

శ్రీమత్పరమహంస,
స్వామి. జే. యస్. బి. సరస్వతీ.

విషయానుక్రమణిక.

ప్రథమసముల్లాసము.

ద్వితీయసముల్లాసము.

తృతీయసముల్లాసము.

105 12 ఛత్రపతియగు శివాజీయును కూర్మకులావతంసకులై యు న్నారని నిర్ణయించిజెప్పుట.

106 13 ఇప్పుడుండు అనేకమంది జమీందారులును కూర్మకులావతం సకులై యున్నారనిజెప్పుట.

108 14 ఈకూర్మకులావతంసకులలో గొందరు కుణబీలనువారును, మరాటాలనువారును వేదోక్తవిధి ననుసరించి షోడశ కర్మ లను జేసుకొనుటయేగాక యజ్ఞోపవీతములను గూడ ధరిం చియున్నారని జెప్పుట.

112 15 ఈకూర్మకులావతంసులకు గొన్ని బిరుదునామములు గలిగి యున్నవని జెప్పుట.

112 16 ఈకూర్మకులావతంసకులకు ఋషిగోత్రములు గలిగి యున్న వనిజెప్పుటచే ప్రస్తుతపు గోత్రములనుబట్టి ప్రచ్ఛన్నరూపధ రులై యున్నారని అనుమానించి జెప్పుట.

116 17 ఈకూర్మకులావతంసులను సచ్ఛూద్రులనిజెప్పుటకు వలనుబడ దనియు సచ్ఛూద్రులనువారు దాసనాపిత గోపాల కులమిత్ర అర్థశీరి ఆత్మనివేదకులను నీయూప్తులై యున్నారనిజెప్పుట.

123 18 ఈసచ్ఛూద్రులనువారివలన బ్రాహ్మణాదులు భుజించవచ్చు నని జెప్పిన పరాశరస్మృతిలోనుండు సచ్ఛూద్రవిచారః అ నునీశీర్షిక మైనేనివారిపాళెములో 1919 సంవత్సరము డిసం బరునెల 25, 28, తేదీలలోజరిగిన సభయందు బందరునో బిల్ కాలేజి సంస్కృతపండితులగు బ్రహ్మశ్రీ శిష్ట్లా నృసింహ శాస్త్రులు వారు ఈశీర్షికను తప్పుగా నచ్ఛాత్తువా రచ్ఛా త్తిరని జెప్పినట్టుగాక విద్యారణ్యులువారు వ్యాఖ్యానమొ నర్చునపుడు వచించిన శీర్షికమైయున్నదని జెప్పుట.

127 19 ఈకూర్మకులావతంసకులగు కమ్మవారు మొదలగువారు స చ్ఛూద్రులుగాని శూద్రులుగాని గారనియు వీరాపద్ధర్మ

చతుర్థసముల్లాసము.

ఓమ్.

జయార్థ ప్రకాశిక.

ఓం హ్రీం శ్రీం। ఐంకఏ ఈలహ్రీం। క్లీం హసకహలహ్రీం। సౌః సకలహ్రీం। యోఅస్మభ్య మరాతీయాద్యశ్చనో ద్వేష తేజనః। నిందాద్యోఅస్మాన్ దిప్సాచ్చ సర్వంతం భస్మసాకురు। శత్రూన్మేహన హన హుంపట్ స్వాహా। శుక్లయజుర్వేదే ౧౧ అధ్యాయే ౮౦ మంత్రః.

ఓ ప్రణవస్వరూపుఁడగు అగ్నిహోత్రుఁడైన పరమేశ్వరుఁడా, ఎవరు మాకు శత్రువులో ఎవరుమమ్ములను ద్వేషించుచున్నారో ఎవరు మమ్ముల నిందించుచున్నారో ఎవరు మమ్ములను జంప ప్రయత్నించుచున్నారో అట్టి నలుగురైన ఈశత్రువులను మాకధీనుల జేయుము.

ప్రథమసముల్లాసము.

అస్మద్దేశస్థితార్యవర్యులారా! మహాశయులారా!

శ్రు॥ యాన్యనవద్యాని కర్మాణి। తాని సేవి తవ్యాని। నో ఇతరాణి। యాన్యస్మాకసుంగ్ చరితాని। తానిత్వయోపాస్యాని। నో ఇతరాణి॥ తైత్తరీయోపనిషది శిక్షావల్లి.

టీక॥ అనవద్యాని। నిందితములుకాని। కర్మాణి। కర్మలను। యాని। ఏవో। తాని। ఆకర్మలను। త్వయా। నీచేతను। సేవితవ్యాని। సేవింపదగినవి। అనగా చేయదగినవి। ఇతరాణి। అన్యములైనవాటిని। నో। కూడదు। యాని। ఏవి। అస్మాకం। ఆచార్యులమగుమాకు। సుచరతాని। శుభచరిత ములో। తాని। అవి। త్వయా। నీచేతను। ఉపాస్యాని। ఉపాసింపదగినవి। లేక చేయదగినవి। ఇతరాణి। ఆచార్యులయందు ప్రారబ్ధాదీనములైన కర్మలను। నో। చేయగూడదు॥

తా॥ అనగా అనిందితకార్యములనుచేయుచు నిందితకార్యములను విడువుము. మనకు మిక్కిలిశుభములగు కార్యములనుచేయుచు అశు

భములగు వాటినివిడువుము. ఈ యభిప్రాయమునేయీక్రింద యుదహ రించు స్మృతులుకూడా చెప్పుచున్నవి.

శ్లో॥ కురుకర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరంకృతం॥ భగవ ద్గీతా ౪ అ॥ ౧౫ శ్లో॥

హే అర్జున తస్మాత్ త్వంపూర్వైః కృతం పూర్వతరం కర్మైవ కురు. ఓ అర్జునా అందువలన నీవు పూర్వులచేత చేయబడిన కర్మల నే చేయుము.

అని శృతి స్మృతి ప్రమాణములు గన్పడుటచే మనముకూడా బూర్వులు వెళ్ళిన వేదమార్గముల ననుసరించియే వెళ్ళి ప్రస్తుతమున వర్ణాశ్రమ ధర్మములను నిర్ణయించుకొన తగియున్నది గాని అన్యమార్గ ముల వెళ్ళుటచే నాధర్మములు నిర్ణీతములుగావని యీక్రింది శృతిస్మృతి ప్రమాణములచే గుర్తెరుగ తగియున్నది.

శృ॥ అహోరాత్రాణి విదధద్విశ్వస్యమిషతోవశీ। సూర్యాచం ద్రమసౌధాతా యథాపూర్వ మకల్పయత్। దివంచ పృథి వీంచాంతరిక్షమథోసువః। తైత్తరీయోపనిషది నారాయ ణవల్లీ॥ 3ర మంత్రము.

టీక॥ మిషతః। పొందబడినసత్తాగల। విశ్వస్య। జగత్తునకు। వశీ। నియంతయగు। ధాతా। పరమేశ్వరుడు। అహోరాత్రాణి। రాత్రిపగళ్ళ ను! విదధత్। చేయుచున్నవాడై। సూర్యాచంద్రమసౌ। సూర్యచంద్రు లనున్ను। దివంచ। స్వర్గమునున్ను। పృథివీంచ। భూమినిన్ని। అంతరిక్షం। ఆకాశమునున్ను। అథః। తరువాత। సువః। సువర్లోకమునున్ను। యథా పూర్వం। పూర్వమువలనే। అకల్పయత్। నిర్మించెను.

తా॥ పొందబడిన స్థితిగల ప్రపంచమునకు నియామకుడగు పర మేశ్వరుడు అహోరాత్రములను చేయుచు సూర్యచంద్రులను, స్వర్గ

మును, భూమిని, అంతరిక్షమును, సువర్లోకమును, వీటినన్నిటిని పూర్వమువలెనే సృష్టించెను. మరియును,

సూ॥ శబ్దఇతిచేన్నాతః ప్రభవాత్ప్రత్యక్షానుమానాభ్యాం॥

బ్రహ్మసూత్ర శంకరభాష్యము ౧ అ 3 పా ౨౮ సూత్రము.

టీక॥ శబ్దే। వేదమునందు। ఇతిచేత్। దేవతాబోధక శబ్దములక నిత్యత్వదోషము వచ్చునంటివేని। అతఃప్రభవాత్। ఇంద్రాదులు వేదాను గుణముగా సృజింపబడిన వారగుట వలన। న। అట్టిదోషమురాదు। మరియును। ప్రత్యక్షానుమానాభ్యాం। ఆ విషయమునందు శ్రుతి స్మృతి ప్రమాణములుండుటచేతను, అట్లుచేయుటకు వేదమే ప్రజాపతికి సహాయముగానున్నదిగాని, వేరొండులేదు. ఇచ్చట ప్రత్యక్షానుమానములను నప్పుడు శంకరభాష్యమున యీక్రింది వాక్యముచే శ్రుతిస్మృతులని చెప్పియున్నారు.

భాష్యం॥ కథంపునరవగమ్యతే శబ్దాత్ప్రభవతి జగదితి। ప్రత్యక్షానుమానాభ్యాం। ప్రత్యక్షంహిశ్రుతిః ప్రామాణ్యం ప్రత్యనపేక్షత్వాత్। అనుమానం స్మృతిః ప్రామాణ్యం ప్రతినాపేక్షత్వాత్॥ బ్రహ్మసూత్రభాష్యము ౧౮౨ పత్రము.

ఇట్లగుటచే వేదమున కనిత్యత్వదోషము సంభవించలేదు. శృ॥ ఏతఇతివై ప్రజాపతిర్దేవానసృజత। వేదము వలన దేవతలిట్టివారని బ్రహ్మతెలుసుకొని వారిని సృజించెను. శృ॥ రశ్మిరిత్యేవాదిత్యమసృజత. రశ్మిజుని పరమేశ్వరుడు తలుచుకొని ఆదిత్యుని సృజించెను. శృ॥ వేదేననామరూపే వ్యాకరోత్సతాసతి ప్రజాపతిః. సదసదాత్మకమగు నామరూప ప్రపంచమును వేదసహాయముతో భగవంతుడు సృజించెను. శృ॥ సభూరితివ్యాహరన్ సభూమిమసృజత. భూమి యిట్టిదని తెలుసుకొని భగవంతుడు భూమిని సృజించెను. మరియును, శ్లో॥ నామరూపంచ భూతానాం కృత్యానాంచ ప్రపంచనం। వేదశబ్దేభ్య ఏవాదౌ దేవాదీ

నాంచకారసః॥ భూతములయొక్కయు నామరూప ప్రపంచముల యొక్కయు, కృత్యములయొక్కయు, భగవంతుడు విపులత్వమును వేదశబ్దములనే గ్రహించి మొదట సృష్టిచేసెను. ఇదియునుంగాకను,

> శ్లో॥ సర్వేషాంతుసనామాని కర్మాణిచ పృథక్ పృథక్। వేదశబ్దేభ్య ఏవాదౌ పృథక్ సంస్థాశ్చనిర్మమే॥ మను అ ౨౧ శ్లోకము.

భగవంతుడు సృష్టికి మొదలు అందరి యొక్క నామములను, అందరియొక్క కర్మములను వేద శబ్దముల వల్లనే గ్రహించి సృష్టించి యున్నాడు.

> సూ॥ అతఏవచనిత్యత్వం॥ బ్రహ్మసూత్ర భాష్యము. ౧ అ. 3 పా. ౨౯ సూత్రము.

టీక॥ అతఏవ। అందువలననే వేదములకు। నిత్యత్వం। నిత్యత్వము। ప్రత్యేతవ్యం। తెలుసుకొనతగినది॥ ఇందువలన వేదములకు నిత్యత్వము సిద్ధించుట కలిగినది. ఇచ్చట శంకరభాష్యములోని ప్రత్యక్షానుమానములను శబ్దములకు శృతిస్మృతులని యింతకుబూర్వము జెప్పియున్నాము. అట్లుజెప్పుటకు కారణము నాభాష్యమే వచించియున్నది. ఎట్లనగా నితర ప్రమాణమును అపేక్షించక బోవుటచే శృతికి ప్రత్యక్షప్రమాణమనియు, ఇతరప్రమాణమును అపేక్షించుటచే స్మృతికి అనుమానప్రమాణమనియు, ఇట్లు శృతిస్మృతులని ద్వివిధముగాను దెలియబడుచున్నది. అనుమాన శబ్దమున కేమియర్థమనినచో, అను అర్థాత్ ప్రత్యక్షస్య పశ్చాన్మియతే జ్ఞాయతేయేన తదనుమానమ్। అనగా ప్రత్యక్షమునకు బిమ్మటగలుగునది అని అనుమానశబ్దముయొక్క అర్థము. ఏలయనగా పొగను ప్రత్యక్షముగా జూడకయే కనుబడని అగ్నియొక్క జ్ఞానముకలుగజాలదు. కాబట్టి కొంత ప్రత్యక్షమైనపిమ్మట నే అనుమానముకలుగుచున్నది. ఇచ్చట కార్యమైన స్మృతికి గారణమైనమూలమగు శృతివాక్యమును గనుగొనుటయే ముఖ్య కర్తవ్యము. ఇట్లుగానే స్మృతి, మూలశృతి ననుసరించి జెప్పబడినదని బూర్వోక్త

మైన శంకర వాక్యమగు అనుమానం స్మృతిః ప్రామాణ్యం ప్రతిసాపేక్షత్వాత్. అనువాక్యమునకు రత్నప్రభయను వ్యాఖ్యానమందీ క్రిందివిధమున జెప్పబడియున్నది.

వ్యా॥ కథంపునరితి । స్మృత్యాస్వప్రామాణ్యార్థం మూలశ్రుతిరనుమీయత ఇత్యనుమానం స్మృతిః॥ బ్రహ్మసూత్ర భాష్యము. ౧౮౭ పత్రము.

ఇట్లు వచించునప్పుడు మూలమను శ్రుతి యుండగను అన్యమైన స్మృతితో ప్రయోజనము గలుగజాలదని కొందరు ప్రశ్నింపవచ్చును. ఈవిషయమై మున్ముందు స్మృతి ప్రామాణ్యాప్రామాణ్య మను విషయమునుగూర్చి చతుర్థసముల్లాసమున చెప్పదలచియుంటిమి. కాబట్టి ప్రస్తుతమున వేదచతుష్టయములనెడి శ్రుత్యర్థపరిజ్ఞానా శక్తులగు వారికుపకరించునటుల వైదికభావయందుని గూఢములైన గంభీరయుక్తములగు నాచార వ్యవహారములను లౌకిక సంస్కృతమున భిన్న భిన్న కాలములలో వేఱువేఱుఋషులచే నప్పటప్పటి దేశకాల జనితాది భావముల కనుగుణ్యమగునటుల,

శ్లో॥ శ్రుతింపశ్యంతిమునయః స్మరంతిచతథాస్మృతిం । తస్మాత్ప్రామాణముభయం ప్రమాణైః ప్రమితంభువి॥ పరాశర మాధవీయము. ౨ పత్రము.

అను నీవాక్యమనుసరించి సర్వజ్ఞులైన మునులు స్మృతులను రచించిరి. ఇందుచే నిట్లు ప్రయోజనము కలిగియున్నదని గుర్తెరుగతగియున్నది.

కాబట్టి మనము వర్ణములయొక్క ధర్మములను ఆశ్రమములయొక్క ధర్మములను నిర్ణయించుకొను నప్పుడు నన్నిటికి మూలప్రమాణమగు వేదశబ్దములనే గ్రహించి వర్ణాశ్రమముల ధర్మములను నిర్ణయించుకొనతగియున్నది. అయితే కుటుంబపోషణార్థమై నీవింద్రుడవు. చంద్రుడవని స్తోత్రపాఠమును వర్ణించు స్వార్థపరులగు వారి వచనములచే

ప్రత్యేకముగ వర్ణాశ్రమ ధర్మములను నిర్ణయించుకొనుటగాని లేక అమరకోశము, శబ్దరత్నాకరము, అను నీమొదలగుగ్రంథములచే నిర్ణయించిచెప్పుకొనుటగాని ఇట్లెన్నటికి వలను పడదనిమాత్రము జెప్పించుచున్నాము.

పాఠకమహాశయులగు సహృదయులారా!

ఆంధ్రదేశపాలనాత్యుచ్ఛస్థానము స్వీకరించి నెట్టివిషమకాలంబునను తమస్వాతంత్ర్యస్ఫూర్తికై పెనుగులాడి పరాభూతులుగాక మతావేశపరవశులగు దుర్మార్గుల దుర్నయౌద్ధత్యము ప్రశాంతముగావించి చిరంతనకీర్తి గడించిన కమ్మవారును, కాపువారును, వెలమవారును, రెడ్డివారును, ఈ మొదలగువారు కూర్మకులావతంసులకునైన క్షత్రియులని మీకు దెలియబఱచుటకు సంతసించుచున్నాము. ఈకూర్మక్షత్రియకుల సముదాయమునుండి వర్తమానకాల జనసంఖ్య భారతవర్షమునయుండు జనసంఖ్యలోను వీరధిక జనసంఖ్యాకులై యుండుటచేతను, ఉత్కృష్టమైన శూరతాదిగుణములనేకములు గలిగియుండుటచేతను కూర్మకులావతంసమను సార్థకనామమును వేదచతుష్టయ ప్రమాణములచే ప్రాచీనకాలమునుండి వీరికి చెల్లుబడి కలిగియుండుటచేతను, మనుస్మృతిలోని, శ్లో॥ సర్వేషాంతుస నామాని కర్మాణిచ పృథక్ పృథక్। వేదశబ్దేభ్యఏవాదౌ పృథక్ సంస్థాశ్చనిర్మమే॥ అను నీప్రమాణవచమునననుసరించి వీరివంశమును దెలుపుకొని వ్యవహరించుటకొరకు కూర్మ=కమ్మవారు, బలిజ=కాపువారు, వర్మ=వెలమవారు, రాట్=రెడ్డివారు, అని వేదచతుష్టయములందనుస్యూతమైయుండునట్టి క్షత్రియత్వమును ముఖ్యముగ వెల్లడిపఱచునట్టి పర్యాయశబ్దములని ఉదహరించుకొనుచుండుట చేతను సమరములందసమానశూరత్వమునుజూపి ధురంధరాది (బహదూరు మొదలగు) బిరుదాంకితములచె వెలయుచుండువారగుట చేతను వంశానుక్రమణంబుగ ప్రభుసూచకంబులగు చౌదరి, నేని, నీడు, నాయుడు, రావు, రెడ్డి ఇత్యాది పదంబులచె ప్రకాశించుచుండు వారగుట చేతను శాశ్వితంబుగ వగల్చివిటి. పట్టభ

ద్ర, సింహతలాట, పచ్చపల్లకి, మకరతోరణము మొదలుగాగల 32 ముప్పదిరెండు ప్రభుచిహ్నములను * ధరించినవారగుటచేతను, దానాదులయందు కరంబు కరంబుమీదనుంచి ప్రకాశించువారగుటచేతను ఈ కూర్మకులావతంస క్షత్రియులు శ్రేష్ఠులై యున్నారని దృఢవిశ్వాసముతో జెప్పుచున్నారము.

మరియును శ్రీయుత పఊచూరి కోటయ్యచౌదరీగారు ఇట్టికమ్మవారి బిరుదావళయ్యవారు చెంగల్పట్టుజిల్లాలో మరియొకరుందునట్టును చూతో తెనాలి తాలూక సంగం జాగర్లమూడిలో జెప్పియున్నారు.

౨ ఈకూర్మ క్షత్రియకులమును గూర్చి ఏయేగ్రంథముల ననుసరించి జెప్పెదరనినచో యాజ్ఞవల్క్య స్మృతిలో నాచారకాండము. 3 శ్లోకమగు యీక్రిందిశ్లోకముననుసరించి ప్రస్తుతమున మేముజెప్పినను బూర్వము వచించినటుల వేదభాగములకు వ్యతిరిక్తములైన భాగములను మాత్రము విషసంపృక్తాన్నమువలె వదులుచున్నామని జీత్రించుచున్నాము.

శ్లో॥ పురాణన్యాయమీమాంసా ధర్మశాస్త్రాంగమిశ్రితాః। వేదాః
స్థానానివిద్యానాం ధర్మస్యచచతుర్దశ॥ యా అ 3 శ్లోకము.

ఇందులకర్ధమేమనినచో ౧ పురాణము, ౨ న్యాయము, 3 మీమాంసా, ౪ ధర్మశాస్త్రము, ౫ వేదాంగములైన శిక్షా, ౬ కల్పము, ౭ వ్యాకరణము, ౮ నిరుక్తము, ౯ జ్యోతిషము, ౧౦ ఛందోలక్షణము, ౧౧ ఋగ్వేదము, ౧౨ యజుర్వేదము, ౧3 సామవేదము,

౧ నెల్లూరుజిల్లా నెల్లూరు తాలూక ముతుకూరిలో ప్రతాపరుద్రుని మంత్రియగు యుగంధరుని వంశస్థులైన మహారాజరాజశ్రీ శ్రీకంఠం వెంకటచలమయ్యపంతులు. ఈనరసయ్యపంతులు అను నీయుభయులవద్ద కమ్మవారికి యీ బిరుదు చిహ్నములుండినట్టు కొన్ని దానశాసపత్రములుగలిగి అందువలన కమ్మవారి బిరుదులయ్యవారని జేరుపొందిరలకు గురువులై సంచరించుచున్నారు.

౧౮ అధర్వణవేదము, అను నీ ౧౮ ధర్మమును గుర్తెఱుగుటకు ప్రమా ణగ్రంథములై యున్నవి.

ఇటుల నీవచనముండినను బూర్వోక్తవిధికి వ్యతిరిక్తమైన విష యములు తటస్థపడినచో వాటినిత్యజించెదమని ముమ్మాటికి వాకొను చున్నాము.

శ్రు॥ కూర్మముపదధాతి। రసో వై కూర్మోరసమేవై తదుపదధాతి యోవై సఏషాం లోకానామప్సు ప్రవిద్ధానాం పరాంగ్రసోత్యక్ష రత్సఏష కూర్మస్తమేవై తదుపదధాతి యావానువై రసస్తావా నాత్మాసఏష ఇమఏవలోకాః॥

శతపథ బ్రాహ్మణము, ౭ కాండము, ౫ అధ్యాయము, ౧ బ్రాహ్మణము.

ఇందులకర్థమేమన్నను, ఇపుడు కూర్మశబ్దమును గూర్చి స్థాపిం చుటయగుచున్నది. జలమునందు మగ్నమైనటువంటి ఈలోకము వేఱు గా చేయబడియున్నది. అందుచేనిది కూర్మశబ్దవాచకమైనది. ఇందు వలన యిది స్థాపింపబడినదని జెప్పుటకు హేతువైనది. ఎప్పుడు రసము (వీర్యము) అయినదో నప్పుడు విస్తారమైనశరీరమైనది. అట్టిదానినేకూ ర్మశబ్దవాచకమని జెప్పబడును. అందువలన యీకూర్మశబ్ద వాచకమై నది పృథివీమొదలగు లోకముల కన్వయమైయున్నది. ఇట్టివిషయము నుగూర్చి శ్రీ విద్యారణ్యులవారీ క్రిందిభాష్యమున పైమంత్రమున కర్థ మును జెప్పియున్నారు.

విద్యారణ్యభాష్యమ్॥ అస్మిన్ బ్రాహ్మణే కూర్మాదీనా ముప ధానం విధాస్యతే। ఏషాంపృథివ్యాదీనాం లోకానామప్సు ప్రసి ద్ధానాం మగ్నానాం॥

ఇచ్చటను రసమనునప్పుడు వీర్యమని విశ్వనిఘంటు మొదలగు గ్రంథములయందు నీక్రిందిశ్లోకముచే దెలియబడుచున్నది.

శ్లో॥ రసోగంధోరసేస్వాదేతిక్తాదౌ విషరాగయోః।శృంగారాదౌద్ర వేవీర్యే దేహధాత్వంబుపారదే॥ ఇతివిశ్వః.

ఆత్మానామశరీరమ్॥ ఆత్మాబుద్ధిస్వభావేపి ప్రయత్నమనసోరపి। ధృతావపిమనీషాయాం శరీరేబ్రహ్మణోరపి॥ ఇత్యమరసింహః.

ఇపుడీ కూర్మశబ్దము వీర్యమునకును విస్తారమైన భూలోకము మొదలగు లోకముల కన్వయమైయున్నది. ఈవిషయమీక్రింద జెప్ప బోవునట్టి శతపథబ్రాహ్మణమునగూడా వర్ణింపబడియున్నది.

శ్రు॥ తస్యయదధరంకపాలమ్। అయగ్ంసలోకస్తత్ప్రతిష్ఠితమివభవతి। ప్రతిష్ఠిత ఇవహ్యయం లోకోథయదుత్తరగ్ంసా ద్యౌస్తద్యదవ గృహీతాన్త మివభవతి। వ్యవగృహీతాన్తోవహిద్యౌ రథయద న్తరా తదన్తరిక్షగ్ం సఏషఇమఏవలోకాః ఇమానేవైతల్లో కానా ముపదధాతి ॥ శతపథబ్రా ॥ కాండ ౭ అధ్యా ॥ బ్రా హ్మ॥ ౧

విద్యారణ్య భాష్యమ్. ప్రతిష్ఠితమధః సర్వత్రపృష్ఠతలమ్ వ్యవగృ హీతాన్తం వివిధ మవగృహీతోవనతః ప్రాన్తోయస్యతత్తథో క్తమ్ కూర్మస్యోపరికపాలం సర్వతోమణ్డలాకారేణావనత ప్రాన్తమివభవతి॥ ౧ ఇతిసాయణాచార్యః॥

ఇందుల కర్థమేమనినచో కూర్మశబ్దవాచ్యముయొక్క క్రిందిభాగమున ఖండమైన పృథివీలోకము ప్రతిష్ఠింవ బడియున్నది. ఎందువల్ల ననగా నీకూర్మశబ్ద వాచ్యమైన పృథివీలోకము జలమధ్య భాగమున యుండుటచే కూర్మశబ్ద వాచ్యమైన పృథివిగను ప్రతిష్ఠింప బడియున్నది. మరియు నీ పృథివీలోకమునకు పైభాగమున యుండు ఖండము దివ (స్వర్గ) మైయున్నది. ఈస్వర్గమెట్లున్నదనినచో గృహీతాన్త (గృహీతాఅన్తాఅస్య) మువలె యున్నది. ఈకూర్మశబ్దవాచ్యమైన స్వర్గమునకు పృథివినికి మధ్యమభాగము అంతరిక్షముగా యున్నది. ఈయంతరి

క్షమునకుగూడా కూర్మశబ్దవాచ్యమైన లోకమనిజెప్పెదరు. అందువల్లనే యీకూర్మశబ్దవాచ్యమైన వీర్యమునందు సర్వలోకములు ప్రతిష్ఠింపబడియున్నవి. ఈయర్థమునే మనుస్మృతిలో ప్రథమాధ్యాయము ౮ శ్లోకము మొదలుకొని ౧౩ శ్లోకమువరకు జెప్పుచున్నది.

శ్లో॥ సోఽభిధ్యాయ శరీరాత్స్వాత్సిసృక్షుర్వివిధాః ప్రజాః। అపఏవ ససర్జాదౌ తాసువీర్యమవాసృజత్॥ ౮ తదణ్డమభవద్ధైమం సహస్రాంశు సమప్రభమ్। తస్మింజజ్ఞేస్వయం బ్రహ్మాసర్వలోక పితామహః॥ ౯॥ (ఆపోనారాఇతిప్రోక్తా ఆపోవైనరసూనవః। తా యదస్యాయనం పూర్వంతేన నారాయణస్మృతః॥) ౧౦॥ యత్కారణమవ్యక్తం నిత్యంసదసదాత్మకమ్। తద్విసృష్టః సపురుషోలోకేబ్రహ్మేతికీర్త్యతే॥ ౧౧॥ తస్మిన్నణ్డే భగవానుషిత్వాపరి వత్సరమ్। స్వయమేవాత్మనోధ్యానాత్తదణ్డమకరోద్ద్విధా॥ ౧౨॥ తాభ్యాంసశకలాభ్యాంచ దివంభూమించ నిర్మమే। మధ్యేవ్యోమదిశశ్చాష్టావపాంస్థానంచ శాశ్వతమ్॥ ౧౩॥

మనుస్మృతిః ౧ అధ్యాయము.

అర్థము. పరమేశ్వరుడు తనయొక్క శరీరమునుండి (సంకల్పమునుండి) అనేకప్రజలను సృష్టించవలయునని కోరికచే మొదట జలమును సృష్టిజేసెను. మరియు నాజలమునందే వీర్యమునుకూడ నారోపణజేసి సృష్టించెను. అటుపిమ్మట పరమేశ్వరుని యిచ్ఛవలన నావీర్యమును వర్ణమయమునగ బహుళప్రకాశమైన అండముగనాయను ఆయండముయొక్క ప్రభ సూర్యునిసదృశముగ నుండెను. అందుండి సర్వలోకములలోను మొదటివాడగు పితామహుడైన సాక్షాద్బ్రహ్మయను నామముగలవాడొకడు పుట్టెను. బూర్వోక్తమైన పరమేశ్వరుడా ఖండమును తన సంకల్పమువలన రెండుభాగములుగను జేసెను. ఆ రెండు ఖండములలో నుండునట్టి పైభాగమునకు దివమనియు (స్వర్గమనియు) అధోభాగమునకు భూభాగమనియు, మధ్యభాగమునకు అంతరిక్షమని

యు, మఱియు నెనిమిదిదిక్కులనియు, వీర్యముతో నుండు జలభాగము నకు సముద్రములనియు, ఇట్లుగ నేర్పడునట్లుచేసెను.

ఇందులో నొక కుల్లూకుభట్టుదప్పఅతిప్రాచీనులైన తదితరవ్యాఖ్యాతలందరు నీశ్లోకములోని, శ్లో॥ తాసుబీజమవాసృజత్॥ అను నీపాఠము ను విడనాడి, శ్లో॥ తాసువీర్యమవాసృజత్॥ అను నీపాఠమును గ్రహించి వ్యాఖ్యానములను జేసియున్నారు. మఱియును ప్రొఫెసరు, జీ. జాలీఅనువారిచే సంపాదింపబడిన మనుస్మృతియొక్క ప్రతిఅత్యంత శుద్ధమైన ప్రతిగ కన్పట్టుచున్నది. అందులోను తాను వీర్యమవాసృజత్। అను నీపాఠమును జెప్పబడి యున్నది. ఇదియునుంగాక కవికుల సార్వభౌముడగు కాళిదాసుచే రచియింపబడిన అభిజ్ఞాన శాకుంతలము ను నాటకమున, శ్లో॥ యాస్సృష్టిః స్రష్టురాద్యావహతి విధిహుతంయాహవిర్యాచహోత్రీ॥ అను నీప్రథమశ్లోకవ్యాఖ్యానావసరమున రాఘవభట్టులనువారు. శ్లో॥ తాసువీర్యమవాసృజత్॥ అను నీపాఠమునే గ్రహించి వ్యాఖ్యానమును రచించియున్నవారు.

ఇందులోనొక కుల్లూకుభట్టుమాత్రము తాను బీజమవాసృజత్॥ అను నీపాఠమునుగ్రహించి వ్యాఖ్యానమును జేసియున్నారు. ఇట్లుండి నను అర్థభేదమేమియు గన్పట్టటలేదు. ఎట్లనినచో బీజమను శబ్దమునీర్యమనుశబ్దమునకు పర్యాయపదముగను కోశములలో గ్రహింపబడియున్నది. శ్లో॥ శుక్రంతేజోరేతసీచ బీజవీర్యేంద్రియాణిచ। ఇత్యమరః। ఏవమ్। బీజంతురేతసీచ। ఇతిహైమః॥ అని యిట్లుచెప్పబడియున్నది. మఱియును కుల్లూకుభట్టు స్వయముగనే (తాస్వప్సుబీజం శక్తిరూపం ఆరోపితవాన్) అని వ్యాఖ్యానము జేసియున్నారు.

ఇందులో మనుస్మృతిః ౧ అధ్యాయము ౧౦ శ్లోకముగు ఆపో నరాఇతిప్రోక్తా॥ అను నీశ్లోకము॥ శతపథబ్రాహ్మణము ౭ కాండము ౫ అధ్యాయము ౧ బ్రాహ్మణముగు శృ॥ తస్యయదథరంకపాలమ్॥ అ

ను నీమంత్రమునకు వ్యతిరిక్తముగనుండునట్లు గన్పట్టుటచే విచారణీయమైన శ్లోకమని వ్రాయుచున్నాము.

ఇటుపై బూర్వోక్తమైన శ్లోకములకు వ్యాఖ్యానములగు యీక్రింది వ్యాఖ్యానములలోను బూర్వోక్తాభిప్రాయమునే దెలియబఱచు చుండుటవలన నావ్యాఖ్యానముల నీక్రిందను జిత్రించుచున్నాము.

౧ మేధాతిథివ్యాఖ్యానము. సపూర్వనిర్దిష్ట విశేషైర్హిరణ్య గర్భః సమవర్తత అగ్రతఇత్యాదిభిర్మంత్రైర్లబ్ధ హిరణ్యగర్భాభిధానః। ప్రజావివిధనానారూపాః సిసృక్షుః స్రష్టుమిచ్ఛన్నప ఉదకమాదౌససర్జ ఉత్పాదితవాన్। శరీరాత్ స్వాత్ యత్తేన గృహీతం శరీరమద్వైతదర్శనేన ప్రధానమేవతస్యేదం శరీరంతదిచ్ఛానువర్తిత్వాత్। స్వస్యశరీర నిర్మాణ హేతుత్వాచ్చ సర్వలోకానాం శరీరంకింభౌతికేన వ్యాపారేణ కుద్దాలఖననాదినాససర్జనేత్యతఆహ। కథంతర్హి అభిధ్యాయ అపఉత్పద్యన్తామేవమిచ్ఛామాత్రేణ......తాసువీర్యం శుక్ర మవాసృజత్ । ఇతిమేధాతిథిః॥ ౮॥

౨ నందనవ్యాఖ్యానము. భగవాన్ స్వాత్ శరీరాత్ వివిధాః ప్రజాః సిసృక్షురితి అభిధ్యాయ అపఃసృష్ట్వా......ఆదౌస్సృష్టిలేవీర్యమణ్డపరిమాణాను గుణంశక్తి విశేషమవాసృజత్। తేతోయరూపాంశేనాను ప్రావిశదిత్యర్థః॥ ౮॥ ఇతినన్దనః॥

3 కుల్లూకభట్టకృత వ్యాఖ్యానము. సోభిధ్యాయేతి। సపరమాత్మా నానావిధాః ప్రజాః సిసృక్షురభిధ్యాయాపో జాయంతామిత్యభిధ్యానమాత్రేణాప ఏవససర్జ। అభిధ్యానపూర్వికాం సృష్టిం వదతోమనోః ప్రకృతిరేవాచేతనా స్వతంత్రా పరిణమత ఇత్యయం పక్షోనసంమతః। కింతుబ్రహ్మైవావ్యాకృత శక్త్యాత్మనా జగత్కారణమితిత్రిదండి వేదాంత సిద్ధాంతఏవాభిమతః ప్రతిభా

తి। తథాచఛాందోగ్యోపనిషత్। తదైక్షత బహుస్యాం ప్రజాయేయేతి। అతఏవశారీరక సూత్రకృతావ్యాసేన సిద్ధాంతిత మీక్షతేర్నాశబ్దమితి। ఈక్షతేరీక్షణ శ్రవణాత్ న ప్రధానంజగత్కారణం। అశబ్దంనవిద్యతేశబ్దః। శ్రుతిర్యస్య తదశబ్దమితి సూత్రార్థః। స్వేచ్ఛాకరాత్ అవ్యాకృతరూపాత్। అవ్యాకృతమేవ భగవద్భాష్యకారీయ వేదాంతదర్శనే ప్రకృతిస్త దేవతస్యచ శరీరం అవ్యాకృతశబ్దేన పంచభూతబుద్ధీంద్రియ కర్మేంద్రియప్రాణమనః కర్మావిద్యావాసనాఏవ సూక్ష్మరూపతయా శక్త్యాత్మనాస్థితా అభిధీయంతే అవ్యాకృతస్యచ బ్రహ్మణాసహ భేదాభేద స్వీకారాత్। బ్రహ్మాద్వైతం శక్త్యాత్మనాచ బ్రహ్మ జగద్రూపతయా పరిణమత ఇత్యుభయమప్యుపపద్యతే। ఆదౌస్వకార్యభూమి బ్రహ్మాండస్యసృష్టేఃప్రాక్ అపాంసృష్టిశ్చేయం మహదహంకారతన్మాత్రక్రమేణ బోద్ధవ్యా మహాభూతాదివ్యంజయన్నితి పూర్వాభిధానాత్। అనంతరమపి మహదాదిసృష్టేర్వక్ష్య మానత్వాత్। తాస్వప్సుబీజం శక్తిరూపం ఆరోపితివాన్॥ ౩॥

ఇతికుల్లూకుభట్టః॥

౪ రాఘవానందవ్యాఖ్యానము. హేమ్న ఇదం హైమం। సువర్ణమయమిత్యర్థః। శుద్ధసామాన్యాత్......ఇయంచభూమి మృన్మయీనసర్వతః సువర్ణమయీత్యత ఉపచారఆశ్రితః। సహస్రాంశురాదిత్యఇత్యర్థః। అంశవోరశ్మ యస్తత్తుల్యా ప్రభాదీప్తిస్తస్యాణ్డస్య తస్మిన్నణ్డేస్వయం బ్రహ్మజాతః జజ్ఞేసముద్భూతః। బ్రహ్మహిరణ్యగర్భఏవ। స్వయమితిఉక్తార్థం యోగశక్త్యాప్రగృహీతం శరీరం పరిత్యజ్యాఅన్తరండం ప్రావిశత్......హిరణ్యగర్భస్యకార్యం విరాడితిహైమం బహులప్రకాశంనతు హేమమయం......తస్మిన్నణ్డే బ్రహ్మవిరాట్ జజ్ఞే అభిమానీజాతః। ఇతి రాఘవానందః॥ ౪॥

౫ నన్దనవ్యాఖ్యానము. తజ్జాలానుప్రవిష్టం భగవద్వీర్యం హైమం హేమమయమణ్డమభవత్। అతఏవహి బ్రహ్మ హిరణ్యగర్భాఖ్యమసృజత్। తస్మిన్నణ్డే స్వయమేవ భగవాన్బ్రహ్మరూపధారీజజ్ఞే॥ ౯॥ ఇతినన్దనః॥

౬ కుల్లూకభట్టకృత వ్యాఖ్యానము. తదండమభవదితి। తద్బీజం పరమేశ్వరేచ్ఛయా హైమమండమభవత్। హైమమివహైమం శుద్ధిగుణయోగాత్। నతుహైమమేవ తదీయైకశకలేన భూమినిర్మాణస్యవక్ష్యమాణత్వాత్। భూమేశ్చాహైమత్వస్యప్రత్యక్షత్వాదుపచారాశ్రయణం। సహస్రాంశు రాదిత్య స్తత్తుల్యప్రభం తస్మిన్నణ్డే హిరణ్యగర్భోజాతవాన్। యేనపూర్వజన్మని హిరణ్యగర్భోహమస్మీతి భేదాభేద భావనయా పరమేశ్వరోపాసనా కృతాతదీయంలింగ శరీరావచ్ఛిన్నజీవమను ప్రవిశ్యస్వయంపరమాత్మైవ హిరణ్యగర్భ రూపతయా ప్రాదుర్భూతః। సర్వలోకానాం పితామహోజనకః సర్వలోకపితామహ ఇతివాతస్యనామ। ఇతికుల్లూకభట్టః॥ ౯॥

౭ మేధాతిథివ్యాఖ్యానము. సభగవాన్బ్రహ్మా పరివత్సరం సంవత్సరముషిత్వాతదండ మకరోద్ద్విధా। తావతాకాలేనగర్భః పరిపచ్యతే। తస్మిన్నణ్డేస్థిత ఉత్పన్న సర్వసంజ్ఞః కథంనిర్గచ్ఛేయమితి యావత్। అణ్డమపి తావతా కాలేన భేదజాతం పరిపాకాదతః కాకతాలీయన్యాయేన తదణ్డమకరోద్ద్విధేత్యుచ్యతే॥ ౧౨॥ ఇతిమేధాతిథిః॥

౮ రాఘవానందవ్యాఖ్యానము. తస్మిన్నణ్డే బ్రహ్మాణ్డేన ఉషిత్వా పరివత్సరం సంవత్సరంస్థిత్వా ఆత్మనోధ్యానాదహంచిదాత్మా దేహాది విలక్షణ స్త్వనుసన్ధానాత్। అణ్డంద్విధాభూమ్యన్తరిక్షేకరోదిత్యన్వయః॥ ౧౨॥ ఇతిరాఘవానందః॥

కుల్లూకభట్టువ్యాఖ్యానము. తస్మిన్నండేస భగవానిత్యాది। తస్మిన్పూర్వోక్తేండేస బ్రహ్మావత్స్యమాణ బ్రహ్మమానేన సంవత్స రముషిత్వాస్థి ఆత్మనైవాండంద్విధా భవత్వితి ఆత్మగతధ్యాన మాత్రేణ తదండంకృతవాన్॥ ౧౨॥

ఇతి కుల్లూకభట్టః॥

౧౦ నందనవ్యాఖ్యానము. పరివత్సరశబ్దో గర్భకాల పర్యాయయః। ఆత్మనోధ్యానా దిదంద్విధాకృత్వా శకలాభ్యాందివం భూమించ తయోర్మధ్యే న్తరిక్షలోకంచ కరవాణితివిగణయ్య స్వయ మాత్మేచ్ఛయా ప్రాకృతపురుష వదపరాధీనఇత్యర్థః॥ ఇతిన న్దనః॥ ౧౨॥

౧౧ మేధాతిథివ్యాఖ్యానము. శకలమణ్డ కపాలంతాభ్యామణ్డకపా లాభ్యా ముత్తరేణదివం నిర్మమే నిర్మితవాన్। అధరేణపృథివీ మధ్యేవ్యోమ ఆకాశందిశోష్టాచ ప్రాగాద్యా అవాన్తర దిగ్భ ర్దక్షిణ పూర్వాదిభిః సహఅపాంస్థానమన్తరిక్షే సముద్రమాకా శంచపృథివీ పాతాలగతమ్। ఇతిమేధాతిథిః॥ ౧౩॥

౧౨ నందనవ్యాఖ్యానము. సబ్రహ్మాతాభ్యాం శకలాభ్యాం దివంస్వ ర్గాది లోకాన్భూమించస పాతాలాం స్వర్గభూమ్యాత్మనో రూ ర్ధ్వాధః స్థితయోర్మధ్యేవ్యోమ అంతరిక్షలోక మష్టాదిశశ్చ। తాసుశాశ్వతం యావత్ప్రలయావస్థాన మపాంస్థానంసముద్రాం శ్చ నిర్మమే......ఇదానీంతస్య సర్వభూతాని సిసృక్షత ఉపా దానం స్వశరీరాంశా ఇతిశ్లోకత్రయేణాహ। ఇతినన్దనః॥ ౧౩॥

౧౩ కుల్లూకభట్టువ్యాఖ్యానము. తాభ్యాంసశకలాభ్యాం చేత్యా ది। శకలంఖండంతాభ్యాం అండశకలాభ్యాంఉత్తరేణదివంస్వ ర్లోకం అధరేణభూలోకం ఉభయోర్మధ్యే ఆకాశం దిశశ్చాం తరాళ దిగ్భిస్సహాష్టౌ సముద్రాఖ్యం అపాంస్థానంస్థిరం నిర్మి తవాన్॥ ౧౩॥ ఇతికుల్లూకభట్టః॥

ఇంతవరకు జరిగిన విచారణ వలన రసమను శబ్దము కూర్మ శబ్దవాచ్యమునకు పర్యాయపదమై వీర్యశబ్దవాచకమై యున్నదని నిస్సందేహముగ తెలియబడినది. రసమను శబ్దము వీర్యమనుశబ్దమునకు పర్యాయపదమై యుండినట్టుల నీక్రింద వివరించిన కోశములను బట్టి తెలియుచున్నది.

శ్లో॥ రశోగంధో రసేస్వాదేతిక్తాదౌ విషరాగయోః। శృంగారాదౌ
ద్రవేవీర్యే దేహధాత్వంబుపారదే। ఇతివిశ్వః॥

ఇదియునుంగాక వీర్యశబ్దము శుక్ర, తేజస్, బల, ప్రభావ, శక్తి, సామర్థ్యములను నీశబ్దములకు పర్యాయపదమై సమానార్థబోధకమైయున్నదని యీక్రిందివచనములచే దెలియబడుచున్నది.

శ్లో॥ వీర్యం తేజః ప్రభావయోః। శుక్రేశక్తౌచేతిహైమః। వీర్యంప్ర
భావేశుక్రేచ తేజః సామర్థ్యయోరపి ఇతిమేదినీ। శుక్రంతేజోరేత
సీచ బీజవీర్యేంద్రియాణిచ। వీర్యేబలేప్రభావేచ। ఇత్యమరః। తే
జః ప్రభావేదీప్తౌచ బలేశుక్రేప్యతత్త్రిషు। ఇత్యమరః। ద్రవిణంత
రః సహోబలశౌర్యాణి స్థామశుష్మంచ। శక్తిః పరాక్రమప్రాణౌ
విక్రమ స్త్వతిశక్తితా। ఇత్యమరః॥

ఈప్రకారముగనే తేజస్సు అను శబ్దము, బల, వీర్య, సామర్థ్యములను శబ్దములకు పర్యాయవాచకమైయున్నదని బూర్వోక్తమైన కోశములయందు జెప్పుచున్నవి. ఆయభిప్రాయము పైవివరించిన శ్లోకములయందు గనందగును. అందువలన కూర్మశబ్దవాచకముయొక్క అర్థమునందు రస, వీర్య, తేజస్, యీమొదలగు శబ్దములు పరస్పరము సమానార్థకములైన పర్యాయపదములై యున్నవని దలియుచున్నవి.

అనగా కూర్మ=రస। వీర్య। తేజస్। అతః। బల॥ రస=కూర్మ। వీర్య। తేజస్। అతః। బల॥ వీర్య=కూర్మ। రస। తేజస్। అతః। బల॥ తేజస్=కూర్మ। రస। వీర్య। అతః। బల॥ బల=కూర్మ। రస। వీర్య। అతః। తేజస్॥

3. ఇందులభావార్థమేమన్నను కూర్మశబ్దవాచకమువీర్యమను శబ్దార్థమునందు నిస్సందేహముగ నర్థముగలిగి తేజస్ బలమను శబ్దములకు తుల్యార్థమైయున్నదని యీకూర్మశబ్దవాచకమునుగూర్చి తర్కించుకొనినచో నీక్రింది విధమున సిద్ధించుచున్నది.

రస=వీర్య। కూర్మ=రస। అతః। కూర్మ=వీర్య॥ రస=కూర్మ। వీర్య=రస। అతః। వీర్య=కూర్మ॥ వీర్య=తేజస్, కూర్మ=వీర్య। అతః। కూర్మ=తేజస్॥ వీర్య=కూర్మ। తేజస్=వీర్య। అతః। తేజస్=కూర్మ॥ వీర్య=బల। కూర్మ=వీర్య। అతః। కూర్మ=బల॥ వీర్య=కూర్మ: బల=వీర్య। అతః। బల=కూర్మ॥ కూర్మ=రస। వీర్య=కూర్మ। అతః। వీర్య=రస॥ కూర్మ=వీర్య। రస=కూర్మ। అతః। రస=వీర్య॥

శ్రు॥ యద్దేవ కూర్మము పదధాతి। ప్రాణోవైకూర్మః। ప్రాణోహిమాః సర్వాః ప్రజాః॥ కరోతిప్రాణమేవైతదు పదధాతి। పురస్తాత్ప్రత్యఙ్చముపదధాతి। ప్రత్యంచం ప్రాణందధాతి। తస్మాత్పురస్తాత్ప్రత్యంగ్ ప్రాణోధీయతే। పురు షమ భ్యావృతం యజమానేతత్ప్రాణందధాతి ।౧౭। బత ।౭ కా ।౪ అ॥

ఇందులోను శ్రు॥ ప్రాణోవై కూర్మః అనునీమంత్రము ననుసరించి కూర్మశబ్దవాచకము ప్రాణశబ్దవాచకమనగా సామర్థ్యమున కన్వయమైయున్నది॥

అతః। కూర్మ=ప్రాణ। ప్రాణ=కూర్మ॥

క్షిణదిక్కుకు ప్రయాణమై వెళ్ళుచుండ నొకనది అడ్డమయ్యెను. అటు పిమ్మట యేమి జేయుటకు వీలులేకయుండుటచేతనున్ను సూర్యోదయమైనచో శత్రువునివలన భయముగలుగునని తోచుటచేతనున్ను ఇట్లు ముందు వెనకలు నాలోచించుచుండ యానదియొడ్డున తపస్సు చేయుచుండిన రేణుకాదేవి పరశురాములతో గూడినటువంటి జమదగ్ని మహాఋషినిజూచి తమకష్టములను జెప్పుకొని యామహాఋషిని ప్రార్థించిరి అట్టి ప్రార్థనమును నామహాఋషి యంగీకరించుటచే సమీపమునయుండిన రేణుకాదేవి తనచెవిభూషణమగు కమ్మనుయాధర్మపాలుడు మొదలగువారికిచ్చి నదినిదాటి వెళ్ళవలసినదిగా జెప్పెను. అంతట ధర్మపాలురు మొదలగువారు పరమానందమును బొంది యాదంపతులకు నమస్కరించి యాకమ్మనుహస్తమునధరించుకొని నచ్చటనుండి బయలు వెడలివచ్చుటచే యానది వీరికి మార్గమిచ్చుటవలన నదినిదాటి నొడ్డు జేరిరి. అదిమొదలు వీరికి కమ్మవారను నామము ప్రఖ్యాతమయ్యెను. ఈకమ్మవారిలో ఘోషా కమ్మవారనియు, గంపకమ్మవారనియు, అనగా ఘోషాలేనివారనియు, ఇట్లు రెండుతెగలువారై యున్నారు. ఈ రెండుతెగలు కమ్మవారును తమప్రాణములు శత్రువులకు జిక్కనీయక రక్షించిన రేణుకాంబను గ్రామశక్తిని ఇలువేల్పుదైవముగ నేటికి బూజించుచున్నారు. కృష్ణదేవరాయల ప్రభుత్వకాలములో వారిరాజ్యమునయుండు అరణ్యముల రక్షణార్థమై 160000 లక్ష అరువదివేల రక్షకభటులనుగా నీకమ్మవారినియుంచిరి. ఇందులో ననగా నీకమ్మవారిలో ౧ రావెళ్ళవారు, ౨ అర్వేటివారు, 3 నాకావారు, ౪ నంద్యాలవారు, ౫ పెమ్మసానివారు, ౬ పుట్టహరివారు, ౭ దూగుగంటివారు, ౮ తులవదొరలు, వెలమలలో వెల్గోటివారు ఈమొదలగు వారందరును 1509 సం॥ మొదలుకొని 1530 సంవత్సరమువరకు కృష్ణరాయల ప్రభుత్వములో తమవంశముయొక్క ఘనతనున్ను రాజ్యముయొక్క ఘనతనున్ను వృద్ధిపజచుటలో నీకమ్మవారును, వెలమవారు సహాయకులై యుండిరి. అనియిట్లు జెప్పిన యభిప్రాయమునకు సరియగు ఇంగ్లీషువాక్యముల నీక్రిందవ్రాయుచున్నాము.

In Brahmananda Purana Kalidarma Prakarnam, Chapters 3 to 20, we find the following:—The Kammavars were born to the decendants of the Solar King Dwilipa and as they had alliances with the lunar race they were known as Upayadis. The original man is said to be one Dharmapala, and their Guru, Dharmasilan. A member of the lunar race tried to carry away a daughter of Dharmapala, named Kannikamani, when the parents of the girl with a view to disgracing him had a black dog disguised as a girl, left it in the house, and migrated to Southern parts. At that stage, a river barred their way. They begged of the Rishi Jamadagni who was busy in a penance on the bank of the river. There were with him his wife Renukadevi, and also Parasurama. Renukadevi gave them her ear ornament (known as Kamma), directed them to attach veneration to it and further added that if they did so, the river would give way. This came to pass. Since then, they have been known as *Kammavaru*. From that time forward, they attach much veneration to the names of Jamadagni, Renukadevi, and Parasu Rama. On marriage occasions they first offer prayers to these, and then to their family Guru, Palabhaddira. These Kammavars are divided into two classes known as Godasatu (gosha) and Gempasatu (not gosha). It is said that in the reign of Krishna Deva Royalu there were 1,60,000 volunteer guards, most of whom were Kammavars, to protect the fortresses within his jurisdiction.

From the said Godasatu class, the Zamindars of Ilaiyarasanandal claim their descent, and their family name is Ravillavaru, which formed one of the houses, namely, Arvitivaru, Navukavaru, Nandiyalavaru, Pemmasanivaru, Velama or Velugotivaru, Poottaharivaru, Durugantivaru, Thulava Doralu and Ravillavaru, that helped Krishna Deva Royalu (who ruled from 1509 to 1523 A.D.), in maintaining the dignity and prestige of his State. Velugoti is the family name of the Rajah of Venkatagiri, and Pemmasani of that of the Kuruvikulam Zamindar.

Vol II Pages 170 The Aristocracy of Southern India.

ఈయభిప్రాయమునుగూర్చి మున్ముందు మార్కండేయోత్తర పురాణము ననుసరించి జెప్పబోవుచున్నాము. గనుక నచ్చటనీవిషయమును విపులముగ విచారించి పాఠకులగు మీకెల్లరకు విశద పఱచుచున్నాము

ఈ ప్రకారము కమ్మవారిట్లు కూర్మ కులావతంసకులైరో కాపులనువారును కూర్మకులావతంసకులై యున్నారు. వీరు తొలుత నుత్తర పంజాబు దేశమునకు రాజధానియగు కాంపిల్యనగర ప్రాంతదేశమున నివసించి అందుండి చటికివచ్చిన వారగుటచే ఈకూర్మకులావతంసులకు కాంపులని మొదట నీదేశవాస్తవ్యులు జేరిడిరి. తుదకాశబ్దమే కాలాంతరములయందు కాపులనిమారి ప్రస్తుతమట్లు గనే వ్యవహరింపబడుచున్నది. ఈయభిప్రాయమునే శ్రీయుత చిలుకూరి వీరభద్రరావుగారును వచించియున్నారు.

వీరు తొలుత కంపిలనగర (కాంపిల్య) ప్రాంతములనుండి వచ్చినవారగుటచేత మొదట వీరికి కాంపులని వ్యవహారనామము గలిగినది. ఆంధ్రులచరిత్ర 3 భాగము. ౧౧౫ పత్రము.

కాపువారనినచో రక్షించువారనియు, పంటబెట్టువారనియు, అర్థము. క్షత్రియునికి ప్రజారక్షణము ముఖ్యధర్మమగుటచే వీరునుకూర్మకులావతంసకులైన క్షత్రియులైయున్నారు.

ఇట్లు కూర్మశబ్దవాచకము కమ్మవారికి జెల్లునుగాని కాపులకెట్లు జెల్లుననినచో బూర్వోక్తమైన పద్మనాయకచరిత్రలో నుదహరించిన పద్యమునుబట్టి కాపులకును కూర్మకులావతంసము అను నీశబ్దము చెల్లుబడియగుచున్నది.

గీ. కాపులెల్ల వెలమకమ్మలైరి.

పద్మనాయకచరిత్ర మరియు ఆంధ్రులచరిత్ర.

ఇందులకనుగుణ్యముగనే ఆంధ్రులచరిత్ర మధ్యమయుగము సం దు ౨౭౭ పత్రమున నీక్రిందవిధమున జెప్పబడియున్నది.

> ఆకాలమున నిప్పటి కృష్ణామండలములోని యేలూరు, కొల్లేరు కోటలేక అరువీడు, గణపవరం, ముఖ్యపట్టణములుగనుండి తెలుగు నాయకులచే (తెలగాలను కాపులచే) బరిపాలించుచున్నటుల గనుపట్టుచున్నది. ఏలూరునకు కోలనిపురమనియు, సారసపురమనియు, కమలాకరపురమనియు, పేరులున్నట్టుగా తెలుగునాయకుల శాసనములంగనుపట్టుచున్నది. వీరు చాళుక్యులకాలమునను కాకతీయులకాలమున సామంతమండలేశ్వరులుగనుండి కమ్మసేనానాయకులవలనే ప్రసిద్ధిగాంచియుండిరి. గణపవరమునకు పద్మినీపురమను నామమున్నట్టు గణపవరములోని సువర్ణేశ్వరస్వామివారి దేవాలయములోని యొక శాసనమువలన దెలియుచున్నది. ఇక్కడ నొక గొప్పకోటయుండెను. ఇయ్యది కొంతకాలము కోనసీమరాజులైన దాచవారివశమునను మఱికొంతకాలము కొలనురాజులైన తెలగాలవశమునను ఉండెను. ఈప్రాంతదేశమంతయు గొలనుపురాధిపతులైన తెలుగునాయకులచేతనే పరిపాలింపబడుచుండెననుటకు లేశమాత్ర

మును సందియము లేదు. పైనిజెప్పిన కోటలన్నియు తెలుగు నాయకులచేతనే కట్టబడినవి. వీరికిని వేంగీరాజప్రతినిధులైన వెలనాటికమ్మవారికిని యుద్ధములనేకములు జరిగినవి. తుదకు తెలుగునాయకులు వెలనాటి ప్రభువులకులోబడిన సామంతమండలాధిపతులుగ నుండుచు వచ్చిరి. భీమనాయకుడు, కోటయనాయకుడు, అను పేరులుగల తెలుగునాయకులనేకులు పండ్రెండవ శతాబ్దమునందు కృష్ణాగోదావరీనదులకు నడుమనుండు దేశమును బరిపాలించిరి. కాకతి గణపతిదేవుని రాజ్యారంభకాలమున శ్రీమన్మహామాండలిక కేశవదేవరాజు వాని పుత్రుడు సూరనాయకుడును, ఏలూరు (కోలనుపురము) రాజధానిగ నీ మండలమును బరిపాలనముసేయుచుండిరి. కేశవనాయకుడును వానికుమారుడును వెలనాటి ప్రభువుల యధికారము క్షీణించుకాలమున స్వతంత్రులుగ బరిపాలనముజేసిరి. కేశవనాయకునిదానశాసనము లనేకములు కోలను (ఏలూరు) పురమున గానంబడుచున్నవి. క్రీ. శ. ౧౨౧౩ దవ సంవత్సరము నాటికి నీ మండలమంతయును కాకతీయ గణపతిదేవ చక్రవర్తిచే జయింపబడెను. తెలుగునాటిరెడ్లకు తెలగాలనిపేరుగలిగినది. చాళుక్యులు తెలుగుదేశముపై దండెత్తివచ్చి జయించినపుడు వారితోవచ్చిన సేనలు సేనాధిపతులు మొదట కమ్మనాటిలో వసించుచుండి తరువాత నితరస్థలములకుబోవ ప్రజలు కొత్తవారికిని పాతవారికిని భేదము దెలియుటకై కమ్మనాటినాయకులను కమ్మవారనియు, అదివఱకే తెలుగు దేశముననున్న తెలుగు నాయకులను తెలగాలనియు వ్యవహరింప సాగిరి. నాటినుండియు గమ్మవారును తెలగాలును వేర్వేఱు తెగవారుగా నుండుటతటస్థమైనది. కాని క్రీస్తుశతాబ్దారంభమున నాంధ్ర సాంబ్రాజ్య విజృంభకాలమున వీరును వారు నొక్కరుగనేయుండిరి.

ఈకాపులను గూర్చి యా యాస్థలములయందు తెలగాలనియు బలిజలనియు వ్యవహరించెదరు. ఇట్లని ఆంధ్రులచరిత్ర యీక్రింది విధమున జెప్పుచున్నది.

> ఉత్తమబలిజ శాఖలవారికే తెలగాలను నామము వ్యవహరింపబడు చుండుట చేతను (కాపులనే తెలగాలని జెప్పవలయును.)
> ఆంధ్రులచరిత్ర 3 భాగము, ౧౧3 పత్రము.

ఇందువలన పూర్వోక్తములైన బలవాన్ అను శబ్దమునుండి బలిజశబ్దము పుట్టినది బలవాన్ అను నీమొదలగు శబ్దములు క్షత్రియ వాచకములై యున్నవని పూర్వము జెప్పియున్నాము. కాపులు అను శబ్దముకూడ సంరంక్షకత్వమును సూచించుటచే క్షత్రియ వాచకమై యున్నదని యింతకుపూర్వము దెలియపఱచియున్నాము. కాబట్టి కాపువారిని కూర్మకులావతంసకులగు క్షత్రియులనిజెప్పుటకు ఏయభ్యంతర ముండజాలదు.

ఇదియునుంగాక కాపులు నాయుడను శబ్దమును ఉపనామముగ ధరించుచున్నారు. ఈనాయుడను శబ్దమునే కొందరు కమ్మవారును కొందరు వెలమవారునుగూడ ఉపనామముగ ధరించుచున్నారు. ఇట్టి నాయుడనుశబ్దము సంస్కృతమునయుండు నాయకః అను నీశబ్దమునుండి బుట్టినది. నాయక అనునప్పుడు అగ్రణీ, అగ్రేసరః, ప్రధానపురుషః, సరదారు, సైనికాధ్యక్షః, ఈమొదలగు శబ్దములయొక్క అర్థమును సూచించుచున్నది. ఈప్రపంచములోని వారెవ్వరైనను వారుధరించియుండు నామమునుబట్టి వారి జాతినిర్ణయమును వేఱుగజేయకనే దెలుసుకొనుట సహజసంభవమైయున్నది. ఇట్లుండినను నాయక అను నీయుపనామమును ధరించిన యీకాపులు కూర్మి అనవాటిక బిజాతియందు బుట్టినవారగుటచేతను బూర్వోక్త హేతువులచేతను కూర్మకులావతంసకులగు సూర్యవంశజులైన క్షత్రియులైయున్నారని జెప్పుచున్నాము.

ఈ యిట్లుపై బూర్వోక్తమైన శ్రుతిప్రమాణములలోనుండు వర్మశబ్దవాచకులగు కూర్మకులావతంసుకులలోని వెలమవారుగూడ క్షత్రియులైయున్నారని జెప్పుచున్నారము. ఇట్టి యభిప్రాయమునే మామిత్రులగు చిలుకూరి వీరభద్రరావుగారు జెప్పిన విషయ మిదివరలోనే వచించియున్నాము. ప్రస్తుతములో వెలమఅనుపదము వర్మశబ్దముయొక్క తద్భవమని ఎం. శేషగిరిశాస్త్రులు-వారు వ్రాసినట్లు మామిత్రులు గూడా జెప్పియున్నారు.

> వర్మశబ్దభవము వెలమయని చెన్నపురి రాజకీయ కలాశాలయందు సంస్కృతోపన్యాసకులుగానుండి కీర్తిశేషులగు ఎమ్. శేషగిరిశాస్త్రులవారు శబ్దశాస్త్రమను గ్రంథమందు వ్రాసియున్నారు. ఆంధ్రులచరిత్ర మధ్యమయుగము ౨౭౧ పత్రము.

ఇందువలన వెలమవారును క్షత్రియులని జెప్పుట కేయభ్యంతరము లేదని వచించుటకు బూర్వోక్తప్రమాణములన్నియు జాలియున్నవి. అయినను విశేషించి దెలుసుకొనుట కిచ్చబొడమినచో పద్మనాయకుల చరిత్రయు, బొబ్బిలిరావువారిచరిత్రయు, కీర్తిశేషులగు మండాపార్వతీశకవులచే రచింపబడిన రాధాకృష్ణసంవాదము, మరియును వెల్గోటివారిచరిత్రయు ఈమొదలగు గ్రంథములను జూచి గ్రహించుకొనతగియున్నది. ఇంతియే గాకను యీవెలమవారు కూర్మకులావతంసులగు కుణబీతెగలో జేరినవారై యున్నారని బూర్వోక్తములైన యీక్రింది పద్యములు జెప్పుచున్నవి.

గీ. కొంకణాదిక సేతువు కుంభినులను
నాంధ్రద్రవిడాది దేశంబులందు వెలమ
పేరు ప్రఖ్యాతినొంది విస్తారముగుచు
గరము బహుముఖవర్ణసంగతులదనరి.

గీ. కాపులెల్ల వెలమకమ్మలైరి.

ఇట్లు బహుభంగుల గన్పడుటచే యీవెలమవారును మహారాష్ట్రదేశమునజేరిన కొంకణప్రాంతమునుండి రాబడిన కుణబీతెగవారని

శైవపద్యములవలన దెలియుటచేవీరును కూర్మకులావతంసకులైన సూర్య వంశజులగు క్షత్రియులై యున్నారనుటలో నేయొక్క సంశయములేదని చెప్పుచున్నాము.

౧౦ ఇటుపై రెడ్డివారియొక్క విషయమునుగూడా గమనించి నచో కూర్మకులావతంసులగు సూర్యవంశజులైన క్షత్రియులని దెలియ బడుచున్నది. అదియెట్లనినచో రాట్ శబ్దమునుండి రెడ్డియనుశబ్దము బుట్టినదనియు అందువలన క్షత్రియులై యున్నారని పూర్వోక్తప్రమాణ ముల ననుసరించి చెప్పుచున్నాము. ఈప్రకారమే ఆంధ్రచరిత్ర కార కులుగూడ జెప్పియున్నారు.

> రెడ్డిశబ్దము రాట్ శబ్దమునుండి యేర్పడినది గావున రెడ్డియన గా రాజుయర్థమగుచున్నది......ప్రాచీనకాలమున రాట్టుల ను నొకజాతిప్రజలు భరతఖండమున నివసింపుచుండిరని వేదము లవలనను శాసనములవలనను మనకు స్పష్టముగా దెలియు చు న్నది. వీరిలో రట్టులులేక రాటులు, అరట్టులు, లాటులు, వి రాటులు, మరాటులు, వరాటులు, కిరాటులు, బల్లాటులు, అం దీరాటులు, ఖగరాటులు మొదలగు శాఖాభేదములుగలవు. వీ రిలో కొందఱకు భోజులనియు నామాంతరముగలదు. ఈభోజు లలో ననేకులిప్పుడు కమ్మశాఖవారిలోనున్నారు ఈరాట్ట శా ఖలవారు తొలుత సింధునదీప్రాంతభూములందును పిమ్మటగం గానదీతీరప్రాంత భూములందును, అటుపిమ్మట నర్మదాగౌత మీతీరప్రాంత భూములందును నివసింపుచు క్రమముగా దక్షి ణహిందూదేశమునకు వ్యాపించిరి. వీరెల్లరు వేర్వేరు దేశము లకుబోయి దేశభేదముచేతను, భాషాభేదముచేతను, వేర్వేరు నామములతో నేటికాలమున వ్యవహరింపబడుచున్నారు...... పూర్వకాలమున బౌద్ధమతమునజేరిన బలిజశాఖలవారిలో సశే కులకు శ్రేష్ఠియనుపదము షట్టపుపేరుగ నుండెను. పూర్వకాల మున నీయుడుతెగలలోని యుత్తమనాయకులకు ననోన్యవ్యసంబం

ధ బాంధవ్యములు భోజన ప్రతిభోజనములు గలవు. పశ్చిమ హిందూస్థానమునందు రాట్టులు నివసించు దేశమునకు రాటవాడీయని వ్యవహారనామముగలదు. రాట్టవాడి రాజవంశమునకే రాఠోడ్ లేక రాఠోర్ రాజవంశమని ప్రఖ్యాతిగలిగినది. అటుపిమ్మట ఈరాట్టవాడి రాజకుటుంబమే యొకటి రాష్ట్రకూట రాజవంశముగా బరిగణింపబడినది. ఈరాట్టవాడి లేక రాఠోడ్ సీమనుండి యాంధ్రదేశమున కేతెంచి నివసించియున్న రెడ్లనే పూర్వపు దెలుగు శాసనములో రట్టోడికాంపులని యప్పటి శాసనవిలేఖకులు వ్రాసియుండిరి. ఏదియెట్లున్నను రెడ్లని వ్యవహరింపబడెడి తెగలవారు రాష్ట్ర జాతులకు సంబంధించినవారనుట కెంతమాత్రమును సందియము లేదు. వీరెల్ల రాంధ్రజాతుల తోడి సంబంధబాంధవ్యములచేతను ఆంధ్రభాషను మాతృభాగ గైకొన్నవారగుటచేతను, ఆంధ్రజాతీయులనుటకు సంశయము లేదు. వడ్లలోనెన్నివిధములైన భేదములుగలవో రెడ్లలో నన్నివిధములైన భేదములుగలవు. గావున వానిం గూర్చి చెప్పుట సాధ్యముగాదని చెప్పుదురు. కాబట్టి యట్టిభేదములను గూర్చిన చరిత్రము ప్రత్యేకముగ వ్రాయవలయునే గాని యిందు వ్రాయుట సాధ్యముగాదు. పంట పదునాలుగు కులాలని సామాన్యముగా పదునాలుగు శాఖలుగలవని చెప్పుదురు. అయిన నెయ్యాలి పదునాలుగు ప్రధానశాఖలో వివరించుట కష్టసాధ్యము. ౧ అయోధ్యరెడ్లు, ౨ మోటాటిరెడ్లు, ౩ పంట రెడ్లు, ౪ దేశూరు రెడ్లు, ౫ పాకనాటి రెడ్లు, ౬ పెదకంటి రెడ్లు, ౭ భూమంచిరెడ్లు, ౮ ఒరుగంటిరెడ్లు, ౯ బలిజరెడ్లు, ౧౦ గండికోటరెడ్లు, ౧౧ గోనేటిరెడ్లు, ౧౨ కుంచేటిరెడ్లు, ౧౩ మొరసరెడ్లు, ౧౪ పల్లేరెడ్లు, ౧౫ గాజులరెడ్లు, ౧౬ పాకనాటిరెడ్లు, ౧౭ పాంగనాటరెడ్లు, ౧౮ కమ్మపురిరెడ్లు, ౧౯ వెలనాటిరెడ్లు, (౨౦ ఆకుతోటరెడ్లు) మొదలగు వ్యవహారనామములనేకములు గన్పట్టుచున్నవి. వీరెల్లరకు మాత్రు

భాష యాంధ్రమైనను దేశకాలపాత్రభేదముల చేత గొన్ని యాచారభేదములు గన్పట్టుచున్నవి. అయ్యవి క్రమముగా నశించు సూచనలు గానంబడుచున్నవి.

ఆంధ్రులచరిత్ర మూడవభాగము ౧౧౩ పే. ౧౧౮ కు.

ఇదియును గాకను రాష్ట్రకూటమును శబ్దమునుండి రాఠోడుశబ్దము పుట్టినట్లు వంశభాస్కరమను గ్రంథము జెప్పుచున్నది. ఈయభిప్రాయమునే హిందూదేశచరిత్రముయందు గన్పడుచున్నది. మరియును బూర్వోక్తమైన వంశభాస్కరమను గ్రంథమునందు అయోధ్యాధిపతియగు సుమిత్రుడను రాజునకు విశ్వరాజు కూర్మఅని యిరువురు పుత్రులు గలిగియుండిరనియు అందులోని కూర్మునివలన కూర్మవంశమనగా కుణబీ వంశము ప్రసిద్ధమగుటకు కారణమయ్యెననియు సుమిత్రుని పుత్రులలో మొదటివాడగు విశ్వరాజునకు సంతానము లేక బోవుటచే రాష్ట్రేశ్వరపర్వతమున నాఈశ్వరునిగూర్చి తపంబొనర్చి నద్దేవుని వరంబున రాష్ట్రకూటుడను పుత్రుని బడసెననియు, ఇతనివలన రాఠోడువంశము జనించెననియు ఇందువలన రాఠోడువంశస్థులును కూర్మవంశస్థులును సహోదరబిడ్డలని జనవందతికూడా బలపరచుచున్నదని చెప్పియున్నది. అచ్చటయుండిన జనవదంతియు నీదేశమునయుండు రెడ్డివారు కమ్మవారివిషయమందును జెప్పుచున్నారు. ఇదియుగ్లుండనిందు నావంశభాస్కరమనుగ్రంథమునకు టీకవ్రాసిన కృష్ణసింహఅనువారు జోధుపూరురాజ్యమున రాష్ట్రశ్యేనాకులదేవి అను సీదేవీనామముతో రాష్ట్రకూటవంశముఅనగా రాఠోడువంశము ప్రసిద్ధికి వచ్చినదని వంశభాస్కరగ్రంథములో నీవిషయమునుగూర్చి జెప్పియున్నారు. ఇందువలన మనము గుర్తించతగిన దేమన్నను యీరెడ్డివారును కమ్మవారును కూర్మకులావతంసకులనియే మనము గుర్తెరుగతగియున్నది. ఇదియునుంగాక రాష్ట్రకూటవంశోద్భవుడగు చతుర్థగోవిందుడను రాజుయొక్క ౮౨౨ సంవత్సర దానపత్రమొకటి గన్పట్టుచున్నది. అందులో రాష్ట్రకూటుల ప్రసిద్ధిని వర్ణించియున్నది. హిందూదేశచరిత్రయందును ౮ శతాబ్దకాలమునం

డి రాష్ట్రకూటులు ప్రసిద్ధిచెందియున్నారని చెప్పబడియున్నది. మరియు
ను దక్షిణభారతవర్షమునందును రాష్ట్రకూటుల రాజ్యములు స్థాపించి
౨౦౦ సంవత్సరములవరకు పరిపాలనముజేసిరని జెప్పబడియున్నది. దీని
నే కొండవీడు మొదలగు సంస్థానములని చెప్పుచున్నాము. మరియును
క్రీ. శ. ౭౫౨ సం॥ న॥ రాష్ట్రకూట వంశోద్భవుడగు కీర్తివర్మయును
చాళుక్యులకును యుద్ధములు జరిగినట్లు దెలియబడుచున్నది. ఈరాష్ట్ర
కూటవంశోద్భవుడగు మూడవ గోవిందవర్మ గుజరాత్ దేశమున కొంత
భాగమును జయించి అతనివలన నవీనరాష్ట్రకూట రాజ్యస్థాపన మొన
ర్చబడెను. క్రీస్తుశకము ౧౨ శతాబ్దమునందు రాష్ట్రకూటులు కనోజి
పట్టణమునకు ప్రభువులైరి. మరియును రాష్ట్రకూట వంశోద్భవులగు
రాజులు ప్రస్తుతపు హైదరాబాదు దేశమునయుండు మాలిఖేడు అను
రాజ్యమును ౧౩ డు పురుషాంతములవరకు ప్రభుత్వమొనర్చినవారైరి. ఇం
దులోను కడపటిరాష్ట్రకూట ప్రభువు కొక్కలచాళుక్యవంశస్థుడగు తై
లపదేవునివలన మరణమొందెను.

రాష్ట్రకూటులు అనగా రెడ్డివారు వీరు ప్రభుత్వమొనర్చినటుల
చరిత్రములన్నియు ఘోషించి జెప్పుచున్నవి.

రాష్ట్రకూటశబ్దమునకు బూర్వముచెప్పిన హేతువులకన్నను వి
ద్యారణ్యులవారు అధర్వణవేదభాష్యములో జెప్పినప్రకారము మనమా
శబ్దమున కన్వయముజేసుకొనినచో బాగాయుండునని దలచి యీక్రిం
దనాభాష్యమును వ్రాయుచున్నాము.

శ్రు॥ అచ్ఛానఇన్ద్రం యశసం యశోభిర్యశస్వినంవిధేమ! సనోరాస్వ
రాష్ట్ర మిన్ద్రజాతం తస్యతేరాతౌ యశసఃస్యామ॥

అధర్వణవేదము ౬ కా. ౮ అను. ౮౦ సూ. ౨ మం.
ఇందులకు విద్యారణ్యభాష్యము.

విద్యా. నః॥ అస్మాకమ్......హే ఇన్ద్రసత్వంత్వం నః అస్మ
భ్యమ్ ఇన్ద్రజాతమ్ ఇన్ద్రేణత్వయా ప్రేరితం రాష్ట్రమ్। రాజ్యం

రాస్వదేహి రాస్వదానే। తస్యతేతవరాతౌ ధానేయశసః యశస్వి
నోవయంస్యామభవేమ॥

ఇందులోను రాష్ట్రమనునప్పుడు రాజ్యమని చెప్పియుండుటచే ఇట్టిరాజ్యముల ధరించినవారి సంతతివారు గనుక రాష్ట్రకూటులని చెప్పవచ్చును. రాజ్యములు ధరించువారు క్షత్రియులుగనుక నిట్టిరాష్ట్రకూటులందరు కూర్మకులావతంసులగు సూర్యవంశజులైన క్షత్రియులని చెప్పుచున్నాము. ఇందులవిషయము చరిత్రభాగములనుండి విశేషముగ్రహించుటకు సావకాశము గలిగియుండుటచే గ్రంథవిస్తరభయమువలన నావిషయములన్నియు నిచట చర్చించక వదిలిబెట్టితిమి.

ఇచ్చటను గొందఱు జెప్పునదేమన్నను ఇక్ష్వాకువంశజులగు సుమిత్రునితో సూర్యవంశమంతము నొందినదని భాగవతము నవమస్కంధములోని యీక్రిందిశ్లోకమును ప్రమాణముగ జెప్పుచున్నారు.

శ్లో॥ ఇక్ష్వాకూణామయం వంశస్సుమిత్రాంతో భవిష్యతి॥
శ్రీమద్భాగవతము నవమస్కంధము.

అనగా నీసూర్యవంశము సుమిత్రుడే అంతముగ గలిగి నశించును. అనియిట్లు జెప్పినవిషయమునకు యీక్రిందివిధమున ప్రత్యుత్తర మిచ్చుచున్నాము.

సుమిత్రవంశే రాఠోరు కూర్మవంశోత్పత్తి తృతీయరాశి సప్తపంచాశన్మయూఖ॥

అనునీప్రకారము వంశభాస్కరమను గ్రంథము యొక్క గద్యయందు సుమిత్రవంశమగు రాఠోరు(రెడ్ల) వంశమైన కూర్మకులావతంసముయొక్క యుత్పత్తియందు మూడవరాశి ౫౭ మయూఖముసమాప్తము అని యిట్లు గ్రంథాంతమందు గన్పట్టుటచే ఈవంశభాస్కరమను గ్రంథము బూర్వోక్తమగు భాగవతశ్లోకమును ఖండించుకొని సుమిత్రునికి సంతానములేక యుండలేదనియు, నతనికి విశ్వతరుడను వాడొక

ను, కూర్మ్యుడనువాడొకడును, ఇట్లు యిద్దరు పుత్రులుండిరనియు, ఇం
దులో మొదటివాడగు విశ్వవరుడనువానికి సంతానము లేకపోవుటచే
రాష్ట్రకూటపర్వతమునందు రాష్ట్రేశ్వరునిగూర్చి తపంబొనర్చి నద్దేవు
నికృపవలన రాష్ట్రకూటుడను బుత్రుని బడసెననియు, అతనివలన రా
ఠోరువంశము జనించెననియు ఇట్లు వంశభాస్కరమను గ్రంథమున జె
ప్పియుండుటచేతను, మరియు కూర్మ్యుడనువానివలన కూర్మకులావతంశ
ముజనించెనని నాగ్రంథమునందే జెప్పియుండుటచేతను ఇట్లుబూర్వోక్త
మైన భాగవతశ్లోకమునకు బ్రత్యుత్తరము జెప్పుటకైనది. ఆవంశ భా
స్కరగ్రంథము విస్తరించియుండుటచే నందుల పూర్వోక్త సిద్ధాంతము
ల నిందునవ్రాయనైతిమి.

మఱియు నిందులకు శూద్రకమలాకరముకూడా యిట్లుప్రత్యుత్త
రము జెప్పుచున్నది.

శ్లో॥ దేవాపిర్యోగమాస్థాయ కలాపగ్రామ మాశ్రితః।
సోమవంశంకలౌనష్టం కృతాదౌస్థాపయిష్యతి॥

అనగా దేవాపియనువాడు శంతనునితమ్ముడు మాత్రము కలాప
గ్రామమునందు గూఢమై తిరిగి కృతయుగమునందు క్షత్రియులలోనిచం
ద్రవంశమును వృద్ధినొందించును.

శ్లో॥ దేవాపిశంతనోర్భ్రాతా మరుశ్చేక్ష్వాకు వంశజః। కలాపగ్రా
మఆసాతే మహాయోగబలాన్వితౌ॥ తావిహైత్యకలేరంతే వా
సుదేవాను శిక్షితౌ। వర్ణాశ్రమ యుతం ధర్మం పూర్వవత్ప్రథ
యిష్యతః॥

శ్రీమద్భాగవతే ద్వాదశస్కంధః.

అనగా మఱియును శంతనుని తమ్ముడు దేవాపియు, నిక్ష్వాకు
వంశస్థుడు మరుడనువాడును యోగబలముచే జీవించి కలాపగ్రామమం
దుండి కలియుగాంతమునందు భగవంతునిచే బోధితులై తిరుగ వర్ణా
శ్రమధర్మములు నడిపింతురు.

శ్లో॥ దేవాపిః పౌరవో రాజా మరుశ్చేక్ష్వాకువంశజః కృతే ఇహాగత్యక్షత్ర ప్రావర్తకౌహితౌ। తథా। మహాపద్మపతిః కశ్చిన్నందః క్షత్రవినాశకృత్। అరభ్యభవతో జన్మయావన్నందాభిషేచనమ్। ఏతద్వర్ష సహస్రంతు జ్ఞేయం పంచదశోత్తరమ్॥

విష్ణుపురాణము.

అనగా పూరువంశోత్పన్నుడగు దేవాపియు నిక్ష్వాకువంశమునందుబుట్టిన మరుడను రాజును కృతయుగమునందు దిరుగవచ్చి క్షత్రియజాతిని బ్రవర్తింపజేయుదురు. మఱియును పద్మపతియగు నందుడనువాడు క్షత్రియవంశనాశకుడొకడు బుట్టును. ఇతడు పరిక్షితునకు వెనుకకలియుగాదియందుండెడు రాజు. (ఈయభిప్రాయము పరిక్షితునితో నీక్రిందివిధమున జెప్పుటచే దెలియుచున్నది.) ఓపరిక్షితుడా నీజన్మమొదలుకొని నందుని పట్టాభిషేకపర్యంతమగు కాలము వేయునూటపదునైదు వత్సరములుండునని పరిక్షితునితో జెప్పుచున్నాడు.

ఇంతకుబూర్వము సుమిత్రునితో ఇక్ష్వాకు వంశమగు క్షత్రియవంశము బోయినను బాధకమైయుండలేదు గాని ఈకలియుగమున క్షత్రియ వైశ్య వంశములు బొత్తుగ నశించుననియు, ఆద్యంతవర్ణములగు బ్రాహ్మణ శూద్రవర్ణములు మాత్రమేయుండుననియు, ఈక్రింది పురాణవాక్యమునకు మీరేమి ప్రత్యుత్తరమిచ్చెదరు.

శ్లో॥ బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యా శూద్రవర్ణాస్త్రయో ద్విజాః।
యుగేయుగేస్థితాస్సర్వే కలావాద్యంతయోస్థితాః॥
పురాణాంతరము.

ఇందులకు బ్రత్యుత్తరమీక్రింద వ్రాయుచున్నాము.

శ్లో॥ కతుకుబీజభూతాస్తు కేచిత్తిష్ఠంతిభూతలే। యథైవదేవాపిపురుసాం ప్రతంసమవస్థితౌ॥

విష్ణుపురాణము.

అనగా బూర్వముజెప్పిన దేవాపిమరువులిద్దరువలె కొందరు బీజభూతులై ప్రచ్ఛన్నరూపమును బొందిన క్షత్రియులు గొందరు గలరు. మఱియును,

శ్లో॥ బ్రహ్మక్షత్రవిశః శూద్రాబీజార్థేయ ఇహాస్థితాః ! కృతేయుగే
హితైస్సార్థం విశేషాస్తదాభవః॥

మత్స్యపురాణము.

అనగా బ్రహ్మ క్షత్ర వైశ్య శూద్రులుముందు విత్తనము కొఱకు గలియుగమునందుయుందురు తిరుగ కృతయుగమున వారితో సమానులగువారు బుట్టుదురు. అను నీప్రకారము జెప్పియుండుటచే బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులను చాతుర్వర్ణములవారు యథాప్రకారమన్ని యుగములలోనుండినట్లు ఈయుగమునందునసహాయుందురనియు, ఈ మత్స్యపురాణ వాక్యము జెప్పుచున్నది. ఒకవేళ ఈకలియుగమున నష్టముబొందినచో నాలుగువర్ణముల వారలలోను నష్టముగలిగి తుదకు బీజభూతులై కొందరుందురని దెలియుచున్నది. ఇందువలన మీపూర్వపక్షము సరియైనది గాకపోవుటచే స్వాతిశయమును వెల్లడించక యుందురని హెచ్చరిక జేయుచున్నాము.

౧౧ ఇందువలన బూర్వోక్తప్రమాణముల నన్నిటి ననుసరించి కమ్మవారును, కాపువారును, వెలమవారును, రెడ్డివారును, కూర్మకులావతంసులగు సూర్యవంశజులైన క్షత్రియులై యున్నారని జెప్పుచున్నారము.

కూర్మకులావతంసులైన సూర్యవంశజులగు యీక్షత్రియులలో బూర్వకాలమున ప్రభుత్వముచేసినవారును, ఇపుడనేకమందిప్రభువులునుగనపడుచున్నారు. ఇందులోనుబూర్వకాలప్రభువులునుయీకాలప్రభువులను గనుగొనుటకు శాస్త్రములయందును చరిత్రములయందునుజెప్పబడియున్నది. ఆర్యులు నాలుగు వర్ణములుగనువిభజించుకొని భరతవర్షమున నివసించిరని బూర్వోక్త ప్రమాణములవలన మనముగుర్తెఱిగి

యున్నాము. ఇందులోనుండు ప్రజలలో బహుజన సంఖ్యాకులు క్షత్రియులైయున్నారు. ఈక్షత్రియులలోనే నూతన రాజ్యసంపాదనలు జేసినను వీరిలో వీరికి దటస్థపడినవి కాని ఎన్నడును అన్యదేశీయు సంపాదనలు వీరు జేసియుండలేదు. అట్లు చేయుటకు వీరికి వీలు చిక్కియుండలేదు. ఎట్లు క్రిందుమీదుబడినను యీకూర్మకులావతంసులగు సూర్యవంశజులైన క్షత్రియులయందే కలిగినదిగాని అన్యత్ర కలిగి యుండలేదని మాత్రము వాకొనుచున్నాము. ఇదియిట్లుండ కొంతకాలమునకు అన్యదేశీయులు వీరిరాజ్యమునకు రాదొడగిరి. అప్పటిలో వారు ముఖ్యరాజులగను వీరు సామంతరాజులగను యీభరతఖండమును పరిపాలించచొచ్చిరి. అపరరాజులు తత్పూర్వీకులైన రాజచరిత్రగ్రంధములనుసాంఘికగ్రంధములను, శాస్త్రగ్రంధములను, ఇట్లనేకవిధముల నుపయోగించు గ్రంధములనన్నిటిని ధ్వంసములుజేసి బొత్తిగనశింపుజేసిరి. ఈ సామంతరాజులగు కూర్మకులావతంసకులు అట్టి గ్రంధములను బూర్తిజేయుటకును చేయించుటకును సమర్థులైయుండినను అట్టివిషయములో గ్రంథసామగ్రి చక్కగ లేకబోవుటచే పూర్తిచేయలేక పోయిరి. పరరాజులు పరిహాసాస్పదమునకై నిలిపిన పురాణగ్రంథములలోను పూర్వరాజుల నామానుక్రమణికయైనను, చరిత్రమైనను, ఒకదాని ననుసరించి మఱియొకటియుండక భిన్న భిన్నములగ దెలియబడుచు చున్నవి. ఇట్లుండినను ప్రధానులగు కూర్మకులావతంసకులైన సూర్యవంశజులగు క్షత్రియులయొక్క చరిత్రములను నిర్ణయముచేయుటకు సంస్కృత గ్రంథములనేకములున్నవి. ఇందులో వాయుపురాణము, విష్ణుపురాణము, వాల్మీకరామాయణము, భారతము. భాగవతము, రఘువంశము, ఇవి కొంతమార్గమును జూపించుచు స్కాంధపురాణ సహ్యాద్రి ఖండమును కొద్దిగ అనుసరించుచున్నవి.

ఈస్వల్పసహాయముచే యీరాజుల యొక్క సంపూర్ణమైన నామాదిసంగ్రహణము చేయుటకుగాని ప్రకాశపఱచుటకు గాని సాహసించి ప్రయత్నించుటకు వీలుకలుగజేసుకొనక ప్రస్తుతమనుసరామః పాయుసంభక్షయామః అను నీయాకోక్తిననుసరించి సాధ్యమైనంతవరకనుసర

మునుబట్టి పూర్వ రాజులందఱును కూర్మకులావతంసులగు సూర్యవంశోద్భవులైన క్షత్రియులని వెల్లడిపఱచినారము.

౧౨ ఇంతియేగాకను ప్రస్తుతపు రాజులందఱును అనగా జయపూరు, జోధుపూరు, ఉదయపూరు, రాజులందరును కూర్మకులావతంసులగు సూర్యవంశజులైన క్షత్రియులైయున్నారని బూరోక్త ప్రమాణములచే నిర్ణయముజేసియున్నాము. ఇదియునుంగాకను మహారాష్ట్రి సామ్రాజ్యాధిపతులగు కూర్మకులావతంసకులైన చత్రపతి శివాజీమహారాజును కూర్మకులావతంసమైన సూర్యవంశజుడగు క్షత్రియుడైయున్నాడని ప్రసిద్ధమైన చరిత్రనువ్రాసినటువంటి మిస్టరు హంటరుస్టాటిస్టికల్ అకౌంటు అఫ్ బెంగాల్ ౧౧ వాల్యుమునందు వ్రాయబడిన విషయమేమన్నను శివాజీమహారాజు కూర్మకులావతంసమగు (కుర్బీ) సూర్యవంశమున జన్మించినవాడై యున్నాడు. మరియును గ్వాలియరు సతారారాజులును కూర్మకులావతంసమగు (కుర్బీ) ఈసూర్యవంశమునందుపుట్టియున్నారని యీయభిప్రాయమునకు సరియగునట్టి యీఇంగ్లీషుభాషయందు వ్రాసియున్నారు.

"Sivaji was a Kurmi and the Rajas of Gwalior and Satara are said to be of the same race."
—*Hunter's Statistical Account of Bengal, Vol. XI.

ఇదియునుంగాకను మిస్టరు కార్నెజి రైసెను ట్రిబెసు అండు కాస్టసు అఫ్ ఔదు అను నీపుస్తకమున వ్రాయబడిన విషయమేమన్నను మహారాజా సింధియాగ్వాలియరును, భూతపూర్వరాజును, సతారారాజలును, భోసలావంశస్థులగు రాజులును, నాగపూరురాజులును, వీరందరు కూర్మకులావతంసమగు సూర్యవంశజులైన క్షత్రియులైయున్నారు. మఱియుమిస్టరు కాంబేలు యింమునగూర్చి చెప్పినదేమన్నను మహారాష్ట్రిసంస్థానమును స్థాపించినది ముఖ్యముగ కూర్మకులావతంసకులైన సూర్యవంశజులైన క్షత్రియులై యున్నారు. మరియును శివాజియును అతని సరదారులును సాధారణముగ నందరును బూరో

త్రవంశమునకు చెందియున్నారు. ఇదియునుంగాక అతరౌలీయా నివా
సులగు దర్శనసింహాగాలిబుజంగుగదరకు రాజైన ఇతనిపుత్రుడును వీరం
దఱును బూర్వోక్తమైన వంశమునకు జెందియున్నారని బైయభి ప్రా
యమును వచ్చునట్టు మిస్టరు కార్నేజీగారుజెప్పిన ఇంగ్లీషు వాక్యముల
నీక్రిందను వ్రాయుచున్నాము.

"Sindhia of Gwalior, the Ex-Raja of Satara and the Ex-Bhonsla of Nagpur were Kurmis or of the classas akin to them. Mr. Campbell has pointed out that the Kurmi element was the foundation of the Mahratta power, and that Sivaji and many of his chiefs were Kurmis. There are also Kurmi Rajas in Corakhpur and Gujrat. Darshan Singh of Atraulia of this caste earned the title of Ghalibjang for his brave services to the Kings of Oudh, and his son Jailal acquired the title of Raja during rebellion"

—Carnegy's Races, Tribes and Castes of Oudh,

ఇట్టిప్రమాణములు పెక్కులు గన్పట్టుచున్నవి. వాటిని గ్రంథ
విస్తరభీతిచే వ్రాయనైతిమి.

౧౩ ఈవిషయములో బూర్వోక్తములగు గ్రంథములను బొం
బై, బెలగాం, అయోధ్యాగజట్టులయందు జెప్పిన విషయములు గాక
ను ఈక్రిందనుదహరించు ప్రభువులందరు నీవంశజులైనట్టు వారివారి చ
రిత్రలనుబట్టి దెలియుచున్నది. శ్రీమాన్ (కూర్మకులావతంస) రాజా
రావు జీవంత బహదూరు బల్లా హైదరాబాదు, శ్రీమాన్ కూర్మకులా
వతంసరాజా శేషేశ్వరరావు మహాబల్వంత బహదూరు దోమకొండ
సంస్థానం హైదరాబాదు, శ్రీమాన్ (కూర్మకులావతంస) రాజా ఉ
మాపతిరావు మహాబల్వంత బహదూరు నామపల్లిస్టేషన్ హైదరాబా
దు, శ్రీమాన్ (కూర్మకులావతంస) రాజరాజేశ్వరరావు మహాయశ్వం

త బహదూరు నామపల్లిస్టేషన్ హైదరాబాదు, శ్రీమాన్ (కూర్మకులా
వతంస) పవాయిరాజా రామేశ్వరరావు బహరీ బల్వంత మహాభూపాల్
బహదూరు వనపర్తిసంస్థానం హైదరాబాదు, శ్రీమాన్ (కూర్మకులా
వతంస) రాజా సీతారామసింహాభూపాల బహదూరు అమరచింతా సం
స్థానం హైదరాబాదు, శ్రీమాన్ (కూర్మకులావతంస) రాజా రామభూ
పాల్ బహదూరు గద్వాల్ సంస్థానం హైదరాబాదు, శ్రీమాన్ (కూ
ర్మకులావతంస) రాజా రఘునాధరావు మహారణధీరబహదూరు......
సంస్థానం హైదరాబాదు, శ్రీమాన్ (కూర్మకులావతంస) రాజా బహ
దూరు భద్రాచల సంస్థానం హైదరాబాదు, శ్రీమాన్ (కూర్మకులావ
తంస) రాజా బహదూరు కుండారాడ్డి చించోడు సంస్థానం హైదరా
బాదు, శ్రీమాన్ (కూర్మకులావతంస) రాజా సూర్యప్రతాపతేజోరావ
రసింహదేశాహిపాటల్, కాటియావాడ, శ్రీమాన్ (కూర్మకులావతం
స) మహారాజా ఉదితనాధ సహాయదేవమూన భూమచోటా నాగపూ
రు, బెంగాల్, శ్రీమాన్ (కూర్మకులావతంస) రాజా నీలమణిసింహ దే
వమానభూప బెంగాల్, శ్రీమాన్ (కూర్మకులావతంస) రాజా తేజః
ప్రతాపసింహ అజనుగడ, మరియును, కొల్హాపురము, అక్కలకోట,
సతార, నాగపూరు, తంజాపూరు, ముధోల, ధార, దేవాస, బరో
డ, సావంతవాడి, గ్వాలియరు, ఇందూరు, ఉదయపూరు, జయపూ
రు, జాబ్బ్వాగు, మేవారు, తోరగల, కాగల, కాశీ, కాపశీ, ధాత
వాడ, నేపాలక్షితిపాల, బొబ్బిలి, విజయనగరం, పిఠాపురము, నూ
జవీడు, కిల్లంపూడి, వెంకటగిరి, శ్రీకాళహస్తి, చిత్రాడ, మైలవరం,
మునగాల, దేవరకోట, చింతలపాడు, అమరావతి, బోడినాయకనూ
రు, వల్లూరు, శ్రీమాన్ (కూర్మకులావతంస) రాజా అనుమూరి సు
బ్బానాయుడు బహదూరు బంజేపల్లి జమీందారుగారు, శ్రీమాన్ (కూ
ర్మకులావతంస) రాజా రావిళ్ళ వెంకటరంగయ్యాప్పాస్వామి నాయుడు)
బహదూరు ఎలాకసముద్రం తిరునల్వేలి, శ్రీమాన్ (కూర్మకులావతంస,
రాజా పెమ్మసాని నందస్వామిదొర, కొండస్వామినాయుడుగారు కు

రువికులం తిరునల్వేలి జిల్లా, ఇట్టివారెందరో ప్రస్తుతమునను కూర్మకు లావతంసులగు సూర్యవంశజులైన క్షత్రియులు భూపాలన మొనర్చుచు పంచమజార్జి సార్వభౌమునికి సామంతరాజులై యున్నారను సంగతి దె లియబఱచుటకు సంతసించుచున్నాము.

౧౪ ఇదియునుంగాక మహారాష్ట్ర దేశమునందుండు కూర్మకు లావతంసకులనబడు కుణ్బీలనువారును, ఉత్తరహిందూస్థానమునందుం డు కూర్మకులావతంసకు లనబడు కుణ్బీలనువారును, ఈయుభయులు సూర్యవంశము, చంద్రవంశము, నాగవంశము, యమువంశము, అను నీనాలుగువంశములలో జేరి ౨౯౨ భేదములుగలవారైనను ఒకరికొకర సంబంధ బాంధవ్యములు జేసుకొనుచు వేదోక్తవిధులచే శుభాశుభకర్మల నుజరుపుకొనుచు యజ్ఞోపవీత ధారణములొనర్చుకొని మఱియు నెన్ని యో విధముల బ్రవర్తించుచున్నారని ౧౮౮౫ సంవత్సరములో ముద్రితమైన బొంబై ప్రసిడంసి పునాగజట్ ౧౮ వాల్యుము ౧వభా గమునందును మఱియు కిట్సకం ఎంసియంఆఫ్ హిందూకాస్ట్సస్, అట్రయి బస్ అను నీ మొదలుగాగల గ్రంధములయందును మరియు బొంబైగ జటయందు ప్రొఫెసరు రామకృష్ణగోపాలభండారకరు అభిప్రాయము న నుసరించి వ్రాసినదానియందును, బొంబై ప్రసిడంసి కొల్హాపూరుగజటు ౨౪ వాల్యుమునందును, మఱియు నిదియేగజటుయందును ఇదియునుం గాక హచూ ఆరుమరాటాస్ అను గ్రంధమునందును జెప్పబడిన పైవిష యములకు సరియగు ఇంగ్లీషును పైగ్రంధములనుండి యీక్రిందవ్రా యుచున్నాము.

"Kunbis...They have two hundred and ninety-two surnames. Of the whole number one hundred and two trace their origin to the moon; seventy-eight trace their origin to the sun; and eighty-one to the god Brahma. The ninety-nine remaining surnames are said to belong to miscellaneous rtibes." "The Poona Kunbis, not content with calling them selves

Marathas, go so far as to call themselves Kshatriyas and wear the sacred thread. They include a traditional total of ninety-six clans which are said to be sprung from tha rulers of fifty-six countries who are the descendants of Vikram of Ujain whose traditional date is B. C. 56, Shalivahan of Paithan whose traditional date is A. D. 78, and Bhojraja of Malva whose traditional date is about the end of the tenth century. According to the traditional accounts, the Bhosles to whom Shivaji belonged are the descendants of Bhojraja; tne descendants of Vikram are called Sukarrajas; and those of Shalivahan Rajakumars. All claim to belong to one of the branches or *vanshas* of the Kshatriyas, Som-vansha or the moon branch. Surya-vansha or the Sun branch, Sesh-vansha or the Snake branch and Yadu-vansha."

———Bombay Gazetteer, Vols. XXI & XVIII.

"One derivation which has the approval of Prof. Bhandarkar, remains that Maharashtra is the Sanskritised form of Maharatha, that is, the country of the Maharattis or Maharatthas, that is, the Great Katthis, atribe which under the name Ratta or Ratthis and its Sanskrit form Rashtrakas or Rashtrikas, from very early times have at intervals ruled in the Bombay Deccan, and Bombay Karnatak."

The Bombav Gazetteer by Sir J. Campbell,
K. C. I. E.

"As a class Marathas are simple, frank, independent and liberal, courteous, and, when kindly treated trusting. They are a manly and intelligent

race, proud of their former greatness, fond of show and careful to hide poverty. They say that was is their calling and few Marathas of good family, however well educated, willingly take service as clerks. They never keep shops. As a rule a well-to-do Maratha has in his service a Brahman clerk called divanji or minister, who often takes advantage of his master's want of education to defraud him, sometimes ending in making his master his debtor. Marathas are husbandmen, grantholders, landowners and state servants. Besides the Maharaja of Kolhapur several Marathas are chiefs or sansthaniks."

Bombay Gazetteer, Kolhapur, Vol. XXIV.

"Hiwen Thsang describes the people, apparently the warlike Maratha tribe, as tall, boastful and proud. Whoever does them a service, he says, may count on their gratitude, but no one who offends them will escape from their vengeance. If any one insults them they will risk their lives to wipe out the affront. If any one in trouble applies to them, forgetful of themselves they will hasten to help him. When they have an injury to avenge they never fail to warn their enemy; after the warning each puts on his cuirass and grasps his spear. In battle they pursue fugitives but do not slay those who give themselves up. When a general has lost a battle, instead of punishing him corporally they make him wear women's clothes, and so force him to sacrifice his life. The state maintains several huudred dauntless champions who every time they prepare for combat

get themselves drunk with wine; and then one of them, spear in hand, will defy ten thousand enemise. If they kill a man whom they meet on the road, the law does not punish them. Whenever the army goes on a campaign these braves march in front to the sound of the drum. They also intoxicate many hundreds of natnrally fierce elephants. They run in a body, trampling everything under their feet. No enemy can stand before them; and the king proud of possessing these men and elephants despises and slights the neighbouring kingdoms.' B. G. XXIV.

"The Marathas, especially the descendants of Shivaji the founder of the Maratha empire claim to belong to the Kshatriya or the scond of Manu's classes and say that their ceremonies are the same as those of Brahmans. Brahmans admit this claim in the case of the ruling family and perform their ceremonies with the Vedio texts...Well-to-do Marathas especially the families of chiefs and sardars or nobles gird their boys with the sacred thread between ten and twelve with the same ritual as at a Brahman thread-girding."

Bombay Gazetteer, Kolhapur, Vol. XX.V.

"As has been observed by sir W. Hunter, the Marathas know only two occupations, ruling the country and tilling the soil. When they cease to rule they sink into the position of peasants, History abounds with the Maratha ruling families such as the Chalukyas, the Silahars, the Kadambs, the Yadrvas the Chouhans, &c." Who are the Marathas.

౧౭ ఈకూర్మకులావతంసులగు సూర్యవంశజులైన క్షత్రియులకు గౌరవార్థముగ నుంచుకొనిన ఉపనామము లెవ్వియనినచో చౌదరీ నాయుడు, రావు, ద్వార, నీడు. నేని, సర్కారు, దేశముఖ్, సర్ దేశముఖ్, దేశాయి, సర్ దేశాయి, బల్వంత, ఛత్రపతి, మహీపతి, గజపతి, రాజా ఇవి మొదలుగాగలనామము లుపనామములైయున్నవి.

౧౮ ఈకూర్మకులావతంసులగు సూర్యవంశజులైన క్షత్రియుల యొక్క గోత్రప్రవరలు యీక్రిందివిధమున తెలియబడుచున్నది.

సూ॥ క్షత్రియ వైశ్యయోరుపదిష్టా తిదిష్ఠగోత్రమ్॥ ఇతిఉద్వాహ తత్వే॥

అపిచ॥ పురోహితప్రవరోరాజ్ఞామ్ । ఇత్యాశ్వలాయన శ్రౌత సూత్రమ్, ౧.౨, ౧౭ కించ॥ పురోహితస్య ప్రవరేణరాజా ప్రవృణీత ఇతివిజ్ఞాయతే॥

ఇత్యాపస్తమ్బప్రవరకాణ్డమ్॥ ౧౧॥

ఇట్లు ప్రాచీనగ్రంథములగు సంస్కృతగ్రంథములయందు చెప్పబడిన విషయమేమన్నను, పూర్వకాలమున మహాఋషులనువారు ఈ క్షత్రియులకు ఆచార్యులగను, పురోహితులుగను, ఉండువారు. అందువలన నామహాఋషుల సద్బోధనలవలన యీక్షత్రియసమూహ మంతయు స్వధర్మపాలనమునందు తత్పరులైయుండుకొనుచు దుర్మార్గముల నుండి దూరులై సంచరించు చుండిరి. ఈకారణముచే నాక్షత్రియులు యీమహాఋషులనే వారిగోత్రప్రవరులయందు జేర్చుకొని ఆఋషులనామములనే గోత్రప్రవరులుగా చెప్పుకొనుచున్నారు. ఇందువలనే బైయ్యాశ్వలాయనాది సూత్రములయందు రాజులకు పౌరోహితుల గోత్రమునే చెప్పవలయునని నిబంధన యేర్పడినట్లు చెప్పుచున్నది. ఒకానొక సమయమున బ్రాహ్మణుడుగూడా రాజుయయ్యెనేని అతనియొక్క పౌరోహితుని గోత్రమునే తానుంచుకొనవలయునుగాని తనకు పూర్వముండిన గోత్రముతో దావ్యవహరించ కూడదని బూర్వోక్తమైన ఆపస్తమ్బ

ప్రవరసూత్రముయొక్క వ్యాఖ్యానమున జెప్పబడియున్నది. ఆవ్యాఖ్యానపంక్తులనుగూడ నీక్రింద వ్రాయుచున్నాము.

వ్యా॥ పురఃఏనందధాతీతి పురోహితః। క్షత్రియోద్గార్థ్వ హోమికః। అఙ్గజనవిద్యావృత్త సహితః తస్యప్రవరేణరాజా అభిషిక్తః। ప్రవృణీతే బ్రాహ్మణోపి రాజ్యం ప్రాప్తః పురోహిత ప్రవరేణ ప్రవృణీతే॥ ౧౧॥

ఇందువలన నీక్షత్రియులు ఆమహాఋషులనే వారిగోత్ర ప్రవరులలో జేర్చుకొని యుండుటవలన ఈక్షత్రియులకు అనగా సూర్యవంశ క్షత్రియులకు పదునిద్దరు మహాఋషులతో గూడిన గోత్రములున్ను, చంద్రవంశజ క్షత్రియులకు ఇరువదియైదు మహాఋషులతో గూడిన గోత్రములున్ను ఉండినటుల నీస్కాంధ పురాణాంతర్గత సహ్యాద్రిఖండ యందలి యీక్రింది ప్రమాణవచనమున జెప్పబడియున్నది.

శ్లో॥ సూర్యవంశోద్భవానాంహి గోత్రాణి ద్వాదశైవహి।
పఞ్చవింశతిసోమానాం గోత్రాణి మునిరబ్రవీత్॥

స్కాందపురాణము సహ్యాద్రిఖండ

ఈకూర్మకులావతంసులగు సూర్య వంశజులయొక్క ౧౨ గోత్రములలోనుండు ఋషుల నామములను స్కాంధపురాణాంతర్గత సహ్యాద్రిఖండయందు జెప్పియుండుటచే నాప్రమాణవచనముల నీక్రిందను లిఖించుచున్నాము.

శ్లో॥ భారద్వాజః పూతమాషో వశిష్ఠః కశ్యపస్తథా॥ ౧౮॥ హారీతో (శ్రీవత్సో) వృద్ధవిష్ణుశ్చతథా బ్రహ్మా జనార్ధనః (ధనంజయః) 1 సాబలః కౌటిమశ్చైవమాణ్డవ్యః కౌశికస్తథా॥ ౧౯॥ విశ్వామిత్రఋషిః శ్రేష్ఠోద్వాదశైతే ప్రకీర్తితాః॥

అనగా ౧ భారద్వాజః, ౨ పూతమాషః, 3 వసిష్ఠః, ౪ కశ్యపః, ౫ హారీతః, అథవా, శ్రీవత్సః, ౬ వృద్ధవిష్ణుః, ౭ జనార్దన అథవా ధనంజ

య బ్రహ్మ, ౮ సౌబలః అథవా సౌతల్యః, ౯ కౌటిమః అథవా కౌండిన్యః, ౧౦ మూాడ్గల్యః, ౧౧ కౌశికః, ౧౨ విశ్వామిత్రః, అను నీపదు నిద్దరు మహాఋషులు సూర్యవంశజుల గోత్రఋషులై యున్నారు.

ఇటుపై కూర్మకులావతంసజులకు చంద్రవంశజుల ౨౫ గోత్రములయొక్క మహాఋషుల నామమును స్కాందపురాణాంతర్గతసహ్యాద్రిఖండయందు జెప్పియుంటుటచే నాప్రమాణ వచనములను యీక్రింద వ్రాయుచున్నాము.

౧ ప్రహ్లాదః, ౨ అత్రిః, 3 వశిష్టః, ౪ శుకః, ౫ కణ్వః, ౬ పరాశరః, ౭ విశ్వామిత్రః, ౮ భారద్వాజః, ౯ కపిలః, ౧౦ శౌనకః, ౧౧ యాజ్ఞవల్కః, ౧౨ జమదగ్నిః, ౧3 గౌతమః, ౧౪ ముద్గలః, ౧౫ వ్యాస, ౧౬ లోమశః, ౧౭ అగస్త్యః, ౧౮ కౌశికః, ౧౯ వత్సః, ౨౦ పులస్త్యః, ౨౧ మకనం, అథవామార్కండేయః, ౨౨ దూర్వాసః, ౨3 నారదః, ౨౪ కశ్యపః, ౨౫ బకదాలభ్యః, అను నీ ౨౫ కు మహాఋషులై యున్నారు.

ఇంతియే గాక నీచంద్రవంశజులలో రాజగు కామపతిఅనువాడు తనకు సంతానము కలుగకబోయినప్పుడు అనేక మహాఋషుల సహాయమున పుత్రకామేష్టిఅను యజ్ఞమొనర్చి ఇష్టప్రాప్తినొందుటచే ఆమహాఋషులందరును ఈచంద్రవంశజులకు గోత్రఋషులై యున్నారని స్కాంధపురాణాంతర్గత సహ్యాద్రిఖండయందు 3 అధ్యాయమున నామహాఋషుల నామములను జెప్పబడి యున్నది. అవాక్యముల నీక్రింద వ్రాయుచున్నారము.

శ్లో॥ పద్మాక్షుశ్చనవశ్చైవ గౌతమః కౌండినస్తథా। ౨౭॥ సోమల్పశ్చమ్మకశ్చైవ వశిష్ఠః కశ్యపస్తథా। విశ్వామిత్రోభృగుశ్చైవ భారద్వాజోత్రి రేవచ॥ ౨౮॥ హిరణ్యోహారీతశ్చైవ దేవరాజఋషిస్తథా। మృకుణ్డురగ్నిగర్గో మాణ్డవ్యః శౌనకస్తథా॥ ౨౯॥ భద్రఋషిక్రృపాయుశ్చ శూలకః శీలచామరః। మార్తాం

జోపి ఋషి శ్రేష్టో విశ్వావసు ఋషీశ్వరః॥ ౩౦॥ దాల్భ్యశ్చ పూతిమాషశ్చ జామ్బ్యలగణకో ఋషిః। వైరుక్షో వైతసశ్చైవ జమదగ్నిశ్చ తాపసః॥ ౩౧॥ భావనః సౌమనశ్చైవ ఋషిర్నామాభిదున్దుభిః। దాక్షిణో గోప కుమరౌ మైత్రేయశ్చైవ మద్గనః॥ ౩౨॥ బకదాలభ్యరోమాణౌ కుమారో భావినస్తథా। మాలివన్తఋషిశ్చైవ హ్యాగ్నిక్షో ఋషిసత్తమః॥ ౩౩॥ ముద్గలః పారిజాతశ్చ ఋషిర్దామోదరస్తథా। సాల్యసశ్చ ఋషిః శ్రేష్ఠః పార్దపశ్చ మహాఋషిః॥ ౩౪॥ చారణాక్షః ఉగ్రఋషిర్హ్యమ్బష్ఠ ఋషిభావనః। సోమకాన్తోపిమ ఋషిశ్చమకః పాత్రిత ఇత్యపి॥

స్కాందపురాణం సహ్యాద్రిఖండ ౩౦ అధ్యాయము.

౧ పద్మాక్షః, ౨ నవః, ౩ గౌతమః, ౪ కౌణ్డిన్యః, ౫ సౌనల్పః, ౬ చమ్పకః, ౭ వసిష్ఠః, ౮ కశ్యపః, ౯ విశ్వామిత్రః, ౧౦ భృగుః, ౧౧ భారద్వాజః, ౧౨ అత్రిః, ౧౩ హిరణ్యః, ౧౪ హారీతః, ౧౫ దేవరాజః, ౧౬ మృకణ్డుః, ౧౭ అఙ్గిరః, ౧౮ గర్గః, ౧౯ మాణ్డవ్యః, ౨౦ శౌనకః, ౨౧ భద్రః, ౨౨ కృపాయుః, ౨౩ శూలకః, ౨౪ శీలచామరః, ౨౫ మూర్త్యాణ్డః, ౨౬ విశ్వావసుః, ౨౭ దాల్భ్యః, ౨౮ పూతిమాషః, ౨౯ జామ్బ్యాలః, ౩౦ గణకః, ౩౧ వైరుక్షః, ౩౨ వైతసః, ౩౩ జమదగ్నిః, ౩౪ భావనః, ౩౫ సౌమనః, ౩౬ అభిదున్దుభిః, ౩౭ దాక్షిణః, ౩౮ గోపః, ౩౯ కుమారః, ౪౦ మైత్రేయః, ౪౧ మద్గనః, ౪౨ బకదాలభ్యః, ౪౩ రోమాణః, ౪౪ మాలివన్తః, ౪౫ అగ్నిక్షః, ౪౬ ముద్గలః, ౪౭ పారిజాతః, ౪౮ దామోదరః, ౪౯ సాల్యసః, ౫౦ పార్థపః, ౫౧ చారణాక్షః, ౫౨ ఉగ్రః, ౫౩ అమ్బష్ఠః, ౫౪ సోమకాన్తః, ౫౫ చమకః, ౫౬ పాత్రితః.

ఈ చెప్పబడిన మహాఋషులలో చంద్రవంశజుల గోత్రములగు ౨౫ గోత్రములకు చెందిన మహాఋషులు కొందఱును, సూర్యవంశజుల గోత్రములకు జెందిన ౧౨ గోత్రములలో చేరినవారు కొందరును కలసి ఇందున జెప్పబడినవారై యున్నారు.

౧౭ ఈకూర్మకులావతంసులగు సూర్యవంశజులైన క్షత్రియులగు కమ్మవారు, కాపువారు, వెలమవారు, రెడ్డివారు యీమొదలైనవారు బాహాటములగు బూర్వోక్తములైన ఋషి గోత్రములను విడనాడి వేదశాస్త్రముల యందెచ్చటను ప్రస్థాపించనట్టి రేచర్ల, చందనూళ్ళ, పోగునూళ్ళ, గండ్రోళ్ళ ఇత్యాదిగోత్రములను ధరించుకొని ప్రచ్ఛన్నరూపులై సంచరించుచున్నారు. ఇట్లు వీరు ప్రచ్ఛన్నరూపమును బొంది సంచరించుచున్నారని ఎట్లు జెప్పవోపుననినచో వేదశాస్త్రములందెచ్చటను చెప్పని అపభ్రంశగోత్రములను వైశ్యులవలె ధరించుకొనిచరించుటయే ముఖ్యకారణముగ కన్పట్టుచున్నది. ఇట్టి ప్రచ్ఛన్నత్వమునకు గారణమేమైయుండుననినన ఈక్రింద వివరించునదియే ప్రబల కారణమై యున్నదని నొక్కి వక్కాణించుచున్నాము.

శ్రు॥ బ్రాహ్మణోస్య ముఖమాసీత్। బాహూ రాజన్యకృతః ఊరు తదస్య యద్వైశ్యః। పద్భ్యాగ్ం శూద్రో అజాయత॥
పురుషసూక్తము ౧౩ మంత్రము.

స్మృతిః॥ మాతురగ్రేధిజననం ద్వితీయం మౌంజిబంధనం। తృతీయం యజ్ఞదీక్షాయాం॥ మనుస్మృతిః॥ ౨ అధ్యా॥ ౧౬౯ శ్లోకము.

శ్లో॥ బ్రాహ్మణ క్షత్రియో వైశ్యస్త్రయోవర్ణాద్విజాతయః। చతుర్థఏకజాతిస్తు శూద్రోనాస్తితు పంచమః॥

మనుస్మృతిః ౧౦ అధ్యాయము ౪ శ్లోకము.

అను నీశ్రుతిస్మృతి ప్రమాణములచే ద్విజాతులగు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు ముగ్గురును జన్మకాలమున శూద్రులేయనియు, మరియును శ్లో॥ జన్మనాజాయతేశూద్రః కర్మణాజాయతే ద్విజః। వేదపాఠంతువిప్రాణాం బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః॥ అనునిట్టి శాస్త్రమును ఇట్టి బూర్వోక్తులగు ఆబ్రాహ్మణ క్షత్రియ వైశ్యులనువారికి గర్మచేతను ద్విజత్వము గలుగుననియును జెప్పవలసి యున్నది. ఈబ్రాహ్మణాదులేవరకు గర్మలను జేసిన నావరకును ద్విజులనియును, అట్టికర్మలనొ

క్క అభావమునందు అనగా కర్మలు జేయకపోయినప్పుడు శూద్రులు నగుదురు. ఇందులకు దృష్టాంతముగా ద్విజులు కొన్ని తప్పుకార్యములుసేయునప్పుడు పతిత సావిత్రులై పోవుదురనియు అట్టిపట్ల దిరుగనుపనయన సంస్కారములు జేసుకొనవలయుననియు ఇట్లు శాస్త్రములు జెప్పుచున్నవి. ఏకారణముచేతనైనను అట్టి ఉపనయనసంస్కారములు దిరుగా జేసుకొనకపోయనచో శూద్రుడై అటనుండి తమవంశమునుఅనగా తమసంతానమును శూద్రులుగా నొనరించెదరు. అట్లగునెడల నిట్లు శూద్రత్వముబొందిన ద్విజాతులకంటెను దక్కువగ వ్యవహరింపబడుదురు ఇందువలననే కొందరు యిట్టి వారింగూర్చి ప్రస్తుతములో వ్రాయునప్పుడును జెప్పునప్పుడును సచ్ఛూద్రులని అనుసంధించి జెప్పుచున్నారు. ఇట్టిస్థితిలో ప్రస్తుతమున వాడుకయందుండు కమ్మవారు, కాపువారు, వెలమవారు, రెడ్డివారు, ఈమొదలగువారినికూడా పూర్వోక్తులవలె సచ్ఛూద్రులని జెప్పుటకు ప్రారంభించిరి. ఇట్లు జెప్పుటకు తగియుండలేదని దృఢముగా జెప్పగలము. ఏలయనినచో పరాశరస్మృత్యాదిగ్రంథములయందు దాసనాపిత గోపాలకులమిత్ర అర్థశీలి ఆత్మనివేదకులను ఈయాఱుగురును సచ్ఛూద్రులని జెప్పుచుండ తదితరులగు పూర్వోక్తులవిషయములో సచ్ఛూద్రశబ్దమునుగూర్చి యుపయోగించుటతగియుండలేదని మాత్రము పూర్వమువలె దృఢముగ జెప్పగలము. ఎందులకన్నను పూర్వోదాహృతులైన పెక్కు సంఘశాస్త్ర (ధర్మశాస్త్ర) గ్రంథములయందు ౧ దాస, ౨ నాపిత, 3 గోపాల, ౪ కులమిత్ర, ౫ అర్ధశీల, ౬ ఆత్మనివేదక, అను నీయాఱుగురిని సచ్ఛూద్రులని పై గ్రంథములలోని యీక్రిందిప్రమాణములు జెప్పుచున్నవి.

౧ శ్లో॥ ఆర్ధికః కులమిత్రశ్చ గోపాలోదాసనాపితౌ। ఏతే శూద్రేషు
భోజ్యాన్నాయశ్చాత్మానం నివేదయత్॥

మనుస్మృతిః ౪ అధ్యాయము ౨౫3 శ్లోకము.

౨ శ్లో॥ శూద్రేషుదాసగోపాల కులమిత్రార్ధ శీలినః। భోజ్యాన్నా
నాపితశ్చైవ యశ్చాత్మానం నివేదయేత్॥

యాజ్ఞవల్క్యస్మృతిః ఆచారకాండ ౧౬౫ శ్లోకము.

3 శ్లో॥ దాసనాపితగోపాల కులమిత్రార్ధశీలినః। ఏతేశూద్రేషు భోజ్యాన్నాయశ్చాత్మానం నివేదయేత్॥

పరాశరస్మృతిః ౧౧ అధ్యాయం ౨౧ శ్లోకము.

ఇందులో నుదహరించిన ౬ గురిలోను ౧ దాసుడను నప్పుడు శూద్రస్త్రీయందు బ్రాహ్మణునివలనబుట్టి షోడశకర్మలచే సంస్కరింపబడినవాడు దాసుడని జెప్పబడుచున్నది. ఇందులకు ప్రమాణమిట్లు గన్పడుచున్నది.

౧ శ్లో॥ శూద్రకన్యాసముత్పన్నో బ్రాహ్మణేనతు సంస్కృతః। సంస్కారాత్తుభవేద్దాస అసంస్కారాత్తునాపితః॥

పరాశరస్మృతిః ౧౧ అధ్యాయం ౨౨ శ్లోకము.

ఈశ్లోకమునకు విద్యారణ్యులవారు నీక్రింది విధమున వ్యాఖ్యానము జేసియున్నారు.

వ్యాఖ్యానము॥ దాసాదీనాం లక్షణమాహ । శూద్రేత్యాదినా। బ్రాహ్మణ శూద్రకన్యాముఢ్వా తస్యాంయం పుత్రముత్పాదయతి సయద్యమంత్రకైర్నిషేకాది భిస్సంస్కారైసంస్కృతో భవతి। సదాసఇత్యుచ్యతే॥ ఇతివిద్యారణ్యః॥

ఈదాసుని యొక్క విషయములోను నాగరలిపిన ముద్రితమైన పరాశరస్మృతి భిన్నాభిప్రాయములో జెప్పుచున్నది.

శ్లో॥ శూద్రకన్యాసముత్పన్నో బ్రాహ్మణేనతు సంస్కృతః । అసంస్కారాద్భవేద్దాసః సంస్కారాదేవనాపితః॥

పరాశరస్మృతిః ౧౧ అ. ౨3 శ్లోకము.

అనగా బ్రాహ్మణునివలన శూద్రస్త్రీయందుబుట్టి షోడశకర్మలచే సంస్కరింపబడనివాడుదాసుడని జెప్పబడుచున్నది. ఈరెండుగ్రంథ

ములలోనుండు విషయములలో నెయ్యది ప్రమాణ మనినచో విద్యార
ణ్యవాఖ్యానముతోఁగూడిన పైశ్లోకమే ప్రమాణముగా వచ్చును. ఈ
క్రిందిశ్లోకము అప్రమాణమైన కల్పితశ్లోకమని గుర్తెరుగుటకువీలున్నది.

ఈపైనవివరించిన శ్లోకములకు సరియగు ఆంధ్రిపారాశర వా
క్యముల నీక్రింద వ్రాయుచున్నాము.

క. నాపితదాసాన్నంబులు। గోపాలాన్నంబు మఱియు గులమి
త్రాన్నం। బాపయినర్ధికునన్నము । సాపడగావచ్చు శాస్త్ర
సమ్మత మగుటన్ ॥

గీ. కాపుఫ్రూబోడియందు నగ్రజునివలన
గలిగిసంస్కృతుడైన వాడిలనుదాసు
డనియు సంస్కారములులేని యతడునాపి
తుండనియు జేర్కొనంబడుదురుమఱియును.

ఆంధ్రిపరాశరస్మృతిః తృతీయబింబము ౧౮౫, ౧౮౬.

ఇటుపై నాపితుని విషయమునందును జెప్పునదేమన్నను శూద్ర
స్త్రీయందు బ్రాహ్మణునికిబుట్టి షోడశకర్మలచే సంస్కరింపబడకయుం
డువాడు నాపితుడని దెలియజెప్పుచున్నారము.

ఇచ్చట నాపితుడన మరియొకఅర్థమున్నదని కొందఱు వాదిం
చుచున్నారు. అందుచే నాశబ్దమునకేమి అర్థమున్నదో స్మృతులలో
కనుగొనెదము.

౨ శ్లో॥ నరాణాంనాపితోధూర్త శ్శూద్రేభ్యోహ్యధికస్స్మృతః। వృద్ధ
మనుః। శూద్రకన్యాసముత్పన్నో బ్రాహ్మణేనతు సంస్కృతః।
అపరోనాపితప్రోక్త శ్శూద్రకర్మాధికోపినః। యాజ్ఞవల్క్యేనతు॥
శూద్రఏవనాపితఉక్తః। శూద్రేషుదాస గోపాల కులమిత్రార్ధసీ
రిణః భోజ్యాన్నానాపితాశ్చైవేతి॥ శంఖేనతుప్రతిలోమజోయు
ముక్తః। యత్తుసూతసగ్ం హితాయామూర్ధ్వనా పితోధోనా

పితశ్చేతి। ద్వైవిధ్యము క్తమత ఏవోశనాః॥ నాభేరూర్ధ్వంతువ
పనం తస్మాన్నాపిత ఉచ్యతఇతి జాతివివేకే॥ మార్గనాపితయో
ర్జాతో యో సౌ సాంఖిల్య సంజ్ఞకః। హీనస్సగుహ్యకేశానాంకు
ర్యాద్వపన మంజసేతి॥

ఇందుల భావమేమన్నను, మనుష్యులలో నాపితుడు ధూర్తుడు (అనగా మోసముచేయువాడు) వీడు శూద్రులకన్న నధికుడు. శూద్రకన్యకయందు బ్రాహ్మణునివలన బుట్టి సంస్కృతుడగు వాడు మరియొక నాపితుడని జెప్పబడును. వీడు శూద్రులకన్నను కర్మాధికుడని వృద్ధమనువు జెప్పెను. ఈయభిప్రాయమును యింతకుబూర్వమును జెప్పియుండినను ఆయభిప్రాయము విద్యారణ్య వ్యాఖ్యానమున, శ్లో॥ అసంస్కారాత్తునాపితః। బరాశరస్మృతికి వ్యాఖ్యాన మొనర్చుటలోను వ్యా॥ సంస్కారాభావేతునాపిత ఇత్యుచ్యతే॥ అను నీప్రకారమువిద్యారణ్యులవారు వ్యాఖ్యానము ననుసరించియు పరాశరస్మృతి మూలగ్రంథము ననుసరించియు ఖండింప బడినదని వ్రాయుచున్నాము. యాజ్ఞవల్క్యద్వైతే శూద్రుడే నాపితుడని జెప్పెను. శూద్రులయందు దాసగోపాలకుల మిత్రులును తమ కృషిజేయువాడును, నాపితుడును భోజ్యాన్నులని జెప్పిరి. సూతసంహితయందు ఊర్ధ్వనాపితుడని, అధోనాపితుడని ద్వైవిధ్యముగ నున్నది. అదిగావుననే నాభికంటె నూర్ధ్వమందు వపనముజేయువాడు నాపితుడని శుక్రుడు చెప్పెను. మార్గనాపితులకు బుట్టినవాడు సాంఖిలుడు వీడు హీనుడు గుహ్యకేశవపనమును జేయునని జాతి వివేకమనుగ్రంథము చెప్పుచున్నది.

ఇందువలన నాపితుడన బ్రాహ్మణునివలన శూద్ర స్త్రీయందు బుట్టినవాడు నాపితుడనియు, ఇట్టి నాపితుడు శూద్రులకన్న శ్రేష్ఠుడై క్షౌరకర్మలు చేసుకొని జీవించుచున్నాడని తెలియుచున్నది.

ఇటుపై గోపాలకుడన నెవ్వడో విచారించవలసిన యగత్యముండుటచే నావిషయమునుగూర్చి వ్రాయుచున్నాము.

3 శ్లో॥ క్షత్రియాచ్ఛూద్రకన్యాయాం సుతోజాయేత నామతః। స గోపాల ఇతిజ్ఞేయో భోజ్యోవిప్రైర్న సంశయః॥

పరాశరస్మృతిః ౧౧ అ. ౨౩ శ్లోకము.

గీ. అవనిభర్తకు గాపుటిల్లాలు నందు
జననమొందినవాడు పేరునకుగొల్ల
వాడయినవాని గృహమున బ్రాహ్మణుండు
సాపడుటతెప్పనెప్పు నిస్సంశయముగ.

ఆంధ్రపరాశరస్మృతి తృతీయబింబము ౧౬౦.

ఇందువలన మనకు దెలియబడినదేమన్నను క్షత్రియునివలనశూద్రస్త్రీయందు బుట్టినవాడు గొల్లయనియు, అతనివలన బ్రాహ్మణాదులగు ద్విజులుకూడ భుజించవచ్చునని దెలియుచున్నది. ఈగోపాలకుని వలన బ్రాహ్మణాదులు భుజించ వచ్చునని జెప్పినట్లుగనే దాసనాపితాదులయందును భుజించ వచ్చునని బూర్వ శ్లోకములు గూడ చెప్పు చున్నవి.

ఇటుపైన కులమిత్రుడనిన ఎవ్వాడో నట్టివానిం గూర్చి విచారించ దగియున్నది.

౪ వ్యా॥ వైశ్యశూద్ర కన్యాముఢ్వా తస్యాంయం పుత్రముత్పాదయతిస కులమిత్ర ఇతి॥

పరాశరమాధవీయము. ౩౧౧ పత్రము.

క. చిరకాలమిత్రుడును సూ। దరవనితకు బచ్చువలనధరబుట్టినవా। డరయగకులమిత్రుండగు। మఱియుంబాఱునకురాచమానినవలన౯।
ఆంధ్రపరాశరస్మృతి 3 బింబము ౧౬౧.

ఇందువలన శూద్రస్త్రీయందు వైశ్యునికి బుట్టినవాడు కులమిత్రుడని దెలియబడుచున్నది. ఈపరాశరస్మృతి లోకులమిత్రుని యొక్క లక్షణమునుగూర్చి ప్రమాణవచనము జెప్పబడక నుండినను శబ్దము

నుబట్టిగాని ప్రక్రమబలమును బట్టిగాని ఈకులమిత్రుని లక్షణమును గ్రహించవచ్చునని దలచి విద్యారణ్యులవారు బూర్వోక్తవిధి ననుసరించి వ్యాఖ్యానము జేసియున్నారు.

ఇటుపై అర్థశీరిఅనునప్పుడు యీక్రిందివిధమున దెలియుచున్నది.

౫ శ్లో॥ వైశ్యకన్యాసముద్భూతో బ్రాహ్మణేనతుసంస్కృతః।
సహ్యార్థికఇతిజ్ఞేయో భోజ్యోవిప్రైర్నసంశయః॥

పరాశరస్మృతిః ౧౧ అధ్యాయం ౨౮ శ్లోకము.

క. ....బచ్చుమగువలన బ్రా। ఉనకుబొడమి సంస్కారము। లెనసినవాడర్థికుడని యెఱుంగదగుఁ॥

ఆంధ్రపరాశరస్మృతి 3 బింబము ౧౯-౨.

ఇందువలన దెలియబడినదేమన్నను వైశ్యస్త్రీయందు బ్రాహ్మణునికి బుట్టినవాడు అర్థశీలుడని దెలియబడినది. వీడిచేతను బూర్వోక్తులవలె బ్రాహ్మణాదులు భుజించ వచ్చును. ఇటుపై నాత్మని వేదకుడన నెవ్వడో విచారించెదము. ఇతని విషయములో పరాశరమూలస్మృతి నేమియు జెప్పియుండక బోయినను విద్యారణ్యులవారు కులమిత్రుని విషయములో జెప్పినట్టుగనే ఇచ్చటను శబ్దబలమునుబట్టియు ప్రక్రమ బలమునుబట్టియు జెప్పియున్నారు. ఆయభిప్రాయమునే క్రింద వ్రాయుచున్నాము.

౬ వ్యా॥ క్షత్రియాయాం బ్రాహ్మణోత్పాదిత స్సంస్కృతఆత్మనివేదకోఅస్తు॥ పరాశరమాధవీయము 3౧౧ పత్రము.

క. ......మఱియుం బ్రా॥ ఉనకు రాచ మానినివలనఁ. (౧౯౧.

క. జననంబొందినవాడా। త్మనివేదకుడయ్యె.......

ఆంధ్రపరాశరస్మృతి 3 బింబము ౧౯-౨.

ఇందువలన దెలియబడినదేమన్నను బ్రాహ్మణుని వలన రాచకన్యకయందు బుట్టినవాడు. ఆత్మనివేదకుడనియు, ఇట్టివానివలన బ్రాహ్మణాదులు భుజించవచ్చునని దెలియబడుచున్నది.

౧౮ ఈవిచారణవలన మనము గుర్తింపగ తగిన విషయమేమ న్నను, ౧ శూద్రస్త్రీయందు బ్రాహ్మణునివలన బుట్టి షోడశ కర్మలచే సంస్కరింపబడిన వాడు దాసుడనియు, ౨ ఈప్రకారముగనే శూద్ర స్త్రీయందు బ్రాహ్మణునికిబుట్టి సంస్కరింపబడనివాడు నాపితుడనియు, ౩ శూద్రస్త్రీయందు క్షత్రియునివలన బుట్టినవాడు గోపాలకుడనియు, ౪ శూద్రకన్యయందు వైశ్యుని వలన బుట్టినవాడు కులమిత్రుడనియు, ౫ వైశ్యస్త్రీయందు బ్రాహ్మణునివలన బుట్టినవాడు అర్ధశీలుకనియు, ౬ రాచస్త్రీయందు బ్రాహ్మణుని వలన గలిగినవాడు ఆత్మనివేదకుడని యు, ఈఆఱుగురి వలన బ్రాహ్మణాదులు భుజించ వచ్చుననియు త దితరులైన శూద్రుల వలన భుజించరాదనియు బూర్వోక్తములగు మ ను యాజ్ఞవల్క్య పరాశరాది స్మృతులలోనుండు ఈక్రింది ప్రమాణముల చే దెలియుచున్నది.

శ్లో॥ ఏతేశూద్రేషు భోజ్యాన్నా॥ శూద్రేషు దాస గోపాలకులమి
త్రార్ధశీలనః। భోజ్యాన్నా॥ ఏతేశూద్రేషుభోజ్యాన్నా॥ సగోపా
లఇతిజ్ఞేయో భోజ్యోవిప్రైర్నసంశయః॥ సహార్ధిక ఇతిజ్ఞేయో
భోజ్యోవిప్రైర్నసంశయః॥ దాసాదివత్కుంభకారోపి భోజ్యా
న్నఏవ॥ తదాహదేవలః॥ సదాసోనాపితోగోపః కుంభకార కృ
షీవలః। బ్రాహ్మణైరపిభోక్తవ్యాః పంచైతేశూద్రయోనయః॥

ఇందులో జెప్పిన కుంభకార కృషీవలులుగూడ సచ్ఛూద్రులై యున్నారు. తదితరులైన వారందరును శూద్రులై యుండినట్లు బూ ర్వోక్తమైన వృద్ధమనుస్మృతి వాక్యమగు, శ్లో॥ నరాణాం నాపితోధూ ర్తః శూద్రేభ్యోప్యధికస్స్మృతః॥ అను నీవాక్యములో నుండు మంగలి శూద్రులకన్న శ్రేష్ఠుడని జెప్పియుండుటచేతను, శ్లో॥ అపరోనాపితప్రో క్త చ్ఛూద్రకర్మాధికోపిసః। అను నీవాక్యములో మంగలి శూద్రకర్మ లకన్న శ్రేష్ఠమైన అధికమగు కర్మలుగలివాడనియు, జెప్పియుండుచేత ను మరియు, శ్లో॥ శూద్రేషుదాసగోపాల॥ శ్లో॥ ఏతేశూద్రేషు॥ అను నీవాక్యములలోను శూద్రులయందు దాసనాపిత గోపాలురనువారు భో

జ్యాన్నులని జెప్పియుండుటచేతను, ఈపైవివరించిన హేతువులను బట్టి దాసనాపిత గోపాలాదులు శూద్రులనువారికంటె శ్రేష్ఠులైనట్టిసచ్ఛూద్రులై యున్నారని తెలియుచున్నది. ఈ బూరోక్తములైన వాక్యములలో నెచ్చటనైనను కమ్మవారు మొదలగువారు విషయమును గూర్చి సచ్ఛూద్రులని జెప్పకయుండిన సంగతి మీకందరికి దెలిసిన సంగతియై యున్నది.

అట్లగునెడల బూరోక్త ప్రమాణ వచనములయందు దాసనాపిత గోపాలాదులవలన బ్రాహ్మణాదులు భుజించ వచ్చునని జెప్పబడియున్నదనియును శూద్రులకన్నను శ్రేష్ఠులై అధికములైన కర్మలు గలవారనియును, ఇట్లని జెప్పబడియున్నదిగాని సచ్ఛూద్రులని యెచ్చటను జెప్పియుండలేదు. కాబట్టి బూరోక్తులగు కమ్మవారు మొదలగువారు సచ్ఛూద్రులై యున్నారని యిట్లు కొందఱువాదించెదరు.

ఇట్టివాదన యీక్రిందవ్రాయునట్టి అభిప్రాయమునుబట్టి సరియై యుండలేదని మాయభిప్రాయము. ఏలయనినచో పరాశరస్మృతి ౧౧ అధ్యాయము ౨౧ శ్లోకముయొక్క శీర్షికయందు సచ్ఛూద్రవిచారః అని యుండుటచే నాశ్లోకమందు జెప్పబడిన వారెల్లరును సచ్ఛూద్రులై యున్నారు. అని జెప్పుటకేయభ్యంతరముండజాలదు. ఈశీర్షికసచ్ఛూద్రవిచారః అని యిట్లు వచించినంతమాత్రముననే దాసనాపిత గోపాలాదులు సచ్ఛూద్రులెట్లగుదురని పృచ్ఛచేసెదరేని యీక్రిందిప్రమాణవచనములచే ప్రత్యుత్తరమిచ్చుచున్నాము.

శ్లో॥ శుష్కాన్నం గోరస సంస్నేహం శూద్రవేశ్మన ఆగతమ్। పక్వం విప్రగృహేపక్వం భోజ్యం తన్మనుర బ్రవీత్॥

పరాశరస్మృతిః ౧౧ అధ్యాయము ౧౯ శ్లోకము.

విద్యారణ్యకృత వ్యాఖ్యానము. ఆ॥ ఘృతంతైలం తథాక్షీర మిత్యత్ర శూద్రసంబంధినాం భోజన మభ్యనుజ్ఞాతం। ఇదానీ శూద్రతండులాదీనా మభ్యనుజానాతి। శుష్కాన్నం వ్రీహితం

దులాదిగోరసః క్షీరాదిః స్నేహాస్తైలాదిః తత్సర్వం శూద్రగృహా దానీయ బ్రాహ్మణగృహేయదిపక్వం భవతి తదాతదన్నంభోజ్యం। పక్వాపక్వయోస్సాధారణ నిషేధపూర్వముదాహృతస్సోయమసచ్ఛూద్రవిషయః। అతఏవమధ్యమాంసరతా ఇత్యుక్తమ్॥

పరాశరమాధవీయము ౩౧౦ పత్రము.

ఈవ్యాఖ్యానము ౧౯ వ శ్లోకముయొక్క వ్యాఖ్యానమై యున్నది. ఇందులో జెప్పిన యభిప్రాయమేమన్నను ఈశ్లోకమునకుబూర్వ శ్లోకమున జెప్పిన విషయములో శూద్రులవద్దనుండి ఘృతతైల క్షీరాదులను గ్రహించుట కభ్యనుజ్ఞ యివ్వబడినదని జెప్పబడియున్నది. ఈ శ్లోకమున అనగా యిపుడు శూద్రులవద్దనుండి బియ్యము మొదలైనవి గొనివచ్చి బ్రాహ్మణుడు తమయింట పక్వమొనర్చి భుజించ వచ్చునని అభ్యనుజ్ఞ యివ్వబడినదనియు, ఇంతకుబూర్వము పక్వాపక్వమైనపదార్థములలో నెద్దాని నైనను గ్రహించుటకు వలనుపడదని జెప్పినది అసచ్ఛూద్రుల విషయమందు జెప్పబడినది. అని యిట్లు పక్వాపక్వయోస్సాధారణనిషేధపూర్వము దాహృతస్సోయమసచ్ఛూద్రవిషయః॥ అనునీవాక్యముచేజెప్పియున్నారు. ఇట్లు ప్రస్తుతమున వ్యాఖ్యానకర్త ౧౯ శ్లోక వ్యాఖ్యానావసరమున అసచ్ఛూద్రుల విషయము జెప్పియుండుటచేఇటు పై మున్ముందు యుండునట్టి ౨౦, ౨౧ వ శ్లోకముల యందు వ్యాఖ్యానకర్త సచ్ఛూద్రులవిచారము చేయవలసివచ్చినదను సంగతి స్తనందులకు సహితము బోధయగుచున్నది. ఈకారణము చేతనే వ్యాఖ్యానకర్త ౨౧ వ శ్లోక వ్యాఖ్యానావసరమున సచ్ఛూద్రవిచారః॥ అను నీశ్శీర్షికచే శ్లోకవ్యాఖ్యమును ప్రారంభించి యున్నవారు. ఇయ్యది వ్యాఖ్యానకర్తయగు విద్యారణ్య స్వాములవారియొక్క అభిప్రాయముగాని ౧౮౯౩ సంవత్సరము చెన్నపురమున చెదులవాడ సుందరరామశాస్త్రులవారియొక్క ముద్రాక్షరశాలయగు శారదాంబా విలాస ముద్రాక్షరశాలయందు కీర్తిశేషులగు వావిళ్ళ రామస్వామిశాస్త్రులగారి పుత్రులగు వెంకటేశ్వరశాస్త్రులవారిచే నైదవపర్యాయము ముద్రించి

బ్రకటింపబడిన పరాశరస్మృతియందు సవరింపబడినట్టి సచ్ఛూద్రవిచారః॥ అనుసీశీర్షికమైయుండలేదు. ఇంతియే గాక మనుస్మృతి ౪ అధ్యాయము ౨౫3 శ్లోకమునకు వ్యాఖ్యానకర్తయగు కుల్లూకభట్టును యాజ్ఞవల్క్యస్మృతి ఆచారకాండము ౧౬౫ శ్లోకముయొక్క వ్యాఖ్యానకర్తయగు విజ్ఞానేశ్వరుడును, పరాశరస్మృతి ౧౧ అధ్యాయము ౨౧ శ్లోకముయొక్క వ్యాఖ్యానకర్తయగు విద్యారణ్య స్వాములవారును, వారివారి వ్యాఖ్యానములలో సచ్ఛూద్రులగు దాసనాపిత గోపాలాదులవలన భుజించవచ్చునని జెప్పియుండుటచే వీరు సచ్ఛూద్రులని ఈక్రింది వ్యాఖ్యానములయందు జెప్పియున్నారు.

౧ వ్యా॥ అర్ధికః కార్షికః సంబంధిచ్చైచ్ఛేతేయో యస్య కృషింకరోతి సతస్య భోజ్యాన్నః। ఏవంస్వకులస్యమిత్రం। యోయస్య గోపాలో। యోయస్యనాపిత కర్మకరోతి। యోయస్యనాత్మానం నివేదయతి దుర్గతోహం త్వదీయ్యసేవాంకుర్వే త్వత్సమీపేవసామీతిన శూద్రస్తస్య భోజ్యాన్నః। ఇతి కుల్లూకభట్టః॥ మనుస్మృతి ౪ అ. ౨౫3 శ్లో. ౪౪ పత్రము.

౨ వ్యా॥ ఏతేదాసాదయః శూద్రాణాంమధ్యే భోజ్యాన్నాః చకారాత్కుంభకారశ్చ। గోపనాపిత కుంభకారకుల మిత్రార్ధిక నివేదితాత్మనో భోజ్యాన్నా ఇతివచనాత్। ఇతి విజ్ఞానేశ్వరః ॥ యాజ్ఞవల్క్యస్మృతిః ఆచారకాండము ౧౬౫ శ్లోకము.

3 వ్యా॥ అ॥ ద్విజశుశ్రూషణరతానిత్యత్ర భోజ్యాన్నా। శూద్రాస్సామాన్యేన నిర్దిష్టాస్తానేతానిదానీం విశేషతోదర్శయతి. దాసేతి। దాసాదయ ఆత్మనివేదకాంతాష్షట్ శూద్రాభోజ్యాన్నాః ఇతిమాధవాచార్యః॥

పరాశరమాధవీయము. ౧౧ అ. ౨౧ శ్లో. ౯౪ పత్రము.

ఇందువలన నీసచ్ఛూద్రులచే భుజించవచ్చునని పై వ్యాఖ్యానములయందు జెప్పియుండినప్పుడు తదితరులగు శూద్రులవలన భుజించ

కూడదని జెప్పినట్టాయను అందువలన నీదాసనాపితగోపాలాదులు తదితరులైన శూద్రులకన్నను శ్రేష్ఠులై యుండుటచేతనే భుజించవచ్చునని వ్యాఖ్యానకర్తలు జెప్పట వలన ఈదాసనాపిత గోపాలాదులు సచ్ఛూద్రులైయున్నారని దృఢముగ జెప్పటగలిగినది. మరియుసచ్ఛూద్రా గోపనాపితౌ అని యిట్లు చెప్పబడియున్నది.

ఈవిచారణవలన నిశ్చయింపబడిన దేమన్నను శూద్రులు మూడుతరగతులుగ నుండువారని నిశ్చయింపబడినది. ఇందులోజెప్పిన మూడుతరగతుల శూద్రులెవరన్నను, ౧ సచ్ఛూద్రులు, ౨ శూద్రులు, 3 అసచ్ఛూద్రులు, అని యిట్లు దెలియుచున్నది. ఈముగ్గిరిలో ౧ సచ్ఛూద్రులనగా దాసనాపిత గోపాలాదులు సచ్ఛూద్రులు ౨ శూద్రులనగా దాసనాపిత గోపాలాదుల కన్నను తక్కుంగల స్థితియందుండువారలు శూద్రులు, 3 అసచ్ఛూద్రులనగా నిరంతరము మద్యమాంసరతులగు శూద్రులు అసచ్ఛూద్రులు ఈశూద్రులకన్న వ్యతిరిక్తుడగు ఐదవవాడు లేడని మనుస్మృతి ౧౦ అధ్యాయము ౪ శ్లోకమగు నాస్తితుపంచమః అను నీశ్లోకము జెప్పుచున్నదని బూర్వమే దెలియజేసియున్నాము. ఇట్టివిషయములను యీవిచారణవలన గుర్తెరుగుటకలిగినది.

౧౯ ఇట్లగునెడల కమ్మవారు, కాపువారు, వెలమవారు, రెడ్డివారు, యీమొదలగువారలు శూద్రులని గొన్ని గ్రంథములలోని యీక్రిందివాక్యములు గన్పడుచున్నవి.

౧ ......(కమ్మవారు లేక) కమ్మ. దే. వి. శూద్రవిశేషణము. వ. వెలమలనగమల్లన। భీమఖండము.

౨ ......(కాపువారు లేక) కాపు 3 పంటబెట్టువాడు.

గీ. కాపులావుకరవుగల్గి కర్షనముసేయంగవృష్టితగినయట్లు కలుగుఫలము. కల్లు 3౧ ప భారతము. సౌప్తికపర్వము. ౧ అ.

౪ శూద్రుడు. క. ఓకాపుయిందురమ్మని। సాకతమున జేరబిలిచి శకునవిధిజ్ఞుం। డాకసవు కట్టడించియు। నాకులమతివిచ్చిచూడ నవుడు నడఃమర్.

భోజరాజీయము. ౪ ఆ. శ్వాసము ౫౯ ప.

౩ ......(వెలగువారు లేక) వెలమ. దే. వి. శూద్రజాతివిశేషణము. (వెలమవాడు, వెలమది)

౪ ......(రెడ్డివారు లేక) రెడ్డి. దే. వి. కాపువారిపట్టపుపేరు. (శూద్రవిశేషణము)

౫ ......తెలగ. వై. వి. త్రిలింగ దేశము నందలి యొక శూద్రజాతి.

౬ ......బలిజ. దే. వి. శూద్రజాతి విశేషము. శబ్దరత్నాకరము ౨౧౧, ౨౩౨, ౧౦౨౪, ౯౩౩, ౫౦౫, ౭౮౪.

ఇందులకు మీరేమి ప్రత్యుత్తరము జెప్పెదరనినచో నీక్రింది విధమున ప్రత్యుత్తరమిచ్చుచున్నాము. ఈశబ్దరత్నాకరము మొదలగు నిఘంటువులను ధర్మశాస్త్రవిషయములో ప్రధానగ్రంథములుగ నెన్నుకొని కమ్మవారు, కాపువారు, వెలమవారు, రెడ్డివారు, ఈమొదలగువారు శూద్రులని వచించుట తగదని వ్రాయుచున్నాము. ఏలయనినచో నీగ్రంథములో ౪ పత్రము ౪ పంక్తియందు జెప్పియున్న మనుస్మృతిలోని ప్రథమాధ్యాయస్థమగు ౨౧ శ్లోకమైన శ్లో॥ సర్వేషాంతు సనామాని కర్మాణిచ పృథక్పృథక్। వేదశబ్దేభ్య ఏవాదౌ పృథక్సంస్థాశ్చనిర్మమే॥ అను నీశ్లోకముచేతను మరియును గొన్నియితర ప్రమాణములచేతను మనము వర్ణాశ్రమధర్మములను నిర్ణయించ వలసి వచ్చినప్పుడు అన్నిటికిని మూలప్రమాణమగు వేదప్రమాణములను గ్రహించి వర్ణాశ్రమధర్మములను నిర్ణయించుకొన తగియున్నది. ఇట్లుగాక కుటుంబపోషణార్థమై నీవింద్రుడవు చంద్రుడవు అని స్తోత్రపాఠమును వర్ణించు స్వార్థపరులగు వారివచనములచే ప్రత్యేకముగను వర్ణాశ్రమ ధర్మములను నిర్ణయించుకొనుటగాని లేక అమరకోశము, శబ్దరత్నాకరము అను నీమొదలగు గ్రంథములచే వర్ణాశ్రమధర్మములను నిర్ణయించుకొనుట త

గదని ఇంతకుబూర్వ మీగ్రంథమున ౫౪ వ పత్రముయొక్క చివరభాగమున వ్రాసియున్నాము.

ఇట్టితఱి నీశబ్దరత్నాకరము బూర్వోక్తరులైన బహుప్రమాణగ్రంథములకు వ్యతిరిక్తములై యుండుటచే మనమాగ్రంధము వలన వర్ణాశ్రమధర్మములను నిర్ణయించుకొనుట కెట్లు వీలగునో యోచించుకొనతగి యున్నది.

ఇట్లగు నెడల మాపూర్వులనుండియు వీరి పూర్వులనుండియు నీశబ్దవారు మొదలగువారిని సచ్ఛూద్రులని వచించుట ఆచారమై యున్నదిగనుక మేమును అట్లుగనే వచించుచున్నామని ప్రశ్నించితిరేని అందులకీక్రిందివిధమున ప్రత్యుత్తరమిచ్చుచున్నాము. ఆచారమను నప్పుడు నెద్దియో మొదట మనము విచారించవలసి యున్నది. ఇందులకు కొందఱు ఆచారమనునప్పుడు పూర్వు లవలంబించినదే శిష్టాచారమని చెప్పెదరు. అట్టిపక్షములో శిష్టుడగు వశిష్టుడు కూడా గొన్ని నూతనాచారములును జేసియున్నాడు. అవియద్దియనిదరేని విశ్వామిత్రుని పుత్రులవల్ల తమపుత్రులు నూర్గురు నశించిరని తెలుసుకొని దుఃఖమును భరించజాలక హిమవత్పర్వత శిఖాగ్రమునుండి క్రిందదుమికి ప్రాణహత్య జేసుకొనుటకు ప్రయత్నించిన శిష్టాచారమేదికలదో దానినిమనమందరము జేయతగినదియే అయియున్నది. ఇపుడట్లు నెవరును జేయుటలేదు. అట్లు జేయుటకును శాస్త్రము ఒప్పుటను లేదని, శ్రు॥ యాన్యనవద్యాని కర్మాణితాని సేవితవ్యాని॥ నోఇతరాణి అని యిట్లు శాస్త్రము జెప్పుచుండుటచే వీలులేదు, ఇట్టితఱి శిష్టులగు వశిష్ఠులవారాచరించిన కర్మ సర్వజనాదరణీయమై యుండలేదు. అని మీరును ఒప్పుకొనకతప్పనిసరియగుచున్నది. ఇదియునుంగాక న్నాచారమనునప్పుడు శ్రుతిస్మృతి యుక్తమైనదే ఆచారమని ఈక్రింది ప్రమాణవచనము దెలియజేయుచున్నది.

శ్లో॥ ఆచారః పరమోధర్మశ్శ్రుత్యుక్తః స్మార్తఏవచ। తస్మాదస్మిన్
సదాయుక్తో నిత్యంస్యాదాత్మవాన్ద్విజః॥
మనుస్మృతి ౧ అధ్యాయము ౧౦౮ శ్లోకము,

ఇందువలన శృతిస్మృతి యుక్తమైనదే నాచారమనియును, ఒకవేళ శృతిస్మృతులకు వ్యతిరిక్తముగ పూర్వు లవలంబించినది ఆచారము కాదనియు దెలియబడినది. శృతిస్మృతులకు వ్యతిరిక్తమైన ఆచారము ఏమని యనిపించుకొనుననినచో దేశకాలపాత్రతల ననుసరించిమార్చుకొని మార్పులని యనిపించుకొనునేగాని ఆచారమని యనిపించుకొన జాలదు.

ఇంతకు బూర్వము నుదహరించి యీసచ్ఛూద్రులగు దాసనాపిత గోపాలాదులైన వీరియెడల ధర్మశాస్త్రములయందు నిర్ణీతములై శూద్రధర్మములు కొంచముగనో గొప్పగనో నేటివరకు గాన్పించుచున్నది. ఇట్టి సచ్ఛూద్రులు అగ్రవర్ణముల వారికి వలె కమ్మవారు, కాపువారు, వెలమవారు, రెడ్డివారు, ఈమొదలగువారికిని బరిచర్యాదులు చేయుటయే సవర్ణధర్మముగా గ్రహించి ఈసచ్ఛూద్రులు బ్రవర్తించు చున్నారు. అయితే సచ్ఛూద్రులగు వీరిలోవీరిట్లు ప్రవర్తించుట అసంగతము కాదాయని యూహించతగియున్నది. ఏదియో తగినంత యాధిక్యత కమ్మవారు, కాపువారు, వెలమవారు, రెడ్డివారు, యీమొదలగువారియందు లేనిదే వర్ణాశ్రమధర్మములు ప్రధానముగ నుండు మన భరతఖండమున ఇట్టిగౌరవము కలుగనేరదు. అటుగావున యిపుడు మనమట్టి గౌరవకారణము లేవియైయుండునోయని ఆలోచించ తగియున్నది. ఇందులకు మొదట మేముజూపిన దే కారణమై యుండవచ్చును. అదయేదియనినచో ద్విజాతులలోనివారలు కాలాంతరముల నొక్కొక్కతడియిక్కట్టులు వచ్చినప్పుడు స్వవర్ణాశ్రమధర్మములు చెడిగాని లేక మరికొన్ని ఇతర కారణములచేత ప్రచ్ఛన్నరూపములు ధరించిగాని శూద్రత్వమును బొందిన వారివలెనటించుచు వచ్చిరి. ఇందులకు పాండవులే దృష్టాంతకులై యున్నారు. ఆహేతువున వారు శూద్రులువలె నటించినను నీచలెనందక నొకవిధముగ గౌరవమును నిల్పుకొని కాలక్షేపనము జేయుచున్నారు. ఇట్టితఱి మనకమ్మవారు మొదలగువారికి నేమియిక్కట్లు సంభవించెననినచో యిందులకు మార్కండేయోత్తర పురాణమే

ప్రత్యుత్తర మొసగుచున్నది. అట్టి విషయము నీక్రింద చిత్రించుచున్నాము గమనించతగియున్నది.

మార్కండేయ పురాణోత్తర ఖండము. అధ్యాయము. మహాపద్మ చరిత్రము.

శ్లో॥ మహానందిర్మహారాజో రాజ్యం కుర్వన్మదోత్కటః । సరాజో
రాజకన్యాంచ ఏకాం శూద్రకులోద్భవాం॥ ౧॥ కన్యాంగృహీ
ష్యతి ముదాపత్నీత్వేనామతచ్ఛ్రిణు । మహానందీ సుతోరా
జః శూద్రగర్భోద్భవోబలీ॥ ౨॥ మహాపద్మపతిః కశ్చిన్నందః
క్షత్రవినాశకృత్ । సర్వదేశస్థితం క్షత్రంపాలయిష్యతి మూఢధీః॥
౩॥ జ్యోతిః పుర్యాం మహానందీ నందస్థాప్య మహామనాః। స
ర్వరాజ్యాభిషేకంతు కరిష్యతినసంశయః॥ ౪॥ మహానందీమ
హారాజో మృతిమేష్యతికాముకః। సర్వరాజ్యాధిపత్యంతు ప్రా
ప్యనందో మహాబలః॥ ౫॥ సర్వదేశస్థితం క్షత్రం స్వవశంతు క
రిష్యతి। నందోమహాబలోవీరో మహాపద్మపతిర్విభుః॥ ౬॥ సర్వ
రాజస్య కర్మాణి మదాంధస్తుకరిష్యతి। మహాపద్మంతు నగరం
తస్యనామద్వయంభవేత్॥ ౭॥ ఉపప్లావ్యం జ్యోతిపురమిత్యా
హుర్వేదవాదినః। మహాపద్మాఖ్యనగరే స్థిత్వానందోమహాబలః॥
౮॥ శాశిష్యతిన సందేహ స్సర్వదేశస్థితాన్నృపాన్। తేతుతస్య
నమస్కారం నకరిష్యంతి భూమిపాః॥ ౯॥ శూద్రాగర్భోద్భ
వాత్వాచ్చ వేదోక్తవిధిహీనతః। క్షత్రవంశోద్భవా భూపాన్న
కరిష్యంతి తస్యతు॥ ౧౦॥ నమస్కారంహి రాజేంద్ర సర్వదేశ
స్థితాన్నృపాః।తస్మాత్కోపాత్పద్మపతిః నందోబలపరాక్రమః॥
౧౧॥ సర్వదేశస్థితం క్షత్రంజేతుం వైసగమిష్యతి। అక్షౌహిణీ
బలౌఘేన వృతోనందో మహాబలః॥ ౧౨॥ స్థితంజయపురేవీరం
విరాటకులసంభవం। గజపతింజయః। జేతుంగజపతిం యోగ్యం ప్ర
ధమంతు గమిష్యతి॥ ౧౩॥ రాజ్ఞోగజపతేర్దూతం సనందః ప్రే
షయిష్యతి। గత్వాదూతో గజపతింద్రష్టా వాక్యం సకరిష్యతి॥

౧౪॥ నందరాజస్య దూతోఽహం తే నైవప్రేషితోఽస్మహం। వదిష
వాక్యాని రాజేంద్ర శృణుధీరమనాః ప్రభో॥ ౧౫॥ మమకార్యో
నమస్కార స్త్వయా త్వత్కులజైరపి। నకరోషి తథారాజన్న
దైవత్యాప్త బాంధవం॥ ౧౬॥ సజ్ఞాతింరాజ్యహీనంచ కరిష్యా
మిననంశయః॥ కరందత్వాతి శీఘ్రేణ పూర్వస్మాచ్చవిశేషతః॥
౧౭॥ సంఘేనతిష్ఠరాజేంద్ర మిత్రబాంధవసయుతః। శ్రుత్వాగజ
పతిస్సమ్యగ్దూత వాక్యంసభూపతిః॥ ౧౮॥ మంత్రిభిస్సహసమం
త్రస్యదేశస్థాంశ్చ భూపతీన్। సమానీయచతైస్సాకం సమంత్రిచ
ప భూపతిః॥ ౧౯॥ ఏషనందోఽహబలవాన్ యుద్ధేజేతుం నశ
క్యతే।- తస్యచక్రుర్నమస్కారంతే భూపానంద భూపతేః॥ ౨౦॥
తంహిత్వానంద భూపాలః సర్వసైన్యసమావృతః। ఆర్యావర్తా
తికాన్ దేశాన్ గమిష్యతిరాజకాన్॥ ౨౧॥

ఆర్యావర్తదేశగమనమ్.

శ్లో॥ ఏవంతాన్స్తాంచ భూపాలాన్నమిష్యతిన సంశయః। మమకార్యో
నమస్కారఇతివాచం సుదారుణాం ॥ ౨౨॥ సూర్యవంశోద్భ
వా భూపాశ్చత్వారోఽష సమన్వితాః। యుద్ధాయైహితే సర్వే
కరిష్యంతి హినిశ్చయం॥ ౨౩॥ తేషాంనామాని వక్ష్యామి శ్రు
ణుభూప సమాహితః। సాఖింశ్చదాపలశ్చైవ నాగఫుర్యధిపోవ
రా॥ ౨౪॥ మందకః కటకాధీశః పత్తిపాతశ్చభూపతిః। గయా
ధీశాధిపోవీరో దండకారశ్చ భూపతిః॥ ౨౫॥ దండకారశ్చ కే
దార దేశరాజశ్చ వీర్యవాన్। చిత్రకూటాధిపోవీరో మంథనా
థశ్చ భూపతిః॥ ౨౬॥ అంధతీదేశనాథశ్చ కాకలోహిర భూ
పతిః। బ్రహ్మావర్తాధి పోవీరోరంతిలారశ్చ వీర్యవాన్॥ ౨౭॥ ఏ
తేచాన్యేచ బహువస్సభూయకః క్షత్రియోత్తమాః। నందభూపేన
భూపాలాః యుద్ధంకృత్వాది నత్రయం॥ ౨౮॥ జితాస్తేవ మ
హారాజన్ కారాగృహ ప్రతిష్ఠాశ్చ కారయిష్యతి శాసనాత్। కా
రాగృహేవర్తమానా స్స్వహారపరివర్జితాః॥ ౨౯॥ క్షత్రవేష

విహీనాశ్చ శస్త్రాస్త్రపరివర్జితాః। స్నానసంధ్యావిహీనశ్చహో
మకర్మవివర్జితాః॥ 30॥ వేదోక్తాచారహీనాశ్చ శూద్రాచారై
కతత్పరాః। శూద్రాసితోదకం సమ్యగ్గృహ్యమాణాశ్చ భూమి
పాః॥ 3౧॥ మత్స్యమాంసాదనాశ్చైవ శూద్రా ఇవ శిఖావృ
తాః। కారయిష్యంతిరాజానః శాసనాన్నంద భూపతేః॥ 3౨॥
ఏకచ్ఛత్రాంస పృథ్వీం అనుల్లంఘితశాసనః। సంవత్సర శతంనం
దః పాలయిష్యతి మేదినీం॥ 33॥ కారాగృహే వర్తమానాః
పంచాశద్వత్సరాత్పరం। సాంఖప్రముఖరాజానో హైన్యవృత్త్యై
కజీవినః॥ 3౪॥ నందస్యచ నమస్కారంకృత్వా ముక్తాశ్చతేనవై।
నియోజితాశ్చతేనైవ నందేనైవ దురాత్మనా॥ 3౫॥ కృషికర్మ
పరాశ్చైవ భవిష్యంతిన సంశయః। కించిత్కాలం హితత్రైవ
స్థిత్వా సాంఖముఖాన్నృపాః॥ 3౬॥ వింధ్యస్యదక్షిణేభాగేసము
ద్రప్రాంతమండితాన్। కళింగాంధ్రవిదర్భాంశ్చ దేశానాగత్య
భూమిపాః॥ 3౭॥ తదాదిభూమిపాలాశ్చ సూర్యసోమ సముద్భ
వాః। పూర్వోక్తేన ప్రకారేణ భవిష్యంతిన సంశయః॥ 3౮॥ దా
క్షిణాత్యాశ్చోత్తరికాః। ప్రాచ్యాః పూర్వదిశిస్థితాః। సోమా
న్వయ సముద్భూతాః తస్యనందస్య భూమిపాః॥ 3౯॥

తే॥ శూద్రియందు మహానందిసుతునిగాంచె. సర్వరాజాంతకుండు
శౌర్యశాలియతఁడు, ఖ్యాతిగాంచె మహాపద్ముఁడనగ జగతి, నది
మొదలు శూద్రయోనులై యఖిలనృపులు, 429 క. ఏకచ్ఛ
త్రంబుగ నతఁడేకద యీభూమినెల్ల నేలంగలఁగున్, భూకాంత
మౌళికీర్తి రమాకలితుఁడు సర్వమాని మాన్యుఁడు సుండీ. 430
ఇదియునుం గాక శ్రీమద్భాగవతము ద్వాదశస్కంధము ప్రథమా
ధ్యాయమునఁగూడ నిట్లుచెప్పబడియున్నది.

శ్లో॥ మహానంది సుతో రాజన్ శూద్రాగర్భోద్భవో బలీ। మహాప
ద్మపతిః కశ్చిన్నందః క్షత్రవినాశకృత్॥ ౭॥ తతోనృపాభవిష్యం
తి శూద్రప్రాయా అధార్మికాః॥ ౮॥ ఏకచ్ఛత్రాంసపృథివీము

నుల్లంఘిత శాసనః । శాసిష్యతి మహాపద్మో ద్వితీయః భార్గవోఽరివ॥ ౯॥

ఈపూర్వోక్తమైన భవిష్యోత్తర గాథయగు పురాణగాథలో నందుడను నొకరాజుండినట్లును. అతడు శూద్రస్త్రీపుత్రుడగుటంజేసి దేశమునందుగల క్షత్రియులనందరిని దనలో సంబంధ బాంధవ్యములను జేయుమనియును అట్లు జేయకున్నచో దనతో యుద్ధమునకురండనియును వర్తమానములను బంపుచుండెను. ఇట్లు బంపుటలో మొదటనుగజపతివద్దకు తనదూతనబంపెను. ఆదూత గజపతి సమీపమునకు వెళ్ళి నేను నందునిచే బంపబడినదూతను, ఆనందునిచే బుత్తెంచిన వాక్యము లేమన్నను నీవును నీబంధువులును నాకు నమస్కారముజేసి నాతో సంబంధబాంధవ్యములను జేయుదురేని నిన్నును నీబాంధవులను రాజ్యపాలనముజేసుకొనునట్లు అనుజ్ఞయిచ్చెదము. అట్లుగానిచో యిపుడే రాజ్యమునుండి పదచ్యుతుని జేసెదము. అనియిట్లు జెప్పగసరికి నాగజపతి తనకనుకూలురగు మఱికొందఱితోకలిసి నాలోచించగా నాసూర్యవంశోద్భవులగు రాజులామాటలు వినినతోడనే రోషసమన్వితులై ఆనందునితో యుద్ధముచేయుటయే యుక్తమని నిశ్చయించి అందులకుతగు ప్రత్యుత్తరమునుజెప్పి నాదూతను బుత్తెంచిరి. అటుపిమ్మట గజపతియును సాంఖలుడు దాపలుడుఅను నాగపురిపట్టణమునకు బ్రభువులగు నీయుభయులును కటకమునకు ప్రభువుగనుండు మాదకుడును, పత్తిపామకు ప్రభువుగయుండు రాజును, గయాపట్టణమునకు బ్రభువుగనుండునట్టి వాడును, దండకారుడనురాజును, కేదారదేశమునకు ప్రభువగువాడును, చిత్రకూటమునకు ప్రభువగువాడును, మంథనాథుడను భూపతియును, అంధతీ దేశమునకు బ్రభువగువాడును, కాళలోహారమునకు బ్రభువగువాడును, బ్రహ్మావర్తమునకును అంతిలారమునకు ప్రభువులగువారును మఱియు నేడదరోననేకమంది రాజులును ఒకటిగజేరుకుని ఆనందునితో మూడుమారులు యుద్ధములుజేసి శత్రువు బలముగలవాడగుటచే నోడిపోయిరి, అటుపిమ్మట నానందుడు జయమును పొందినవెంటనే వీరల

ను కారాగృహమునయుంచునట్లు శాసించెను. అటుపై కారాగృహము నందుండు యీసూర్యవంశజులగురాజులను తమయొక్క యాచారమును వదిలినవారుగను, క్షత్రియ వేషమును వదిలినవారుగనుశస్త్రాస్త్రములను వదిలినవారుగను, స్నానసంధ్యాది హోమాదికర్మలనుగూడా వదిలిన వారుగను, వేదోక్తాచారములను వదిలినవారుగను, శూద్రాచారైక తత్పరులుగను, శూద్రులచే ఆనీతమైన ఉదకమును త్రాగువారుగను, మత్స్యమాంసములను భక్షించువారుగను, చేయుటకై నందుడు ప్రయత్నించి ఆప్రకారము శాసించెను. ఈనందుడు యీపృథివిని అనుల్లంఘితశాసనుండై నూరుసంవత్సరములు పరిపాలించెను. అటుపిమ్మట కారాగృహమునందుండు రాజులు ఏబదిసంవత్సరములు జయులులోగడపిన మీదట యీహైన్యవృత్తిచే జీవించుటకంటె ।సూ॥ బలీయాంసం ప్రణమేత్ అనిచ్ఛతిపలాయనమ్। అనగా శత్రువునకు భయపడి యుద్ధమునందు పరిగిడుటకు ఇష్టములేక బోయినను శత్రువుబలవంతుడై యుండినప్పుడు శరణుబొందినచో రక్షించునని దోచినపక్షమున నమస్కరించుటయోగ్యము, అనునీ రాజనీతిననుసరించినందునికినమస్కారముజేసిరి. ఆదురాత్ముడైన నందుడునమస్కరించినను వీరలను కారాగృహమునుండి వదిలిపెట్టి మీరెల్లరును కృషికర్మయొనర్చి జీవించుచుండ వలయుననియు, వింధ్య పర్వతమునకు దక్షిణభాగమునయుందు సముద్రప్రాంతభూములగు కళింగాంధ్ర విదర్భ దేశములయందు నివసించియుండవలయుననియు, ఇట్లు శాసించి కారాగృహమునుండి విముక్తులనుజేసెను. ఇవ్విధమున బైట వచ్చిన ప్రచ్ఛన్న రూపధరులగు యీక్షత్రియులు తాముసూర్యవంశజులగు క్షత్రియులమని గుర్తెరుగుటకు కూర్మశబ్దవాచకమును తద్భవముగ మార్చుకొని కమ్మవారనియు, కాంపిల్య దేశమునుండి వచ్చినవారగుటచే కాపువారనియు, పద్మశబ్దములను తద్భవముగజేసుకొని, వెలమవారనియు, రాట్ శబ్దమును తద్భవముగ జేసుకొని, రెడ్డివారనియు మొదలగు నామములచే వ్యవహరింపబడుచు బూర్వోక్తములైన దేశములయందు స్థిరవాసము లొనర్చుకొని ప్రచ్ఛన్న రూపధరులైయుండు

టచే కమ్మవారు కాపువారు వెలమవారు రెడ్డివారు యీ మొదలగు వారిని కూర్మకులావతంసులగు సూర్యవంశజులగు క్షత్రియులైయున్నారని మీకునొక్క వక్కాణించుచున్నాము.

౨౦. ఈవిషయములో పాఠకమహాశయులకు కలుగు సందేహములొకటి రెండు గన్పడుచున్నవి. అవియెవ్వియనినచో బూర్వోక్తమైన గ్రంథమున సచ్ఛూద్రులవలన భుజింపవచ్చునని జెప్పియుండి యిప్పుడు శూద్రాన్నోదకమును గ్రహించుట దూష్యమని వ్రాయుట నొక విచిత్రముగ మీకు దోచవచ్చును. ఇందులకు సమాధానమేమనినచో కలియుగమునకు విధించిన పరాశరస్మృతిలో సచ్ఛూద్రులవలన బ్రాహ్మణాదులు భుజించవచ్చునని జెప్పియుండినను వృద్ధపరాశరమను గ్రంథమున కలివర్జితములలో సచ్ఛూద్రులవలన భుజించుటగాని నీరు త్రాగుటగాని కూడదనియీ క్రింది శ్లోకముచే దెలియుచున్నది.

శ్లో॥ బ్రాహ్మణాదిషు శూద్రస్య పచనాది పరిక్రియా।
వృద్ధపరాశరస్మృతి॥ ౨౧ శ్లోకము.

అనగా బ్రాహ్మణులు మొదలైన మూడువర్ణములవారి గృహములయందు శూద్రులవంట మొదలగు క్రియారూపమైనసేవ కూడదు. అనియిట్లు వృద్ధపరాశరస్మృతియందు జెప్పబడియున్నది. ఈవృద్ధపరాశరస్మృతియందు జెప్పిన కలినిషేధ ధర్మములు నందునికన్న బూర్వము నెంతయోకాలము క్రిందట ఏర్పడినది. అందువలన నందునికాలమప్పటికి ద్విజాతులకు శూద్రసంపర్కము నిషేధమని వ్రాసినవచనముయుక్తమైయున్నది. ఈకలివర్జితములు నందునికన్న బూర్వమందుండిన శతానీకుని పరిపాలనకాలమప్పుడేర్పడినట్టును, ఇట్టిశతానీకుని పుత్రుడగు అశ్వమేధదత్తు పరిపాలన కాలమప్పుడు స్వార్థపరులగువారు కొందఱు గ్రంథములలో కల్పితములు జేసిరనియు ఇట్లుగ చిత్రాభ్యుదయాది గ్రంథకర్తయు, మనోరంజనీ సంపాదకులగు కొల్లకూరి నారాయణరావుగారిచే ఢిల్లీసామ్రాజ్యమను గ్రంథమున నీక్రింది విధమున జెప్పబడియున్నది.

శతానీకమహారాజు ఇతడు జనమేజయుని కుమారుడు తల్లిపేరు వపుష్ట ఇతడు యాజ్ఞవల్క్యుడను నొక యుపాధ్యాయుని కడ విద్యాభ్యాసముచేసి తనపూర్వుల కీర్తికి తగురీతిని వర్తించెను. భారతమునకు జాలప్రతులు వ్రాయించి దేశమున బంచిపెట్టించెను. ఒకప్పుడీత డొంటిరిగ నడివికి వేటాడబోయి వడదగిలి యొకచెట్టుక్రింద బడిపోయెనట. శబరాంగనయోర్తుకయా చేరువ నరుగుచు నతనింజూచి జాలిపడి యుపచారముచే సెదదేర్చ నతడామె యోగ్యతకు సంతసించి తనపురమునకు దోడుకొనిపోయి పెండ్లియాడెనట. ఈతడశ్వమేధమునుగూడ జేసెను. ఈతనియాధిపత్యముక్రింద నొక గొప్పపండిత పరిషత్తుజరిగి కలివర్జములు ఆసభయందు నిర్ణయింపబడెనని చెప్పుదురు.

అశ్వమేధదత్తమహారాజు ఇతడు శతానీకుని కుమారుడు తల్లి పేరు వైదేహి తనయశ్వమేధ యాగానంతరమున బుట్టినవాడగుటచే శతానీకుడితని కశ్వమేధదత్తుడని నామకరణముజేసెను. ఇతడు ప్రమత్తుడు, స్త్రీలోలుడు, పూర్వుల సుగుణము లీతనియందు లేవు. ఈతనికాలమునందే స్వార్థపరాయణులు కొందఱు బయలువెడలి పూర్వగ్రంథములయందు బ్రాహ్మణ ప్రభావాదులం గొన్నిటి నధికముగ జేర్చిరనియు, వారితరువాత గొందఱు బయలువెడలి పూర్వగ్రంథములరూపములనే మార్చిరనియు గొందఱు చెప్పుదురు.

ఢిల్లీ సామ్రాజ్యము 30 పత్రము.

ఈయభిప్రాయమున మేమును ఏకీభవించి వృద్ధపరాశరాదిగ్రంథములు అభూతకల్పనలతో యున్నవని జెప్పుచున్నాము. అయిననుయీ కలివర్జములు శతానీకుని పరిపాలనదివసము మొదలుకొని నేటిదివసము వరకు వాడుకలోనుండుటచే ఈమధ్యయుగముననుండినట్టి సందునకాలమువరకును వాడుకలోనుండుటచేతనే యీకూర్మకులావతంసులను శూద్రానీతోదకమును త్రావించెనని వ్రాయుట అతిశయోక్తి కాజాలదు.

ఈనందుని జన్మనుగూర్చి విష్ణుపురాణము మార్కండేయోత్తర పురాణములు యీక్రిందివిధమున జెప్పుచున్నవి.

శ్లో॥ ఆరభ్యభవతోజన్మ యావన్నందాభిషేచనమ్। ఏతద్వర్ష సహస్రంతుశతంపంచదశోత్తరమ్॥ మార్కండేయోత్తరపురాణము.

శ్లో॥ యావత్పరిక్షితో జన్మయావన్నందాభిషేచనం। ఏతద్వర్షసహస్రంతు శతంపంచదశోత్తరమ్॥ విష్ణుపురాణము.

అనగా ఓపరిక్షన్మహారాజా నీజన్మము మొదలుకొని నందునిపట్టాభిషేకపర్యంతమగు కాలము ౧౧౧౫ వేయి నూటపదునైను వత్సరముల కాలముబట్టును. అను నీప్రకారము విష్ణుపురాణము జెప్పుచున్నది. ఈవిష్ణుపురాణమునందు, శ్లో॥ ఏతద్వర్ష సహస్రంచజ్ఞేయం పంచదశోత్తరమ్॥ అని మరియొక పాఠము గన్పడుచున్నది. ఇట్లగు నెడల పరిక్షితునిజన్మ మొదలుకొని నందునిపట్టాభిషేకకాలమువరకు ౧౦౧౫ సంవత్సరము లగుచున్నవి. ఈవిషయము విచారణీయాంశ మగుటచే గ్రంథవిస్తరభీతి యగునని విరమించితిమి. మరియును గొన్నిపురాణములలో సూర్యవంశక్షత్రియులు కలియుగమున ఆపద్ధర్మముచే కొన్ని గోత్రములవారు ప్రచ్ఛన్నరూపమును ధరించి యుందురని యీక్రిందివాక్యములు జెప్పుచున్నవి.

శ్లో॥ వశిష్ఠః కౌండిన్యధనంజయానాం। గోత్రోద్భవాకాశ్యపగోత్రజాతాః॥ శూద్రా ఇవాత్యంత గృహీతవేషాః భూపా భవిష్యంతి కలౌయుగేహి॥

శ్లో॥ కలౌయుగేస్నాన విహీనకాశ్చ। సంధ్యాదివేదోక్తసుకర్మహీనాః। సగ్గాదివేషేణ వివర్జితాశ్చ। భూపా భవిష్యంతిహి చిత్ర కేతో॥

అనగా వశిష్ఠ కౌండిన్య ధనంజయ కాశ్యపగోత్రజాతులగు క్షత్రియులు కొందరు శూద్రులవలె ప్రచ్ఛన్నరూపమును ధరించి భూపతు

లై యుండురనియు, మఱియును స్నానసంధ్యాది వేదోక్తసుకర్మశూన్యులై భూపరిపాలన మొనర్చుచుండురనియు, యిట్లు జెప్పియుండుటచే బూర్వోక్తములైన ప్రమాణముల ననుసరించి ఆపద్ధర్మముల వలన ప్రచ్ఛన్నరూపమును ధరించి సంచరించుచుండు ఈకమ్మవారు, కాపువారు, వెలమవారు, రెడ్డివారు యీ మొదలైనవారు కూర్మకులావతంసకులగు క్షత్రియులై యున్నారని తెలియఁజఱచుచున్నాము.

మరియు నింతకుబూర్వము ౮౮ పత్రమున బ్రహ్మాండ (బ్రహ్మానంద) పురాణములోని కలిధర్మ ప్రకరణమునందు జెప్పిన కథాభాగమునకును, మరియును ౧౩౧వ పత్రమున మార్కండేయోత్తర పురాణమున జెప్పినకథాభాగమునకును, పాఠకమహాశయులరగు మీకు దారతమ్యము లు దోఁచకమానదు. ఈ రెండు గాథలయందు యిట్లు తారతమ్యములుండి నప్పటికిని యీ రెండు గాథలయందును వీరు సూర్యవంశజులైన క్షత్రియులై యుండిరనుటయందును, ఆపద్ధర్మమువలన ఉత్తర ప్రాంత భూముల నుండి దక్షిణ ప్రాంతభూములకు వీరు చనుదెంచిరనుటయందును, ఒక యభిప్రాయమును సూచించుచున్నది. మరియు మిగతవిషయములలో నీ రెండు గాథలయందును గొన్ని తారతమ్యములు గన్పట్టుచున్నవి. ఇట్టి తారతమ్యము లష్టాదశపురాణములయందును పెక్కుస్థలములలో గన్పడుచున్నవి. అట్టివిషయములనుగూర్చి వ్రాయుటకు గ్రంథవిస్తర భీతిచే వ్రాయనైతిమి. ఇందున ఉదహరించిన గాథలు రెండిటిలో బూర్వగాథకన్నను, రెండవ గాథయందు ఈకమ్మవారు మొదలగువారు ప్రచ్ఛన్నరూపమును ధరియించుటకు సరియగు కారణమును వెలిబుచ్చియుండుటచే మనమీ రెండవగాథను ముఖ్యముగ గమనించతగియున్నది. ఈ రెండవగాథను ప్రమాణమైనదానిగ నెన్నుట యెప్పుడు గలిగినదో అప్పుడు ఈకమ్మవారు మొదలగువారు ప్రచ్ఛన్నరూపములను ధరించిన కూర్మకులావతంసులగు సూర్యవంశజులైన క్షత్రియులై యున్నారని జెప్పుట కేయభ్యంతరముండజాలదని వ్రాయుచున్నాము.

ఈపూర్వోక్తాభిప్రాయములలో గొన్నిటిని మీరు గమనించ గలందులకై పాశ్చాత్యపండితుల యభిప్రాయములున్న ఈకూర్మకులావతంసకులగు కమ్మవారు మొదలగు వారి విషయములందు సామ్రాజ్యాధిపతులు ప్రకటించిన ప్రకటనలయొక్క అభిప్రాయములను ఈక్రింద నింగ్లీషుభాషయందు యథామాత్రుకగ వ్రాయుచున్నాము.

ఆయభిప్రాయములను మీరు చక్కగ గ్రహించి మాయభిప్రాయముననుసరించి ఈకమ్మవారు మొదలగువారు కూర్మకులావతంసకులగు సూర్యవంశజులైన క్షత్రియులై యున్నారని గ్రహించుటకై మిక్కిలి మక్కువతో బెక్కువిధంబులగోరి వ్రాయుచున్నాము.

ADDITIONAL EXTRACTS FROM ENGLISH BOOKS WRITTEN BY EUROPEAN SCHOLARS.

HUNTER'S STATISTICAL ACCOUNT OF BENGVL, VOL. XI. PAGES 46 AND 47.

"Kurmis though generally engaged in agriculture, make good soldiers, and were a good deal employed as such before the Mutiny."

"Mr. Magrath suspects that Kurmis are found in Madras, Chhuta Nagpur, Orissa, and among the Marathas."

"Sivaji was a kurmi and the Rajas of Gwalior and Satara are said to be of the same race."

"Kurmis make good soldiers and before the Mutiny many of them were so employed."

II—DALTON'S ETHNOLOGY OF BENGAL.

"In the Province of Chutia Nagpur, the ancestors of the people now called Kurmis appear to have obtained a

footing among the aboriginal tribes at a very remote period and in more than one part of Mandhum have supplanted them.

"There are traditions of struggles between them and the Kolarian aborigines of these regions, and though the latter generally managed to hold their own, we find in some places Kurmi villages established on sites which we know from the groups of rude stone pillars or cenotaphs still conspicuous, to have been once occupied by bhumiji or Mundas, and in other places vestiges of ruined temples appertaining to Hindu and Jain settlements, both most likely belonging to successive generations of Kurmis, amidst villages that have for ages been occupied by Bhumij. The Kurmis settled in the Western part of Mandhum told me they had been there fifty-two generations. The PANCHET Raja claims just so many descents from the deserted child that is said to have founded his race. A babe was discovered in the woods by the Kurmis drawing its nourishment from a cow. This babe they took and brought up, and afterwards adopted as their Raja. As the family cannot trace back their origin rationally outside the limits of the District and as there is no particular reason for supposing them to be Bhumij or Munda, I think that they are more likely to be of Kurmi extraction than descended from the cow-nurtured foundling."

Carney's Races, Tribes and Castes of Oudh.

"Well-to-do members of these classes adopt the honorary distinction of Chowdhri. There were formerly many and still are some Kurmi landed proprietors in Oudh. A Tupa sub-division containing more than 50 villages was formerly owned by them in Fyzabad."

Elliot's History, Folklore and Distribution of Races, N. W. P., and Oudh.

"There are several Kurmis or Kuubis among the Marathas and the Gwalior as well as the Satara families are of that stock."

Reverend Sherring's Tribes and Castes, Vol. I. Pages 156—157.

(N. W. P. and Oudh and Bengal.)

Kumbhi.

"In some parts of the country members of this caste have large possessions in land. in the year 1848, out of 31 estates of which the parganna of Dhata in the Fatohpur District was composed, no fewar than twenty-seven were in the hands of the Kumbhis, there called Kurmis, which circumstance, it was rightly conjectured, was the chief cause of the thriving condition of that Parganna."

Bombay Presidency and Central Provinces.

"The Kurmis & Kunbis are in reality one class of people, and yet are known in various parts of the country by these separate designations, and under them are subdivisions into numerous tribes, some of which do not intermarry. They are very industrious and persevering, commonly thrifty and fruga, and living in the enjoyment of health and much social comfort."

The Principal Nations of India.

"The Kunbi is fond of asserting his independence. The following are some of his proverbs: "Where it thundori there the Kunbi is a landlord;" "Crores follow the Kunbs but the Kunbi follows no man." *

---

*Sinapur Seuttlement Rel or,73; Lunknow Seuttlement Repart, 138.

W. Crooke's Tribes and Castes of N. W. P. and Oudh

"Colonel Dalton regards the Kurmis of Bihar as some of the earliest Aryan colonists of Bengal, a brown tawny coloured people, of an average height, well proportioned rather highly framed, and with a fair amount of good looks."

"In Oudh† they (Kurmis) have traditions of having been landowners before the Rajout conquest and Mr. Butt remarks that the same is the case in Lucknow."

"In Gorakhpur are found the Patanwars. Saithwars, whom Doctor Buchanan identifies with the *Audhias* of Behar who claim there to be of the highest dignity and the purest blood and are usually cultivators, whilein Bengel they often enlist in the native army or serve as constables."

Bombay Gazetteer, Satara, Vol. XIX, Page 75.

"Marathas are found all over the district. The 1881 Census includes them under Kunbis from whom they do not form a separate caste. The distinction between Kunbis and Marathas is almost entirely social, the Marathas as a rule are better ofl and preferring war and service as constable or a messenger to husbandry, The Satara Marathas seem to have no histories or legendary evidence as to when and from where they came in to the district. Though somewhat fairer in colour and more refined in manners as a class cannot be distinguished from Kumbis with whom all eat and the poorer marry."

Bombay Gazetteer, Belgaum, Vol, XXI.

Page 126.

"The Marathas are returned as numbering 11,9,300 and are found all over the district. They have come in to the district from Satara and other parts of the Deccan...They wear the sacred thread and are careful to perform the regular Hindu observances. Cultivating Marathas are called Kunbis or Kulvadies...The Marathas have no objection to dine with them but they do not as a rule intermarry. There is no objection to a son of Maratha marrying Kunbi daughter; and occasionally daughters of poor Marathas are given in marriage to a rich Kunbi...The Marathas are hard working, strong, and hardy and hospitable, but hot tempered. As soldiers they are brave and loyal...They are landholders, husbandmen, pleaders, traders, labourers, soldiers, writers, messengers and servants."

Bombay Gazetteer, Khandesh, Vol, XII,

Page 68,

"Marathas are said tol have originally come from Nasik, Poona, Satara and Ahmadnagar during the reign of the last Peshwa; are of 2 classes...Though generally called Marathas, they have special surmanes known to familiar friends, such as Gaekwar, Mahante, Jagtap, Sinde, Nimbalkar and Paver. They eat with Tilola or Tilora Pajna and other Kunbls."

Bombay Gazetteer, Kolhapur, Vor. XXIV,

Page 65,

"Marathas are returned as numbering 62287 and are found over the whole State. The Kolhapur Marathas have

a special interest as their head the Maharaja of Kolhapur is the only representative of Sivajee the founder of the Maratha power...Marathas cannot be distinguished from Marathi speaking Deccan Kunbis with whom all eat and the poorer intermarry...Kolhapur Marathas claim to belong to 4 branches or vnns as, Brahma vuns or the Brahma Branch. Shesh vuns or the Serpent branch, Som vuns or the Moon branch and Surya vuns or the sun branch."

"At the khati feast Marathas sit in full dress each with a sword by his side. Marathas do not allow widow marriage, know nothing of polyandry, and practise polygamy."

Imperial Gazetteer of Ind'a, New Edition, Vol V.
Pages 97 and 98. Ahmadabad District.

"The Kunbis who number 101000 are an important class. Some have risen to high positions iu Government service or have acquired wealth in trade but the majority are engaged in Agriculture and form the greater part of the peasant proprietors in Gujrat. There is no real difference of caste between Kunbis and Patidars thongh Patidars will not now intermarry with ordinary Kunbis. The latter are divided inlo 3 classes—Levas Kadvas, Anjans. Female infanticide owing to the ruinous expenses attached to marriage having been found prevalent among the Kunbis, the provisions of Bombay Act VIII. of 1870 were applied to the Kadva and Leva Kunbis. Next in position to the Kunbis are the Rajputs."

Vol. VIII, Bombay Presidency, Pages 300 and 304.

"The general proportion of females recorded in 1901 is 938 to 1000 males in British Districts. In Sindh the

proportion is very low. An excess of females over males is noticeable among the low castes and wild tribes. Infanticide formerly prevailed among the Rajputs and Kunbis of Gujrat but is believed to be no longer practised. The cause of this barbarous practice was the difficulty of securing bridegrooms form the sections of these castes with whom custom prescribed that intermarriage should take place."

"The Marathas consist of 1900000 Kunbis, 350000 Konkanis, and 1500000 Marathas not otherwise specified. The term Maratha is in some respects loosely applied, that it is difficult to determiue its precise significance. It is variously used to describe members of the various castes living in Maharashtra those whose mother tongue is Marathi and more correctly perhaps, to designate the descendants of Sivaji's warriors including the Maratha Kunbis and below-Ghat Maratha who were the backbone of the Peshwa's Confederacy. It is the common impression at the present day that the Marathas properly so called aro divided in to two groups which do not intermarry, but Kunbi or agriculturist being the inferior, and the warrior, landowner or high class Maratha claiming superior-origin...........But the dividing line is not of the nature of permanent barrier and can be passed by wealthy Kunbis with ambition in proportion to their means."

Revd. Sherring's Hindu Tribes and Castes, Vol. III P. 258.

The Unity of the Hindu Race.

"The Kumbhi, or Kurmi caste as it is variously styled, is in point of numbers the principal branch of the cultivating castes, aud, as every body acquainted with the subject knows, is a very fair representative of all suchcastes The Kurmi his a strong bony hand natural to a man of his

employment. His complexion is of a deep Mahogany colour, never black nor approaching to it. He is sometimes and in Upper India frequently, tall and powerful, is manly, outspoken, and independent in manner and is altogether free from the cringing obsequiousness so peculiar to many of the self-contemning outcasts below the Sudras. As a drawback to this, he is rather dull of intellect which is no matter of surprise considering the nature of his duties, which in every country exercise a deadening influence on the understanding. These castes exhibit various qualities, not seen in lower castes, and forming striking characteristics of the higher. They are free from the servility and sense of fear, amounting frequently to terror which are so distressingly visible among the outcaste races in their intercourse with the superior castes."

GOVERNMENT ORDER, No $\frac{251}{\text{VIII--186 A. 6}}$ dated 21st March 1896 to the Inspector General of Police, N. W. P., and Oudh.

Police Department.

"3 His Honor is however, of opinion that Kurmis constitute a respectable community which he would be reluctant to exclude from Government service."

ఇతి శ్రీమత్పరమహంస స్వామి. జీ. యస్. బి. సరస్వతీ
కృతిషు సుభాషావిభూషితాయాం జయార్థప్రకాశి
కాయాం కూర్మక్షత్రియ నిరూపణ విషయే
ఇతి నామ పరే ప్రచ్ఛన్న రాజకుల నిర్ణ
యాఖ్యే తృతీయభాగే తృతీయః
సముల్లాసః సంపూర్ణః.

ఓమ్.

జయార్థ ప్రకాశిక.

చతుర్థసముల్లాసము.

అస్మద్దేశస్థితార్యవర్యులారా!

౧ మేలుజెందుటకు ముఖ్యసాధనము ధర్మము అట్టిధర్మమునుదె లుపుటకు మూలప్రమాణము వేదము. అట్టివేదమున నాదుకవలసినయర్థమును సులభముగా దెలుపుటచే స్మృతియును ధర్మమునకు ముఖ్యప్రమాణమనంబడుచున్నది. అందువల్లనే,

శ్లో॥ శ్రుతిస్తు వేదోవిజ్ఞేయో ధర్మశాస్త్రంతు వైస్మృతిః।
తేసర్వార్థేష్వమీమాంస్యేతాభ్యాం ధర్మోహినిర్బభౌ॥
మనుస్మృతిః ౨ అ. ౧౦ శ్లోకము.

అని మనుస్మృతియు నీప్రకారము నొక్కి వక్కాణించుచున్నది. ఇంతియేగాక పరాశర మాధవీయమందును నైవిధనే దెలియబడుచున్నది.

శ్లో॥ శ్రుతింపశ్యంతిమునయః స్మరంతిచ తథాస్మృతిం।
తస్మాత్ప్రమాణ ముభయం ప్రమాణైః ప్రమితంభువి॥
పరాశరమాధవీయము. ౨ పత్రము.
మఱియును ఇందునకు గాళిదాసుకూడ,

శ్లో॥ శ్రుతేరివార్థం స్మృతిరన్వగచ్ఛత్॥ రఘువంశము ౨ సర్గ.

అను నీవాక్యముజెప్పి సాక్ష్యమిచ్చుచున్నవాడు. ఈవిచారణ వలన శ్రుత్యర్థమే స్మృతి ప్రతిపాదింపబడుచున్నదని దెలియబడినది.

౨ ఇట్లు శ్రుత్యర్థమునే స్మృతులన్నియు బోధించునెడల శ్రుతి స్మృతులనిధర్మశాస్త్రములు రెండువిధముల జెప్పుటకు కారణమేమైయుండునోయని మీకు బూర్వమువలె శంకబొడమును. ఇందులకు బ్రత్యు

త్తరమేమన్నను శ్రుత్యర్థ పరిజ్ఞానాశక్తులగు వారల కుపకరించునటులవై దికభావయందు నిగూఢములై గంభీరార్థయుక్తములగు నాచార వ్యవహారములను లౌకిక సంస్కృతమున భిన్న భిన్న కాలములలో వేఱువేఱు ఋషులచే నప్పటప్పటి దేశకాలజనితాధి భావముల కనుగుణ్యమగునటుల సర్వజ్ఞులైన ఋషులచే స్మృతిరూపముగ రచింపబడినదనునదియే ముఖ్యకారముగాని మరొండుకారణము గన్పట్టుటలేదు.

ఈవిషయమునుగూర్చి నీమధ్య రేపల్లితా॥ మైనేనివారిపాళెములోను బందరునోబిల్ కాలేజి సంస్కృతపండితులగు బ్రహ్మశ్రీ శిష్ట్లా నృసింహశాస్త్రుల్లవారు మాతో 1919 సం॥ డిసంబరునెల 25, 28 తేదీలలో బూర్వోక్తవిధిననుసరించి స్మృతులు రచింపబడి యుండలేదనియు, పూర్వమొకానొకప్పుడు వేదములలో కొంతభాగము నశించినదనియు, ఆ నశించినభాగమును పూర్తిజేయుటకై సర్వజ్ఞులగు మహాఋషులు దివ్యజ్ఞానమువలన కనుగొని అఖిలమైన శృత్యర్థములనే స్మృతిరూపముగ రచించిరని వక్కాణించియున్నారు. ఇట్లు శ్రీశాస్త్రుల్లవారు జెప్పిన వచనము సరిగాయుండలేదనిమాత్రము వక్కాణించుచున్నాము. ఏలయనినచో సర్వజ్ఞులగు మహాఋషులు ఖిలమైన శృతులననుసరించి స్మృతులను రచించినదే నిశ్చయమైయుండినచో యీస్మృతులు అన్నియుగములయందును పూర్వులను జెందక నొకేవిధముగ నుండవలయును. ప్రస్తుతమట్లుగాక నీక్రిందిప్రమాణము ననుసరించి దేశకాలజనితాధి భావములనుబట్టి యుగయుగమునకు భిన్నభిన్నస్మృతులను రచించినట్లుయీక్రింది ప్రమాణవచనము గన్పడుటచే శ్రీశాస్త్రుల్లవారు జెప్పినట్టు చెప్పుటకు వలనుపడదని జెప్పియున్నాము.

శ్లో॥ కృతేతుమానవాధర్మాః త్రేతాయాం గౌతమాస్మృతాః। ద్వాపరేశంఖలిఖితాః కలౌ పారాశరస్మృతాః ॥ పరాశరస్మృతి.
౧ అ. ౨౧.

ఇదియునుంగాక నొక పరాశరస్మృతిని దృష్టాంతముగ గ్రహించి తదితరస్మృతులనుగూర్చి అనువాదించి జూచెదము. సర్వజ్ఞులగు పరాశరమహాఋషి దివ్యజ్ఞానము వలన ఖిలమైన శృత్యర్థములను సంగ్రహించి పరాశరస్మృతిని జెప్పినదే నిశ్చయమై యుండినచో నీకలియుగమునకా పరాశరస్మృతియందుదహరించిన ధర్మములన్నిటికిని మార్పులను జెందకయుండవలయును. ప్రస్తుతమట్లుండక వృద్ధపరాశరస్మృతియని నొకగ్రంథము గన్పడుచున్నది. అందున పూర్వోక్తపరాశరస్మృతిలో వచించిన ధర్మములను ఖండించుకొని నవీనధర్మములను గొన్నిటిని స్థాపించుకొనినట్లు నాగ్రంథమువల్లనే దెలియబడుచున్నది. ఒకవేళ శ్రీశాస్త్రులవారీ క్రిందిప్రమాణములను జూపించి వారివాదము నెగ్గించుకొనదలచిరేని అప్రమాణవచనములు మావాదమునకు బాధకము కలుగజేయ జాలవు.

శ్లో॥ కైలాసశిఖరేరమ్యే సర్వదేవర్షిసంయుతే। దర్భాసనేసమాసీనమృషిభిః పరివారితం। సర్వవేదార్థతత్వజ్ఞం సర్వశాస్త్రవిశారదం। సర్వధర్మప్రవక్తారం వృద్ధపారాశరంమునిం। మనుసంవర్తహారీత యాజ్ఞవల్క్యపారాశరాః। ఋషయస్తు సమాగమ్య పప్రచ్ఛుధర్మకాంక్షయా॥

ఇందులకర్థమేమన్నను ౧ మనువు, ౨ సంవర్తుడు, 3 హారీతుడు, ౪ యాజ్ఞవల్క్యుడు, ౫ పారాశరుడు. అను నామములుగల ఋషులు ధర్మమును తెలియవలెననెడి కోరికచేతవచ్చి మనోహరమైనట్టియు సమస్తదేవఋషులచే గూడుకొనినట్టియు. కైలాసపర్వతాగ్రమునందు దర్భాసనముమీద కూర్చుండి ఋషులచేత చుట్టుకొనుబడినట్టియు, అన్ని వేదార్థములను తెలుసుకొనినట్టియు, అన్ని శాస్త్రములను దెలుసుకొనినట్టియు, అన్ని ధర్మములను జెప్పదగినట్టియు, మునవశీలుడైన వృద్ధపారాశరునిగూర్చి ప్రశ్న జేసిరి.

అని యిట్లుండుటచే మొదటజెప్పినపరాశరస్మృతి గ్రంథకర్తయగు పారాశరులును, ఈవృద్ధపారాశరులును భిన్నులై యుండుటచేనొక వే

ళ ప్రత్యేకముగ ధర్మములను జెప్పినను చెప్పవచ్చునని జెప్పినచో మొదటి పరాశరస్మృతి గ్రంథకర్తయగు పారాశరులు సర్వజ్ఞులగు వ్యాసులతండ్రిగారు శృతిప్రతిపాదకుడై అచింత్యమైన మహిమగలవారై యుండినట్టు యీక్రింది పరాశర మాధవీయమున విద్యారణ్యులచే జెప్పబడియున్నది.

వ్యాఖ్యానము॥ సహి భగవాన్ వ్యాసః పారాశర్య ఇతిశృతౌపరాశరపుత్రత్వముపజీవ్య వ్యాసస్యస్తుతత్వాత్ । యథాసర్వ సంప్రతిపన్నమహిమ్నో వేదవ్యాసస్యాపిస్తుతయే పరాశరపుత్రత్వముపజీవ్యతే। తదాకిముపక్తవ్య మంచింత్య మహిమాపరాశరఇతి కించవాజసనేయశాఖాయాం వంశబ్రాహ్మణే వేదసంప్రదాయ ప్రవర్తక గురుశిష్య పరంపరాయాం పరాశరస్య పుత్ర పౌత్రామ్నాయంతే కౌశికాయనిఘృత కౌశికాద్ఘృత కౌశికః। పారాశర్యాయణాత్పారా శర్యాయణః పారశర్యాత్ పారాశర్యో జాతూకర్ణ్యాదితి। తస్మాత్పారాశరోపిమను సమానఏవ। ఏష ఏవ న్యాయో వశిష్ఠాత్రి యాజ్ఞవల్క్యాదిషు యోజనీయః। తత్తద్విషయ శృతిముపలంభాత్ ॥ ఇట్లు పరాశర మాధవీయము ౨ పత్రము.

అను నీప్రకారముయుండుటచే శృతి ప్రతిపాదకులైన పరాశరులకన్నను వృద్ధపరాశరులనుగూర్చి నీవృద్ధపరాశరస్మృతియందుతప్ప తదితరగ్రంథముల యెందెచ్చటను గన్పడుటలేదు.

ఇందువలన శృతి ప్రతిపాదకమైన పరాశరులవారికి శ్రీశాస్త్రులవా వారిదివరలో జెప్పిన దివ్యజ్ఞానము కొఱవడియున్నదని మనము గ్రహింపవలయును. ఇట్లు గ్రహించినచో మహర్షులకు శ్రీశాస్త్రులవారు మున్నుజెప్పిన సర్వజ్ఞత్వాది గుణములుకూడా లేనివి యగుచున్నవి. ఇట్టితరి నామహర్షులు జెప్పిన స్మృతులుకూడా అప్రమాణ్యమును బొందుచున్నవి. ఏలయనినచో మనవలె వారును గ్రంథములు రచించకమును మరియొకరాగ్రంథముల నాక్షేపించి ప్రత్యేకగ్రంథములు రచిం

చినదానివలె అగుచున్నది. ఇందువన శ్రీశాస్త్రుల్లవారి వాదము స్వవచన వ్యాఘాతముతోఁగూడిన వాదమని మీరు గుర్తెరుగవలయును.

ఇదియునుగాక మనుస్మృతికి బదులు వృద్ధమనుస్మృతి 2 వశిష్ఠస్మృతికి బదులు వృద్ధవశిష్ఠస్మృతి, 3 యాజ్ఞవల్క్యస్మృతికి బదులు వృద్ధ యాజ్ఞవల్క్యస్మృతి అని యీప్రకారము స్మృతికి ప్రతిస్మృతి గన్పట్టుచున్నది. ఇందువలన సర్వజ్ఞులగు మహాఋషులు ఖిలమైన శ్రుత్యర్థములను దివ్యజ్ఞానముచే గ్రహించి స్మృతిరూపముగ జెప్పిరని జెప్పుటకన్న శ్రుత్యర్థపరిజ్ఞానాశక్తులగు వారల కుపకరించు నటుల వైదికభాషయందు నిగూఢములైన గంభీరార్థయుక్తములగు నాచారవ్యవహారములను లౌకిక సంస్కృతమున దేశకాలజనితాధి భావముల కనుగుణ్యముగునటుల, శ్లో॥ శ్రుతింపశ్యంతి మునయః స్మరంతిచతథాస్మృతిం। తస్మాత్ప్రమాణముభయం ప్రమాణైః ప్రమితంభువి॥ అనునీవచనప్రకారము స్మృతులను రచించిరని బూహ్వోక్తవిధిని జెప్పుట యుక్తమైయున్నదని మేము జెప్పితిమి.

ఇందులకు శ్రీశాస్త్రుల్లవారాక్షేపించినదేమన్నను,

శ్లో॥ శ్రుతింపశ్యంతిమునయః స్మరంతిచ తథాస్మృతిం॥

అను నీప్రమాణవచనములో స్మరంతి (తలచిరి) అను పదమునకు దివ్యజ్ఞానముచే ఖిలమైన శ్రుత్యర్థములను తలంచిరని యర్థమును జెప్పిరి. ఎందువలననినచో. వేదములనంతములనియు, అందులో కొన్ని భాగములు నశించినవనియు, అందులకు జేరుయూరు లేని యీశ్రుతి జెప్పుచున్నదని చెప్పియున్నారు.

శ్రు॥ అనంతావై వేదాః॥

ఇందువలన వేదములనంతములనియు, ప్రస్తుతము ముద్రితములైనవి కొన్నిభాగములే యున్నవనియు, ఆయనంతవేదములలో కొన్నివేదములు నశించనవనియు, అట్టినశించిన వేదభాగములనే బూహ్వోక్త

లగు సర్వజ్ఞులైన పరాశరాది మహాఋషులు దివ్యజ్ఞానముచే బూర్వో
క్తములైన ఖిలశ్రుతులను స్మరించి ప్రస్తుతములోనుండునట్టి స్మృతులను
రచించిరని వచించిరి. శ్రీశాస్త్రుల్లవారిట్లు జెప్పుటకు వలనుపడదనిమా
యాక్షేపణము దెలియపఱుచునప్పటికి నిరుత్తరులైరి. ఎట్లనినచో వేదము
లనంతములని బైశ్రుతియందుండినను మనము నాలుగు వేదములనియే గ్ర
హించవలయును. వేదములొకటి రెంటికి మించి యుండుటచే బహువ
చనమున అనంతములని జెప్పబడినది. ఇందులకుపబృహ్మణముగా య
జుర్వేదాంతర్గతమైన కఠోపనిషత్తుయందు సర్వవేదములుయేపదము (ఏ
ప్రణవమును) జెప్పుచున్నవో అట్టి ప్రణవమును జెప్పుమని నచికేతుడు
యమునిగూర్చి ప్రశ్నించియుండినట్లు యీక్రిందివాక్యము జెప్పుచున్నది.

శ్రు॥ సర్వేవేదా యత్పదమామనంతి। కఠోపనిషత్॥

ఇందులో సర్వేయనప్పుడు నాలుగువేదములనియు మూడువేద
ములనియు గుర్తెఱుగతగియున్నది. ఎందులకనినచో నిందులగూర్చిబై
విధిని కొన్ని శ్రుతిస్మృత్యాది ప్రమాణములు గన్పడుచున్నవి.

శ్రు॥ ఏతన్మహాభూతస్య నిశ్వసితమేవై తదృగ్వేదో యజుర్వేదస్సా
మవేదో థర్వాంగిరసః। ఇతి శతపథబ్రాహ్మణే॥

శ్రు॥ అగ్నెఋగ్వేదో వాయోర్యజుర్వేదః సూర్యాత్సామవేదో అం
గీరసాదథర్వవేదః। శతపథబ్రాహ్మణే॥

శ్రు॥ ఋగ్వేదఏవాగ్నేరజాయత। వాయోర్యజుర్వేద స్సామవేదో
ఆదిత్యాదంగీరసో అథర్వవేదః। ఇతిఐతరేయ బ్రాహ్మణే॥

శ్లో॥ అగ్నిర్వాయురవిభ్యస్తుత్రయం బ్రహ్మసనాతనం। దుదోహయ
జ్ఞసిద్ధ్యర్థ మృగ్యజుస్సామలక్షణమ్॥
మనుస్మృతిః ౧ అ. ౨3 శ్లోకము.

ఇదియునుంగాక, శ్లో॥ శృతింపశ్యంతిమునయః॥ అనునప్పుడుము
నులు శృతినిజూచి ఆప్రకారము స్మృతిరూపమున స్మరించిరి. అనగాత

లచిరి. అని జెప్పినప్పుడు దివ్యజ్ఞానముచే సర్వజ్ఞులైన మునులు జెప్పిర
ని చెప్పుట వెఱ్ఱియభిప్రాయమై యున్నది. ఏలయనినచో ప్రత్యక్షముగ
యుండినవస్తువును మెచ్చుట నైనను జూచుట కలుగును గాని ఎన్నడో
యుండి ప్రస్తుతమట్టి వస్తువులేకయు అట్టివస్తువును జూడకయు జూచితి
మని చెప్పుట పొసగనేరదుగదా. ఒకవేళ సర్వజ్ఞులైన మునులు దివ్య
జ్ఞానముచే జూచిరని జెప్పినచో నాదివ్యజ్ఞానమువలనే యాశ్రుతులను క
నుగొని అట్లుగనే యెందుకొరకు వ్రాయక స్మృతిరూపముగ వ్రాయు
టకు కారణమేమైయుండునో యోచించి జూడుడీ. మరియు కాళిదాసు
యును, శ్లో॥ శ్రుతేరివార్థం స్మృతిరన్వగచ్ఛత్॥ అని రఘువంశముద్వి
తీయసర్గయందు ఉపముగ జెప్పియున్నాడు. ఇది ఉపమేయమై యుండిన
ప్పుడు ఉపమానోపమేయములకు సామ్యము స్పష్టముగా నుండినప్పుడు
ఉపమాలంకారమని జెప్పుట యగునుగదా, ఇట్టితరి యెన్నశోసణించిన
వేదములను ఉపమానముగ జెప్పుట యెట్లు పొసగగలదు. అది ఉపమా
లంకార మెట్లగును. కాబట్టి ఇప్పుడు కలమైనస్మృతుల ననుసరించి సర్వ
జ్ఞులైన మహాఋషులు స్మృతులను రచించక ప్రస్తుతము ముద్రితములై
న వేదచతుష్టయములనుండియే శ్రుత్యర్థ పరిజ్ఞానా శక్తులగు వారికుపక
రించునటుల వైదికభాషయందు నిగూఢములైన గంభీరయుక్తములగు
నాచారవ్యవహారములను లౌకిక సంస్కృతమున దేశకాలజనితాది భావ
ముల కనుగుణ్యమగునటుల, శ్లో॥ శ్రుతింపశ్యంతి మునయః స్మరంతిచ త
థాస్మృతిం। తస్మాత్ప్రమాణ ముభయం ప్రమాణైః ప్రమితంభువి॥ అను
నీవచనప్రకారము సర్వజ్ఞులైన మునులు స్మృతులను రచించిరనిమీరును
ఒప్పుకొనక తప్పనిసరియైయున్నదని మాయభిప్రాయము.

ఇదియునుంగాక బూర్వోక్తమైన మా యభిప్రాయము ననుస
రించి పరాశరస్మృతిలో ౧ అధ్యాయము ౨౦, ౨౧, శ్లోకములగు నీ
క్రిందిశ్లోకములందును, ఇందులకు వ్యాఖ్యానములగు పరాశర మాధవీ
యమునందును, తదనుగుణ్యమైన ఆంధ్రపరాశరస్మృతియందు జెప్పబ
డియుండుటచే నాప్రమాణవాక్యము లిచ్చుట వ్రాయుచున్నాము.

శ్లో॥ కల్పేకల్పే క్షయోత్పత్త్యా బ్రహ్మవిష్ణు మహేశ్వరాః। శ్రుతిస్మృతి సదాచారనిర్ణేతారశ్చ సర్వదా। నకశ్చిద్వేదకర్తాచ వేదం స్మృత్వాచతుర్ముఖః। తథైవధర్మాన్స్మరతిమనుః కల్పాంతరేంతరే॥

పరాశరస్మృతిః ౧ అ. ౨౦, ౨౧ శ్లోకము.

విద్యారణ్యవ్యాఖ్యానము. ఏవంచసతి ప్రకృతేపి కల్పాంతరే ధర్మాన్ స్మరతీతి పదత్రయం పూర్వార్ధేనుషంజనీయం। చతుర్ముఖ స్తస్మిన్మహాకల్పే పరమేశ్వరేణదత్తం వేదంస్మృత్వాతత్రప్రకీర్ణే వర్ణాశ్రమాదిధర్మాన్ సంకలయ్యస్మృతి గ్రంథరూపేణోపనిబధ్నాతి। తథాచపి తామహవచనాని। తత్రతత్రనిబంధనకారైరుదాహ్రియంతే। చతుర్ముఖస్యస్మృతి శాస్త్రకర్తృత్వం మనునాప్యుక్తం। ఇదంశాస్త్రంతుకృత్వాసౌ మా మేవస్వయ మాదితః। విధివద్గ్రాహయామాస మరీచ్యాదీనహంమునీతి। యథా చతుర్ముఖ స్తథేవచ స్వాయంభువోమను స్తస్మిన్ స్తస్మిన్నవాంతరకల్పే వేదోక్తధర్మాన్గ్రధ్నాతి। మనుగ్రహణేనాత్ర యాజ్ఞవల్క్య విష్ణ్వాదయ ఉపలక్ష్యంతే। తదేవం ప్రతిమహాకల్పంతే సతేన చతుర్ముఖేన ప్రత్యవాంతర కల్పంచ తైస్తైర్మన్వాదిభిః స్మృతిప్రణయనాద్ధర్మాదేః ప్రవాహనిత్యత్వం సిద్ధం। ఏతదేవాభిప్రేత్యాశ్వమేధికే పర్వణి పఠ్యతే। యుగేష్వావర్త మానేషు ధర్మోప్యావర్తతేపునః। ధర్మేష్వావర్తమానేషు లోకోప్యావర్తతేపునరితి। యుగశ్చేదేవ ధర్మవైలక్షణ్య మభ్యుపేత్య ధర్మానితి బహువచననిర్దేశః। తదేవ వైలక్షణ్యం ప్రతిజానీతే॥

పరాశరమాధవీయము. ౨౦. పత్రము.

ఇటుపై వివరించిన స్మృతివాక్యములకుదగు ఆంధ్రపరాశరస్మృతిలోనుండు పద్యమును యీక్రింద వ్రాయుచున్నాము.

మ. ప్రతియుగమందు నీశ్వరుడు బ్రహ్మయు విష్ణువువీరలాశ్రుతి
స్మృతులనునిర్ణయింత్రు శ్రుతిసృష్టికి గర్తలు లేరు భారతీ
పతినిగమమ్ములం బ్వని కృపన్విను పించినవానిగొంచు స
మ్మతిస్మరియించుచుం స్మృతులొనర్చు త్రధరన్మనుముఖ్యధీమతుల్
ఆంధ్రిపరాశరస్మృతి ప్రమబింబము. ౧౫.

3 ఇందులోను అనగా శ్రుతి, స్మృతితో సమానముగా నున్న దని ఉదహరింపబడినను యీస్మృతి శ్రుతితో సమానముగాజాలదు. మ తియేమన్నను తక్కిన ఇతిహాస పురాణ ప్రమాణముల కంటెను యీ స్మృతి ప్రబలమనునదియే వివక్షితము. ఈస్మృతులు ఇతిహాస పురాణ ప్రమాణములకంటెను ప్రబలమైయున్నదను విషయము బూర్వమీమాం సలో స్మృత్యధికరణోదుంబరాది కరణములయందు దెల్లమగును. ఎం దులకన్నను శ్రుత్యర్థమును స్మృతులు జెప్పినవనిచెప్పినను స్మృతిదేశకా లభేదముల ననుసరించి మారుచుండుటచే శ్రుతితో సమానము స్మృతి గాజాలదని మాయాశయము నిందుమూలమున వెల్లడిపఱచు చున్నా మని వ్రాయుచున్నాము.

మరియు నీవిషయము మనుస్మృతియందునుగూడా నీక్రింది ప్ర మాణముచే దెలియుచున్నది.

శ్లో॥ ధర్మజిజ్ఞాసమానానాం ప్రమాణం పరమంశ్రుతిః॥
మనుః ౨ అ ౧3 శ్లోకము.

ఇందుచే శ్రుతి విరుద్ధస్మృతిభాగము పరిగ్రాహ్యముకాదు అయి నను యట్టివిషయము క్వాచిత్కముగాని ప్రాయికముగాదు. అందువల న స్మృత్యుక్తధర్మములు ఆచారములు వ్యవహారములు మున్నగు సకల విషయములు ప్రాయికముగ శ్రుతిచోదితములేమైయున్నవి. కొందరను కొనినట్టు శ్రుత్యర్థమును స్మృతులుబోధింపవని మేమెన్నడునుజెప్పియుం డలేదు. స్మృతులలోని విషయము లన్నియువేదములయొక్క భాషాం తరీకరణమేయని జెప్పుటకు మేము సమర్థులముగాము. స్మృతులుభిన్న

భిన్నకాలములయందు వేఱువేఱుఋషులచే నప్పటప్పటి దేశకాలజనతాదిభావముల కనుగుణ్యామగునటుల రచింపబడినవి. ఇట్టి స్మృతులలో స్వార్థపరుల కుపయుక్తముగ కల్పించి జేర్చినవి గొన్ని గలసి విషసంపృక్తాన్నమువలె తిలతండుల న్యాయమున ఇది తథ్యమని గ్రహించుటకు వీలులేనట్టు గన్పట్టుచున్నవి.

ఈస్మృతికర్తలైన సర్వజ్ఞులగు ఋషులు శృతుల తాత్పర్యమును లెస్సగ నెఱిగినవారలుగాని అన్యులుగారు. అట్టివారలు శృతి విరుద్ధార్థంబులు బలుకుదురని జెప్పుటకెట్లు జెల్లును. కాబట్టి శృతివిరుద్ధార్థంబులగు స్మృతివాక్యములను స్వార్థపరులెవరో స్మృతులలో జేర్చిరని మేము బూర్వమున జెప్పిన వాక్యము సత్యమైయుండునని మీరునొప్పుకొనక తప్పని సరియగుచున్నది.

౪ అట్టి స్మృతు లెవ్వియనినచో ఈక్రింద వివరింప బడినవియై యున్నవి.

౧ మనుస్మృతిః.
౨ అత్రిస్మృతిః.
౩ విష్ణుస్మృతిః.
౪ హారీతస్మృతిః.
౫ యాజ్ఞవల్క్యస్మృతిః.
౬ ఉశనస్మృతిః.
౭ అంగీరసస్మృతిః.
౮ యమస్మృతిః.
౯ అవస్తంబస్మృతిః.
౧౦ సంవ
౧౧ కాత్యాయనస్మృతిః.
౧౨ బృహస్పతిస్మృతిః.
౧౩ పరాశరస్మృతిః.
౧౪ వ్యాసస్మృతిః.
౧౫ శంఖస్మృతిః.
౧౬ లిఖితస్మృతిః.
౧౭ దక్షస్మృతిః.
౧౮ గౌతమస్మృతిః
౧౯ శాతాతపస
౨౦ వశిష్టస్మృతిః.

ఈపై వివరించిన ముఖ్యస్మృతులు గాక మఱికొన్ని ఉపస్మృతులుగన్పట్టుచున్నవి. అవియవ్వియనినచో యీక్రింద వివరింపబడినవియై యున్నవి.

౧ నారదస్మృతిః.
౨ పులస్త్యస్మృతిః.
౩ క్రతుస్మృతిః.
౪ దేవలస్మృతిః.
౫ మరీచస్మృతిః.
౬ పితామహస్మృతిః.
౭ వ్యాఘ్రపాదస్మృతిః.
౮ భరద్వాజస్మృతిః.
౯ ఆశ్వలాయనస్మృతిః.
౧౦ బోధాయనస్మృతిః.
౧౧ భృగుస్మృతిః.
౧౨ మార్కండేయస్మృతి.
౧౩ గోభిలస్మృతిః.
౧౪ కౌశికస్మృతిః.
౧౫ జాబాలస్మృతిః.
౧౬ ప్రజాపతిస్మృతిః.
౧౭ శౌనకస్మృతిః.
౧౮ గర్గస్మృతిః.
౧౯ పుణ్డరీకస్మృతిః.
౨౦ పైఠీనసస్మృతిః.
౨౧ నారాయణస్మృతిః.
౨౨ విశ్వామిత్రస్మృతిః.
౨౩ లౌగాక్షిస్మృతిః.
౨౪ వృద్ధమనుస్మృతిః.
౨౫ వృద్ధవశిష్ఠస్మృతిః.
౨౬ వృద్ధయాజ్ఞవల్క్యస్మృతిః.
౨౭ వృద్ధపరాశరస్మృతిః.
౨౮ బుధస్మృతిః.

ఇంతియేగాకను మఱికొన్ని స్మృతులుండినటుల తెలియుచున్నవి. ఇందులో గొన్ని శ్లోకరూపములుగను గొన్ని వాక్యరూపములుగ నున్నవి. ఇవి యెవ్వారులచే రచింప బడినవనినచో ఆయాస్మృతుల నామంబుల నిరూపించినయెడల అవి యొక్కొక్కఋషిపేర నున్నవి. అందువలన ఆయాఋషులచే రచిపపబడినవని యెన్నపలయును. ఇందులకొక్క సందేహమైన హేతువు గలదు. ఈస్మృతులలో శ్లోకరూపముగానున్న స్మృతులు యాఋషుల కాలమున బుట్టినవనియే నెన్నవలయును. ఇందులో నత్ర్యంగిర బృహస్పతి దక్ష గౌతమాదులు మిక్కిలి బురాతనులు. వీరలు వాల్మీకికంటెనుగూడా అతిప్రాచీనులు. ఇట్లుండుటచే వాల్మీకిబుట్టుటకు మున్ను వేదమంత్రములుదక్క- ఛందోబద్ధగ్రంథములు లేవని ప్రసిద్ధమైయున్నది. అందువల్లనే వాల్మీకిని గూర్చి యాదికవియని వర్ణించుటకు రామాయణము ప్రథమమున ఛందోబద్ధముగా రచించుటయే కారణమైయున్నది. ఇట్లగునప్పుడు అత్ర్యంగిరబృహస్పతి

చటి స్మృతులయందు ఛందోబద్ధముగు శ్లోకరూపమైన కవిత్వము యుండుటచే బూర్వోక్తరీత్యాసంశయ యుగ్రస్తమైన విషయముగా నున్నదని మీకును దోచకమానదు. ఇంతియేగాక నీస్మృతులలోనే కొందఱు శిష్యులు ప్రశ్నముజేయగా నాయాఋషులు జెప్పిన వాక్యములేయాస్మృతులని కానవచ్చుచున్నవి. ఎచ్చటనైనను ప్రశ్నలు ప్రత్యుత్తరములు వాక్యరూపముగా నుండుట సహజము. ఇట్లుండ మెప్పటికప్పుడు నాప్రశ్నకులైనవారు శ్లోకరూపములగు వాక్యములచే ప్రశ్నలు చేయుచుండిరనియు, ఆఋషులు శ్లోకరూపములగు ఉత్తరములను జెప్పిరనియు, ఇట్లని నమ్ముటకు యోగ్యమై యుండలేదని మాత్రము దెలియ జేయుచున్నాము.

౫ ఇదియునుంగాక మనువు జెప్పనది భృగుమహాఋషి గ్రంథరూపముగ రచించినట్లు యీక్రింద వివరించునట్టి మనుస్మృతి వచనముచే దెలియు చున్నది.

శ్లో॥ ఇదంశాస్త్రంతుకృత్వాసౌమామేవ స్వయమాదితః। విధివద్గ్రాహయామాస మరీచ్యాదీం స్త్వహం మునీన్ ॥ ౫౮॥ ఏతద్వోయం భృగుశాస్త్రం శ్రావయిష్యత్యశేషతః। ఏతద్ధిమత్తోధిజగేసర్వమేషోఖిలంమునిః॥ ౫౯॥ తత స్తథాసతేనోక్తో మహర్షిర్మనునాభృగుః। తానబ్రవీదృషీన్ సర్వాన్ ప్రీతాత్మా శ్రూయతామితి॥ ౬౦॥ మనుః ౧ అ. ౫౮, ౫౯, ౬౦.

ఇదియునుంగాక విజ్ఞానేశ్వరుడు యాజ్ఞవల్క్యస్మృతికి వ్యాఖ్యానముసేయుతఱి యాజ్ఞవల్క్యుడు ప్రశ్నోత్తరరూపముగా జెప్పిన వాక్యములను తచ్ఛిష్యుండెవ్వడో శ్లోకరూపముగ రచించెనని జెప్పియున్నాడు. ఆవ్యాఖ్యానపంక్తులనే యిచ్చట వ్రాయుచున్నాము.

వ్యాఖ్యానము॥ యాజ్ఞవల్క్యశిష్యః కశ్చిత్ప్రశ్నోత్తర రూపం యాజ్ఞవల్క్య ప్రణీతం ధర్మశాస్త్రం సంక్షిప్య కథయామాస। యథామనుప్రోక్తం భృగుః। తస్యచాయం ప్రథమశ్లోకః॥

అని యీప్రకారము జెప్పియుండుటచే ఋషులవచించిన వాక్యములను సంగ్రహించి వారిశిష్యులు గ్రంథ రూపంబుగ స్మృతులను రచించినట్లు గానవచ్చుచునన్నవి.

ఇందునను ఒక్క సంశయముగలదు. అదిమెద్దియన యీస్మృతికర్తలైన ఋషులును తచ్ఛిష్యులును సమకాలంబువారలే గదా. ఇట్టి తచ్ఛిష్యులు రచించిన స్మృతులు ప్రమాణంబులు గావాయన్నిచో సమకాలంబులు గావని దెలియు చున్నది. ఇందులకును దృష్టాంతము జూడుడి. స్వాయంభువమనువు కాలంబులోనివారైన భృగుమహాముని జెప్పినట్లున్న మనుస్మృతిలోని స్వాయంభువు మనువుగాక మఱియాఱుగురుబుట్టిన వెనుక తాను జెప్పినట్లు యీక్రింది వచనమున గావవచ్చుచున్నది.

శ్లో॥ స్వాయంభువస్యాస్య మనోషడ్వంశ్యా మనవోపరే. సృష్టవంతః ప్రజాస్స్వాస్స్వా మహాత్మానో మహౌజసః॥
మనుః. ౧. అ. ౬౧ శ్లోకము.

ఇందులోని మరీచ్యాదులన్నను సృష్ట్యాదియందే బ్రహ్మమానసపుత్రులై బుట్టిరని బురాణములయందు గన్పట్టుచున్నది.

ఇందువలన మున్ను మన్వాదులు శిష్యులకుపదేశించిన ధర్మములు శిష్యప్రశిష్య పరంపరాగతములయ్యెననియు, జిరకాలమునకు నాపరంపరలోని వారలెవ్వరో గ్రంథరూపములుగా జేసిరనియు మనమూహింపవలసి యున్నది.

ఇందున మఱియొక విషయముకూడా విచారింపవలసియున్నది. అదిమెద్దియన్నను మన్వాదులు జెప్పినమాటలే యీ మనుస్మృత్యాది గ్రంథములయందు జెప్పంబడినవా లేక తత్కాలంబున యుండినవారలు బూర్వోక్తవిధిని మఱికొన్నిటినిజేర్చి జెప్పియున్నారా, అను విషయమైయున్నది. ఇందులో మన్వాదులు జెప్పిన మాటలు మాత్రమే జెప్పిరని జెప్పుటను అవకాశము జిక్కుటలేదు. ఎట్లంటిరేని మనుస్మృతి

యందు ౯ అధ్యాయంబున సంతానంబులేని విధవకుని యోగంబున దేవర సపిండాదులవలనంబుత్పత్తి సేయవలయునని జెప్పి ఆనియోగము వేనుని రాజ్యకాలంబున నుండెననియు నాపిదప వారలా ధర్మంబు గూడదని పరిహరించిరనియు ఈప్రకారము జెప్పి నియోగము నిషేధింప బడి యున్నది.

శ్లో॥ అయంద్విజైర్హి విద్వద్భిః పశుధర్మోవిగర్హితః। మనుష్యాణా
మపిప్రోక్తోవేనరాజ్యం ప్రశాసతి॥ ౬౬॥ సమహీమఖిలాంభుం
జన్రాజర్షి ప్రవరః పురా। వర్ణానాం సంకరంచక్రే కామోప
హతచేతసః॥ ౬౭॥ తతఃప్రభృతియోమోహాత్ ప్రమీతపతికాంస్త్రి
యం। నియోజయత్యపత్యార్థంతం విగర్హంతి సాధవః॥ ౬౮॥
మను॥ ౯. అ. ౬౬, ౬౭, ౬౮.

ఈశ్లోకములలోనుండు వేనుడనువానిగూర్చి ప్రజలకందఱికి మొదటివాడగు స్వాయంభువమనువు జెప్పుట సందర్భముగాదుగదా. ఇంతియేగాక విధవానియోగము వృద్ధపరాశరస్మృతిలో నీక్రిందిశ్లోకముచేకలియుగవర్జనీయంబులలో బరిగణింపబడి యున్నది.

శ్లో॥ దీర్ఘకాలంబ్రహ్మచర్యం నరమేధాశ్వమేధకౌ। విధవాయాం ప్ర
జోత్పత్తౌ దేవరస్య నియోజనం॥ వృద్ధపరాశరస్మృతిః॥ ౯ శ్లో.

ఇదియట్లుండ సకలధర్మసారజ్ఞుడైన వేదవ్యాస మహర్షి తాస్వయముగా నియోగవిధిని విధవలయందు ధృతరాష్ట్రాదులను బుట్టించెనని మహాభారతమున దెల్లముగ దెలియుచున్నది. ఇదిద్వాపరాంతమునజరిగినదను విషయము అందఱు గుర్తెరిగినదేగదా. ఇట్టిచోటి కలియుగమున నిషేధించిన విధవానియోగము వేనుని రాజ్యానంతరమునిషేధింపబడినదని మనుస్మృతి జెప్పుట కెట్లునగునో మరియు ఈవిధవానియోగము వేనరాజ్యము గడచినది మొదలు నిషిద్ధమనుటకు ఎట్లుపొసగునో యోచించి జూడుడీ.

౭. శ్రుతిప్రసిద్ధమైన యీమనుస్మృతి వ్యాసుల కన్నను బూర్వమందేయుండెనని మన వైదికబ్రాహ్మణుల తలంపైయున్నదిగదా. ఇట్టిసమయమున వ్యాసులకు యీవిధవా నియోగము నిషేధమని మనుస్మృతిలోని విషయము దెలియకబోయెనా, లేక తెలిసివిషయలోలుడై ప్రవర్తించెనా. ఈవిషయము దెలియజేయుటకు ఈ మీ వైదికబ్రాహ్మణసోదరులు బాధ్యులైయున్నారు. ఒకవేళ బ్రాహ్మణసోదరులు జెప్పుటకు బాధ్యులు గాకబోయిరేని యిట్టివాక్యము లాధునికులచే గల్పించి గ్రంథముల జేర్చిరని మనమూహింపవచ్చును. అందువలన మన్వాదిస్మృతులయందు గానవచ్చు వాక్యంబులెల్లను మన్వాదులు జెప్పినవిగావనిస్పష్టముగా దెలియవచ్చును. అట్లగునెడల మన్వాదులు ధర్మములను జెప్పుటయే కల్లయనియును, ఈస్మృతి గ్రంథములన్నియు నాధునిక కల్పితములేయనియును, ఇట్లు మనమూహింపవచ్చుననినచో అట్లనుటకు వీలైయుండ లేదు. వేదములయందేనగా బ్రాహ్మణములయందు మనువుజెప్పిన ధర్మము మిక్కిలి హితమని వచింపబడియున్నది. ఇందువలన యీమనుస్మృతి బ్రాహ్మణములకంటెను అతిప్రాచీనమైనదిగా మనమూహింపదగినదైనను బూర్వపు విద్వాంసులు యీబ్రాహ్మణ గ్రంథములను వేదతుల్యముగా నెంచియున్నారు. అందువలన యీమనుస్మృతి వేదమునందును ప్రాధాన్యమై యున్నదని వ్రాయుటకు హేతువైయున్నది. ఈస్మృతులలో జెప్పిన ధర్మములు తరుమగా వేదతాత్పర్యము ననుసరించియున్నవి. అయినను యీస్మృతులయందు వేదోక్త ధర్మములకు వ్యతిరిక్తమైన విధులు బహుళముగ గన్పట్టుటచేవాటినిమెవరో స్వార్థపరులు వ్రాసిరని యింతకుబూర్వమే వక్కాణించియున్నాము. ఈస్మృతులయందగి విశేషించిన వేదోక్తధర్మముల ననుసరించి సధర్మములు బహుదూరదృష్టిచే నైహికాముష్మికానేక ఫలోపయోగములగునట్లు జెప్పబడియున్నవని బుద్ధిమంతులకు దెల్లమగుచున్నది. ఈపైనుదహరించిన స్మృతులలో మనుస్మృతి ప్రాధాన్యమైనటుల వచించిన బ్రాహ్మణాదివాక్యములను ఇచ్చట జిత్రించుచున్నాము.

శ్రు॥ యద్వైకించ మనురవదత్తద్భేషజమ్॥ ఇట్లు తైత్తరీయ బ్రా
బ్రాహ్మణము.

శ్రు॥ మనుర్వైయత్కించిదవదత్తద్భేషజం భేషజతయా॥ ఇట్లుచాం
ద్రాదోగ్యోప నిషత్తు॥

శ్లో॥ యఃకశ్చిత్కస్యచిద్ధర్మోమనునాపరికీర్తితః। సపర్వోభిహితో వే
దే సర్వజ్ఞానమయోహిసః॥ ఇట్లు మనుస్మృతిః ౨ అ. ౭ శ్లో.

శ్లో॥ వేదార్థోపనిబద్ధత్వాత్ప్రాధాన్యం హి మనోస్మృతమ్। మన్వర్థ
విపరీతాతు యాస్మృతిస్సానశస్యతే। తావచ్ఛాస్త్రాణి శోభంతే
తర్కవ్యాకరణానిచ। ధర్మార్థమోక్షోపదేష్టా మనుర్యావన్న
దృశ్యతే॥ ఇటు బృహస్పతివచనము.

శ్లో॥ పురాణంమానవోధర్మస్సాంగోవేదశ్చికిత్సితమ్। ఆజ్ఞాసిద్ధాని
చత్వారి నహంతవ్యానిహేతుభిః॥ ఇట్లు మహాభారతవచము.

వెండియు తక్కిన స్మృతులలో యాజ్ఞవల్క్యత్రి విష్ణ్వాదిస్మృతులు ప్రబలంబులై యున్నవి. ఇటుపైన నారదాదిస్మృతులుకూడా ప్రబలంబులని యాస్మృతులవల్లనే తెల్లంబగును.

౭ ఇదివరలో వైదికమత రీత్యాస్మృతులకు కొంతకాల నిర్ణయము తారుమారుగా గ్రహించియున్నాము. ప్రస్తుతము లౌకిక మతరీత్యా మనుస్మృతి క్రీస్తుశకము రెండవశతాబ్దములకు పూర్వమే వ్రాయబడెననియు, యాజ్ఞవల్క్యస్మృతియు నారదస్మృతియు నేటికించుమించుగ ౧౮౦౦ సం॥ల క్రింద వ్రాయబడెననియు పాశ్చాత్య పండితులు కాలనిర్ణయమును జేసియున్నారు. పరాశరస్మృతినిగూర్చి నాలోచించినచో పరాశరస్మృతియందు అష్టాదశస్మృతులను గురించి పరాశరస్మృతలలో జెప్పునప్పుడీ క్రిందిశ్లోకమునందు నాపస్తంబస్మృతి ప్రస్తావనమువచ్చి యున్నది.

శ్లో॥ ఆపస్తంబకృతాధర్మాః శంఖస్య లిఖితస్యచ। కాత్యాయనకృతా
శ్చైవ తథాపారిచేతసాన్మనేః॥

పరాశరస్మృతి ౧ అధ్యాయము. ౧౫ శ్లోకము,

ఇందువలన నాపస్తంబునియొక్క కాలమునుగూర్చి మనము గు ర్తెరుగతగియున్నది. అందువిషయమై శ్రీయుత చిలుకూరి వీరభద్రరావు గారు తమ యాంధ్రులచరిత్ర ప్రథమభాగము నాలవప్రకరణము ౭౫ వ పత్రము ౫వ పంక్తిమొదలుకొని యీక్రిందివిధమున వ్రాసియున్న దానిని మేమును ఒప్పుకొనివ్రాయుచున్నాము.

ఆపస్తంబధర్మసూత్రములను జక్కగ బరిశోధించి యాంగ్లభాష లోకి భాషాంతరీకరించిన డాక్టరు బూలరుదొరగారీ సూత్రకారుడాంధ్రదేశములోని వాడనియు క్రీస్తునకు బూర్వమునాలగ వ శతాబ్దమునగాని యైదవ శతాబ్దమునగాని యుండి యుండు ననియు వ్రాసియున్నారు.

ఈకారణము వలన నాపస్తంబుని జన్మమిప్పటికి సుమారు ౨౩౨౧ సంవత్సరములైనట్టు దెలియబడినది. ఈపరాశరస్మృతి యాపస్తంబునికి తదనంతరము వ్రాయబడినట్లు పైశ్లోకమువలన గుర్తించియున్నాము.

ఈస్మృతులలోను ౧ మన్వాదులు జెప్పిన ధర్మములు గొన్నియును, ౨ స్మృతికర్తలగు గ్రంథకర్తలు జెప్పినధర్మములు గొన్నియును, 3 ఆధునికులచే ప్రక్షిప్తములుగ జేర్చిచెప్పినవిగొన్నియును, ఇట్లు నన్నియుగలిసి స్మృతియను గ్రంథరూపమున విరాజిల్లుచున్నదని బూర్వోక్తములైన హేతువులచే నిరూపించిజెప్పుచున్నాము.

ఇట్లు గ్రంథములలోను పైవాటియొక్క వివరణంబులు గుర్తెఱుగుటకై ఇదివరలో విధవానియోగ నిషేధక వచనంబులచే జెప్పిన యంశంబులుగాక నీక్రింది శృతిధర్మములకు వ్యతిరిక్తములై నాధునికులచే గల్పింపబడిన స్మృతివాక్యములను చిత్రించి మీామనంబుల కెఱుకపఱచుచున్నాము.

౮ ఇందులోను జయార్థప్రకాశిక మొదటి భాగము, అజ్ఞానతిమిరభాస్కరములో నుదహరించిన శుక్లయజుర్వేదము ౨౬ అధ్యాయము ౨ వ మంత్రమగు, శ్రు॥ యథేమాంవాచం కళ్యాణి మావదానిజనేభ్యః॥ అను నీశ్రుతియందును, తదితరములైన అనేక శ్రుతిస్మృతి ప్రమాణవచనముల యందును స్త్రీశూద్రుల కందఱికిని వేదాధ్యయనాధికారము గలదని గన్పట్టుచుండ బైశ్రుతి స్మృత్యాదులకు వ్యతిరిక్తములుగను ఈక్రిందవ్రాయునట్టి గొన్నిస్మృతివాక్యములలో స్త్రీశూద్రాధ్యయనవిధి గూడదని నిషేధించుచున్నది.

౧ సూ॥ అథహాస్యవేద ముపశృణ్వత స్త్రపు జతుభ్యాం శ్రోత్రప్రతిపూరణముదాహరణే జిహ్వాచ్ఛేదో దారణే శరీరభేదః॥
గౌతమస్మృతిః॥ ౧౨ ఖండము ౪ వాక్యము.

అనగా శూద్రుడు వేదమును వినినేని చవులో సీసముగాని, లక్కనుగాని కరిగించిపోయవలయును. మరియును శూద్రుడు వేదమునుచ్చరించినచో జిహ్వాచ్ఛేదనము చేయవలయును. ధరించినచో (సంపూర్ణముగ నధ్యయనము జేసినచో) శరీరమును ఛేదించ వలయునని జెప్పు చున్నది.

ఈసూత్రమునకు హరిదత్తాచార్యులు జేసిన వ్యాఖ్యానములో శూద్రుడు బుద్ధిపూర్వకముగ వేదమును వినకూడదనిమూలసూత్రమునకు వ్యతిరిక్తముగ శూద్రులయందు దయతలచి జెప్పియున్నాడు. అయిన నీయభిప్రాయము మూలవాక్యము నందుండు యంత కఠినముగ గన్పట్టదు

౨ శ్లో॥ నశూద్రాయమతిందద్యాన్నోచ్ఛిష్టం నహవిష్కృతం।
సచాస్యోపదిశేద్ధర్మం నచాస్యవ్రత మాచరేత్॥
మనుస్మృతి ౪ అధ్యాయము ౮౦ శ్లోకము.

3. శ్లో॥ నావిస్పష్టమధీయీతనశూద్రజనిసన్నిధౌ।
ననిశాంతే పరిశ్రాంతో బ్రహ్మాధీత్యపునః స్వపేత్॥
మనుస్మృతి ౪ అధ్యాయము ౯౯ శ్లోకము.

మరియును శూద్రునికి వేదమును జెప్పగూడదు. శూద్రుని సమీపమున స్వరవర్ణాదులచే స్పష్టతలేక యుండినట్లుండినను అనగా నక్షరములు దెలియునట్టుగనైనను చదువగూడదు. బ్రాహ్మణాదిసేవజేయుని శూద్రుని కెంగిలన్నమునుకూడా బెట్టగూడదు. మరియు సగము హోమముచేయగా మిగిలిన హవిస్సును బెట్టకూడదు. అతనికిధర్మముల నుపదేశముచేయగూడదు. వెండియు నతనిచే నేవ్రతముల నాచరింపజేయగూడదని మనుస్మృతిలో బై అభిప్రాయములిచ్చునట్టి వాక్యములు గన్పట్టుచున్నవి.

శ్లో॥ శ్వక్రోష్టుగర్ద భోలూక స్సామభాగా ర్తనిస్వనే। అమేధ్యశ్శవ శూద్రాంత్యశ్మశాన పతితాంతికే॥

యాజ్ఞవల్క్యస్మృతి ఆచారకాండము ౧౪౭ శ్లో.

ఇదియునుం గాక అమేధ్యశ్శవ శూద్రాంత్యమునందు వేదోచ్చారణము చేయకూడదని జెప్పుచున్నది. మరియును,

శ్లో॥ వేదాక్షరవిచారేణ శూద్రస్యనరకంధ్రువమ్॥

పరాశరస్మృతి ౧ అధ్యాయము ౬౬ శ్లోకము.

శ్లో॥ శ్వచర్మణి యథాక్షీర మపేయం బ్రాహ్మణాదిభిః తద్వచ్ఛూద్రముఖాద్వాక్యం శ్రోతవ్యం నకదాచన। పండితస్యాపి శూద్రస్య శాస్త్రజ్ఞానరతస్యచ। వచనంతస్యనగ్రాహ్యం శునోచ్ఛిష్టం హవిర్యథా। శూద్రోజ్ఞానావలేపేన బ్రాహ్మణాన్బాధతేయది। పయాతినరకంఘోరం యావదాభూత సంప్లవం। శూద్రంచ ప్రతిపాదకం। గర్భంచజారజాతంతు దూరతః పరివర్జయేత్॥

పరాశరమాధవీయము. ౬౩ పత్రము,

అనగా శూద్రుడు వేదాక్షర విచారణజేసెనేని నరకమునుబొందుట నిశ్చయము. మరియు బ్రాహ్మణాదులు కుక్కచర్మమునందు పాలుబోసి నాపాలనుయెట్లుగ్రహించరో అట్లు శూద్రముఖమునుండి రాబడిన వాక్యమును గ్రహించగూడదు. ఇదియునుంగాక బ్రాహ్మణాదు

లు కుక్కముట్టుకొన్న హావిస్సునెట్లు వదలెదరో అట్లుగ శూద్రుమపం
డితుడైనను, శాస్త్రజ్ఞానరతుడైనను, విడువతగినది. మరియు బ్రా
హ్మణాదులతో శూద్రుడు జ్ఞానవంతుడై భాషించినచో నరకమును జెం
దుచున్నాడు. అను నీప్రకారము పరాశరమాధవీయము ౨౬౩ పత్ర
మునందు జెప్పబడియున్నది. ఇట్లు స్మృతులలో పెక్కులు గన్పట్టుచు
న్నవి వాటిని గ్రంథవిస్తరభీతిచే వదులుటయైనది.

ఈవాక్యములన్నియు బూర్వోక్తమైన జయార్థప్రకాశిక మొద
టిభాగము అజ్ఞానతిమిరభాస్కరమున యుదహరించిన శుక్ల యజుర్వే
దాంతర్గతమగు ౨౬ అధ్యాయము ౨ మంత్రమునకు వ్యతిరిక్తములు
గ గన్పట్టుచున్నవి.

శ్లో॥ ధర్మంజిజ్ఞాసమానానాం ప్రమాణం పరమంశ్రుతిః.
మనుస్మృతి ౨ అధ్యాయము ౧౩ శ్లోకము.

ఇట్లు వ్యతిరిక్తముగ నుండుటచే ధర్మంజిజ్ఞాసమానానాం ప్రమా
ణం పరమస్మృతిః అను నీమనుస్మృతివాక్యము ధర్మజిజ్ఞాసులగు వారు
ధర్మనిర్ణయములయందు శృత్యర్థమునే గ్రహించి ధర్మజిజ్ఞాస చేయవల
యుననియు, శృత్యర్థమునకంటె వ్యతిరిక్తములైన వాటిని విడవతగిన
దనియు విధిగ జెప్పియుండుటచే పైవాక్యములన్నియు శృతివిరుద్ధార్థ
ములను దెలియజేయుటవలన సాధునికులచే బూర్వోక్తమగు డిల్లీ సా
మ్రాజ్యము నుండి ఉదహరించిన ప్రకారము కల్పితములను గల్పించి
స్మృతులలో జేర్చినవగుటచే ప్రమాణభూతములైన వాక్యములుగాను
న్నవని యెన్నుటకు వీలులేదు.

ఇటుపై శూద్రులధనార్జన విషయమునుగూర్చి శృతిప్రమాణము
లను తద్భిన్నములైన స్మృతిప్రమాణములనుజూచి శృతిప్రమాణములకు
వ్యతిరిక్తములైన స్మృతిప్రమాణములను యీక్రింది భాగమున ఖండిం
చు చున్నాము.

శృ॥ స్వాధ్యాయాన్మాప్రమదః। ఆచార్యాయ ప్రియంధన మాహృ
త్యప్రజాతంతుం మావ్యవత్సేత్సీః। సత్యాన్నప్రమదితవ్యం। ధర్మా

న్నప్రమదితవ్యం। కుశలాన్న ప్రమదితవ్యం। భూత్యై న ప్రమదిత వ్యం। స్వాధ్యాయప్రవచనాభ్యాం నప్రమదితవ్యం। దేవపితురుకా ర్యాభ్యాంన ప్రమదితవ్యం। తైత్తరీయోపనిషది శిక్షావల్లి॥

అర్థము. స్వాధ్యాయాత్। వేదాధ్యయమునుండి, మాప్రమదః। ప్రమాదమునుచేయవద్దు, అనగా హెచ్చరికనుండి తప్పియుండవద్దు, ఆచార్యాయ। గురువుకొఱకు, ప్రియం। ఇష్టమైన, ధనం। ధనమును, ఆహృత్య। తీసుకొనివచ్చి విద్యానిష్క్రియము కొఱకు గురువునకు ఇచ్చి ఆచార్యునిచేత అనుజ్ఞయివ్వబడినవాడవై, ప్రజాతంతుం।సంతానమును, మావ్యవచ్ఛేత్సీః। విచ్ఛిత్తినిచేయవద్దు, అనగా భంగమునుచేయక ప్రయత్నమునుచేయవలయును, సత్యాత్। సత్యమునుండి, నప్రమదితవ్యం। ప్రమాదమునుపొందకూడదు, అనగా మఱచిఅయినను అబద్ధముచెప్పకూడదు. ధర్మాత్। ధర్మమునుండి, నప్రమదివ్యం। ప్రమాదమునుపొందకూడదు, కుశలాత్। క్షేమమునుండి, నప్రమదితవ్యం। ప్రమాదమును పొందకూడదు. అనగా తన రక్షణమునకైన కార్యముల నుండి ప్రమాదమునుపొందకూడదు. భూత్యైః। ఐశ్వర్యము కొఱకు, అనగా ఐశ్వర్యముకొఱకు మంగళయుక్తమైన కార్యములనుండి, నప్రమదితవ్యం। ప్రమాదమును పొందకూడదు, స్వాధ్యాయప్రవచనాభ్యాం। అధ్యయన అధ్యాపనములనుండి, నప్రమదితవ్యం।ప్రమాదమునుపొందకూడదు, దేవపితృకార్యాభ్యాం। దేవకార్య పితృకార్యములనుండి, నప్రమదితవ్యం। ప్రమాదమును పొందకూడదు.

తాత్పర్యము. ఈఅనువాకమునందు వేదాధ్యయనానంతరము శిష్యునిగురించి బ్రహ్మజ్ఞానముకంటె పూర్వము వేదోక్తకర్మలను చేయదగినవిగా నుపదేశించుచున్నాడు.

ఓ శిష్యుడా నీవు సత్యమును పలుకుము. ధర్మమునుచేయుము. అధ్యయనమువలన ప్రమాదమును పొందకుము. ఆచార్యుడనైన నాకొఱకు అభీష్టమైన ధనమునుతెచ్చి ఇచ్చి సంతానమును విచ్ఛేదము చేయక పుత్రోత్పత్తియందు పుత్రకామ్యాది కర్మచేత ప్రయత్నముచే

యుము. సత్యమువల్లనున్ను, ధర్మమువల్లనున్ను, ఆత్మరక్షణకొఱకైన కార్యములవల్లనున్ను, ఐశ్వర్యముకొఱకైన మంగళయుక్తములగు కార్యములవల్లనున్ను, దేవపితృకార్యములవల్లనున్ను, ఎన్నటికి ప్రమాదమును పొందకుము.

శంకరభాష్యము॥ స్వాధ్యాయాత్। అధ్యయనాన్మాప్రమదః। ప్రమాదంమాకార్షీః। ఆచార్యాయ ఆచార్యార్థం ప్రియం ఇష్టం ధనం ఆహృత్య ఆనీయదత్వా విద్యానిష్క్రియార్థం ఆచార్యేణచానుజ్ఞాతోనురూపాన్దారానాహృత్య ప్రజాతన్తుం ప్రజాసంతానం మావ్యవచ్ఛేత్సీః। ప్రజాసన్తతేర్విచ్ఛిత్తిర్న కర్తవ్యా। అనుత్పద్యమానేపి పుత్రే పుత్రకామ్యాదికర్మణా తదుత్పత్తౌయత్నః కర్తవ్యః ఇత్యభిప్రాయః। ప్రజాప్రజనప్రజాతిత్రయ నిర్దేశసామర్థ్యాత్। అన్యథా ప్రజనశ్చేత్యే తదేకమేవావక్ష్యత్। సత్యాన్నప్రమదితవ్యం ప్రమాదోనకర్తవ్యః సత్యాచ్చప్రమదనం అనృత ప్రసంగః ప్రమాదశబ్దసామర్థ్యాత్ విస్మృత్యాప్యనృతంన కర్తవ్యమిత్యర్థః అన్యథాఽసత్యవచన ప్రతిషేధఏవస్యాత్। (ధర్మాన్నప్రమదితవ్యం) ధర్మశబ్దస్య అనుష్ఠేయ విశేషవిషయత్వాద నుష్ఠానం ప్రమాదః నకర్తవ్యః। అనుష్ఠాతవ్యఏవ॥ (ధర్మఇతియావత్ ఏవం) కుశలాత్। ఆత్మరక్షార్థాత్కర్మణోన ప్రమదితవ్యం। భూతిః విభూతిః తస్యైభూత్యై భూత్యర్థాన్మంగళయుక్తాత్కర్మణః నప్రమదితవ్యం। (స్వాధ్యాయప్రవచనాభ్యాం నప్రమదితవ్యం) స్వాధ్యాయోఽధ్యయనం ప్రవచన మధ్యాపనం తాభ్యాం నప్రమదితవ్యమితి క్వచిదధికం దృశ్యతే। తేహినియమేనకర్తవ్యేత్యర్థః। (దేవపితృకార్యాభ్యాం నప్రమదితవ్యం) దైవపిత్రేకర్మణీకర్తవ్యేత్యర్థః॥

విద్యారణ్యభాష్యము. అధ్యయనేన గృహీతస్య స్వాధ్యాయస్యవిస్మృతిః ప్రమాదః తంమాకుర్యాత్। బ్రహ్మహత్యాసమంజ్ఞేయమధీతస్యచనాశన మితిస్మృతేః। గోసువర్ణవస్త్రాదిరూపం యద్ధనమాచార్యస్యప్రియం తద్విద్యా దక్షిణార్థం సంపాద్యగురవే సమర్ప్యతేతో వివాహంకృత్వా ప్రజాయాః పుత్రపౌత్రాది రూపాయాస్తతుర్విస్తారస్తస్య

వ్యవచ్ఛేదంమాకాంక్షేః। పూర్వోక్తయోస్సత్య ధర్మయోః కదాచిదాలస్యాదన నుష్ఠానం ప్రమాదః సోపినకర్తవ్యః। కుశలంక్షేమస్తేనతత్కారణంకర్మ వివక్షితం తచ్చద్వివిధం లౌకికంచేతియో భోగ్యగా మయూవిస్యాద్యోవా కామయేత సర్వమాయుర్యామితి తస్మా ఏతాఋష్టిం నిర్వపేదిత్యాదిక మాయురారోగ్య ప్రదంవైదికం। చికిత్సాదికం లౌకికం భూత్యైశ్వర్యం తయాత త్కారణ ముపలక్ష్యతే। తత్రాపి వాయువ్యంగ్ౕం శ్వేతమాలభేత పశుకామ ఇత్యాదికం వైదికం లౌకికం కుశలభూత్యోరభావే ముక్తిహేతు కర్మానుష్ఠానా సంభవాత్తయోర ప్రమాదోనుశాసనీయః। గృహీతస్వాధ్యాయస్య విస్మృతిరూపః ప్రమాదః పూర్వం నివారితః। అత్రతు అధ్యాపనియస్వాధ్యాయ బ్రహ్మయజ్ఞయో రనుష్ఠానరూపః ప్రమాదోనివార్యతే। పౌరాణాదికం వినాయకవ్రతానంతవ్రత దేవకార్యం ప్రతిసాంవత్సరీకాదిక పితృకార్యమ్॥

ఈవేదశ్రుతియందు సమస్తప్రజలు సత్యమును పలుకతగినదిగను, ధర్మ ప్రవర్తములై నుండుటకును, ఎల్లప్పుడు విద్యాధ్యయనమునందు ప్రమాదమును బొందక యుండగలందులకును, ఆచార్యులకు ప్రియముగు ధనమునిచ్చి పుత్రోత్పత్తి నిమిత్తమై గృహస్థాశ్రమమున బ్రవేశించుటకును, ఐశ్వర్యయుక్తములగు మంగళకరమగు కార్యములయందు సార్వదా ఆచరించుటకును, దేవపితృ కార్యములయందెన్నటికిని ప్రమాదమునుజెందక జేయుటకును పరమేశ్వరు డాజ్ఞయిచ్చినట్టు తెలియుచున్నది.

ఇట్టిస్థితిలో శూద్రుడు ధనార్జనముచేయగూడదని యీక్రిందిమనుస్మృతివాక్యములు బూర్వోక్తమైన, శృ॥ భూత్యైన ప్రమదితవ్యమ్॥ అనగా ఐశ్వర్యయుక్తమగు మంగళకరమైన కార్యములనుండి ప్రమాదముసుబొందవద్దని జెప్పినవాక్యములకు వ్యతిరిక్తములుగ జెప్పుచున్నవి.

శ్లో॥ శక్తేనాపిహిశూద్రేణ నకార్యోధన సంచయః।
శూద్రోహిధనమాసాద్య బ్రాహ్మణానేవ బాధతే॥
మనుస్మృతి ౧౦ అధ్యాయము ౧౨౯ శ్లోకము.

అవగా ధనసంచయమునుజేయుటకు సమర్థుడయ్యును. శూద్రుడు దారపుత్రాది పోష్యవర్గ పంచయజ్ఞోపభోగములకన్నను అధికముగు ధనసంచయమును జేయరాదు. ఏలయనినచో ధనమధికముగనుంటవలననున్ను, శాస్త్రమెరుగకుండుట వల్లనున్ను, బ్రాహ్మణులను బాధించువాడై శుశ్రూషను చెయ్యనే చెయ్యడు గనుక ధనసంచయమును శూద్రుడు చెయ్యకూడదు.

ఒకవేళ శూద్రుడు బూర్వోక్తశ్లోకమునకు వ్యతిరిక్తముగ ధనసంచయము జేసినచో బ్రాహ్మణుడా ధనమును బలాత్కారముగ గ్రహించినను రాజు నాబ్రాహ్మణుని దండించగూడదని యీక్రింది శ్లోకముచే దెలియబడుచున్నది.

శ్లో॥ విస్రబ్ధం బ్రాహ్మణశ్శూద్రా ద్ద్రవ్యోపాదానమాచరేత్।
నహితస్యాస్తికించిత్స్వం భర్తృహార్య ధనోహిసః॥

మనుస్మృతిః ౮ అధ్యాయము ౪౧౭ శ్లోకము.

అవగా బ్రాహ్మణుడు దాసుడగు శూద్రునివలన ధనమును నిస్సంశయముగ గ్రహించవచ్చును. ఎందువలనననినచో నాశూద్రునికించుకయైనను నాధనమునం దధికారములేదు. దాసుడగు శూద్రునివలన సంపాదించబడిన ధనమునకు స్వామియే యజమానుడుగనుక నాధనము బలాత్కారముగ గ్రహించినను బ్రాహ్మణుని రాజు దండించగూడదు. ఒకప్పుడీధర్మము ప్రాచీనకాలమగు మనుస్మృతికాలమునజెప్పినదై యున్నది గాని ప్రస్తుతకాలమునకట్లు జెప్పియుండలేదనివచించితిరేని ఈకలియుగమునకువిధించిన పరాశరమాధవీయములో యీక్రిందివిధమున శూద్రుడు ధనసంచయమును జేయగూడదనిజెప్పుచున్నది.

శ్లో॥ సంచయాంశ్చన కుర్వీత జాతుశూద్రః కథంచన।
సేవయాహి ధనంలబ్ధ్వావశే కుర్యాద్గరీయసః॥

పరాశరమాధవీయము. ౯3 పత్రము.

అనగా శూద్రుడు ధనసంచయమును జేయకూడదు. అతని పా ప్యవర్గమునకై సేవచేతనే ధనమును బొందవలయును. అధిక ధన సంచ యమును మాత్రము జేయగూడదని బూర్వశ్లోకములతో నన్వయించు కొనవలయును.

ఈస్మృతివాక్యములు బూర్వోదాహృతమైన శృతిప్రమాణముల కు వ్యతిరిక్తముగ నుండుటచే, శ్లో॥ ధర్మజిజ్ఞా సమానానాం ప్రమాణం పరమం శృతిః॥ అను నీమనుస్మృతిశ్లోకము ననుసరించి కల్పితవాక్యము లుగ నాధునికులచే జేర్పబడినవని జెప్పుచున్నాము.

౧౦ ఇటుపైన గొన్నిస్మృతివాక్యములను జిత్రించుచున్నాము. అవి బూర్వోదాహృతమైన యాన్యవద్యాని కర్మాణి॥ అను నీశృతికి వ్య తిరిక్తముగ నుండుటచే కల్పితములైన వాక్యములుగ నుండుట వలన వి శ్వసించ గూడదు,

> శృ॥ యాన్యనవద్యానికర్మాణి। తానిసేవితవ్యాని। నోఇతరాణి।యా న్యస్మాకగ్ం సుచరితాని। తానిసేవితవ్యాని। నోఇతరాణి తై త్తరీయోపనిషత్। శిక్షావల్లి॥

అర్థము. అనవద్యాని। నిందితములుకాని, కర్మాణి। కర్మలు, యాని। ఏవో, తాని। ఆకర్మలను, త్వయా। నీచేతను, సేవతవ్యాని। చే యదగినవి, ఇతరాణి। అన్యములైనవాటిని, నో। చేయకూడదు, యా ని। ఏవి, అస్మాకం। ఆచార్యులమగుమాకు, సుచరితాని। శుభచరిత ములో, తాని। అవి, త్వయా। నీచేతను, ఉపస్యాని। ఉపాసింపదగినవి, అనగా చేయదగినవి, ఇతరాణి। అన్యములైనవి, నో। చేయకూడదు.

శంకరభాష్యము. యాన్యపిచాన్యాని అనవద్యాని అనిందితాని శిష్టాచారలక్షణాని కర్మాణి తానిసేవితవ్యాని కర్తవ్యానిత్వయా। ఇత రాణిసావద్యాని శిష్టకృతాన్యపి నోకర్తవ్యానిన కర్తవ్యాని యాన్యస్మా కం ఆచార్యాణాం సుచరితాని శోభనచరితాని ఆమ్నాయాద్య విరు ద్ధానితాన్యేవ త్వయోపాస్యాని। అదృష్టార్థాన్య నుష్ఠేయానినియమే న కర్తవ్యానీత్యేతత్ నోఇతరాణి విపరీతాన్యాచార్య కృతాన్యపి॥

విద్యారణ్యభాష్యము. క్షేమైశ్వర్య కారణాని కర్మాణిద్వివిధాని అనిందితాని నిందితానిచ। తత్రపూర్వోదాహృతాన్యా యుష్కామేష్టి ప్రతిగ్రహయాజనాదీని అనిందితాని కర్మాణి యానితాన్యేవ సేవితవ్యానీతరాణితు। అభిచారదీని శత్రువధద్వారా కర్మవత్ క్షేమహేతుత్వేపీ తాత్కాలికక్షేమపదాభిచారాదికం దుఃఖహేతు ద్వారానరకప్రదత్వేన నిందితత్వాన్నసేవ్యాని॥

ననుశిష్టాచారస్యాపి శృతిస్మృతి వత్ప్రమాణత్వాదాచార్యస్యతవసంబంధీని చరితాని సర్వాణ్యపిసేవితవ్యానీత్యా శంక్యతత్రాపి విశేషదర్శయతి। ద్వివిధచరితందైవం మానుషంచేతి తచ్చోభయం భగవానుదాజహార। అభయంసత్వసంశుద్ధి జ్ఞానయోగవ్యవస్థితిః। దానందమశ్చయజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవం। అహింసాసత్య మక్రోధస్త్యాగశ్శాంతిరపైశునం। దయాభూతేష్వలోలత్వం మార్ధవంహ్రీరచాపలం। తేజః క్షమాధృతిశ్శౌచ మహ్రోహేనాతిమానతా। భవంతి సంపదందైవీ మభిజాతస్యభారత। దంభోదర్పోభిమానశ్చ క్రోధపారుష్య మేవచ। అజ్ఞానంచాభిజాతస్య పార్థసంపదమాసురీం। దైవీసంపద్విమోక్షాయ నిబంధాయాసురీమతేతి తత్రాస్మాకం సంబంధీనియాన్య భయాదీని సుచరితాని త్వయాతాన్యేవ సేవితవ్యాని॥ నతుదంభాదీని। అయంన్యాయః సర్వత్రశిష్టాచారే యోజనీయః। తథాహిజామదగ్నః పరుశురామః పితురాజ్ఞయా స్వజననీంజఘ్నాంసేతి। అత్రపిత్రాజ్ఞా పరిపాలనరూపం సుచరిత మాహర్తవ్యంనతు మాతృవధారూపం దుశ్చరితం। ఏవమస్యదప్యుదాహార్యమ్॥

ఇట్లు ఏవినిర్దోషములైయున్నవో అట్టిపనులు చేయతగినవిమిగిలినపనులు చేయతగినవికావు. ఏవిమాకు మంచినడతలో అవి నీచేతజేయదగినవి. మిగిలిన పనులు చేయగూడదు. అని యిట్లు పరమేశ్వరుడాజ్ఞయిచ్చియుండునప్పుడు ఇట్టి వేదవాక్యములకు వ్యతిరిక్తముగ నీక్రింది స్మృతివాక్యములు జెప్పుచున్నవి. అట్టిశృతివ్యతిరిక్తములైనస్మృతివాక్యములను వ్రాయుచున్నాము.

౧౧ శ్లో॥ ఏకమేవతు శూద్రస్య ప్రభుకర్మసమాదిశత్।
ఏతేషామేవవర్ణానాం శుశ్రూషామనసూయయా॥

మనుస్మృతి ౧ అ ౯౧ శ్లోకము.

శ్లో॥ శూద్రంతుకారయేద్దాస్యం క్రీతమక్రీతమేవవా॥
దాస్యాయైవహిసృష్టోసౌ బ్రాహ్మణస్యస్వయంభువా॥

మనుస్మృతి ౮ అధ్యాయము ౪౧౩ శ్లోకము.

అనగా బ్రహ్మ శూద్రునకు అసూయలేకుండ బ్రాహ్మణాదివర్ణత్రయములవారికి సేవజేయుకొరకే నిర్మించెను. మరియును బ్రాహ్మణుడు శూద్రునకు జీతమిచ్చియైనను ఇవ్వకయైనను వానిచే బలాత్కారముగ దాస్యమును జేయించికొనవలయును. బ్రాహ్మణునికి దాస్యముచేయించుకొనుటకుగాను శూద్రుని బ్రహ్మచే సృష్టించబడెను. అనియిట్లు జెప్పబడియున్నది. ఈయభిప్రాయము వేదాంతశాస్త్రమును బోధించు శృతివిరుద్ధార్థమైయున్నది. ఎందువల్లననగా సమస్త జీవులు కర్మల ననుసరించి సృష్టింపబడినవి అని జెప్పుచుండ యీస్మృతి వాక్యములు బ్రాహ్మణసేవజేయుటకొరకే శూద్రుని సృష్టించెనని జెప్పుటవిరుద్ధమైయున్నది. ఇట్లు పరమేశ్వరుని సంకల్పముండజాలదని నాబాలగోపాల విదితమైయున్నది. ఒకవేళ శూద్రుడు సేవజేయుటయందు యిచ్ఛలేనివాడైనచో శిల్పాదికర్మలచే జీవించదగినవాడుగాని మఱియునే కార్యమునైనను జేసి జీవించగూడదని పైశృతికి వ్యతిరిక్తముగ నీక్రింది స్మృతివాక్యములు జెప్పుచున్నవి.

శ్లో॥ అశక్నువంతుశుశ్రూషాం శూద్రః కర్తుంద్విజన్మనాం। పుత్రదారాత్యయంప్రాప్తో జీవేత్కారుకకర్మభిః॥ యైకర్మభిఃప్రచరితైః శుశ్రూష్యంతే ద్విజాతయః। తానికారుకకర్మాణి శిల్పాని వివిధానిచ॥

మనుస్మృతి ౧౦ అధ్యాయము ౯౯, ౧౦౦ శ్లోకములు.

అనగా శూద్రుడు ద్విజశుశ్రూషచేయుట కిచ్ఛగించనిచో దార పుత్రాదుల కన్నములేక నవస్థపడుచుండినప్పుడు సూపకారాది కారుక

కర్మములచే బ్రతుకవలయును. అనగా ద్విజుల గృహముల నంటజేసుకొని జీవించతగినదేగాని మఱొండువిధమున జీవించుటకు వలనుపడదు.

ఇందులోను మొదటవచించిన శ్లోకములలో ద్విజశుశ్రూష జేయుటకే భగవంతుడుశూద్రుని సృష్టించినప్పుడును అతనికి ద్విజశుశ్రూషవల్లనే జీవనోపాధియని యిట్లు భగవంతుడు విధించినదే నిశ్చయమైయుండునప్పుడు నట్టి విధ్యుక్తధర్మమును విడనాడి యన్యమార్గమునవెళ్లుట కేఱికిని శక్యముగాదు. ఏలయనినచో నోటితో మాట్లాడవలయునని భగవంతుడు విధించియుండునప్పుడు మఱియొక యవయవముతో మాట్లాడుటకెట్లు వలనుపడదో నట్లుగ బూర్వోక్తవిధియు జరుగతీరవలయును. ఇపుడీవిధి యట్లుగాక మఱియొకవిధమున గన్పట్టుచున్నది. ఎట్లనినచో మొదట సేవజేయవలయునని జెప్పి అట్టిసేవయందు అశక్తువంతుడైనప్పుడుపచనాది క్రియలుజేసి జీవించవలయునని జెప్పుట అసంభవములు కాబట్టి యీశ్లోకములెవరో స్వార్థపరులు పూర్వోత్తరవిషయములకు సంబంధములేక కల్పించి చేర్చినవని నమ్ముటకు వీలైనవిగా నున్నవి. ఈశ్లోకములకు వ్యతిరిక్తములుగ పరాశరస్మృతియందు నీక్రింది శ్లోకములచే జెప్పుచున్నవి.

శ్లో॥ శూద్రస్యద్విజ శుశ్రూషా పరమోధర్మ ఉచ్యతే।
అన్యథాకురుతే కించిత్తద్భవేత్తస్య నిష్ఫలమ్॥

పరాశరస్మృతి ౧ అధ్యాయము. ౬౮ శ్లోకము.

గీ. పాఱులనుగొలిచియుంటయే పరమధర్మ
మండ్రునాలవజాతి కల్లదియుపేక్ష
జేసి యెన్నేనికర్మముల్ జేసికేని
వారలకుదాననెంతయు ఫలములేదు.

ఆంధ్రపరాశరస్మృతి ప్రథమబింబము ౮౫ పద్యము.

౧౨ ఈప్రమాణవచనముల శూద్రునికి ద్విజశుశ్రూషకన్నను మించిన ధర్మమును జెప్పియుండలేదు. ఇందులకు వ్యతిరిక్తముగనొకా

నొక శూద్రుడు ప్రవర్తించి వ్యవసాయ కర్మలు జేసుకొనినచో అల్పాయువును బొందునని భీతిగొల్పునట్టుగ నీక్రిందిశ్లోకమున జెప్పియున్నది.

శ్లో॥ వికర్మకురుతే శూద్రోద్విజ శుశ్రూషయోజ్ఝితః।
భవంత్యల్పాయుషస్తేవై నిరయంయాంత్య సంశయమ్॥

పరాశరస్మృతి ౨ అధ్యాయము. ౧౪ శ్లోకము.

గీ. ద్విజులకొలువులుమాని వివిధములైన
పనులుజేసెడు శూద్రుల వయసుతఱుగు
ననుచుజెప్పినయిది సనాతపు ధర్మ
మర్మములునాల్గు కొలముల మానవులకు.

ఆంధ్రపరాశరస్మృతి ప్రథమబింబము ౫౮ పద్యము.

విద్యారణ్యవ్యాఖ్యానము. కలౌద్విజశుశ్రూషా వర్జ్యైర్త్యా శంక్యావ॥ వికర్మేతిలాభాధిక్యేన విశిష్టజీవన హేతుత్వాత్కృష్యాదికం వికర్మేత్యుచ్యతే। ద్విజశుశ్రూషయాతు జీర్ణవస్త్రాదికమేవలభ్యత ఇతినలాభాధిక్య మతోధికలిప్సయా కృష్యాధికమేవ కుర్వంతోయ ద్విజశుశ్రూషాం పరిత్యజేయుస్తదాతేషామైహికాముష్మికంచహీయతే॥

పరాశరమాధవీయము ౯౯ పత్రము.

అనగా ద్విజశుశ్రూషవలన జీర్ణవస్త్రములును ఉచ్ఛిష్టాన్నమును తప్ప అతిశయము లభించదని యేశూద్రుడైనను ద్విజ శుశ్రూషనువదిలిబెట్టి వికర్మలనగా వ్యవసాయాదికర్మలనుజేసినేనివాడు అల్పాయుడై నిహపరలోకములను రెంటిని బొందజాలడు.

ఇవియు వైశ్వృతికి వ్యతిరిక్తముగనిందితవచనములుగ గన్పట్టుచున్నవి. అందువలన కల్పితములని వాకొనుచున్నాము.

శ్లో॥ వర్ణత్రయస్యశుశ్రూషాం కుర్యాచ్ఛూద్రః ప్రయత్నతః।
దాసవద్బ్రాహ్మణానాంచ విశేషేనసమాచరేత్॥

హారీతస్మృతిః ౨ అధ్యాయము. ౧౧ శ్లోకము.

అనగా శూద్రుడు వర్ణత్రయమువారికి శుశ్రూష జేయుచు నం దులో బ్రాహ్మణునికి దాసుడువలె విశేషించి సేవ జేయవలయును. ఇ దియునుంగాకను,

శ్లో॥ అయాచిత ప్రదాతాచ కృషింవృత్త్యర్థమాచరేత్।
పాకయజ్ఞవిధానేన యజేద్దేవమతింద్రితః॥

హారీతస్మృతిః ౨ అధ్యాయము ౧౨ శ్లోకము.

అనగా, శూద్రుడు బ్రాహ్మణుడు యాచించకము నుపేదాన ముచేయుచు వృత్తికొఱకు సేద్యము జేసుకొని పాకయజ్ఞవిధానముచే భగవదారాధనము జేయవలయునని హారీతస్మృతి బైస్మృతివాక్యముల కన్నిటికి వ్యతిరిక్తము జెప్పుచున్నది. ఈయభిప్రాయమునే శూద్రుడు తఱించగలందుల కొఱకు చక్కని మార్గమని కొందఱు మాతోనింతకు బూర్వము వాదించియున్నారు.

ఈశ్లోకములో శూద్రునికని జెప్పియుండలేదుగాని హారీతస్మృతి* యందు శూద్రధర్మములు జెప్పునప్పుడుయీశ్లోకముతో జేర్చిజెప్పియుండు టచే నీశ్లోకమును శూద్రధర్మముక్రింద పరిగణించి జెప్పుటయగుచున్నది.

ఇటుపై శూద్రుడు ద్విజశుశ్రూష జేసినచో వేతనము క్రింద నే మిచ్చుటగలుగునో నావిషయము కొంచము నీక్రింది ప్రమాణవచనము లచే చర్చించి జూచెదము.

౧౩ శ్లో॥ ఉచ్ఛిష్టమన్నందాతవ్యం జీర్ణానివసనానిచ।
పులాకాశ్చైవధాన్యానాం జీర్ణాశ్చైవ పరిచ్ఛదాః॥

మనుస్మృతి ౧౦ అధ్యాయము. ౧౨౫ శ్లోకము.

అనగా ప్రకృతము ద్విజుల నాశ్రయించిన శూద్రునకు ఉచ్ఛిష్టా న్నమున్ను జీర్ణములగు అనగా తమరుకట్టుకొని భుక్తములగు వస్త్రము లనివ్వవలయును. ఇంతకుబూర్వము, శ్లో॥ నశూద్రాయమతిందద్యాత్ నోచ్ఛిష్టం నహవిష్కృతం॥ అను నీశ్లోకమున జెప్పిన విషయముద్విజ శుశ్రూష జేయని శూద్రునకు ఎంగిలినన్నము నైనను బెట్టగూడదని

చెప్పబడినది. ఇచ్చట ద్విజ శుశ్రూషఁ జేయునట్టి శూద్రునకు మాత్రముఎంగిలన్నమును బెట్టవచ్చునని చెప్పుటయైనది. మఱియు నీశూద్రునకీవిధమున జీవనోపాధిఁజెప్పి అతని కుటుంబమునకుగాను ధాన్యములలో పులాకములనగా నాల్లు చోళ్లు మొదలగునవి అట్టి శూద్రునికివ్వవలయును. అనియిట్లు జెప్పుచున్నది.

శ్లో॥ శూద్రాణామధికంకుర్యా దర్చనం న్యాయవర్తినాం।
ధారణంజీర్ణవస్త్రస్య విప్రస్యోచ్ఛిష్టభోజనమ్॥
హారీతస్మృతిః ౨ అధ్యాయము. ౧౩ శ్లోకము.

ఇదియునుంగాక న్యాయ వర్తియగు శూద్రుని బ్రాహ్మణోచ్ఛిష్టము చేతను జీర్ణవస్త్రముచేతను గౌరవించ తగినదని బూర్వోక్తమైన హారీతస్మృతి ప్రమాణముచే దెలియబడుచున్నది.

౧౪ ఇటుపైన శూద్రుడుఉద్యోగమొనర్చుటనుగూర్చి అయోగ్యుడనియు నతని ఉద్యోగము యత్నముచే నివ్వకుండా యుండవలయుననియు నీక్రింది ప్రమాణములచే దెలియబడుచున్నది.

శ్లో॥ యత్రవిప్రోనవిద్వాంస్యాత్ క్షత్రియంతత్ర యోజయేత్।వైశ్యం
వాధర్మశాస్త్రజ్ఞంశూద్రంయత్నేనవర్జయేత్॥మనుస్మృతిః౮
అధ్యాయము. ౨౦ శ్లోకము. కుల్లూకభట్టు వ్యాఖ్యానము.

మఱియు నీశ్లోకముశుక్రనీతి ౪ వ అధ్యాయము. ౫వ ప్రకరణము. ౧౪ శ్లోకము. ౪౩౨వ పత్రమునందును జెప్పబడియున్నది.

శ్లో॥ దశహోత్రాః పురోదాద్యాబ్రాహ్మణాః సర్వఏవతే। అభావేక్ష
త్రియాయోజ్యాస్తదభావే తథోరుజాః। నైవశూద్రాస్తు సం
యోజ్యా గుణవంతోపిపార్థివైః॥

శుక్రనీతిః ౨ అధ్యాయము. ౪౨౭, ౪౨౮.

శ్లో॥ సేనాధిపః క్షత్రియస్తు బ్రాహ్మణ స్తదభావతః।
నవైశ్యోనచవైశూద్రః కాతరశ్చకదాచన॥
శుక్రనీతి ౩ అధ్యాయము. ౪౨౯, ౪౩౦.

అనగా రాజు తనయుద్యోగులలో విద్వాంసుడైన బ్రాహ్మణుడు దొరకకపోయినచో ధర్మశాస్త్రజ్ఞుడైన క్షత్రియునుగాని వైశ్యునిగాని యుంచవలయును. మరియును రాజు తనసమీపమునయుండు దశ ప్రకృతులను యుద్యోగస్థానములయందు బ్రాహ్మణులనే యుంచ వలయును. వీరుదొరకకపోయినచో క్షత్రియునుగాని వైశ్యునిగాని యుంచవలయును. శూద్రుడు గుణ సంపన్నుడైనను యత్నముచే వదిలిపెట్ట వలయును. ఇదియునుంగాక రాజు తన సేనాధిపతిని నియోగించడములో క్షత్రియునైనను బ్రాహ్మణునైనను యుంచవలయును. వైశ్యునిగాని శూద్రునిగాని యత్నముచే వదిలిపెట్టవలయును.

అనియిట్లు జెప్పియుండుటచే శూద్రుని ఉద్యోగస్థానముల యందుంచగూడదని తెలియుచున్నది. ఈయభిప్రాయము, శ్రు॥ కుశలాన్న ప్రమదితవ్యం। అను నీశ్రుతికి వ్యతిరేకమైన యభిప్రాయమై యుండుటచే శ్లో॥ ధర్మజిజ్ఞాస మానానాం ప్రమాణం పరమంశ్రుతి॥ అను నీవాక్యముచేనైవాక్యములన్నిటిని ఖండింపబడినవని తెలియజేయుచున్నాము.

౧౫ ఇదియునుంగాక బ్రాహ్మణుడు దుఃశీలుడైనప్పటికిని పూజనీయుడై యున్నాడనియు శూద్రుడు జితేంద్రియుడైనను పూజనీయుడుగాడనియును, ఇట్లు నీక్రిందివచనముచే జెప్పబడుచున్నది.

శ్లో॥ దుఃశీలోపి ద్విజపూజ్యోనతు శూద్రోజితేంద్రియః।
కఃపరిత్యజ్య గాందుష్టాం దుహేత్శీలవతీంఖరీమ్॥

పరాశరస్మృతి ౮ అధ్యాయము ౩౩ శ్లోకము.

గీ. చెవటియయ్యును బాఱుండు సేవనీయు
డవనికాపు జితేంద్రియుడయ్యు బూజ
గాఁదనర్హుడు చెడుగని గోవువీడి
పాడిగాడిదె పిదుకబోవు వాడుగలడె.

ఆంధ్రపరాశరస్మృతి ద్వితీయబింబము ౯౮.

అనగా బ్రాహ్మణుడు దురాచారముగలవాడైనను పూజనీయుడై యున్నాడు. శూద్రుడు జితేంద్రియుడైనను పూజనీయుడుగా జాలడు. అనియిట్లు చెప్పుచున్నది.

౧౩ శ్లో॥ శూద్రోఽపిద్వివిధోజ్ఞేయః శ్రాద్ధీచైవేతర స్తథా। శ్రాద్ధిభోజ్య స్త్వయోరుక్తో హ్యభోజ్య స్త్వితరోమతః। ప్రాణానర్థాం స్తదారాన్వా బ్రాహ్మణార్థం నివేదయేత్। సశూద్రజాతిభిర్భోజ్యః సాదభోజ్యః శేషఉచ్యతే॥ విష్ణుస్మృతి ౫౭ అ. ౧౦, ౧౧ శ్లో.

అనగా శూద్రుడు శ్రాద్ధీ, ఇతరుడు, అని యిట్లు రెండువిధములగునట్టి భేదములుగలవాడై యున్నాడు. బ్రాహ్మణులకొరకు తనప్రాణమును, ధనమును, భార్యను, అను నీమూటిని యెవడిచ్చుచున్నాడో వాడు శ్రాద్ధీఅనువాడగును. పూర్వోక్తములగువాటిని బ్రాహ్మణుని కొఱకెవ్వడివ్వడో వాడు ఇతరుడనువాడగును. శ్రాద్ధీయను వానియింట బ్రాహ్మణాదులు భుజించవచ్చును. ఇతరుడనువానియింట బ్రాహ్మణాదులు భుజించకూడదు.

ఇనియిట్లు జెప్పియుండుటచే బ్రాహ్మణుని కొఱకు ప్రాణమును, ధనమును, భార్యను, ఇచ్చువాడైనచో భుజించుటకు తగినవాడగుచున్నాడనియు, తదితరుడగు వానింట భుజించుటకు యోగ్యుడుగానివాడగుచున్నాడనియు, దెలియుచున్నది. ఇట్లుగ బ్రాహ్మణ బ్రాహ్మణేతరులకు నైకమత్యము గలదని మనమూహించవలయును.

౧౪ ఇంతియేగాకను శూద్రునికి శిక్షావిషయములో నీక్రిందివిధమున జెప్పియున్నదాని జూచినచో ఘోరముగగన్పట్టుచున్నది.

శ్లో॥ శతంబ్రాహ్మణమాక్రుష్య క్షత్రియోదండ మర్హతి।
వైశ్యోప్యర్థశతంద్వేవా శూద్రస్తువధమర్హతి॥
మనుస్మృతి ౮ అధ్యాయము. ౨౬౭ శ్లోకము.

అనగా బ్రాహ్మణుని నీవు దొంగవనుట మొదలగు మాటలను నించినాడిన క్షత్రియునకు నూరుపణములుదండము విధించవలయును, ఈలాగునే వైశ్యునకు నూటయేబదిగాని యిన్నూరుగాని పణములను గౌరవలాఘవ విచారముచే దండము విధించవలెను. శూద్రుడట్లుబ్రాహ్మణుని నించనాడెనేని దెబ్బలు కొట్టించడము మొదలగు కఠినశిక్ష జేయవలయును లేక చంపుటయోగ్యమైయున్నదని జెప్పుచున్నాడు.

ఇందుచే శూద్రుడు బ్రాహ్మణుని తిట్టినంతమాత్రమున చంపు టనుగూర్చి శిక్ష జెప్పినప్పుడు శూద్రునివిషయమై నెంతఘోరముగ స్మృతులలో వ్రాయబడియున్నదో వేఱుగ జెప్పనేలకనే దెలియుచున్నది.

౧౭ ఇటుపై శూద్రునికి మోక్షవిషయమునుగూర్చి స్మృతులలో జెప్పియున్నదానిని యేమిఁవిచారించెదము.

శ్లో॥ జపస్తపస్తీర్థయాత్రా ప్రవ్రజ్యా మంత్రసాధనం।
దేవతారాదనంచైవ స్త్రీశూద్ర పతనానిషట్॥

అత్రిస్మృతి ౧ అధ్యాయము. ౧౩౩ శ్లోకము.

శ్లో॥ యద్బ్రాహ్మణేనాపహృతం ఘనంతత్పరలోకదం।
శూద్రాయదత్తమపి యన్నరకాయైవకేవలం॥

శుక్రనీతి ౨ అధ్యాయము. ౪౦౨ శ్లోకము.

అనగా జపము, తపము, తీర్థయాత్ర, సన్యాసము, మంత్రసాధనము, దేవతారాధనము, అను నీయాఱింటిని స్త్రీశూద్రులవలంబించిరేని పతితులగుదురు. ఇదియునుంగాక బ్రాహ్మణుడు బ్రాహ్మణేతరుని సొత్తును దొంగిలించినేని యాద్రవ్యము యజమానునికి పరలోకము నిచ్చునదియైయున్నది. ఆయజమానుని భక్తిపూర్వముగ శూద్రున కిచ్చినదైనను నాద్రవ్యము పరలోకమునకు హేతువైనదిగాక నరకము నిచ్చునదియై యున్నది.

౧౮ ఇట్టి శృతి విరుద్ధార్థకములైన కల్పితప్రమాణము లెన్నియో గన్పట్టుచున్నవి వాటినన్ని యిచ్చట వ్రాయుటకు గ్రంథవిస్తరభీతియగునని దలచి విరమించితిమి.

ఇట్టిస్థితిలోను కమ్మవారు, కాపువారు, వెలమవారు, రెడ్డివారు, ఈమొదలగు వారు సచ్ఛూద్రులనిగాని శూద్రులనిగాని జెప్పుటకెట్లుజెల్లును. ఒకవేళనిట్లు జెప్పిన బూర్వోక్తధర్మములన్నియు వీరికి జెంతియుండవలయును. అట్లు వీరియందాధర్మములు జెందియున్నవని జె

ప్పుట కేవిశికిని శక్యముకాదు. కాబట్టి బూర్వోక్తులగు కమ్మవారు మొదలగువారు కూర్మకులావతంసులైన సూర్యవంశజులగు క్షత్రియులై యున్నారని చెప్పుచున్నాము.

ఇట్లు బూర్వోక్తులగు కమ్మవారు మొదలగు వారిని క్షత్రియులని చెప్పవచ్చుడు బ్రాహ్మణునికి బదునాఱుసంవత్సరముల వఱకును క్షత్రియులకు నిరువదినాలుగుసంవత్సరముల వఱకును ఉపనయనము లేనియెడల వ్రాత్యులని ధర్మశాస్త్రములు చెప్పబడుచున్నవిగదా నిట్టితఱి కమ్మవారు మొదలైనవారికి యజ్ఞోపవీతధారణములు గావించి క్షత్రియులని చెప్పుట కెట్లుచెల్లును. కాబట్టి బూర్వోక్తులగు కమ్మవారు మొదలగువారిని సచ్ఛూద్రులని యెందులకు జెప్పగూడదని యిట్లు వచించితిరేని అట్లు చెప్పుటకు వలనుపడదని మాత్రము వ్రాయుచున్నాము. ఎందులకనినచో ఈకమ్మవారు మొదలగువారు బూర్వోక్తప్రకారము నాపద్ధర్మమువలన ప్రచ్ఛన్నరూపులై యుండుటచే యుధిష్ఠిరాదులవలె ప్రాయశ్చిత్తవిధి అనవసరమని దలచుచున్నాము.

అయిన నొకవేళ ప్రాయశ్చిత్తవిధి కావలయుననిరేని అథర్వణవేదమునందు నాప్రాయశ్చిత్తవిధి జెప్పబడియున్నది. అట్టి ప్రాయశ్చిత్తవిధి ననుసరించి ప్రాయశ్చిత్త మొనర్చుకొని క్షత్రియోచితమైన యజ్ఞోపవీతాది చిహ్నములను ధరించి మేము క్షత్రియులమని జెప్పుకొనుటకు ఈకమ్మవారు మొదలగువారికేయభ్యంతరముండబోదని మాయభిప్రాయము.

ఇట్లెవ్వరైనను యీకుర్బీసంఘములోనివారు ప్రాయశ్చిత్త మొనర్చుకొని యజ్ఞోపవీతాది చిహ్నములు ధరించుకొనినవారున్నారాఅనినచో శ్రీకూర్మకులావతంస రాజా శివఛత్రపతి (శివాజి) గారు తమ నలువదియవయేటను యజ్ఞోపవీత ధారణమును జేసుకొనియుండినట్లు శ్రీయుత. కే. వి. లక్ష్మణరావుగారు తమచేరచింపబడిన శివాజీచరిత్ర ౧౩వ ప్రకరణములో జెప్పియున్నారు. ఆప్రకరణమిచ్చట జెప్పుటకు గ్రంథవిస్తరభీతిచే విరమించితిమి.

ఆంధ్రమహాశయులారా!

ఇప్పటికి నెంతో కాలవిలంబమై మీకు శ్రమగలిగినట్టు మేము దలచుటచే నిదివరలో జరిగిన విచారణవలన మీసంశయములన్నియు నివారణమై యుండుననియెంచి పర్యవసానముగ నొకటి రెండు మాటలనుజెప్పి విరమించుచున్నాము. కూర్మకులావతంసులును సూర్యవంశజులును క్షత్రియులునైన కమ్మవారు, కాపువారు, వెలమవారు, రెడ్డివారు, ఈమొదలగువారు ఉత్తరప్రాంత భూములనుండి (౧) బలభద్రుడనురాజుతో గూడుకొని ౧-౨౦౦౦ సంవత్సరములక్రిందట నీదక్షిణప్రాంతభూములకు చనుదెంచిరనిఇదియేగ్రంథములో ౨౮ వ పత్రమునందును (౨) మఱియుబూర్వోక్తులగు కమ్మవారు మొదలగువారు, ధర్మశీలుడనురాజుతో గూడుకొని యుత్తరప్రాంత భూముల నుండి దక్షిణప్రాంత భూములకు బూర్వమువలె చనుదెంచిరని ఈగ్రంథమున ౭౦ వ పత్రమునందును, (౩) మెండియును దురాత్ముడగు నందునియొక్క అజ్ఞానుసారము సాంఖ్యప్రముఖులతో గూడుకొని యుత్తరప్రాంతభూములనుండి దక్షిణప్రాంతభూములకు నీకమ్మవారు మొదలగువారువచ్చిరనియీగ్రంథమున ౧౩౧ వ పత్రమునందుండు మార్కండేయోత్తర పురాణగాథనుబట్టి దెలియుచున్నది.

ఇట్లుబూర్వోక్తములైన ఈమూడుగాథలయందును ఈకమ్మవారు మొదలగువారు ఉత్తర భూములనుండి దక్షిణభూములకు వచ్చిరని జెప్పినవార్త ఏకగ్రీవముగ వచించినట్టు దెలియుచున్నది.

ఈప్రకారము జెప్పిన మూడుగాథలలో నేగాథ ప్రమాణమై యున్నదను విచారము నీగ్రంథమున ౧౩౯ వ పత్రమునందు ప్రశ్నోత్తర పూర్వకముగ గొంత విచారించియున్నాము. అందులోను మార్కండేయోత్తర పురాణవాక్యములు సహేతుకములై యుండుటచే బలవత్తరమైన ప్రమాణవాక్యములుగ నున్నవని జెప్పుటగలిగినది.

ఇట్టితరి కమ్మవారు, కాపువారు, వెలమవారు, రెడ్డివారు, ఈమొదలగువారు కూర్మకులావతంసుకులగు సూర్యవంశజులైన క్షత్రియులై యున్నారని మున్నాటికిని జెప్పుచు శృతి ప్రతిపాదకులగు సంఘ

సంన్యాసులైన శ్రీమచ్ఛంకర భగవత్పాదులస్తుతించుచు నీవిషయమింతటితో విరమించుచున్నాము.

ఇట్లు జగచ్చక్రవర్తియగు జగద్గురుమూర్తిని బూర్ణోక్తమైనప్రకాశస్వరూపుడగు పరమేశ్వరునిప్రార్థించి పాఠకులగు మీకును, జయార్థప్రకాశిక మూడవభాగము ప్రచ్ఛన్న రాజకులనిర్ణయమను ఈగ్రంథమును కలిబుచ్చుటకు సర్వస్వాతంత్ర్యమును మాకు కలుగజేసిన పంచమజార్జి సార్వభౌమునకును మంగళప్రదమగు గాతయని యీక్రిందిశ్లోకముచే నాశీర్వచనమొనర్చుచు నింతటితో నీవిషయమును విరమించుచున్నాము.

శ్లో॥ ప్రజానాంమఙ్గలం భూయాత్పాలకానాంచ మఙ్గలం।
మఙ్గలం సర్వ భూతానాం భూపతే రస్తు మఙ్గలం।
పఞ్చమో నో మహారాజ్ఞో జార్జి క్షితి పతి ర్వసః।
రాజ్యాఙ్గైస్సపరివారైః జీయాద్వర్ష శతం ప్రభుః॥

ఇతి శ్రీమత్పరమహంస స్వామి. జీ. యస్. బి. సరస్వతీ
కృతిషు సుభాషావిభూషితాయాం జయార్థప్రకాశి
కాయాం మూర్తశబ్దార్థ నిరూపణ విషయే
స్మృతిప్రామాణ్యా ప్రామాణ్య విచా
రణ పరే ప్రచ్ఛన్న రాజకుల నిర్ణ
యాఖ్యే తృతీయభాగే చతుర్థః
సముల్లాసః సంపూర్ణః.

సర్వము సంపూర్ణము.

శ్లో॥ దృష్టం కిమపిలోకేస్మి న్ననిర్దోషం ననిర్గుణమ్।
ఆవృణుధ్వమతోదోషా న్వివృణుధ్వంగుణాన్బుధాః॥

ఆంధ్రనగరము.

ఆర్యావర్తాంతర్గతము.